Issued — 3-4-1955



ANDHRA LEGISLATIVE ASSEMBLY DEBATES

OFFICIAL REPORT

TUESDAY, 2nd NOVEMBER, 1954

VOLUME X—No. 2

CONTENTS

PRINTED FOR ANDHRA GOVERNMENT PRESS

BY GORDON PRESS, GUNTUR-2.

1954

PRICE, 6 *annas*

THE ANDHRA LEGISLATIVE ASSEMBLY.

TUESDAY, 2nd November 1954.

The House met in the Assembly Chamber, Kurnool, at Eleven of the Clock, Mr Speaker (The Hon Sri N Venkatramaiya) in the Chair.

I. QUESTIONS AND ANSWERS

STARRED QUESTIONS

LANGUAGE TESTS FOR REVENUE DIVISIONAL OFFICERS AND OTHER GAZETTED OFFICERS IN THE STATE

* 16 Q Sri G Rama Rao —Will the Hon. the Chief Minister be pleased to state whether there is any proposal with the Government to abolish language tests for the Revenue Divisional Officers and other gazetted officers in the Andhra State ?

The Hon Sri N. Sanjeeva Reddi —The entire question of the language tests to be passed by members of the different services in the Andhra state is under examination by the Government

Sri G Rama Rao — ఏ ఏ భాషల్లో గజెటెడ్ ఆఫీసర్లకు Special Test examinations పెడుతున్నారు ? ఆ భాషలు తెలుగు దేశంలో అవసరమా? ఆ tests పాసుకాకపోతే promotions కు age bar అవుతుంది కాబట్టి తీసివేస్తారా ?

The Hon. Sri N. Sanjeeva Reddi —ఇదివరలో ఈ టెస్టులు అరవం, కన్నడంలో వుండేవి. ఇప్పుడు హింందీ, హింందూస్తానీ పెడదాం అని ఆలోచిస్తున్నాము. అరవం గాని కన్నడం గాని పాసుకాక పోవడంవల్ల ప్రమోషన్లు ఆపుచేయడం జరగదని చెబుతున్నాను.

Sri P. Venkatasubbayya —గజెటెడ్ ఆఫీసర్లు మాత్రమే కాకుండా, నాన్ గజెటెడు ఆఫీసర్లుకూడా ఈ language tests ప్యాసుకావాలి. ఉదాహరణకు కో ఆప రేటివు సబురిజిస్ట్రార్లు ఈ టెస్టులు ప్యాసు కాకపోతే increments draw చేయకుండా వుండడం జరుగుతుంది. దీని దృష్ట్యా nongazetted officers కైనా వీటిని తొలగిస్తారా?

The Hon. Sri N. Sanjeeva Reddi.—చట్టం మార్పుచేస్తే అందరికీ వర్తిస్తుంది. అరవం, కన్నడం మనకు అవసరం కాకపోయినా మరొక language వుంటే మంచిది. హింందీ గాని హింందూస్తానీ గాని పెడదాం అని ఆలోచిస్తున్నాం. ఇంకా ఏనిర్ణయానికి రాలేదు.

Sri Pillalamarri Venkateswarlu:—ఇప్పుడు అరవం గాని కన్నడం కాని అవసరంలేదని మంత్రిగారే చెబుతున్నారు. మన State వ్యవహారాలు నడపటానికి వేరే

second language అవసరమేముంది. కేంద్ర ప్రభుత్వంతో వ్యవహారం నడపడానికి ఇంగ్లీషు వుండనేవున్నది. అందుచేత ఈ second languages ను insist చేయకుండా వుంటుందా ప్రభుత్వం ?

The Hon. Sri N Sanjeeva Reddi —Language test పాసు అవడం అనేది ఏ రెండు మూడు సంవత్సరాలలో కాదు. ఎప్పటికి పనికివచ్చేట్లా వుండాలి. హిందీ అనేది national language ఇంగ్లీషు మాదిరిగా ఇక ముందు ఉపయోగకరంగా వుండబోతుంది. అందువల్ల హిందీ పెట్టడం వల్ల నష్టంవుండదు.

Sri Vavilala Gopalakrishnaiah —ఇది వచ్చేలాగా rules abeyance లో వుంచితే మంచిదేమో ఆలోచిస్తారా ?

The Hon. Sri N. Sanjeeva Reddi.—సలహా బాగానేవుంది ఆలోచిస్తాము.

Sri M. Hanumantha Rao·— హిందీ, ఇంగ్లీషు రెండు వుంటవిది అంటున్నారు. ఇపుడు మూడు భాషలవుతాయి, తెలుగు మాతృభాషతో కలిపి. ఇంకా రెండు భాషలు నేర్చుకొని పరీక్షలకు కూర్చోవాలంటే కష్టం అవుతుంది. ఏదో ఒకే భాష మాత్రమే నేర్చుకునేట్లా చేస్తారా ?

The Hon. Sri N. Sanjeeva Reddi:—ఇంగ్లీషు ప్రత్యేకంగా అవసరంలేదు. B. A· పాసయిన వాళ్ళు కాబట్టి ఇంగ్లీషు వచ్చునని భావించబడుతుంది. క్రొత్తగా నేర్చుకోవలసింది హిందీ మాత్రమే.

Sri R. Siddanna Gowd·—ఆంధ్ర రాష్ట్రం వచ్చినప్పటికిన్నీ ఆంధ్ర రాష్ట్రం లో పనిచేస్తుండే రెవిన్యూ డివిజనల్ ఆఫీసర్లు, కలెక్టర్లు కొందరికి తెలుగు భాష రాదు. ఇపుడు వారిని వేరే రాష్ట్రాలకు పంపించి తెలుగు వచ్చిన వాళ్ళను ఇక్కడకు transfer చేస్తారా ?

The Hon. Sri N. Sanjeeva Reddi:—పెద్ద ఉద్యోగాల సంగతి అడిగి వుంటారు. I. A. S., I. P. S. వంటి All India Services లో అంతా తెలుగువాళ్లే వుండాలి అనుకుంటే చట్ట విరుద్ధంగా వుంటుంది. ఇతర రాష్ట్రాల వాళ్లుకూడా వుంటారు. మనం చేయగలిగింది వారికికూడా తెలుగు నేర్చుకోమని చెప్పడం, అందుకే second language అని ఒకటి వున్నది.

Sri P. Pundarikakshacharyulu:—Second language tests అనేవి ముఖ్యంగా bilingual areas లో వుపయోగానికి ఉద్దేశింపబడినవి. హిందీ కాని హిందూస్తానీ కాని తీసుకురావడం ఎట్లా fit in అవుతుందో మనవిచేస్తారా ?

The Hon. Sri N. Sanjeeva Reddi:—హిందీ national language కాబట్టి ఉపయోగపడుతుందేమో అని ఆలోచిస్తున్నాము. కొంత కాలానికి ఢిల్లీనుంచి హిందీలో communications రావచ్చు. National language అయిన హిందీని నేర్చుకోవడం నష్టం లేదని అది మన interest కు మంచిదేమో ఆలోచిస్తున్నాము.

2nd November 1954]

Sri S. Vemaiah —ఇదే విషయంగురించి సంవత్సరం క్రిందట ఒక వుత్తరం గవర్నమెంటుకు వ్రాశాను. ఈ విషయమై ఎంతకాలంలో నిర్ణయం చేస్తారో చెప్పగలరా ?

The Hon Sri N Sanjeeva Reddi —త్వరలోనే చేస్తాము. కాని ఇది తక్షణం తీసుకోవలసినంత urgent matter కాదు. వీలైనంత త్వరలో decision తీసుకుంటాము.

Sri G Latchanna —All India Services విషయంలో అందరూ తెలుగువాళ్లే వుండాలనడం చట్ట విరుద్ధం అంటున్నారు. కనీసం తెలుగువాళ్ళలో యోగ్యత ఉన్న వాళ్లను మన తెలుగు రాష్ట్రానికి రప్పించుకునే అవకాశం వుంటుందా ?

The Hon Sri N Sanjeeva Reddi —వుంటే అడగవచ్చు. కాని మన తెలుగు వాళ్లల్లో All India Services లో I.A S., I P S వాళ్లు తక్కువగా వున్నారన్న సంగతి లచ్చన్నగారికి కూడా తెలిసేవుంది. తెలుగువాళ్లు లేకపోయినప్పటికి ఇతర రాష్ట్రాలకు చెందిన వాళ్లనైనా తీసుకోవలసి వుంటుంది.

Sri R Venkata Jagga Rao—Increments కూడా ఆగిపోయాయి. ఎందుచేతనంటే second language pass కాకపోతే increments ఇవ్వకూడదు అని వున్నది. ఇపుడు ఏదో ఆలోచిస్తున్నాం అంటున్నారు కాబట్టి ఆలోచించినాక ఆగిపోయిన గత increments కూడా ఇప్పించడానికి ఏర్పాట్లు చేస్తారా ?

The Hon Sri N Sanjeeva Reddi.—Decision తీసుకోకపోవడం వల్ల ఏమైనా ఇబ్బంది కలిగివుంటే సవరించడానికి ప్రభుత్వం చూస్తుంది.

Sri P Gunnayya —Prohibition Department లో ఎనిమిదవ తరగతి చదివితే చాలు ఉద్యోగానికి అన్నారు. అలా ఎనిమిదవ తరగతి చదివిన వాళ్లకు ఎత్తు ఒక inch చాలకపోతే Prohibition Officers ఉద్యోగాలివ్వకుండా ఇబ్బంది పెడుతున్నారు వాళ్లు యుద్ధానికి వెళ్లలేదు. పొట్టివాళ్లే మద్యనిషేధం విషయంలో చాలా ఆలోచన చేస్తారు. కాబట్టి Constitution మార్చిఅయినా వాళ్ల ఉద్యోగానికి ప్రభుత్వం తోడ్పడుతుందా? ఒకే inch పొడవు తక్కువైనా, వారిని ఉద్యోగానికి తీసుకుంటారా ?

No answer.

BANNING OF THE BOOK "ADARSA KUTUMBALU" IN TELUGU.

* 17. Q. Sri K. Malakondaiah.—Will the Hon. the Deputy Chief Minister be pleased to state–

(a) Whether the book "Adarsa Kutumbalu" in Telugu written by Sri G. Venkateswara Rao is banned, and

(b) if so, the reason to ban it after two years of its publication ?

The Hon. Sri N. Sanjeeva Reddi.—

(a) "Yes, Sir, the book has been forfeited to the Government."

(b) "The book published in August, 1953, was brought to this Government's notice in November, 1953 and the book was forfeited in July, 1954

అవునండి ఈ పుస్తకం ప్రభుత్వం స్వాధీనం చేసుకుంది 53 నవంబరులో ప్రభుత్వ దృష్టికి తీసుకుని రాబడగా యీ పుస్తకాన్ని 1954 జూలైలో స్వాధీన పరచుకోవడం జరిగింది.

Sri Pillalamarri Venkateswarulu —Reasons యేమిటండి ?

The Hon Sri N Sanjeeva Reddi —ప్రభుత్వ దృష్టిలో ఈ పుస్తకంలో ఆక్షేపణకరమైన విషయాలున్నాయి కనుక స్వాధీనపరచుకోవడం జరిగింది.

Sri K. Malakondaiah.—ఆ ఆక్షేపణ కరమైన విషయాలేమిటో తెలవిస్తారా ?

The Hon Sri N Sanjeeva Reddi —ప్రభుత్వంపై అసూయ ఈర్ష్య కలిగించే విషయాలున్నాయి కాబట్టి.

Sri K. Rajagopala Rao —అధ్యక్షా ! మంత్రి చాల vague గా జవాబు చెప్పారు. ఈ పుస్తకంలో ఎటువంటి ఆక్షేపణీయమైన విషయాలు లేవనీ, ఆంధ్ర దేశంలోని వాస్తవిక ప్రజా జీవితాన్ని చిత్రించుచున్నదని చాలమంది అభిప్రాయము. అలాంటప్పుడు నిషేధించడానికి గల కారణాలేమిటో, ఏయే అంశాలు ఆక్షేపణీయాలో వివరించి సభ్యుల్ని enlighten చేస్తారా ?

The Hon. Sri N Sanjeeva Reddi.—ఆక్షేపణకరమైన విషయా లున్నాయి. కొన్ని అసభ్యకరమైన విషయాలు కూడా వున్నాయి. స్త్రీలపైన, పోలీసుల దుండగాలు అని చెప్పి చదవడానికి కూడా అసహ్యకరమైన, అసభ్యకరమైన విషయాలున్నాయి కనుక action తీసుకోవలసిన అవసరం కలిగింది.

Sri T. Nagi Reddi:—అసభ్యకరమైన విషయాలున్నా అవి వాస్తవిక జీవితానికి సంబంధించిన వైనపుడు వాటిని గురించి వ్రాస్తే నిందించవలసిన అవసరం ఎందుకు వచ్చింది ?

The Hon. Sri N. Sanjeeva Reddi.—వాస్తవిక విషయాలని మీరంటారు. అవి పచ్చి అబద్ధాలని మేము అనుకుంటాము.

Sri T. Nagi Reddi:—అవి అబద్ధాలని కోర్టు ఋజువు చేయడానికి బదులు దొడ్డిదారి ఎందుకు పట్టవలసి వచ్చింది.

The Hon. Sri N. Sanjeeva Reddi:—కట్టు కథలు అల్లిన ప్రతీ వాటిమీదా కోర్టుకు వెళ్లడం సాధ్యంకాదు.

Sri C. V. K. Rao:—మంత్రిగారు ఆ పుస్తకం చదివారా ? ఆ పుస్తకాన్ని సభ్యులు చదవడానికి కాపీలు అందజేస్తారా ?

The Hon Sri N Sanjeeva Reddi —నేను చదివాను రెండవది సాధ్యంకాదు.

Sri B Krishnamurthy Rao —ప్రభుత్వ వ్యవహారాల్లోని అంతరంగిక విషయాలు కొన్ని కొన్ని గతి మద్రాసు అసెంబ్లీలో రాజగోపాలాచారిగారు అంతరంగిక విషయాలు చెప్పకూడదన్నవాటిని మంత్రిగారు చెప్పడానికి ఉపక్రమిస్తున్నారా ?

The Hon Sri N Sanjeeva Reddi —ఏమైతే చెప్పడానికి వీలయినవో అవే వాస్తవిక విషయాలు చెబుతున్నాము.

PEDDAVARAM FORESTS OF NANDIGAMA TALUK.

* 18-Q -Sri V Rama Rao —Will the Hon the Minister for Land Revenue be pleased to state—

(a) the total extent of the Peddavaram forests, Nandigama taluk, Krishna district,

(b) whether the Government have taken possession of these forests under the Estates Abolition Act, and

(c) if not why?

The Hon Sri K. Koti Reddi—

(a) The total extent of Peddavaram forests, Nandigama taluk Krishna District is 1585 14 acres

(b) No

(c) It has been reported that the forests in Peddavaram village in the Chintalapadu Vantu (Muktyala) Estate are private forests belonging to the wife of the Zamindar of Chintalapadu Vantu (Muktyala) Estate, having been assigned to her by the Zamindar in 1917 and that hence the question of the Government taking them over did not arise However the question whether the Zamindarini is entitled to the grant of a ryotwari patta in respect of these lands has to be determined by the Settlement Officer under the provisions of the Abolition Act

Sri Pillalamarri Venkateswarlu —తెలుగులో చెప్పండి.

The Hon Sri K Koti Reddi —మంచి తెలుగుకాదు.

Sri T. Nagi Reddi —పోనీండి. అందను తెలుగులోనే చెప్పండి.

The Hon Sri K. Koti Reddi — (a) పెదవరం గ్రామంలో యీ forest క్రింద వున్నటువంటిది 1585.14 ఎకరాలు.

(b)—లేదు.

[2nd November 1954

(c) ఈ area 1917 సంవత్సరంలో జమీందారు తన భార్యపేరిట పట్టా చేసివున్నాడు. అందులో ఏదయినా forest area వుంటే అది Private Forests Preservation Act అనే దానిక్రిందకు వచ్చే వీలుంటే దానికోసం ప్రత్యేకంగా చర్య తీసుకోడం జరుగుతుంది.

Sri V Rama Rao—ఈ Private Forests Preservation Act క్రింద ప్రస్తుతం తాత్కాలికంగా చర్యతీసుకోమ్మని memorandum యిచ్చాము. దాని విషయమై ఆలోచించారా ?

The Hon. Sri K. Koti Reddi —దానిక్రింద enquiry జరుగుతుంది.

Sri G Latchanna —Estate Abolition Act చర్చలో వున్నప్పుడే private forest preservation Act అమలులోకి వచ్చింది. అలాంటప్పుడు దీనిని ఎందుకు consider చేయలేదు. Private Forests Preservation Act లోకి వస్తుందో లేదో సందేహం కలగడానికి కారణం ఏమిటి ? రెవెన్యూ అధికారులు రిపోర్టు చేయలేదా ?

The Hon. Sri K. Koti Reddi —అసలు దీనికి పట్టా యివ్వవచ్చునా లేదా అన్న సంగతి ఆలోచిస్తున్నాము. పట్టా Estates Abolition Act క్రింద యిచ్చినారు. 1917 సంవత్సరంలో పట్టాయిచ్చినారు. పట్టాక్రింద రైతీలాండ్ అంతా పట్టా యివ్వవచ్చు. రైతీలాండ్ అవునా, కాదా, Estate Land Act క్రింద వస్తుందా రాదా అని చూడవలసింది. యీ భూములలో రాళ్లు, గుట్టలు, shrubs వున్నాయి.

Sri G. Latchanna:—ఈ భూములు EstateAbolition Act క్రింద వుండగా Private Forests Preservation Act క్రిందకు వస్తుందా రాదా అన్న సందేహం ఎందుకు వచ్చిందని నా ప్రశ్న ?

The Hon. Sri K. Koti Reddi'—గవర్నమెంటుకు అధికారం వున్నది. ఏదయినా private forest వుపయోగం వున్నదా లేదా విచారించి వుపయోగకరమైన స్థలాలుమాత్రం private forest preservation Act క్రింద వస్తుందా లేదా అని రిపోర్టు అడిగినాము. రిపోర్టు వచ్చిన తరువాత Private Forest Preservation Act క్రిందకివస్తే చర్యతీసుకుంటాము.

Sri V. Rama Rao—ఈ forest అంతాకూడా రాళ్లు, గుట్టలతో కూడినదని మంత్రిగారు చెప్పబోయినట్లుంది. కొండలు, గుట్టలు వుంటే forest అని సందేహం ఎందుకు రావలసి వచ్చింది ?

The Hon. Sri K. Koti Reddi:—సందేహం అనేది లేదు. గవర్నమెంటు విచారణ చేసినది యేమీలేదు. పట్టాయిచ్చినప్పుడే రిపోర్టు అడిగితే దాంట్లో shrubs వున్నాయని రిపోర్టువచ్చింది. అది సాగుకుపయోగిస్తుందో లేదోచూచి వుపయోగంవుంటే తగినచర్య తీసుకుంటాం.

Sri Pillalamarri Venkateswarlu:—Estates Abolitiom (Amendment) Act పాసయి ఆరు సంవత్సరాలయినా యీ ప్రైవేటు ఫారెస్టుకూడా జమీందార్లు తమ

భార్య బిడ్డలపేర వ్రాసి సొంతకమతంలోకి తీసుకోవడం ప్రభుత్వ దృష్టికి తెచ్చినప్పటికీ 6 సంవత్సరాలుగా అధికారంలోవున్న పూర్వ ప్రభుత్వంగాని, ఒక సంవత్సరంగావున్న ఆంధ్ర ప్రభుత్వంగాని ఏమిచర్య తీసుకుంది ?

The Hon Sri K Koti Reddi—ఎక్కడో రాసితే బాగుంటుంది.

Sri Pillalamarri Venkateswarlu —ఈ పెద్దవరం private forest విషయం చెప్పండి.

The Hon Sri K Koti Reddi —ఇది Private Forests Preservation Act క్రిందికి వస్తుందో రాదో రిపోర్టు వచ్చిన తరువాత చర్య తీసుకుంటాం.

Sri K Varadachari —అయ్యా ఈ Private Forests అనేది private proprietors చేతులలో ఉంటే వాటికి సంబంధించింది కాబట్టి Private Forest Reservation Act అని పేరు పెట్టారు. కాని ఈ private forests లో ప్రవేశించడానికి గవర్నమెంటుకు అధికారమున్నదా ?

The Hon Sri K. Koti Reddi —ఆ చట్టము ప్రకారం, ప్రభుత్వానికి అధికారమున్నది. నూరు ఎకరాలకుపైగా ఉండే ఏ స్థలమైనాగాని, అక్కడ ఉన్న చెట్లను గవర్నమెంటు ఉత్తరువు లేనిదే destroy చేయకూడదు. ఈ విషయంలో గవర్నమెంటుకు అధికారము ఉన్నది. దాన్ని గురించి విచారణకూడా జరుగుచున్నది.

Sri T Nagi Reddi—దానిని destroy చేయకుండా చూడవలసిన అధికారము గవర్నమెంటుకు ఉన్నదని చెప్పారు. ఈ విధంగా అటువంటి వాటిని destroy చేయకుండా చూడడానికి ప్రభుత్వము ప్రత్యేక సిబ్బందిని నియమించిందా? ఆ forests ను ప్రభుత్వము స్వాధీనంలో ఉంచుకోడానికి ప్రయత్నాలేమైనా జరుగుతున్నాయా ?

The Hon. Sri K Koti Reddi—దీని విషయంగురించి department ను అడిగి తెలుసుకోవలసి యుంటుంది. అడిగి తెలుసుకొంటాము. నాకు తెలిసినంతవరకు ఈవిధంగా ఎందుకు చేయకూడదని వారి report అడిగాము.

COMMUNICATION FROM THE FINANCE MINISTRY OF THE UNION GOVERNMENT REGARDING SUBSIDY TO COVER UP BUDGET DEFICITS.

*** 19- Q - Sri K Krishna Rao:— Will the Hon. the Minister for Finance and Law be pleased to state—**

(a) whether it is a fact that the Finance Ministry of the Union Government has informed the State Government that the ways and means advances to the State, and the subsidy to cover up budget deficits will not be given unless the State Government impose fresh taxes, and augments its revenue by fresh and additional taxation; and

[2nd November 1954

(b) Whether the State Government are taking any steps to raise money in the open market by floating treasury bills, and if so, whether it is a fact that the Reserve Bank and the Union Finance Ministry have been discouraging the State Government from independently raising money through treasury bills, and if so, the steps that the Government are taking to steer clear of the day-to-day needs of keeping up its ways and means position?

The Hon Sri T. Viswanatham —

(a) No, Sir, no such communication has been received from the Finance Ministry of the Union Government

(b) The Ways and Means position of the Government has not so far been found to be unsatisfactory It has not been found necessary to consider the question of raising treasury bills

(a) లేదు. అటువంటి జవాబు ఏమిన్నీ Union Finance Ministry దగ్గరనుంచి రాలేదు. కాని Planning Commission వారు ఈ Five-years plan implement చేసుకొనేందుకు కొత్త taxes వేస్తే బాగుంటుందని వ్రాశారు

(b) Ways and means position ఇప్పటివరకు సంతృప్తికరంగా ఉన్నది. అందుచేత Treasury Bills అనేటటువంటివేవిన్నీ float చేయనక్కరలేదు.

Sri K. Krishna Rao —ఈ విధంగా Planning Commission వాళ్లే చెప్పినా రనుకోండి. కాని, మీరు కొత్త taxes వేస్తేగాని ఈ planning కార్యక్రమము చేయడానికి లేదు అనేటటువంటి pre-condition ఏమైనా ఉన్నదా, అలాంటి నిబంధన ఏమైనా పెట్టారా ?

The Hon Sri T Viswanatham —ఆ విధంగా communication ఏమిరాలేదు కాని, Planning Commission వాళ్లు, మీరు additional taxes వేసి revenue ను raise చేసుకోవాలని, Five-years plan implement చేయాలంటే ఆవిధంగా చేయడం అత్యవసరమని రెండు, మూడు పర్యాయములు చెప్పారు

LANGUAGE PANDITS CONFERENCE AT CUDDAPAH.

*21- Q.-Sri P Narasimha Reddi on behalf of Sri N. Sivarami Reddi Will the Hon. the Minister for Education and Industries be pleased to state the action taken upon the resolution passed by the Language Pandits Conference which was held on the 2nd January 1954 at Cuddapah requesting the Government to remove the condition requiring language pandits to possess S. S. L. C. qualifications?

The Hon. Sri S. B. P. Pattabhirama Rao:—

After careful consideration, Government were unable to comply with the request.

వారి కోర్కెలను జాగ్రత్తగా పరిశీలించినమీదట ప్రభుత్వంవారు వాటిని మన్నించలేమన్న నిర్ణయానికి వచ్చారు.

2nd November 1954]

Sri P Narasimha Reddi —భాషా పండితులు భాషలను బోధిస్తూ ఉంటారు. అటువంటి వారికి, ఇంగ్లీషుభాష, Science మొదలగు subjects తో కూడిన S S L C పరీక్ష పాసు కావాలి అనవసరమేమో. కనుక వారికి ఈ qualification వుండాలనే condition రద్దు చేయకూడదా?

The Hon Sri S B P Pattabhirama Rao —ఈ తెలుగు పండితులలో రెండు grades ఉన్నాయి. First grade, Second grade అని ఉన్నాయి. First grade పండితులు, IV Form, V Form, School Final classes కు teach చేయాలి. ఈ higher forms కు బోధించేటప్పుడు ఇంగ్లీషులోనుంచి తెలుగులోకి, తెలుగులోనుంచి ఇంగ్లీషుకు translation వగైరా చేయవలసి ఉంటుంది. అటువంటప్పుడు, వారికి ఇంగ్లీషులో జ్ఞానము ఉంటేతప్ప, first grade పండితులుగా వేయడానికి వీలుండదు. కనుక first grade పండితులుగా వేయాలంటే School Final knowledge ఉండాలి, School Final పరీక్ష అయినవారినే appoint చేయాలి అనేదేమీలేదు. పండితుడుగా చేరిన తరువాత School Final పరీక్ష ప్రయివేటుగా పాసు అయితే, అటువంటి వారికి first grade ఇస్తున్నారు.

Sri S Narayanappa —ఈ తెలుగు పండితుల విషయంలో ఇంగ్లీషు పరీక్ష pass కావాలనేటటువంటి నిర్బంధన లేకపోయినా, ఈ S S L C పరీక్షకావాలి అనేది తీసివేయడానికి ప్రభుత్వము పూనుకుంటుందా. అది ఎంతకాలంలో చేస్తారు దీన్ని గురించి చాలాకాలముగా ఆందోళన ఉన్నది కాబట్టి వెంటనే చర్య తీసుకొని పండితులకు ఈ సౌకర్యము కలుగజేస్తారా?

The Hon Sri S. B P Pattabhirama Rao —నేను చెప్పింది వారు అర్థం చేసుకోలేదనుకుంటాను మళ్ళీ చెప్పుతాను Grade I పండితుడుగా ఉండడానికి School Final పరీక్షకావాలి Grade II పండితులుగా ఉండటానికి, ఇది అవసరం లేదు First grade పండితుడు higher Forms కు teach చేయాలి. కనుక వారికి general knowledge of all subjects, English knowledge ఉండాలి. అందుచేత first grade పండితులకు School Final పరీక్షను నియమించడం అవసరమని నా అభిప్రాయము.

Sri K Govinda Rao —ఈ తెలుగు పండితులలో చాలామంది వయోవృద్ధులు ఉన్నారు. అటువంటి వారినిమరల School Final పరీక్ష pass కమ్మనడం ఏమి భావ్యం. అటువంటి వారికి కొంత శిక్షణ ఏదైనా యిచ్చి ఒక test పెట్టవచ్చు. అంతేగాని, వారికి మరల School Final పరీక్ష పెట్టి ఖచ్చితంగా 35 మార్కులు అన్నిటిలోను తీసుకురావాలనేది ఏమి సబబుగా ఉంటుంది, దీనికి ఏమంటారు మంత్రిగారు?

The Hon Sri S. B. P Pattabhirama Rao.—ఏమంటాను నేను! ఏమి అనను. కాని first grade పండితుడుగా ఉండడానికి మాత్రము ఆ qualification అవసరం. అటువంటివారినే appoint చేస్తామని అంటాను.

Sri V. Sri Krishna —Higher Forms లో English teachers కూడా ఉన్నారు. అటువంటప్పుడు, ఏదైనా తర్జుమాలు చేయవలసి ఉంటే, వారు చేయగలరు.

అందుచేత తెలుగు పండితులు ఇంగ్లీషు నేర్చుకోవలసిన అవసర మేమో తెలియడంలేదు. అసలు ఈవేళ మాతృభాషలో విద్య నేర్పేవారు కూడా పరభాష ఇంగ్లీషు నేర్చుకోవలసిన దుర్గతి యింకా ఎంతవరకు ఉంటుందో సెలవిస్తారా ?

The Hon Sri S B P Pattabhirama Rao —ఇప్పుడున్న standards ప్రకారం నడవాలంటె ఆయా subjects చెప్పడానికి, కొన్ని నియమాలు, prescriptions పెట్టారు. ఆ standard కు తగినట్లుగా, కొన్ని డిగ్రీలు ఉండాలని, కొన్ని పరీక్షలు pass కావాలని, నియమించారు ఇప్పటికే విద్యార్థుల standards చాలా poor గా ఉన్నాయని, Secondary Education Committee వారైతే నేమి, మరొక కమిటీ వారైతేనేమి చెప్పతున్నారు. ఆ standards ను tighten చేయాలంటే, sufficient qualification ఉన్నవారిని ఉపాధ్యాయులుగా వేస్తేనే సరిపోతుంది. ఈ విషయంలో ఏమాత్రం relax చేసినా అది సరియైన పద్ధతి కాజాలదని మనవిచేస్తున్నాను.

DISTRIBUTION OF FERTILISERS TO THE RYOTS IN THE STATE

* 22 Q. Sri S Vemaiah Will the Hon the Minister for Local Administration and Agriculture be pleased to state–

(a) the manner in which the fertilisers are distributed to the ryots (Agriculturists) in the State now, and

(b) whether there is any preferential treatment for poor ryots?

The Hon Sri P. Thimma Reddi —

(a) The distribution of Ammonium Sulphate in the State during the current year (1954) has been entrusted to eight Tender Firms approved by Government and Co-operative Societies selected by the Registrar of Co–operative Societies (Andhra). In 9 of the 11 districts both Tender Firms and Co–operative Societies operate side by side, within the remaining 2 districts (Anantapur and Kurnool) the distribution is entrusted to Co–operative Societies only. The Tender Firms sell the manure through their agents in the districts.

(b) No Sir.

(a) రాష్ట్రంలో ఎరువుల పంపకానికి ప్రతిజిల్లాలోను Co-operative Societies కు అవకాశం యివ్వబడింది. ఈ శాసన సభ్యులతోపాటు, కొంతమంది వ్యాపారస్తులకు కూడ ఈ ఎరువుల పంపకానికి అవకాశమివ్వబడింది. ఈ పంపకం ఏర్పాటులో, రాష్ట్రంయొక్క అవసరాన్నిబట్టి ఎంత కావలెనో అంత సింద్రీఫ్యాక్టరీకి మనప్రభుత్వము తరపున indent చేస్తాము. తరువాత అక్కడనుంచి సరుకు వస్తావున్నట్లుగానే, ఏయే ప్రాంతానికి ఎంతెంత అవసరమో, దానిని Co–operative Societies, వ్యాపారస్తులు ఏజంట్లను Sub-stations ను పెట్టి పంపకం చేస్తున్నారు.

(b) బీదరైతులకు ప్రత్యేకముగా ఏమి ఏర్పాట్లు చేయలేదు.

2nd November 1954]

Sri K Subba Reddi — Agricultural Department రెండు, మూడు రకాలయినటువంటి ఎరువులను పొలాలకు వేయమని చెప్పతుంటె, ప్రభుత్వము ప్రస్తుతము ఒకే రకమైన ఎరువును supply చేయుచున్నది. దాన్ని మీరేమైనా గమనించారా అని అడుగుతున్నాను.

The Hon Sri Thimma Reddi — ఆ information పూర్తిగా మాకు దొరకలేదేమో అని అనుకుంటాను. వాళ్ళయిష్టంవచ్చిన ఎరువులు కొనుక్కోవచ్చు. ఒక కోటి 25 లక్షల రూపాయలవరకు రైతులకు వాళ్ళ వాళ్ళ acreage ని బట్టి, విస్తీర్ణమును బట్టి అప్పులుగా ఇస్తున్నారు. కాని ఒకే ఎరువును తీసుకోవలెనని ఎక్కడా ప్రత్యేకంగా లేదు.

Sri K. Venkaiah — ఇప్పుడు ఈరసాయనిక ఎరువులు రైతాంగానికి అందక చాలాయిబ్బంది పడుతున్నారు. అందులో Department వారు అప్పులు యిచ్చేవిషయంలోకూడ, ఏదో ఒకచోట ఉన్నటువంటి డిపోలకు వెళ్లండి అని చెప్పడం, అక్కడవాళ్లు యివ్వకపోవడం, ఇవ్వడంలోకూడ చాలాఆలస్యం కావడం జరుగుతూ, చాలా ఇబ్బంది పడేపరిస్థితిలో ఉన్నారు. రెండవవైపున ఆ డిపోలన్నికూడ, రు. 35½ కు అమ్మవలసినట్టి దానిని రు. 39, 40, 42 దాకా అమ్ముతున్నారు. ఈ పరిస్థితిని గమనించి, దీనిని అరికట్టి రైతాంగానికి ఇవి సక్రమంగా అందించటానికి చర్యలు తీసుతుంటుందా ?

The Hon. Sri P Thimma Reddi — ఈ యేడు ఎరువులపంపకం కొంచెం బాధకరంగా ఉన్నది. మనకు కావలసినది కనీసం 79 వేల టన్నులైతే, ఈ సింద్రీ ఫ్యాక్టరీనుంచి 40 వేల టన్నులువచ్చేది కష్టంగావుంది. బేరంఅడగంగా, అడగంగా, ఇప్పటికేమో 65 వేల టన్నులదాకా వచ్చినట్లు కన్పిస్తున్నది. మన ఫ్యాక్టరీలలో తయారు అయ్యేదే కాకుండా, ఇతరదేశాలనుంచి 27 వేల టన్నులు దిగుమతి చేస్తున్నారు. ఈ మాసములో రాబోతున్నది.

రెండవది మీరుచెప్పిన ప్రకారం, ధరలు అక్కడకూడ హెచ్చుగా ఉండడం వాస్తవమే. కొంతమంది మామూలుగా loans తీసుకని, డిపోలలో ఎరువులుతీసుకని black market లో అమ్ముకోవడం జరుగుతోంది. అది మీకు తెలియదేమో మాకు తెలుసును. అదికూడ జరుగుతున్నది. కాని ప్రభుత్వము చేయగలిగింది. చేసింది డిపోలు open చేయడము. అప్పులు యిస్తున్నాము. మరి అక్కడక్కడ black market చేస్తున్నారంటే, దానిని పట్టుకునేదానికి, మీరు, ప్రభుత్వ ఉద్యోగస్తులు అందరూకూడ ప్రయత్నం చేయాలి.

Sri D. Dasaratharamaiah :— ఈ ఎరువుల పంపకంలో కొంతప్రదేశం సొసైటీలకు కొంతప్రదేశం ప్రయివేటు వ్యాపారులకు యిచ్చామని మంత్రిగారు సెలవిచ్చారు. సొసైటీలు ఉన్నప్రాంతంలో సొసైటీలు సరిగాపని చేయడం లేదనే అభిప్రాయంతో మంత్రిగారు ప్రయివేటు వర్తకులకు యిచ్చారా ?

The Hon. Sri P Thimma Reddi — లేదండీ ! ప్రతిజిల్లాలోకూడా షాపులుగాఉండాలనే కో ఆపరేటివ్ సొసైటీవారు ప్రయివేటుగాఉండే వాళ్లుయిద్దరూకూడా ఒకేచోట అమ్మడానికి ఏలాటి అభ్యంతరం లేండా చేశాము.

Sri K Rajagapala Rao — ఈ నచ్చిందే తక్కువగావుంటే ప్రయివేటు వర్తకులకు ఇచ్చినట్లయితే వారికున్న హైదరాబాదు మొదలైన రాష్ట్రాలకు పంపడానికి ప్రభుత్వం అనుమతిస్తున్నదని తెలుస్తున్నది. ఆలాంటివి ఏమైనా ఉన్నాయా?

The Hon Sri P Thimma Reddi — అట్లాగ హైదరాబాదు మొదలైన ఇతర రాష్ట్రాలకు పంపడానికి ఒప్పుకోలేదు. ఇతర రాష్ట్రాలనుంచి, ఎక్కువగావుంటే తెప్పించుకోడానికి మనం సిద్ధంగాయున్నాము

Sri Pagada Kotaiah — అధ్యక్షా! ఈ ఎరువుల పంపకంలో ఈ ఎరువులకు control rates ఉన్నాయి కదా. అటువంటప్పుడు black market రేటు ఉన్నాయి అని మంత్రిగారు సెలవిచ్చారు. అది ఏలా సంభవం? సహకార సంఘాలు ఉండగా మధ్య వర్తకులకు కూడా పంపకం ఒప్పచెప్పడంలో ఉద్దేశ్యమేమిటి? సహకార సంఘాలకు మాత్రమే పంపకం పూర్తిగా వప్పచెప్పటానికి ప్రభుత్వానికి అభ్యంతరం ఏమిటి?

The Hon Sri P Thimma Reddi—అయితే సహకార సంఘాలకు సంబంధించి మీకు ప్రత్యేకంగా చెప్పవలసింది లేదు. కొంతమందికు ఈ కో ఆపరేటివ్ సొసైటీలకు సంబంధించిన పని చేస్తుండేవారు కోటయ్యగారు. దీనిని healthy competition అంటారు. వాళ్లు, వీళ్లుకూడా పోటీపడుతుంటే తప్పులు జరుగకుండా ఉంటాయని, ఈ co-operative society లతో కూడా పోటీ private వ్యాపారస్తులకు మధ్య పోటీ అగత్యం ఏర్పడింది.

Sri A Venkata Rama Raju — సరుకు కావలసిన దానికంటె తక్కువగా supply అవుతున్నదని చెప్పారు కొద్దిగా వుంటేకూడా పోటీవుంటే ధర తగ్గుతుందని మంత్రిగారి అభిప్రాయమాండి?

The Hon Sri P Thimma Reddi — అయినా ధరలు తగ్గుతాయని కాదు. పోటీ ఉంటె ధరలు పెరగకుండా తప్పులు జరుగకుండా ఉపయోగపడుతుందని పోటీ పెట్టాము.

APPOINTMENT OF A DEVELOPMENT AND STATISTICAL OFFICER

* 23. Q – Sri Vavilala Gopalakrishnaiah Will the Hon the Chief Minister be pleased to state-

(a) Whether the Andhra State Government have appointed a Development and Statistical Officer, and

(b) If so what are his functions?

The Hon. Sri N. Sanjeeva Reddi

(a) Yes sir,

The correct designation of the officer is Development Commissioner and Economic Adviser to Government, and Ex-officio Additional Secretary to Government, Home Department.

(b) The officer is in charge of matters relating to Planning (including Five Year Plan), execution of Community projects and National Extension Service Scheme including Rural Welfare, Cottage Industries, Palm Gur Industry, Khadi and Women's Welfare and Statistics. The last item is dealt with by him as Economic Adviser to Government.

Sri Vavilala Gopalakrishnaiah :—ఆయన్ని ఈ Economic Adviser గార్ని మద్రాస్ స్టేటులో పనికిరానిదనే ఉద్దేశ్యంతో పంపించివేయడం, మళ్లీ వారిని మనం ఇక్కడికి తీసుకొనిరావడం జరిగింది. అచట పనికిరానివాడని మన ఆంధ్రదేశంలో ఎందుకయినా పనికివస్తారని తేసుకున్నారా? ఆతరువాత Additional Secretary post ఇచ్చారు Chief Secretary తరువాత cadre ఆయన అవుతాడా? ఈ రెండూ చెప్తారా?

The Hon. Sri N. Sanjeeva Reddi :—పనికిరాక పంపారని మద్రాసులో ఎందుకంటారో నాకు తెలియదు కాని ఇక్కడ పనికివస్తాడనే తీసుకొచ్చాం.

(2) Additional Secretary అంటే Chief Secretary తరువాత ఆయనే Chief Secretary అవుతాడనుకుంటున్నారు. కాని ఆ విధంగా ఎప్పుడూ కాదు. నరసింహంగారు Home Department లో Joint Secretary గా ఉన్నారు అంటే ఆయన Chief Secretary అవుతారని కాదు. అలాగ అవరు. Additional Secretary అంటే మిగిలిన Secretary లకన్న ఎక్కువ ఏమీ కాదు Secretary లకన్న కొంచెం తక్కువే. అంతేకాని Chief Secretary తరువాత ఆయనే Chief Secretary అని కాదు. Home Department లో నరసింహంగారికి Joint Secretary, నటరాజన్ గారికి Additional Secretary వాళ్లు మిగతా Secretary ల కన్న పైవాళ్లు కాదు. Secretary post కు additional అన్నమాట. Almost equal rank. ఇంకా కొంచెం తక్కువేనేమో కూడా.

Sri C. Pulla Reddi :—ఆ ఆఫీసరువారి పేరేమిటండి.

The Hon. Sri N. Sanjeeva Reddi :—ఇది ప్రశ్నలో లేదేమో, అయినా చెప్తాను. Dr. B. Natarajan.

Sri Vavilala Gopalakrishnaiah :—వారికి planning work కూడా ఇచ్చి ఉంటున్నారు. ఈ planning work ఈయన వచ్చిన తరువాత కుంటుపడి నడుస్తున్నదని ప్రభుత్వానికి తెలుసునాండి? దానికి కారణం ఈయనను వేసినందువల్లనేనని ప్రభుత్వానికి తెలుసునాండి?

The Hon. Sri N. Sanjeeva Reddi :—ఈ Planning శాఖ Development లో ఉండేది. అది అప్పుడు చాలా చురుకుగా నడపడం లేదని చెప్పి దానిని విడదీసి వేశాము. అప్పటినుంచి చురుకుగానే నడుస్తోందని, వారు వచ్చిన తరువాత ఇంకా ఎక్కువగా చురుగ్గా నడుస్తోందని అనుకుంటున్నాను.

[2nd November 1954

Sri K V S Padmanabha Raju —వీరిని contract basis మీద తీసుకొచ్చారా పర్మనెంటుగా తీసుకొచ్చారాండి?

The Hon. Sri N Sanjeeva Reddi —Contract basis మీదే మూడేళ్లకు.

FIRE ACCIDENTS IN THE STATE.

* 24 Q Sri S Vemaiah —Will the Hon the Deputy Chief Minister be pleased to state—

(a) the number of fire accidents that took place from 1st January to 30th June 1954 in the State, and

(b) the loss, if any?

The Hon Sri N Sanjeeva Reddi —

(a) The total number of fire calls excluding false alarms was 1033

(b) Property worth about Rs 27,85,430 and 9 human lives were lost

Sri S Vemaiah —May I know Sir, the kind of protection given to the victims of these accidents

The Hon Sri N Sanjeeva Reddi —ఎప్పుడైనా ఇలాంటి వార్త చేరిన వెంటనే fire engines ను ambulance ను పంపి వారికి కావలసిన సహాకారాన్ని యిస్తూ వుంటాము.

Sri T. Potha Raju :—అధ్యక్షా! ఈ fire accidents కు గురియైనటువంటివికొన్ని పూరిపాకలు. అవి తగులబడిపోయినట్లయితే ఇపుడున్న ప్రభుత్వంవారి ఆర్డర్ ప్రకారము హారిజనులకైతే 30 రూపాయలు, Non-Harijans కు 20 రూపాయలు యిస్తున్నారు. ఈ 20, 30 రూపాయలు నిజంగా సరైన సహాయం కాదనుకుంటా. అయినప్పటికీ పేదవాళ్ల పాకలు పోయినప్పుడు అంతా సమానంగా పేదవాళ్లయినప్పుడు, డబ్బు అందరికీ సమానంగా 30 రూపాయలు యిచ్చేటట్లు ప్రభుత్వం ప్రస్తుత order సవరిస్తారా?

The Hon. Sri N. Sanjeeva Reddi.—అదే యిపుడు సవరించాలను కొంటున్నాము. దానికి త్వరలో ఉత్తర్వులు జారీ చేయబడతాయి అనుకుంటాను. పేదవాళ్లందరికి సహాకారం చేయాలని, దానికి త్వరలో ఉత్తర్వులు జారీచేయాలని అనుకొంటున్నాము.

Sri T. Nagi Reddi:—ఏ ఏ జిల్లాల్లో ఎన్నెన్ని accidents జరిగాయో ఏమైనా చెప్పగలరా?

The Hon Sri N. Sanjeeva Reddi:—ఇప్పుడు తాత్కాలికంగా నా దగ్గర ఏమీ సమాచారము లేదు. కావాలంటే తెప్పించి సమాధానం యిస్తాను.

Sri G Latchanna —ఏటేటు ఈ fire accidents ఎక్కువవుతున్నాయా, తక్కువవుతున్నాయా? ఎక్కువైతే ఆ accidents ను తగ్గించడానికి ప్రభుత్వం ప్రత్యేకంగా ఏమి చర్యలు తీసుకుంటారు? పేదవారికి relief యిస్తున్నామంటున్నారు. కాని, అది వారికి సకాలంలో అందటంలేదు అందువల్ల relief వారికి సకాలంలో అందేట్లు అంటే 15 రోజుల లోపుగా వారికి relief ఇచ్చేదానికి ప్రభుత్వము ఏమైనా శ్రద్ధ తీసుకుంటారా?

The Hon Sri N Sanjeeva Reddi —ప్రతి సంవత్సరం ఒక సంవత్సరంకన్న ఇంకొక సంవత్సరం accidents తగ్గుతున్నాయా హెచ్చుతున్నాయా అనేది ఆయన మొదటి ప్రశ్న. ఈ విషయంలో comparative statistics లేవు నా దగ్గర Fire accidents ఎక్కువవుతూవుంటే వాటిని తగ్గించడానికి ఏమి చర్య తీసుకుంటున్నారు అంటే, ప్రతి ఒక్క తాలూకాకు fire engines పెట్టాలని అనుకొంటున్నాము. ఇంకా పెట్టలే. అలాగ fire stationsను ఏర్పాటు చేయడానికి ఇంకా కొంతకాలం పడుతుంది. ఆ విధంగా instructions యిచ్చాము. ఇక compensation యివ్వడం విషయంలో అసలు ప్రభుత్వంవరకు రావలసిన అవసరంలేదు. Accidents జరిగినచోట్ల 30 రూపాయలో 25 రూపాయలో compensation యివ్వమని ఆయా ప్రాంతాలలోని కలెక్టరులకు instructions పంపివున్నాము. అందుచేత వారే ఆ compensation యిచ్చేస్తారు. ఎక్కడైనా ఆలస్యం అయితే అలాంటి ఉద్యోగస్థులకు చెప్పి త్వరలో వారికి relief వెంటనే యిప్పించేటట్లు చేస్తాము. ఈ విధమైనటువంటి instructions ప్రభుత్వం, వారందరికీ జారీచేసింది.

CELEBRATION OF 'VANAMAHOTSAVA' IN EACH DISTRICT.

* 25 Sri S Vemaiah —Will the Hon the Minister for Local Administration and Agriculture be pleased to state—

(a) the amount sanctioned to celebrate Vanamahotsavams in each district, and

(b) whether it is a fact that the Vanamahotsavam has to be celebrated every year in the 1st week of July in the entire State?

The Hon Sri P. Thimma Reddi —

(a) A lump sum of Rs. 1,000/—was placed at the disposal of each Collector to meet the expenditure in connection with the observance of the National Tree Planting Campaign (Vanamahotsava) in 1954. The Government also sanctioned an additional allotment of Rs 500/— to the Collector, Kurnool for making special arrangments in the State Capital.

(b) Yes.

ఈ వనమహోత్సవానికి ప్రభుత్వం ప్రతి ఒక జిల్లాకు రు. 1000/—లను యిస్తున్నాము. కర్నూలు town కు మటుకు ఈ సంవత్సరం 5 వందల రూపాయలను కూడా యివ్వడమైనది. ఆ తరువాత ఏటేటా ఈ వనమహోత్సవం జరుగుతుందా అని అంటే జరుగుతుందని చెప్పుతున్నాను.

[2nd November 1954

Sri B. Sankarayya:—ఇప్పుడు వనమహోత్సవానికిచ్చే ఈ డబ్బు అంతా సద్వినియోగం అవకపోతుందా? ఏఏ జిల్లాలో గాని దుర్వినియోగం అయినట్లు వివరిస్తారా? అన్ని జిల్లాలలో కూడా జూలై నెలలోనే చెట్లు నాటించుచున్నారు. కొన్ని కొన్ని జిల్లాలలో నీరు లేకపోవుటచేత పాతించుతారా? కనుక ఈ డబ్బు ఇంకా సద్వినియోగం చేసే మార్గం ఆలోచిస్తారా?

The Hon. Sri P. Thimma Reddi:—డబ్బు అనేది ఎక్కడ ఏవిధంగా ఖర్చు పెట్టినా సద్వినియోగమే అవుతుంది. చెట్లను జూలై నెలలో నాటుతున్నారన్నారు. ఈ ప్రభుత్వం జూలై నెల్లో నాటుతుంది. ఇంకో ప్రభుత్వమైనా ఎంతా కాలంలో April నెలలో గాని, జూన్ నెలలో గాని నాటి ఉంచేదేమో తెలియదు. జూలై నెల వర్షాకాలం, ఋతువు ప్రారంభమై తొలి ముంగారి వానలు వస్తాయి. కాబట్టి అప్పుడు దానిని సద్వినియోగం చెయడానికి చెట్లను నాటుతారు. దానిని సద్వినియోగం చేస్తున్నారా అని అడిగారు. సద్వినియోగం చేయాలనే మేము ప్రయత్నిస్తున్నాము. కావాలంటే దగ్గిరలోనే ఉన్నది, క్రొత్తగా కట్టిన గవర్నమెంటు colony కి సాయంత్రం walking కు పోయి చూచినట్లయితే అది ఎంతవరకు సద్వినియోగం అవుతోంది అనేది కొంతమటుకు బోధపడుతుంది.

Sri G. C. Kondayya:—ఈ వనమహోత్సవానికి ఇస్తున్న డబ్బు మొత్తం దండగ అవుతున్నది అని నా అనుమానం. ఈ విధంగా కాకుండా forests చాలా దెబ్బ తింటున్నాయని తెలుస్తోంది. కాబట్టి forests లోనే ఎక్కువగా ఈ చెట్లువేస్తే forests అభివృద్ధి చేయడానికి వీలౌతుంది, ఈ డబ్బును పంచాయితీలకు, మునిసిపాలిటీలకు ఇచ్చినట్లైతే వాళ్లు బాధ్యతతో పని చేయడానికి వీలౌతుంది. ప్రభుత్వం ఈ విషయం ఆలోచిస్తుందా?

The Hon. Sri P. Thimma Reddi:—అడవులు చాలా పాడైపోయిన మాట వాస్తవం. అడవులలో కూడా ప్రతి సంవత్సరం కొన్ని వందల ఎకరాల ప్రాంతంలో చెట్లు నాటిస్తున్నాం. కాని ప్రజలనుంచికూడా ఈ విధమైన కొంత శ్రద్ధవస్తే బాగుంటుందేమో అన్న ఉద్దేశంతో Agricultural Department వారు Forest Department వారు నారుపోసి, మొక్కలను నాటుతున్నారు. కొన్నిచోట్ల పంచాయితీలు కూడా వారంతవారే ఉత్సాహంతో చెట్లను నాటుతున్నారు.

Sri G. Joseph:—అయ్యా, ఈ వనమహోత్సవానికి జిల్లాకి రు. 1000/—లు ఇస్తున్నాం అని అంటున్నారు. ఇందులో ఉద్యోగుల T. A ల క్రింద ఎంత అవుతున్నదీ చెప్తారా?

The Hon. Sri P. Thimma Reddi:—చూడబోయేవారికి కూడా T. A. ఇస్తే బాగుంటుంది. ప్రత్యేక ప్రశ్న వేస్తే జవాబు చెప్తాను.

REPRESENTATION FROM PULIDINDI FIELD LABOUR CO-OPERATIVE SOCIETY FOR GRANT OF LANKAS.

* 26 Q. Sri G Nageswara Rao — Will the Hon the Minister for Land Revenue be pleased to state—

(a) whether the Government have received any representation on 9th January 1954 from Pulidindi Field Labour Co-operative Society requesting to grant Kottavuta lanka, Northern lanka Southern lanka and Pedaravigadda lanka, and

(b) if so, the action taken thereon?

The Hon Sri K Koti Reddi —

(a) Yes

(b) As the Field Labour Co-operative Society was not willing to take the lankas on lease at the average rentals as required under the existing rules, the request of the Field Labour Co-operative Society was not complied with

(a) అవును.

(b) 3 సంవత్సరాల సగటు రెంట్ ఆ కోపరేటివ్ సొసైటీవాళ్లు ఇచ్చేదానికి ఒప్పుకోనందువల్ల ఇవి ఇతరులకు ఇవ్వడం జరిగింది.

Sri G Nageswara Rao·—Average rent చాలా ఎక్కువగా ఉందని 1953, ఆగస్టు వరదలవల్ల లంకలన్నీ ఇసుకతో మేటలేసి ఉన్నాయని అందుచేత తగ్గించమని సొసైటీవారు అడిగినారు. ఇది ప్రభుత్వంవారికి నేనుకూడా ఎన్నోసార్లు చెప్పియున్నాను. అయితే సగటు రేటు తగ్గించియివ్వడానికి ప్రభుత్వం ఎందుకు అంగీకరించలేదో చెప్తారా?

The Hon Sri K Koti Reddi:—చెప్పింది వాస్తవమే కాని, ఈ rent fix చేసినప్పుడు ఇదివరకు రైతులకు ఏలంపాట ద్వారా ఇస్తున్నాం. కొంతమంది పేద ప్రజలకు ఇవ్వడానికి ఏర్పాట్లు చేసినప్పుడు, 3 సంవత్సరముల సగటు rent ఇచ్చేవారికి మాత్రం ఆ కోపరేటివ్ సొసైటీ రిజిస్టరుచేసి, పేదవాళ్లుగా ఉన్నవాళ్లకు అది యివ్వాలని నిర్ణయం చేయబడ్డది. అది లేకుండాపోతే competition చాలా ఉంది. 100 ఎకరాలు ఉంటే ఎన్నో సొసైటీలవారు కావాలని అంటున్నారు. అందువల్ల ఏదో ఒక limit పెట్టుకొని చేస్తున్నారు. దానివల్ల వరుమానంకూడా రావాలికదా? ఇవన్నీ ఆ విధంగా చేసినమాట నిజం. దీనికిమాత్రం మేము పూర్తిగా rent ఇవ్వలేమని సొసైటివాళ్లు చెప్పారు. 4 వేలపైన ఇవ్వవలసినదానికి రు. 2,500/—లు మాత్రమే ఇస్తామని చెప్పారు. అందువల్ల వాళ్లకు ఇవ్వలేదు. వీరికి ఇంకా కొన్ని లంకలు 3 సంవత్సరాల సగటు rent కు ఇస్తాం అని చెప్పినాము. అవి వారికి ఇచ్చాం కూడా.

Sri P. Syamasundara Rao —అధ్యక్షా! ఈ లంకలు సొసైటీలు పెట్టుకొన్నటువంటి వాళ్లకు, హరిజనులకు, పేదవాళ్లకు అయితే ఎక్కువకు ఇవ్వడం, తదితర భూస్వా

ములకు, పట్టాదారులకు బొత్తిగా తక్కువకు ఇవ్వడం జరుగుతోంది. ఉదాహరణకు పెదమల్లంక అనే గ్రామాల స్వంత భూములు కలిగిన కొందరకు 6 వేలకు ఇచ్చారు. అదే పేదవాళ్లు, సొసైటీవాళ్లు అడిగితే 13 వేలు చెప్పారు. అందుచేత పేదవాళ్లకు, ధనికులకు రేట్లలో చూపించె భేదం తప్పని చెప్పాం. అందుచేత దీన్ని వెంటనే తొలగించడానికి ఎందుకు ప్రయత్నం చేయడంలేదు ?

The Hon Sri K Koti Reddi — పేదవాళ్లకు ఇవ్వకుండా, పేదవాళ్లకు ఇవ్వవలసినది మొత్తంగా ఇతర భాగ్యవంతులకు ఇచ్చారంటే మీరు తప్పు పట్టవచ్చును. ఆక్షన్ వేశాం, ఆక్షన్ వేసినప్పుడు ఒకసారి ఎక్కువ అవుతుంది. అందువల్ల మనం ఆక్షన్ పెట్టకుంటే విధిలేదు. ఆక్షన్ పెడితేనే దానివల్ల మనకు ఎంత అదాయం వస్తుందీ తెలుస్తుంది. తెలిసిన దానిపై అ మొత్తానికి ఇతరులకు ఇచ్చేదానికి బదులు పేదవాళ్ళకు ఇస్తున్నాం. దీనిలో తప్పేముంది ?

Sri M Hanumantha Rao —అధ్యక్షా ! మంత్రిగారు auction లో పేదవాళ్లకు ఇస్తున్నాం అని చెపుతున్నారు Auction లోనే ఎప్పుడూ పేదవాళ్లకురాదు. గత మూడు సంవత్సరాల auction తీసుకుంటే సుమారు భూస్వాములే auction లో ఎక్కువ పెట్టకలుగుతారు. అదే రేటుకు పేదవాళ్లకు ఇచ్చామని చెప్పడం అది పేరుకు ఇవ్వడం తప్ప ఏ విధంగాను పేదవారికి ప్రయోజనకారికాదు. అందుకని ఆ విషయం గమనించి పేదవాళ్లకు గిట్టుబాటు అయ్యేవిధంగా ఇస్తారా?

The Hon Sri K. Koti Reddi—మీరు చెప్పింది చాలా పొరపాటు. ఎందువల్లంటే ఇప్పుడుకూడా గోదావరి, కృష్ణ-గుంటూరు జిల్లాలలో లంకలలో చాలాభాగం ఈ labour co-operative societies తీసుకొంటున్నారు. ఈ 3 సంవత్సరముల average rent ఇవ్వడం వాళ్లకు గిట్టుబాటుగా ఉంది. వాళ్లు తీసుకుంటున్నారు. ఒకవేళ నష్టం వస్తే రెమిషన్ అడుగుతున్నారు, అది ఇస్తున్నాము.

Sri K. Venkaiah:—అయ్యా, వాళ్లకు నష్టంవస్తే రెమిషన్ ఇస్తాం అంటున్నారు. వాళ్లుపేదలు అని, labour society అని, దానిలోవచ్చే అయివేజుమీద వాళ్లు జీవించాలనీ వాళ్ల దగ్గరనుంచి 3 సంవత్సరాల average rent అనిగాని, వేలంపెట్టడానికి ప్రయత్నించడంగాని అన్యాయం అని చెప్పేది, ఇప్పుడైనా ప్రభుత్వం పరిశీలిస్తుందా ?

The Hon. Sri K. Koti Reddi:—ఎక్కడ అన్యాయం జరిగిందో నాకు తెలియదు. కాని యావత్తు భూమికూడా పోటీలేకుండా పేదవాళ్లకు ఇచ్చేకాలంవస్తే చేస్తాం. హెచ్చు తగ్గులను సరిచేసి ఒక average లో ఇవ్వడంలో తప్పేమీలేదు. అందువల్ల గవర్నమెంట్ కు వరుమానం వచ్చేప్పుడు ఆ వరుమానం సద్వినియోగం చేసి పేదలకు అనేక విధాల ఉపయోగిస్తున్నాం. గవర్నమెంట్ కు రెవెన్యూలేకుండా ఏమిటి చేసేది ?

Sri G. Nageswara Rao—ఇప్పుడు ఈ నాలుగు లంకలుకూడా ఎవరికి ఇచ్చారు? ఎంత మొత్తం ప్రభుత్వానికి వచ్చిందో చెప్తారా ? ఇప్పుడు ఆ నాలుగు లంకలు అసొసై ఇవ్వలేదని ఆ సొసైటీ average rent ఇవ్వలేదని చెప్పారు. అయితే ఎవరికి దాన్ని

ఇచ్చారు ? ఎంతమొత్తం వచ్చింది ? వీళ్లు ఇస్తానన్న మొత్తంకంటె ఎక్కువో, తక్కువో తెలియిస్తారా ?

The Hon Sri K Koti Reddi — Information లేదు. ఇతర నాలుగు లంకలు average కే తీసుకున్నారు. మీరు అడిగిన దానికి వేరే ప్రశ్నవేస్తేచెప్తాను

COMMUNICATION FROM GOVERNMENT OF INDIA REGARDING FOOD POSITION IN ANDHRA

* 27 Q Sri K Krishna Rao —Will the Hon the Minister for Finance and Law be pleased to state —

(a) whether it is a fact that the Union Government, as per the statements of the Union Finance Minister made during his tour in Andhra stated that since the food position in the country is rosy, no further investment on irrigation projects in Andhra is called for or desirable, and whether the Union Government informed the State Government that no subvention, grant or other help will be given to the State for taking up any irrigation schemes big, medium or small, and

(b) the steps that the State Government are taking to raise a State Development Loan, to tap the capital in Andhra, and utilise it for irrigation, electricity and industrial development of Andhra, instead of waiting for the financial help from the Union Government and at what stage the matter stands to-day?

The Hon Sri T Viswanatham .—

(a) No, Sir, no such communication has been received from the Government of India

(b) This year the Government of India decided that a National Plan Loan should be floated to meet the requirements of the Centre as also of the States. The response to the loan was satisfactory in Andhra. The State Government do not propose to raise any separate loan They are confident that all possible assistance will be given by the Centre for financing the irrigation, power, and other projects of the State Government included in the Five Year Plan.

(a) లేదు. ప్రశ్నలో చెప్పినట్లు Government of India దగ్గరనుంచి సమాచారం ఏమీ రాలేదు.

(b) ఈ సంవత్సరం National Plan Loan వసూలు జరిగిన సంగతి అందరికీ తెలుసు. దానిలో మన ఆంధ్ర దేశమునుంచి కూడా సంతృప్తికరంగా ఋణ మొత్తం వసూలు అయినది. ప్రత్యేకంగా ఈ State Government ఏవిధమైన ఋణంకోసం market కు

[2nd November 1954

శైలం దేరదు. మనకు కావలసిన irrigation, power Project లకు, Central Government తగినంత సహాయం చేస్తుందనే విశ్వాసం ఉంది మాకు

Sri K. Krishna Rao —ఇది గ్రాంట్ గానా లేక లోన్ గానా ? లోనే అయితే rate of interest ఎంత ?

The Hon Sri T Viswanatham —మనకు ఇచ్చేది అప్పు గానే. Subventions అనేది ఎక్కడా లేవు. బహుశా వడ్డీ rate 4% వరకు ఉంటుంది. ఒక్కొక్కప్పుడు 1/7%, 1/8% ఓ హెచ్చు కూడా కావచ్చు.

Sri K. Krishna Rao —ఇంతకంటె తక్కువ rate లో open మార్కెట్ లో రావడానికి వీలు లేదనే మీ అభిప్రాయమా ? ఇండియా గవర్నమెంటు 4% కు ఇస్తోంది.

The Hon. Sri T. Viswanatham — ఇంతకంటె తక్కువ రేటుకు వస్తుందని ఎలా నమ్మగలం ?

Sri K. Krishna Rao — గవర్నమెంటు ఫ్లోట్ చేస్తున్న లోను 4% కు కాదండీ ?

The Hon. Sri T. Viswanatham —ఇది అందుచేత మారుతోంటుంది. సెంట్రల్ గవర్నమెంటుకు హెచ్చు రేటుకు గిడితే మనకు కూడా హెచ్చు రేటు పడుతుంది. అప్పటి conditions వేరు. ఇప్పటి conditions వేరు.

Sri Vavilala Gopalakrishnaiah —అయ్యా, ఈ మధ్య ఆంధ్ర దేశంలో National Plan Loan వసూలు చేశారని చెప్పారు. Plan Loan కన్నా కూడా commission క్రింద ఎక్కువ డబ్బు వసూలు చేశారు. అది గవర్నమెంటుకు తెలుసునా ?

The Hon Sri T. Viswanatham—Commission క్రింద ఎవరు వసూలు చేశారో మాకు తెలియదు. కొంతమంది ఎప్పుడూ కూడా loan underrate చేసినవాళ్లు కొంత commission తీసుకుంటారు. అది banking విధానము.

Sri Vavilala Gopalakrishnaiah:— ఆ విధంగా తీసుకునేది కాదు. తాలూకా అధికారులు పూర్ణాలోకి పోయి, మీరు ఆ loan మొత్తం అంతా ఇవ్వవలసిలేదు, Bombay Banks లోని పెద్ద పెద్ద అంతా కొనడానికి తయారుగా వున్నారు, వడ్డీ తేడా మీరు యిస్తే మీపూరిపేర జమ వ్రాస్తామని చెప్పి, ఆ తేడా డబ్బు వసూలుచేసి, వాళ్ల పేరులో కొంత, గవర్నమెంటు పేరులో కొంత జమ వ్రాశారు. అందువల్ల, ఆ వడ్డీ విషయము ఏమైనా గవర్నమెంటుకు తెలుసునా అని అడుగుతున్నాను.

The Hon. Sri T. Viswanatham:—ఇందులో చాలా assumptions కనుపిస్తున్నాయి. ఆ question split up చేస్తే, ఒక్కొక్కటి, నేను మనవిచేస్తానని చెప్పుతున్నాను.

* Mr Speaker —Question No 28 will not be taken up to-day because the Minister for Public Health is not in town Question No 29 also will be taken up tomorrow

TOBACCO CULTIVATION IN THE STATE

* 30 Q Sri S Vemiah — Will the Hon the Minister for Local Administration and Agriculture be pleased to state

Whether it is a fact that the Government propose to restrict tobacco cultivation in the State ?

The Hon Sri P Thimma Reddi —The answer is in the negative

అధ్యక్షా, పొగతోటల క్రింద వుండే విస్తీర్ణాన్ని తగ్గించె ఆలోచన యేమీలేదు.

* Mr Speaker —The question hour is over to-day ten minutes in advance

There are some adjournment motions I am glad we are able to save ten minutes to-day The first is the adjournment motion of Sri Pillalamarri Venkateswarulu

Sri K Ramiah Chowdary —On a point of order, Sir ఇది యింతకు ముందుగానే చెప్పాలనుకున్నాను. నేను చేయి యెత్తి యెత్తి, చాలా బాధపడ్డాను. మామీద మీ దృష్టి పడటంలేదు. కాబట్టి, మీ దృష్టి పడేచోట కూర్చోమంటారా ? కూర్చో వద్దంటారా ?

II ADJOURNMENT MOTIONS

ASSAULT ON MEMBERS OF TENANTS CO-OPERATIVE SOCIETY, KOLLIPARA

Mr. Speaker Sri Pillalamarri Venkateswarlu will read his adjournment motion I want to hear the member for 5 minutes I have not decided either to admit or disallow it

Sri Pillalamarri Venkateswarlu . Mr Speaker, I move "That the business of the House do stand adjourned to discuss a matter of urgent public importance namely

"the negligence and failure of the Government to intervene effectively and take immediate steps in the matter of a serious assault on the members of Tenants' Co-operative society, Kollipara on 27-10-1954 by a group of persons led by Sri K Atchyutaramaiah of Munagalapalli Lanka, Krishna District, resulting in the death of Sri Pilli Subba *Rao*, a member of the society and serious injuries to Sri A. Yesudas and many others who are all members of the

Society, in their attempt to forcibly occupy the lanka lands which were under the possession and occupation of Kollipara Tenants Co-operative society, since years"

అధ్యక్షా ! ఇప్పుడిలా ముఖ్యమైన విషయంఅని, మీకు, మీద్వారా Home Minister గారికి తెలియజేస్తున్నాను. దీనిలో ప్రధానంగా వున్నటువంటి ముఖ్య విషయము యేమిటంటే, కొల్లిపరలోవున్న Harijan Tenants Co-operative Society వారు కృష్ణలో తేలిన లంకలను అనుభవిస్తూ, సాగుచేసుకుంటున్నారు. కాని అక్కడ వున్న భూస్వాములు K అచ్యుతరామయ్య మొదలైనవారు ఒక ముఠాగాచేరి, లంకభూములను హరిజనులనుండి కాజేయడానికి విపరీతమైన కుట్రలుపన్నుతూ వచ్చారు. ఈ సందర్భంలో ప్రభుత్వానికి అనేక petitions పంపించబడ్డాయి. గవర్నమెంటు యేవిధంగానూ జోక్యం కలుగజేసుకోలేదు. జోక్యం కలుగజేసుకోకపోవటంవల్ల, యీ భూస్వాములు ప్రభుత్వము తమవైపుననే వున్నారని, పోలీసులను కూడగట్టుకొని, వారిమీదికి దొమ్మిగా 27 వ తారీఖున వెళ్లారు. వెళ్లి, అక్కడ కొంతమంది గూండాలను తీసుకొని, దెబ్బలాట, rioting కలుగజేశారు. పిల్లి సుబ్బారావు అనే హరిజను నాయకుడు. యీ సొసైటీలో భాధ్యతగలవాడు, యీ ముఠాచేత చంపబడ్డాడు. తరువాత, A. ఏసుదాసు అనేటువంటి అతనికి కాలువిరిగింది. ఇందులో ఒకపార్టీ ప్రమేయం యేమీలేదని తెలియజేస్తున్నాను. యీ సొసైటీలో కాంగ్రెసుపార్టీకి చెందినవారున్నారు. కమ్యూనిష్టుపార్టీకి చెందినవారున్నారు. అందరికీ చెందినటువంటివారున్నారు కాని ప్రభుత్వము మాత్రము భూస్వాముల పక్షమువహించి, యెప్పుడూ ఆ భూస్వాములకే సహాయం చేస్తున్నారు. వీరందరికీ దెబ్బలుతగలటం, మనుష్యులు హత్యగావించబడటం యివన్నీ జరిగినవి. హత్యజరిగిన తరువాతకూడ ప్రభుత్వము నేటివరకు, యీ హత్యచేసిన వ్యక్తులనుగాని, దానికి బాధ్యతవహించిన వ్యక్తులనుగాని, K. అచ్యుతరామయ్యను, దీనితో సంబంధము వుండినదని యెంతోమంది చెప్పతున్నా అరస్టులుచేయాలనే ప్రయత్నంకూడా యిప్పటివరకూ జరుగలేదు. అందువల్ల, దీనివిషయం యిప్పుడు మీదృష్టికి తీసుకురావలసిన అవసరంవచ్చింది. దీనివిషయంలో ప్రభుత్వానికి అసలుబాధ్యత యేమైనావున్నదా? లేదా? డబ్బులేనివారికి కేసులుపెట్టి జయప్రదంగా నిర్వహించుకొనుటకు ఎంతవరకూ శక్తి వుంటుందో మీకందరికీ తెలును. ఒక murder case జరిగిన తరువాత, దానిని ఋజువు చేసుకొనడానికి private complaint పెట్టుకుంటే దాని వుపయోగము యెంతవరకు వుంటుందో నేను చెప్పకుండానే, మీకు గతంలో వుండేటటువంటి అనుభవంద్వారా తెలుస్తుంది. ప్రభుత్వబాధ్యత యేమైపోయింది. ఎన్నో దెబ్బలాటలు జరుగుతున్నాయి, ఎన్నో complaints వస్తున్నాయి. అట్లాంటప్పుడు పోలీసువారు జోక్యం కలుగజేసుకోవలసిన అవసరం వుందా? లేదా? ఈ tenants కు అక్కడవుండే భూస్వాములకు జరిగిన దెబ్బలాటలు, ఖూనీజరిగినాసరే ప్రభుత్వము నిద్దరపోతూ కూర్చున్నదంటే దానికి యేమనుకోవాలి? "ఖూనీ చేసినవారు దొరుకుతారా? వెంటనే దొరుకుతారా?" అని సంజీవరెడ్డిగారు చెప్పవచ్చు. దెబ్బలాటలు జరిగిన అనేకచోట్ల గుంటూరు జిల్లాలలో చూస్తున్నాం. వాటితో సంబంధం వున్నాసరే లేకపోయినాసరే 25 మందిని

వరుసగా arrest చేసి, జైళ్లలో పారవేయటం అన్నీ యిప్పటివరకు కలిగిన అనుభవం. అక్కడ ఖూనీలేమీ, యేమీలేదు, చిన్న దెబ్బలాటకూడాలేదు, వాళ్లే కొన్ని అత్యాచారాలు చేసినప్పటికీకూడా, కూలీలను arrest చేసి జైళ్లలో వేసినసంగతులు శ్రీ సంజీవరెడ్డిగారికి తెలుసు. కాని, యిక్కడకు వచ్చేసరికి భూస్వామి ఖూనీచేయించినా ఆయన దొరకలేదు, అతను కనపడటంలేదు అనిచెప్పి తప్పించుకొంటున్నారంటే, ఆ విషయం నాకు బోధపడటంలేదు.

ఇంకొక విషయం, అక్కడ చనిపోయిన వాని శవాన్ని తీసుకొనివెళ్లటకు, పడవల వారినికూడా కూడగట్టుకొని, ఎటువంటి సహాయంలేకుండా చేశారు. అందువల్ల, దీనిని జాగ్రత్తగా పరిశీలించమని, గ్రామాలలో అక్రమాలు జరుగుతూవుంటే adjournment తీర్మానం ప్రతిపాదించి వారితరఫున ఒక murder జరిగిందని ప్రత్యేకంగా చెప్పినా, ఇది చాలా, serious murder అని చెప్పినా చర్య తీసుకోకపోవడం అన్యాయం. శక్తిలేనటువంటి, బలం లేనటువంటి, అతిపేదజనం అయినటువంటి హరిజనులు మీంతా అక్కడ భూస్వామి గవర్నమెంటు మద్దతు యిస్తోంది. అక్కడ పోలీసులు యే విధంగా పనిచేస్తున్నారు అని ప్రభుత్వం విచారించలేదనే విషయాన్ని గుర్తించకుండా, ప్రత్యేకంగా అక్కడ జరిగిన అత్యాచారాలను సమర్థించటమే కార్యక్రమంగా పెట్టుకొని కూర్చుంటున్నది ప్రభుత్వం. పేదవారికి రక్షణలేదా? అంటే లేదనే చెపుతున్నాను. పోలీసు జోక్యం కలుగజేసుకోలేదనేది ఈ రోజున మేము తీసుకువచ్చి, మీయెదుట చెపుతున్నాము. దానిని యీ విధంగా కోర్టులద్వారా వేరొక విధంగా చూస్తామంటే అది నాకు బోధపడటంలేదు అందువల్ల, యీ శాసనసభలో యీ రోజున యీ adjournment motion తీసుకొని రావటం తప్ప, వేరే గత్యంతరము లేదని చెపుతున్నాను. దీనినిగురించి మీకు యెక్కువగా చెప్పవలసినదిలేదు. ఈ సమస్య adjournment motion కు అనుకూలమైన సమస్య కాదంటే, ప్రపంచంలో యెక్కడాకూడ యీ సమస్యకంటె adjournment motionకు అనుకూలమైనసమస్య వేరొకటిలేదని నేను ఘంటాపదంగామాత్రం చెప్పగలను. ఎందువలనంటే, murder జరిగి; 4, 5 రోజులైనప్పటికీ పోలీసులు అక్కడ ఎవ్వరినీ అరెస్టు చేయలేదు. మిగిలినచోట్ల చిన్న చిన్న దెబ్బలాటలు జరిగినప్పటికీ కూడా, వందలాది కూలీలను అరెస్టుచేసి, జైళ్లలో పారవేస్తున్నారు అలాంటప్పుడు దీని విషయంలో యెందువల్ల చేయలేకపోయిందీ, ప్రభుత్వం యెందుకు తప్పించుకుంటున్నదో నాకు బోధపడటంలేదు. అందువల్ల యీ adjournment motion ను తీసుకోమని సవినయంగా కోరుతున్నాను. దీనియొక్క ప్రాముఖ్యతను గుర్తించి మీరు దీనిలో వుండే విషయాలను పూర్తిగా గ్రహిస్తారని ఆశిస్తూ తప్పకుండా దీనిని admit చేయమని సవినయంగా కోరుతున్నాను.

The Hon. Sri N. Sanjeeva Reddi —అధ్యక్షా, ఈ insinuations అన్నిటికీ కొంచమైనా జవాబుచెప్పకుండా పోతేసరికాదు. వారికి కావలసినదీఅదే. ఇదిచదవటం ఇక్కడ యీ రకంగా ప్రభుత్వం యెన్నో హత్యలు చేయించినట్లు, యేదో ప్రభుత్వమే ఖూనీచేయించినదని, కొన్ని insinuations చేశారు. కాబట్టి, దీనివల్ల వారి purpose serve అయింది. ప్రభుత్వమే హత్యచేయించినదని అనుమానాలు కలుగవచ్చు. నేను ప్రభుత్వ

ప్రతినిధిగా చెప్పకపోతే, యివన్నీ నిజమేమోనని, యిది పత్రికలలో అచ్చు కావటం, అది ప్రజలు చదువుకోవటం, యీలాంటివాటికి ప్రోత్సాహం కలగటం జరుగుతుంది కనుక ..(Interruption)

Sri G Latchanna —Point of order, Sir ఈ విధంగా సమాధానం చెప్పటం అనేది, వారికి హక్కు లేదని నా మనవి కాదు. తమరు అది allow చేస్తే, సమాధానం ఇవ్వటం అనే సమస్య వస్తుంది కాని, ఆలాగున చేయకుండా సమాధానం రాదనే నా మనవి. అందుచేత, దానిని గురించి (Interruption)

Mr Speaker —The fear of the Hon Minister is that I might disallow the adjournment motion even without anything coming from him

The Hon Sri N Sanjeeva Reddi —అదే చెప్తున్నాను. నేను చెప్పవలసిన అవసరం వుంది. వారికి అదే చెప్తున్నాను. వారు చెప్పేవి అన్నీ చెప్పివేశారు. అది పొరపాటు. మేము యెవరో కూలీలను తెచ్చి, యెవరో పార్టీ క్రింద లేవదీసి చేస్తున్నట్లు ఆరోపిస్తున్నారు. ప్రతిరోజూ యెవరో రిపోర్టులు వస్తూనే వున్నాయి దినమూ ఖూనీలు జరుగుతున్నాయి. గ్రామాలలో చేలకో, పొలాలకో, స్త్రీలకో మరి దేనికో దానికి ఖూనీలు జరుగుతున్నాయి. ఖూనీ యిక్కడ కూడా జరిగివుండవచ్చు. ఏదో తగాయిదా వచ్చివుంటే, జరిగి వుంటుంది. కాని, యిది యెవరో ప్రభుత్వమే చేయిస్తున్నట్లు, యిందేదో జమీందార్లకు మద్దతు చేస్తున్నట్లు మాట్లాడారు. ఈ ప్రభుత్వం జమీందార్లను support చేస్తున్నదనేదానికి, ఖూనీకి యిక్కడ సంబంధము యేమి వచ్చింది. ఈ అన్యాయానికి సంబంధం యేమిటి? ఏదో ప్రభుత్వం అట్టి దేదీ లేదని చెప్తున్నాను. ఇది చాలా surprising గా వుంది, చాలా embarrassing గా వుంది అని సవినయంగా మీకు విన్నవిస్తూ, యెలాంటి లోపాలు లేవని, మీరు నిర్ణయించుకోనే ముందుగా దయచేసి తగు నిర్ణయం చేయవలసిందని నేను కోరుతున్నాను.

Sri Pillalamarri Venkateswarlu.—నేను చెప్పినదాని నంతాకూడా twist చేశారు. నేను చెప్పింది ఒకటి, అర్థంచేసుకున్నది ఒకటి. ఇంతవరకు ఎందువల్ల జోక్యం కలిగించుకోలేదని, వెంటనే ఏ ఒక్కరిని, ఒక్క పురుగును, కూడా అరెస్టు చేయలేదు అని నేను అనుకుంటున్నాను. ప్రభుత్వంపైన నేను insinuation చేయడములేదు.

Minister గారు Straight గా అర్థము చేసుకొని సమాధానము చెబితే సంతోషము. ఎందుకని పోలీసులు ఈనాటివరకు అరెస్టు చేయలేదు. దీనికి సమాధానం చెప్పదలిస్తే చెప్పుకోమనండి.

Sri G Nagabhushanam—On a point of order, Sir Is Sri Pillalamarri Venkateswarlu speaking in parliamentary language or insulting the Deputy Chief Minister. He has been offending him several times in the course of his speech. Is it parliamentary to speak like that?

2nd November 1954]

The Hon Sri N Sanjeeva Reddi —అధ్యక్షా! నేను మెరిట్సులోకి పోవడము లేదు. ఖూనీలు జరిగిన చోటుకు పోలీసులు పోయారు. నాకు రిపోర్టు పంపారు. కాని అరెస్టు చేయలేదంటే ఏమిటి. ఈ కేసులో ఎవరిని అరెస్టు చేయాలి? వెంకటేశ్వర్లును పడనివాళ్ళను పట్టుకొనివచ్చి అరెస్టు చేయడము నా వుద్దేశముకాదు. ఖూనీలు అసలు ఎక్కడ జరుగుతున్నాయో తెలుసుకొని విచారణ జరపాలి. వాళ్లు ఎక్కడకయినా ఏ అండర్ గ్రౌండుకో పోయివుంటారు. వాళ్లను ఎక్కడ వెతికి పట్టుకోవాలి. ఏదో ఇది పదో ఖూనీ జేశారని వారి స్నేహితులు చెబితేనే రైతాంగాన్ని అరెస్టుచేసి జైలులో పెట్టాలని వెంకటేశ్వర్లుగారు వూహించివుంటే అది సబబుకాదు. ఏ ప్రభుత్వముకూడా అంత తెలివితక్కువగా అరెస్టు చేయరు. విచారణలు జరిపి ఖూనీ చేసినవారేనా అని ఆలోచించితేగాని ఎవరిని అయినా అరెస్టు చేయడము జరగదు. ఇలాంటి ఖూనీ కేసులు ఎన్నో జరుగుతున్నాయి. మీ స్నేహితులకు, మా స్నేహితులకు అసెంబ్లీలో మన తత్వాలను గురించి తగాదాలు ఎందుకు, ప్రతి జిల్లాలోను అక్కడక్కడ అనేక ఖూనీ కేసులు జరుగుతున్నాయి. వాటి అన్నింటికి యడ్జర్న్మెంటు మోషనులు పెట్టే అసెంబ్లీని వాయిదావేస్తే ఇది డెమాక్రసి అవడానికి వీలుండదు.

ARREST OF CULTIVATORS OF FOREST LANDS IN KAMAPALLI RESERVE FORESTS.

Mr. Speaker —There is another adjournment motion and that is by Sri Vavilala Gopalakrishnaiah He will read it

Sri Vavilala Gopalakrishnaiah.—Mr Speaker, Sir, I move– "That the business of this House do stand adjourned to discuss a matter of urgent public importance, namely, the situation arising out of the arrests of poor cultivators of forest lands in Kamapalli reserve forests who are cultivating since ten years

అచ్చటివారు 10 సం॥ల క్రిందటనుంచి ఈ భూములను cultivate చేసుకొంటున్నారు. ఇందులో అనేక కుటుంబాలవారు దాదాపు బోధనాపురంవాళ్లు 95, గోపాలపురంవాళ్లు 50, కొల్లిపరవాళ్లు 55, అమ్మాజిగూడెంవాళ్లు 52, మెర్లంపూడి 48, మొత్తం 310 కుటుంబాలవాళ్లు 11 వందల ఎకరాల భూమిని 10 సం॥ల నుంచి అనేక కష్టాలపడి సాగుచేసుకొంటున్నారు. ఆ సంవత్సరానికి, ఆ సంవత్సరము శిమిషను తీసుకుంటూ సాగుచేస్తున్నారు. ఈ సంవత్సరము అలాచేయ వీల్లేదని చాలా యిబ్బంది పెట్టారు. అందువల్ల ఈ సంవత్సరము 260 కుటుంబాల వారిని సాగుచేసుకోకూడదని నిషేధించడం జరిగింది. వ్యతిరేకించిన కొందరని అరెస్టు చేయుడం జరిగింది. గవర్నమెంటువారు ఈ విషయము గ్రహించారో లేదో అని భాద్యతగలవాళ్లు అంటున్నారు, కనుక ఇది చాలా ప్రమాదమైన స్థితికి వస్తున్నది. వాళ్ళ కష్టాలను గమనించి ప్రభుత్వం తగు చర్య తీసుకోమని adjournment motion తెస్తున్నాను.

Mr. Speaker:—The matter does not involve anything more than the ordinary administration of law. So the motion is disallowed.

[2nd November 1954

ANDHRA—ORIYA CLASH IN PARLAKIMEDI

Mr. Speaker —Sri L Lakshmana Das will read his motion.

Sri L Lakshmana Das —Mr Speaker, Sir, I beg to move- "That the business of the House do stand adjourned to discuss a definite matter of urgent public importance namely, the situation that arose consequent upon the rioting, looting, arson, affecting the Andhra residents in Parlakimedi

On 29-10-1954 there was rioting and looting of Andhra shops in Parlakimedi as a result of the Oriya-Telugu feeling in that border area and mass arrests of Andhras in Parlakimedi are being made by the Parlakimedi Police causing great fear and agitation in the Andhra areas. All communications to Parlakimedi and Andhra pockets in Orissa in that locality are cut off The Andhra officers residing in Parlakimedi are by a curfew order prevented from moving out of Parlakimedi to attend their offices in Patapatnam"

Mr. Speaker—I hold there is a prima facie case. I want to see how many members will be in favour of leave being given.

All the hon Members are in favour of this adjournment motion.

We will take it up after the usual business of the House I will give half an hour for this motion.

ఇప్పుడే adjournment motion చర్చకు తీసుకోవాలని కాదు. సాయంకాలం నాలుగు గంటల తరువాత అని ఉన్నది.

We will adjourn the business of the House for half an hour at four o'clock

I am getting the names of members who want to speak. Yesterday I requested hon Members to send in names. I received only a few names yesterday, but to-day I have received as many as fifty names.

The Hon. Sri N. Sanjeeva Reddi:— Why not we take up the adjournment motion at the end of the business of the day.

Sri T. Nagi Reddi.—I think immediately after we close the business of the day, that is, after 5-30 we can take it up.

Mr. Speaker:—After 5-30 p. m. only I will touch this motion. If you think half an hour is enough, all right I have no objection.

Sri G. Latchanna:—ఈ మోషనును శాసనసభ కార్యక్రమము నిలుపు చేయకుండా కార్యక్రమము అంతా అయిన తరువాత చర్చించవచ్చు. లేకపోయినట్లైతే శాసనసభ నిలుపుచేయవలెను. ఈ సమస్యను చర్చించడానికి శాసనసభను సాయంత్రము వరకు పోస్టుపోనుచేస్తే బాగుంటుందందరకు.

Mr. Speaker:—శాసనసభ లోనికి, వచ్చేవరకే మీ యిష్టము. వచ్చిన తరువాత నేను వదలందే పోవడానికి వీల్లేదు. (Laughter)

2nd November 1954]

III. DISCUSSION ON THE GOVERNOR'S ADDRESS

* Mr Speaker —The House will now proceed to the next item in the agenda, namely, debate on the Governor's address.

Sri K V Vema Reddi —అధ్యక్షా! నిన్నటి దినము నుండి గవర్నరు అడ్రసుపై చర్చ సాగిస్తున్నాము. వరదాచారిగారు ప్రవేశపెట్టిన Thanksgiving motion ను సమర్థిస్తూ కొన్ని విషయాలు చెప్పతలచుకొన్నాను. మన రాష్ట్రం ఒక సంవత్సరం క్రిందట ఏర్పాటు కాబడినది ఎట్టి పరిస్థితులలో ఏర్పాటు అయినది అందరకు తెలుసును. మనకు ఎన్నో కష్టములు ఉన్నవి. రాష్ట్రా లన్నింటిలో మనది చిన్న రాష్ట్రం. ఈ చిన్న రాష్ట్రములో ఒక ప్రభుత్వం ఏర్పాటు చేసి ప్రకాశం గారి నాయకత్వాన ఈ ప్రభుత్వ రథాన్ని జయప్రదముగా ఇన్ని ఇబ్బందులు ఉన్నప్పటికి ఇతర రాజకీయ పార్టీల సహకారంతోటి సాగిస్తున్నామంటే మన కందరికు సంతోషమే. ఒక్క ప్రతిపక్షానికే కాదు, అన్ని పార్టీలకు కూడా ఇది సంతోషకరమైన విషయము. ఇబ్బందులు, కష్టములు ఎన్నో ఉన్నవి. అయినప్పటికి ఈ 12 నెలలలో కొంత కార్య క్రమము సాగిస్తున్నాము. నిన్నటి దినము అనేకమంది ప్రభుత్వాన్ని విమర్శించారు. ప్రతిపక్ష నాయకులు కొంతమంది విమర్శించారు. అయితే మంచి పనులు చేసినప్పుడు హర్షించాలి. కొంతవరకు మంచి పనులు చేసినప్పుడు అభినందించకపోతే ప్రభుత్వానికి జిగుప్స, నిరుత్సాహము కలుగుతుంది. ఒక స్థిరమైన ప్రభుత్వమునకు దోహదము ఇవ్వవలెను. కనుక ప్రతిపక్షము వారే కాదు ప్రజాస్వామ్య సిద్ధాంతములలో నమ్మకము ఉన్న వారందరు ఈ ప్రభుత్వముతో సహకారము చేస్తే కొంతవరకు అభివృద్ధి సాధించినవారము అవుతాము. కొంత సాధించినామంటే నిజముగా అది చాలా ప్రశంశనీయమైన విషయము. అంతే కాదు విశాలాంధ్ర స్థాపనకై ప్రతిపక్ష సహకారముతో కృషిచేస్తూ ఉంది ఈ ప్రభుత్వం. ఈ ఉద్యమానికి ఎంతో ఉత్సాహం చేకూరింది. ఫజ్లాలి కమిషను ఎదుట ఒక నివేదిక సమర్పించింది. బళ్లారి విషయంలో కూడా ఎక్కువ శ్రద్ధ తీసుకొన్న దానికి నేను ప్రభుత్వానికి కృతజ్ఞత తెలుపుతున్నాను ఇంకా అనేక విషయాలు ఉన్నవి. ఏడాది లోపలనే పంచవర్ష ప్రణాళిక క్రింద ఎంతో కార్యక్రమము నకు పూనుకున్నది. ఒక్క ఎలక్ట్రిక్ స్కీములేకాదు, పెద్ద పెద్ద ఇరిగేషను ప్రాజక్టులు పూర్తి అయ్యేటట్లు ఉన్నవి. చిన్న చిన్న ప్రాజక్టులను కూడా ఈ పంచవర్ష ప్రణాళిక క్రింద చేర్చి డబ్బు లేనప్పటికి కేంద్ర ప్రభుత్వ సహాయముతో ఈ దినము పని సాగిస్తున్నది. నేను దానికి హర్షిస్తున్నాను. చిన్న చిన్న చెరువులు మరామ్మత్తు చేస్తున్నారు. ఎలక్ట్రిసిటీ గ్రామాలలో సరఫరా చెయ్యడానికి రు. 5 కోట్లఖర్చు అయ్యే స్కీము లను తయారుచేసి అమలులో పెట్టడానికి సిద్ధముగా ఉన్నాము. ప్రతి సంవత్సరము గ్రామాల అభివృద్ధికి విద్యుచ్ఛక్తి సరఫరాకు కేటాయించింది. ఇంకా ఎంతో కార్య క్రమము ఉంది. విద్యా వ్యాప్తికి కూడా ఎంతో కార్యక్రమము ఉంది. పంచవర్ష ప్రణాళిక క్రింద అన్ని స్కీములకు డబ్బు లేకున్నప్పటికి కేంద్రప్రభుత్వ ధన సహాయముతో కొంతవరకు పనిచేస్తూ ఉన్నది.

ఇంక విద్యా విషయములో కూడా ఎన్నో స్కీములను సాధించింది. ఈదినము రాయలసీమ చిరకాల వాంఛితము నెరవేర్చిందటే, రాయలసీమకు విశ్వ విద్యాలయము ఏర్పడిందంటే మన మందరము సంతోషించవలయును. శ్రీ వెంకటేశ్వర విశ్వ విద్యా

లయం స్థాపించే దానికి ప్రభుత్వమే కాదు ప్రతిపక్షమువారు కూడా సహకరించి ఎంతో కృషిచేసినారు. దానికి ప్రతిపక్షం వారికి కూడా అభివందనములు తెలుపుతున్నాను. అంతే కాదు విద్యా విషయములో కుప్పుస్వామి కమిటీ రిపోర్టు అంగీకరించింది. కాని దానిని అమలులో పెట్టడానికి కొంతవరకు కష్టముగా ఉంది. ఎందుకంటే డబ్బు చిక్కులు ఎన్నో ఉన్నవి. ఆ సిఫార్సులు అమలులో పెట్టేదానికి ఎన్నో కోట్ల రూపాయలు కావలెను. ఈ క్లిష్ట పరిస్థితులలో వాటిని అమలు పరచడం కష్టంగా ఉంది. అయితే ఒక సూచన మాత్రం చేస్తున్నాను అది ఏమిటంటే ఈ ఉపాధ్యాయుల జీతములు కొంతవరకు హెచ్చు చేయవలయును. ఎందుచేతనంటే ఈనాడు ఉపాధ్యాయుల స్థితి చాలా దుర్లభముగా ఉంది, వారి స్థితి కొంతవరకైనా బాగుపరచవలెనంటే వారి జీతనములను హెచ్చుచేయవలయును.

ఇంకొక విషయం; ఈ దినము ప్రకాశం పంతులుగారు 10 రూపాయలు అంతకు తక్కువ శిస్తు చెల్లించే వారికి శిస్తు మినహాయింపు చేశారు అంటే పేద రైతులకు ఎంతో సహాయము చేసినారన్నమాట. ఇంక భూసంస్కరణల విషయములో కూడా భూసంస్కరణల సంఘం ఏర్పాటు చేసినారు. కంపోజిటు స్టేటులో సుబ్రమణ్యం కమిటీ, కుమారప్ప కమిటీ ఇంకా ఎన్నో కమిటీలు ఏర్పాటు చేసినారు. మన ప్రభుత్వం కూడా ఒక కమిటీని ఏర్పాటు చేసింది. ఒక రిపోర్టు ప్రభుత్వానికి అందచేయబడుతుంది. ప్రభుత్వందానిని త్వరలో ఆచరణలో పెటుతుందనుకుంటున్నాను. ఎందుచేతనంటే ఈ దినము దేశములో ప్రతి రాజకీయ పార్టీ కాంగ్రెసే కాదు, ఇతర పక్షాలు కూడా భూవిధానములో మార్పురావలెనని అంటున్నారు. మరల భూమి పంపకం కావలెను. పేద ప్రజలకు భూమి కావలెనని గొప్ప ఆందోళన ఉంది. ఈ ఆందోళనకు అనుగుణముగా త్వరలో కమిటీ శిఫార్సులు 'పంపుతుందని దాని ప్రకారం కొద్దికాలంలోనే ల్యాండు రిఫారము గూడా ఆచరణలోనికి వస్తుందని నేను ఆశించుచున్నాను.

ఇంక బంజరు భూముల విషయమై కొంతవరకు ఒక ప్రణాళికను తయారుచేసింది. ఒక పథకము తయారు చేసుకొని ఆచరణలో పెడుతున్నది. భూములు లేని వారికి భూములు ఇప్పించడం జరుగుతుంది. కొన్ని లోపాలు ఉండవచ్చును. అక్కడక్కడ ప్రజల కష్టాలు మనకు కూడా తెలియకుండా వుండవచ్చును. ప్రతి పక్షమువారు కూడా కొన్ని సూచనలు చేస్తే చాలా సంతోషము. బంజర్ల పంపకంలో అక్కడక్కడ అన్యాయం జరిగితే దానిని ప్రభుత్వ దృష్టికి తీసుకురావలెను. పంపక విధానము ప్రభుత్వం అంగీకరించింది. ప్రతి పక్షమువారు కూడా అంగీకరించాలి. ప్రభుత్వం ఏమి చేస్తున్నది, ప్రతిపక్షము వారే కాదు, ప్రజలు కూడా గుర్తించవలెను. ఈ దినం ప్రభుత్వంలో లోపములు ఉండవచ్చును. లోపములను సవరణచేసే బాధ్యత మనమీద కూడా ఉంది.

Accommodation విషయం కొంత చెప్పదలచుకున్నాను. ఆంధ్ర రాష్ట్రం ఎన్నో ఇబ్బందులతో స్థాపించబడింది. గృహవసతులు లేక చాలా ఇబ్బందికరంగా వున్నది. ఉద్యోగస్థులకు ఇతరులకు కూడా ఈ వ్యవధిలోనే ఎన్నో భవనాలు కట్టించారు శాసన సభ్యులకు మాత్రం ఎంతమాత్రం సౌకర్యాలు లేవు. శాసన సభ్యులు ప్రజాప్రతినిధులు వారికి కొంతవరకు సౌకర్యాలు వుండాలి. హాస్టలు జీవితం చాలా దుర్భరంగా వున్నది. నీళ్లు లేవు. ఎన్నో ఇబ్బందులకు గురి అవుతున్నాము. కర్నూలు రావాలంటే ఎంతో బాధవస్తోంది. ఎప్పుడూ ఇండ్లకు పోవాలని ఆతురత పడుతూన్నాము. ఎన్నో ఇబ్బందులకు గురి అవుతున్నాము.

2nd November 1954] [Sri K V. Vema Reddi]

ప్రభుత్వం కొంతవరకు తాత్కాలిక భవనాలైనా కట్టించి కొన్ని సౌకర్యాలు చేయాలి అని నా విన్నపం.

* Sri Vavilala Gopalakrishnaiah —అధ్యక్షా! గవర్నరు ఉపన్యాసంలో మనకు progress చాలా వుంది. తొమ్మిది పేజీలనుంచి 19 పేజీలకు వెళ్ళాము. ఇదే progress గా లెక్క వేయవలసి వుంటుంది. ప్రధానంగా మన అందరిముందు, భారత దేశం ముందు ప్లానింగువుంది. సుఖ శాంతుల కోసము democracy లో వేసే planning democracy అమలు జరుగక పోతే ప్లానింగే అమలు జరుగదు అసలు ప్రజాస్వామికం అమలు జరుగుతోందా ?

పంచవర్ష ప్రణాళికలో ఏమిచేస్తున్నారో చూద్దాం. ప్రజాస్వామికం అమలు జరగడం అంటే ఆంధ్ర రాష్ట్రంలో శాసన సభ్యులు చేసిన తీర్మానాలను త్రోసి పారే యడం ప్రధాన భాగంగా ఆంధ్ర ప్రభుత్వ దృక్పథంగా కనిపిస్తోంది. బంజరు భూముల సమస్య ఇంతవరకు అమలుజరుగనే లేదు. చిన్న ఇండ్లలో వున్న వాళ్ళకు ground rents తగ్గించాలి అంటే ఇంతవరకు ఏమి అమలు జరుగలేదు. కృష్ణా జిల్లాలో రు 5800 లు ground rents వసూలు చేసే చోట్లు వున్నాయి. ఈ విషయం సుబ్రహ్మణ్యం కమిటీ రిపోర్టు - పార్టు II చదివితే తెలుస్తుంది. ఈ విషయంలో ఒక తీర్మానం చేసాము. అది అమలు జరుగలేదు. కాని ఒక ఘన కార్యం మాత్రం గవర్నరుగారు జ్ఞాపకం చేసారు. అందుకు వారికి నా అభివందనాలు.

" Democracy is the hardest of all forms of Government but it is the only system worthy of free men and women". ఇదే మనం కోరేదికూడా.

దీన్ని అమలు చేస్తున్నారా అంటే ప్రణాళికా నిర్వహణే అందుకు ఉదా హరణ. రాష్ట్ర కమిటీలు, జిల్లా కమిటీలు తాలూకా, గ్రామ కమిటీలు వేయబో తున్నాం అంటున్నారు. వీటిపని ఏమిటో ఇంతవరకు తేలలేదు. మరల సమావేశాలే లేవు. చేయవలసిన పని ఏమిటో ఇంతవరకు తేలలేదు. వాళ్లకు ఆదాయం ఎక్కడ నుంచి వస్తుందంటే దానికి జవాబు చెప్పలేదు. పంచవర్ష ప్రణాళిక ఎదో అమలు జరుపుతున్నాం అంటున్నారు. నిజమే ప్లానింగు కమిషను వారు ప్రక టించిన పంచవర్ష ప్రణాళికలో ఒకటి వివరంగా చెప్పారు. భూ సంస్కరణలు అమలు జరుగనిదే ప్లానింగు అమలుజరుగదని చెప్పారు. ఈ విషయాన్ని ఆ ప్లానింగ్ కమీషన్ ప్రోగ్రెస్ రిపోర్టు 3 వ పేజీలో చెప్పారు. ఆంధ్ర రాష్ట్రం వగైరా రాష్ట్రాల్లో భూసంస్కరణలు ఏమి చేయలేదని రిపోర్టులో వ్రాశారు.

ప్రాజెక్టుల విషయం తీసుకుంటే నందికొండ ప్రాజెక్టు విషయం ఆంధ్రదేశం అంతా తహతహ లాడుతుంటే రోజు రోజుకు ఒక రిపోర్టు Central Government కు వ్రాయడం, వారిని అడికితే మీ గవర్నమెంటు ఫలానా ప్రాజెక్టు కావాలని చెప్పటు, ఏవో జాబితాలు మాత్రం పంపించింది అంటున్నారు. ఆంధ్ర ప్రజానీకం ఏమో వ్రాశాము అంటున్నారు. వ్రాస్తే ఎప్పటికి వస్తుంది - పంచవర్ష ప్రణాళిక అయిన తరువాత అమలు చేసే పని ఏమిటో బోధపడడం లేదు. ఖర్చు పెట్టాం అంటున్నారు. భూసంస్కరణల బిల్లు మీరు తీసుకరారా ? రాకపోతే మానిరి, నేను ఇచ్చిన Andhra Agrarian reforms Bill, శ్రీ బి. కృష్ణమూర్తిగా రిచ్చిన Limitation of land holdings Bill వీటిని అమలు చేస్తారా అంటే సెక్షను 207 తీసుకుని వీలులేదని కాలు

అడ్డం పెట్టారు. భూస్వామ్య సంస్కరణలు ఏమి జరుగుతాయో తెలియని స్థితిలో ప్లానింగు జరగడం అసంభవము. ఇరిగేషనుకు 60% ఖర్చు పెట్టాం అంటున్నారు. నిజమే మనకు allot చేసినదానిలో 60% ఖర్చు చేసారు. అయిదు సంవత్సరాల అనంతరం కాని అమల్లోనికి రాని పెద్ద ప్రాజెక్టు లేమీ లేవు ఈ చిన్న ప్రాజెక్టుల క్రింద 12000 ఎకరాలు సాగవుతాయి అనుకుంటే 2000 ఎకరాలు మాత్రమే సాగులోనికి వచ్చాయి.

కమ్యూనిటీ ప్రాజెక్టుల విషయం తీసుకు చూస్తే చాలా ఆశ్చర్యం వేస్తుంది. ఇందుకు ఇచ్చిన డబ్బులో మనకు ఉపయోగపడింది ఎంతఅంటే 25% మాత్రమే - అంత మాత్రమే పనిచేసారని ప్లానింగు కమిషన్ ఇచ్చిన రిపోర్టుబట్టి తెలుస్తుంది. ఈ ఖర్చు చేసిన దానిలో 52% ఉద్యోగస్థులకు మాత్రమే ఖర్చు చేసారు. ఇంక రోడ్ల విషయం.

మద్రాసు ప్రభుత్వం వేసిన పంచవర్ష ప్రణాళికలో రోడ్లు మాత్రం ముట్టుకోము, తక్కినవి ముట్టుకుంటాము అన్నారు. అందుచేత ఆరోడ్లగతి అధోగతి అయినది.

Five Year Plan of Andhra లో జిల్లాల వారిగా పంపకంలో 14 లక్షలు allot చేసాము అని చెప్పారు. ఇందులో saving ఎంత చేసారంటే, 14 లక్షలు allot చేస్తే 12 లక్షలు అందులో save చేసారు; అంటే ఖర్చు చేయలేదు. జిల్లా బోర్డులు తీసివేయ డానికి సూచన చేశారు.

రు 10 లు శిస్తు తగ్గించాము అంటున్నారు. చాలా సంతోషం. దానికి అభినందించని వారు లేరు. దీనికి 130 లక్షలు ఖర్చు అవుతుంది అంటున్నారు. వీళ్ళ లెక్కలు నిజమైతే 48 లక్షలకన్న ఎక్కువ నష్టంరాదు. మీరు తెచ్చిన Surcharge Bill ప్రకారం 8 లక్షలే ఆదాయం వస్తుంది.

కుప్పుస్వామి రిపోర్టును అసలు పరుస్తాం అని ఆ రోజున చెప్పి ఇపుడు 3 కోట్లు 4 కోట్లు ఖర్చు అవుతుంది అంటున్నారు. అది తప్పు. ఆరోజున work out చేసాము. Implement చేయడానికి 24 లక్షల నుండి 27 లక్షల వరకు అవుతుంది. చరమ దశకు వెళ్లి నప్పటికి S. S L C. వారికి ఉన్నత జీతాలు తీసుకుంటే నాలుగు కోట్లు రూపాయిలు అవుతుంది. వీటికి పన్నులు వేయబోతున్నామని పరోక్షపు పన్నులు వేయడానికి చూస్తున్నారు. ప్రభుత్వానికి ప్రజలు ప్రణాళికా పనులకు సహాయం చేయలేదని, డబ్బు ఇవ్వలేదని అంటున్నారు.

పాగాకు ఇండ్లలోపడి నిద్రపోతోంది. చైనానుంచి agreement రావడం మూలంగా సగం relief వచ్చింది. సత్తెనపల్లి తాలూకాలో 2 కోట్ల రూపాయల విలువగల పాటు పొగాకు విడుదల లేకుండా వుంటే అసలు నిత్యజీవితం నడుపడం, వ్యవసాయ పనులు చేసుకోవడమే కష్టమై పోయింది. ఇక ప్రజలు అధికంగా ఎటుల ప్రణాళికలకు సహాయం చేయడంలో నేకాదు ఎక్కడకు బైటకువస్తారు? ఆంధ్రదేశం మొత్తంమీద పాటు పొగాకు సమస్య తీవ్రంగావున్నది. హాస్టలు కడుతాం అంటున్నారు. హాస్టలు కట్టకపోతే నష్టంలేదు. హాస్టలు కట్టకండి, అసెంబ్లీ బిల్డింగు ఆపివేయండి, పెంన్నటి వానలకు కొంపలు లేనిపోయి వుంటే కట్టుకుకోడానికి సహాయం, బీదవారిండ్లు కట్టుకోను టకు స్థలం assignment చేయండి. ఇందుకు బదులు Co-operative societies రు. 15000 లు ఇస్తాము అంటున్నారు. వద్దనను కాని బీదప్రజల కోఆపరేటివ్ సొసైటీ నిర్మించండి. దానికిగాను యువాళ్ democracy work చేయడానికి కావాలి;

"In particular, we are fully seized of the importance of good, alert efficient, progressive and co-ordinated administration as a vital factor in sound and real development, and are therefore bestowing continuous attention on measures calculated to enhance promptness, efficiency and progressive spirit in all grades of the public services." అని గవర్నరుగారు అన్నారు.

సంవత్సరం అయిన తరువాత public life లో efficiency తీసుకురావలసిన ఆలోచన వచ్చినందుకు సంతోషం. కాని యివ్వాళ పరిపాలనా విధానంలో కాగితాలు యేమి అవుతున్నాయో తెలియడంలేదు. Administration లో ఎవరున్నారు ? Planning లో ఎవరున్నారు ? Planners కు plan వ్రాయడంమాత్రం తెలుసునని ఒప్పుకుంటాను. కాని ప్రభుత్వం భూస్వామిక విధానం రద్దుచేసి భూసంస్కరణలు అమలు పరిస్తేనేగాని ప్రజాసామ్యకం అమలుకాదు. ప్రజాస్వామికం అమలుజరగాలంటే భూస్వామిక విధానం రద్దు కావాలి, మార్పు రావాలి. లేకపోతే planning పెద్ద భూస్వాములకు, ఉన్నవాళ్ళకు సంబంధించినదే అవుతుంది. పేదవాళ్లకుపయోగపడేటట్లు యీ planning అమలు జరపాలంటే జిల్లా బోర్డులకు తిరిగి ఎన్నికలు జరపాల్సిన అవసరం వున్నది. ప్రత్యక్ష ఎన్నికలు జరిపి ప్రజాస్వామికాన్ని అమలుపరచే తాహతు యీ ప్రభుత్వానికి వున్నదో లేదో అన్నది అసెంబ్లీ నిర్ణయాన్ని అమలుజరిపే విషయం గవర్నరుగారి 18 పేజీల వుపన్యాసంలో లేకపోవడంతో బయటపడింది. రెండు మూడు బిల్డింగులు కట్టడమేనా ప్రభుత్వ కర్తవ్యం అని ప్రజలు అడుగుతున్నారు. ప్రజల్లో నిరాశ విపరీతంగా వున్నది. ఆంధ్ర అభివృద్ధికి కావలసిన planning తీసుకురావాలి. మొదటి Five Year Plan గడువు యింకా 1½ సంవత్సరాలు మాత్రమే వున్నది. దాంట్లో నందికొండ రాలేదు. గవర్నరుగారి వుపన్యాసానికి thanks చెప్పడానికి బదులు ఆ వుపన్యాసం చదవడం కష్టం అయినది.

Sri P Pundarikakshacharyulu—అధ్యక్షా! ప్రతిదినం మన రాష్ట్రమంత్రులు జిల్లాలమీదికిపోయి చేస్తున్నటువంటి విషయాలను 18 పేజీలలో వ్రాసి గవర్నరు గారి వుపన్యాసం చాల చక్కగా యిచ్చారు. సంజీవరెడ్డిగారు ఒక దగ్గర వుపన్యాసం యిస్తూ మేముకూడా డబ్బాలు వాయించుకోగలం అన్నారు. ఆ పనిని చాల చక్కగా నిర్వహించారు గవర్నరుగారు 18 పేజీలలో. ఇందులో కనపడుతున్నదేమంటే ఏమీలేదు, చాలచోట్ల రాళ్లు వేశాము అన్నారు. నెహ్రూగారు ఒక చోట మాట్లాడుతూ యీ రాళ్లు వెయ్యడం పని ఎక్కువయిపోయి నదగాని అవి అక్కడున్నాయో లేదో చూడడం లేదన్నారు. సంజీవరెడ్డిగారి portfolio police కాబట్టి పాతిన రాళ్లు పోకుండా అక్కడ పోలీసువాళ్లను ఏర్పాటు చేయవలసినదిగా కోరుతున్నాను. ఎందుకంటే ఉదాహరణకు మా జిల్లాలో రాజాం హైస్కూలు foundation stone 1944 సంవత్సరంలో అనాటి ఉమ్మడి మద్రాసు గవర్నరు ఆర్చిబాల్డునై వేశారు. ఆయన కొంతకాలంవుంటే ఆ పని జరిగివుండేదేమో. తరువాత 46 లో ప్రజాప్రభుత్వాలు వచ్చినవి. 52 లో ప్రజాప్రభుత్వం వచ్చింది. యిప్పుడు ఆంధ్రరాష్ట్రం వచ్చింది. దీని గురించి పనియేమీ జరగలేదు. ఆ రాళ్లు అక్కడ వున్నాయో లేవో తెలియని పరిస్థితి శోచనీయం. Irrigation projects కు

[Sri P Pundarikakshacharyulu] [2nd November 1954

foundation stones కే హెచ్చు ఖర్చు కనబడుతుంది గాని వీటికి బడ్జెటులో allotment లేదు. Supplementary budget యింకా రాలేదు.

The Hon Sri N Sanjeeva Reddi —అది budget లోకి వస్తుందో లేదో వారికి తెలియదు. అది budget లోకి రాదు. Special loans scheme లోనికి వస్తాయి. ఆ రాళ్ళపై పుకు వచ్చావో లేదో అప్పుడే మరచిపోయారు.

Sri P Pundarikakshacharyulu — అశోకుడు ఆయనచేసిన మంచి పనులను గురించి డబ్బా వాయించుకోలేదు. భోజరాజు తన మంచి కార్యాలగురించి డబ్బా వాయించుకోలేదు. ఇప్పుడుఅయితే మనకు యిట్టిపరిస్థితి వచ్చింది. మనది welfare state మన మంత్రులు రాజ్యం చేస్తున్నారు ప్రజల దైనందిన కార్యక్రమాల్లో వారికి వచ్చే కష్టనష్టాలు తీర్చడానికి ఎక్కువ ధనం ఖర్చుపెట్టవలసిన పరిస్థితిలో వారి కష్టాలు గురించి పేర్కొనకపోవడం శోచనీయము. 18 పేజీల రిపోర్టుచూస్తే మొన్న ఆంధ్రా coastal area అంతాకూడా పెద్దపెద్ద వానలు కురిసి—మరికొంతమంది amendments యిచ్చారు, నేనుకూడా యిచ్చాను—యిక్కడ దానివల్ల కల్గిన నష్టంగురించి ఒక విచార కరమైన మాటయినా తెలుపలేదు. అందుకు relief measures ఏమి చేస్తున్నారో తెలియదు. పని చేస్తున్నది చెప్పడానికి ఏమి సిగ్గు వచ్చింది. రాయలసీమలో వర్షం పడింది, పంటలు పండడానికి చాల అవకాశం కలిగింది అనే సంతోష వార్త చెబుతూ వారి విద్యుక్తధర్మాన్ని నిర్వహించుకున్న గవర్నరుగారు ఆంధ్రకోస్తలు ఏరియాలో ముఖ్యంగా శ్రీకాకుళంజిల్లాలో మొన్న 21 సెప్టెంబరున పడిన వానలవల్ల జరిగిన భీభత్సం flood havoc గురించి చెప్పలేదు? అలా చెప్పకపోవడం చాల విచార కరమైన సంగతి. ఎందుచేతనంటే పెద్ద వర్షాలుపడి wholesale గా యిండ్లు కూలి పోవడం ఆంధ్రదేశంలో ఎక్కడా జరుగనంతగా శ్రీకాకుళం జిల్లాలో జరిగినది. ఏమి relief చేశారో తెలియదు. అక్కడున్న Sub-Collector వారు కొద్దిగానైనా ప్రయత్నం చేసినందుకు వారిని అభినందిస్తున్నాను. Irrigation కు సంబంధించిన చెరువులకు చాలవరకు గట్లు తెగిపోయినవి. నిన్న రొక్కం లక్ష్మీనరసింహం దొరగారు చెప్పినట్లు టెక్కలి తాలూకాలో chain of tanks గట్లు తెగి నట్లు తెలుస్తున్నది. ఈ chain of tanks కు వెంటనే మరామత్తులు అవసరం కనీసం వీటిని దర్శించి ordinary and flood repairs చేయడానికి యిక్కడ ఏమైనా సిబ్బంది వున్నదాఅంటే లేదు. అక్కడ వారిని అడిగితే మీ మంత్రులను అడగండి staff తీసుకురండి డబ్బు తీసుకురండి పనిచేస్తాం అంటారు. ఈ విషయంలో లక్ష్మణదాసు గారు ఒక deputation కూడా తెచ్చారు. 54 వ సంవత్సరంలో, పర్లాకిమిడి ఎస్టేటులో అనేకచోట్ల చెరువుల మరమ్మతుకు సిబ్బందిలేదు. Sanction చేయాలి. పాలూరు ఎస్టే టులో 880 irrigation sources వున్నాయి. వీటన్నిటిని ఒక minor irrigation overseer manage చేస్తున్నారు. ఆయనకు యిచ్చిన jurisdiction పెద్దది అవడమే కాకుండా అపనికూడా చాలా కష్టంగా వున్నది. ఇదంతా విశాఖపట్నం, శ్రీకాకుళం జిల్లా శాసనసభ్యులందరికి తెలిసిన విషయమే. కనుక విశ్వనాధంగారికి చెప్పే మనవిచేయ నవసరం లేదనుకుంటాను. Flood Committee, Irrigation Committee, Develop- ment Committee వేశారు. మా జిల్లాలో Estates abolish చేసిన తరువాత వెద్దరకంచి తహసీలుదారులను వాళ్ళను increase చేశారుగాని రైతుల irrigation

sources కు flood repairs చేయడానికి తగిన సిబ్బంది వేయలేదని శ్రీ సున్నయ్య గారు చెప్పారు. ఎస్టేటు ఏరియా irrigation sources సక్రమమైన విధానంలో వుంచడానికి తగినటువంటి staff ను యివ్వవలసినదని నేను మనవిచేస్తున్నాను. తరువాత యీ వంశధార నాగావళినదులు పొంగినందువల్ల ప్రక్కగ్రామాలలోని valuable lands అవన్నీకూడా అందులోకి కొట్టుకుపోయినవి ముఖ్యంగా నాగావళి ఒడ్డున అల్లన, రేగడి గ్రామాలు కొట్టుకుపోయినవి దేముడుకూడా హరిజనులకు పేదలకు వ్యతిరేకంగా వున్నాడా అనిపిస్తున్నది. ఎందుచేతనంటే ఈ నదిఒడ్డున చాల హరిజనుల యిండ్లు కొట్టుకొని పోయినవి. వీటిని గురించి petitions పెట్టుకుంటే survey settlement అడ్డు వస్తుందని చెబుతున్నారు. ఈ House sites విషయంలో District Planning Committee వారికి యీ విషయమై ప్రభుత్వం ఆర్డర్సు యిచ్చి యీ నదిఒడ్డ నున్నటువంటి హరిజనులకు, పేదప్రజలకు యిండ్లవసతి కల్పించాలని మనవిచేస్తూ విరమిస్తున్నాను.

Sri B Krishnamurthi Rao —అధ్యక్షా! గవర్నరుగారు ఈ శాసనసభకు అందించినటువంటి సందేశాన్ని బలపరుస్తున్నాను. నిన్నటినుంచి ప్రతిపక్షంవారి వాదన లన్నీకూడ బాగావిని ఆలోచిస్తే, అందులో చెప్పుకోదగినటువంటి విమర్శ అంతగా కన్పడడంలేదని నా మనస్సుకు తోస్తున్నది ప్రభుత్వము చేస్తున్నటువంటి మంచిపనులు సమర్థించడం వారికి అలవాటు లేదు. లేక అది వారికి మంచిదికాదేమో అనుకొంటాను. కాని విమర్శించడంలోకూడ ఒక పద్ధతి, ఒక ఆచారము అనేది లేకుండా విమర్శించారు. ఈ ప్రభుత్వము చాలా మంచిపనులు చేసింది. అది గవర్నరుగారు తమ ప్రసంగంలో తెలపారు మొన్నమొన్ననే, ప్రతిపక్ష నాయకుడు, నాగిరెడ్డిగారు పత్రికలకు ప్రకటనలు ఇస్తూ, బంజరుభూముల సమస్య మేము పరిష్కరింపచేశాము, ఇంకా చాలా కార్యక్రమా లన్నీకూడా ఈ ప్రభుత్వంచేత మా బలాన్నంతా ఉపయోగించి మేము చేయించామని, ఇవన్నీ సాధించామని పెద్ద ప్రకటనలు చేశారు. పత్రికలలో ఏమో ఆవిధంగా ప్రకటనలు చేస్తూ, ఇక్కడేమో ప్రభుత్వము ఏమి చేయలేదు, బంజరుభూముల పరిష్కారం చేయలేదు. శాసనసభ చేసినతీర్మానాలను వేటినికూడ ఆచరణలో పెట్టలేదు, ఇది ప్రజాస్వామిక ప్రభుత్వము కాదు అని చాలా తీవ్రంగా మాట్లాడుతారు. ఇంకా ఎంతవరకు వెళ్లుతారంటే, మంత్రులందరిని జైళ్లలో పెట్టాలి అనేవరకు వెళ్లారు. ఎవరు అధికారంలో ఉన్నా ఈనాడు ఈ మంత్రివర్గము ఉన్నది, రేపు ఇంకోపక్షము అధికారంలో ఉండవచ్చు. ఎవరున్నప్పటికీ ప్రభుత్వంలో ఉన్నవారికికూడ ఒకపార్టీ ఉంటుందని వారే చెప్పారు. ఆవిధంగానే, ప్రభుత్వంలో మరొకరు ఉన్నప్పటికిని, వారికికూడ ఒకపార్టీ అనేది ఉంటుంది, వారు చెప్పినట్లు వింటారు. ఈ ప్రభుత్వము ఇక్కడికి రాకముందు ప్రజలకు కొన్ని వాగ్దానాలు చేశారు. మీరుకూడ ప్రజలకు కొన్ని వాగ్దానాలు చేశారు. ఎవరెవరు ఏవిధంగా చెప్పారో, ఆ మాటలపైన నిలబడుతారు, అన్నిపక్షాలవారుకూడ. ఇప్పుడు వీరికి ప్రధానంగా కనిపిస్తున్నవి మూడు, (1) బంజరు భూములను బీదలకు ఇవ్వలేదని (2) రాజకీయబాధితులకు బంజరులివ్వడం అక్రమమని, (3) కల్లుగీతవారికి వృత్తులు కల్పించలేదని.

Sri Pillalamarri Venkateswarlu— శాసనసభా తీర్మానాన్ని అమలుజరుపలేదని.

[2nd November 1954

Sri B Krishnamurthi Rao —అనేకమో [illegible] మాకు విమర్శకు [illegible] తప్ప మరేమి కీర్తు చెప్పలేదు. ఆ మధ్యలో [illegible] తీర్మానాన్ని పెట్టేస్తున్నారు [illegible] ప్రభుత్వంలో [illegible] ఉంటే నెగ్గం మకోవ్వండి. నెగ్గ మకోన్నట్టయితే, వంటనే [illegible] పెట్టనివ్వండి, ఎన్నికలలో నిలబడటానికి మేము సిద్ధంగా ఉన్నాము. ప్రతిపక్షంవారు, తాను [illegible] లాడేవారికి డబ్బుయిచ్చి ఎన్నికలలో గెలిపించుకొంటారేమో చూస్తాము, అయితే [illegible] సభ్యుడు చెప్పాడు ఈనాడు భూస్వాముల ఏజెంట్లు ప్రభుత్వపక్షములో ఉన్నారు, వీరందరు నియంతృత్వమును స్థాపించడానికి ఒక కార్యక్రమాన్ని ఇస్తున్నారని. ఈనాడు ప్రభుత్వము పదిరూపాయలకు లోపుగా చెల్లించే శిస్తులను రద్దు చేసిందంటే ప్రభుత్వంలో ధనవంతులయొక్క ఏజెంట్లు పనిచేస్తున్నారనడం ఏవిధంగా సమంజసంగా ఉందో అర్థం కావడంలేదు. ఇదే సమస్యపైన ఎన్నికలలో నిలబడటానికి మేము సిద్ధంగా ఉన్నాము. మీ పార్టీ సిద్ధాంతాలప్రకారం మీ ఆశయాలప్రకారం దేశంలో ఏవ్యక్తికీ ఆస్థి ఉండకూడదు. మొన్న మీరు ప్రకటించిన 13 విషయాలు (ప్రశ్నలు) గురించి చూస్తే, మీరు రాష్ట్రంలో ఆదర్శ పరిపాలన చేస్తామన్నట్లు చెప్పారు

Mr Speaker —You must address the Chair

Sri B. Krishnamurthi Rao —I am addressing the Chair, Sir.

Mr Speaker — మీరు మాట్లాడుతూ, ప్రతిపక్షంవారిని మీరు మీరు అంటూ అడ్రస్ చేస్తున్నారు.

(Interruption by the opposition Members) This is bad. You should not disturb him I find that many of your Members are disturbing the other Members, whereas they do not interfere at all. Please do not disturb him.

Sri B. Krishnamurthi Rao. — ఈనాడు ప్రతిపక్షంవారు ఆవిధంగా చేయడం వాళ్ళపార్టీ మూలసిద్ధాంతాలకు అనుగుణంగానా లేక ప్రజలను మభ్యపెట్టటానికా అని అడుగుచున్నాను. Poland, Hungary లో, వారు అధికారంలోకి వచ్చినతరువాత కొత్తలో ముక్కలు ముక్కలుగా భూములను అందరికీ పంచిపెట్టి, ఆవిధంగా ప్రజాభిమానాన్ని చూరగొనినతరువాత, భూమియావత్తు ప్రభుత్వము స్వాధీనం చేసుకొన్నది. మీరుకూడ అదేవిధంగా చేయదలచుకొన్నారా అని అడుగుతున్నాను. లేకపోతే మీ ఎన్నిక కార్యక్రమాలలో, అందరికీ 5 ఎకరాలు ఏవిధంగా ఇవ్వగలరు? ఈవిధంగా మీలో ఆంతరంగిక రాజకీయాలు, బహిరంగరాజకీయాలు వేరువేరుగా పెరుగుతున్నాయి. మే 27 వ తారీఖున శాసనసభలో prohibition రద్దుచేయాలని, రామమూర్తి కమిటీ సిఫార్సులను అమలుజరపాలని తీర్మానం వచ్చింది. ఆ సమస్యపైన తమ ఘనతనుగురించి బ్రహ్మాండంగా చెప్పుకొనినటువంటి ప్రతిపక్షము, దుగ్గిరాల ఎన్నికలలో నిలబడి ఏమైందో గ్రహించమంటున్నాను. దీనినిబట్టి ప్రజలు మీవైపున్నారో మావైపున్నారో చెప్పమని అధ్యక్షులవారిని అడుగుతున్నాను. అయితే ఈనాడు ఇక్కడున్నటువంటి అవకాశము ఎక్కడాలేదని చెప్పటానికి సాహసిస్తున్నాను. ఇక ప్రజలందరిని అక్రమంగా arrest చేస్తున్నారు అని అంటున్నారు. కాని ఒక ప్రభుత్వమనేది ఉన్నప్పుడు, దానికి ఒక చట్టము, ఒక విధానము ఉంటుంది. ఆ ప్రభుత్వము సజీవంగా ఉన్నంత

వరకు, ఎవరైన ఆ చట్టాన్ని, ఆ శాసనాన్ని ధిక్కరించినట్లైతే వారిని శిక్షిస్తారు. ఇక్కడ విచారణజరిపి శిక్ష విధిస్తారు కాని ప్రతిపక్షంవారు నాయకత్వం వహించిన రాష్ట్రంలో విచారణ లేకుండా శిక్ష విధిస్తారు Stalin చనిపోయినతరువాత, విచారణ లేకుండా ఒకరిని హత్య చేశారు ఆతరువాత ఎంతోమంది హత్య అయిపోయ్యారు. ఎంతోమంది అధికారంలోకి వచ్చారు కాని ఎవరు తెలియకుండా జరిగే పరిపాలన ఈ దేశంలో లేదు. స్వరాజ్యం వచ్చినతరువాత, జవహర్‌లాల్ నెహ్రూగారి నాయకత్వం ఈ దేశానికి పనికిరాదని అన్నారు నెహ్రూక్రింద ఈ దేశము బాగుపడదని అన్నారు వారు బ్రిటిష్‌వారికి సహాయం చేసేటటువంటి విదేశాంగ విధానంలో ఆనాడు కమ్యూనిస్టుపార్టీ అధికారంలో చాలా ఎక్కువగా విమర్శించింది. ఆనాడు పోనీ ఈనాడు జవహర్‌లాల్ నెహ్రూగారు జాతీయ చైనాకు అంతర్జాతీయసంఘంలో, స్థానం ఇవ్వాలనే వాదననుగాని ఆ విదేశాంగపద్ధతినిగాని బలపరుస్తారా అంటే, బలపర్చరు అని మాకు తెలుసు. వారి విమర్శ మాకు అవసరంలేదు. మేము దానిని ఖాతరుకూడ చెయము అని ప్రతిపక్షము వారికి చెపుతున్నాను. వారు చెప్పేటటువంటిది సమంజసంగాఉంటే ప్రభుత్వం ఇప్పటికైనా వాటిని తీసుకొంటుంది. ప్రభుత్వంలో ఉన్నవారికి ప్రజలకంటె బాగాతెలుసును. రాళ్లువేయడం మహా ఘనకార్యమా అన్నారు. కాని, రాళ్లులేకుండా, నీళ్లు లేకుండా, సిమెంటులేకుండా, మట్టిలేకుండా కట్టడాలు కట్టడానికి వీరేమి బ్రహ్మదేవుళ్లా. లేక ప్రత్యేకశాస్త్రాలు చదువుకొని వచ్చినవాళ్లేమో నాకు అర్థం కావడంలేదు. ఏ కార్యక్రమమైన స్థాపించడానికి పునాదిరాళ్లువేయడం తప్పా అని అడుగుచున్నాను. ఈనాడు దీనిని విమర్శించేటటువంటివారికి ఇందులో ఏలాంటి పటుత్వము లేదు, విమర్శ చేయడానికి వీలులేదు. ఎంతసేపు మాట్లాడిన నందికొండప్రాజెక్టు తీసుకోలేదని అంటారేగాని, తుంగభద్ర ఎగువకాలువను, దీనిని, రెంటినిగురంచి చెప్పలేదని మేము విచారపడుతున్నాము. వీటి విషయంలో సంజీవరెడ్డిగారు అనేక పర్యాయాలు, కృషి చేస్తున్నామని చెప్పారుకూడ. అందులో నందికొండ ఒకదాని విషయమే చెపుతూ, పక్షపాతవైఖరిని అవలంబిస్తూ మాట్లాడడం చాలా విచారకరము. నందికొండ, తుంగభద్ర ఎగువకాలువ ఈ రెంటినిగురించి చెప్పియుంటే చాలా సంతోషించేవారము. ఒకదాన్నిమాత్రము చేర్చాలనడం చాలా విచారకరము. అయితే ప్రభుత్వము చేయవలసినటువంటి కార్యక్రమము ఇంకా చాలా ఉన్నది.

తరువాత ఒకవిషయం మనవిచేస్తాను. ఈనాడు కుప్పుస్వామికమిటీ రిపోర్టు తయారుచేశారు. అన్ని పార్టీలవారు, శాసనసభ్యులు, విద్యావేత్తలు, అందరు దానికి అయిదు కోట్లు రూపాయలు ఖర్చు అవుతుందని అంచనా వేశారు. అది సక్రమంగా లేదని మాత్రము ఆ కమిటీసభ్యుడుగా ఉన్నటువంటి నేను ప్రభుత్వానికి తెలుపుకొంటున్నాను. ఈనాడు ఆ కార్యక్రమాన్ని 60, 80 లక్షలతో ప్రారంభించవచ్చునని, దానికి ఒక మార్గము చూపిస్తామని చెపుతున్నాను. లోటు గలిగినటువంటి రాష్ట్రంలో ఆదాయం రావడానికి ఒక మార్గమున్నది. ఈ పాఠ్యపుస్తకాలన్నీ ప్రభుత్వమే అచ్చు వేయించమని చెప్పాను. Travancore ఒక చిన్నరాష్ట్రము. అచ్చట గవర్నమెంటు పుస్తకాలను అచ్చు వేయించడంవల్ల 40 లక్షలు వచ్చింది. అదేవిధంగా మైసూరు రాష్ట్రంలోకూడ ఆదాయం వచ్చింది. మన మద్రాసు University ఉమ్మడిరాష్ట్రంలో, S. S L. C. పుస్తకాలుమాత్రం అచ్చువేయగా, 50 లక్షలకు పైగా లాభము వచ్చింది. అలాంటప్పుడు, 2 కోట్లు జనాభా ఉన్నటువంటి ప్రదేశములో, విద్యార్థుల పాఠ్యపుస్తకాలను అచ్చు

[Sri B Krishnamurthi Rao] [2nd November 1954

వేయించినట్లైతే, ప్రభుత్వానికి కావలసినంత డబ్బు వస్తుంది. ఆ డబ్బును ఉపయోగించి,
అది చాలకపోతే, కొంత ప్రభుత్వము భరించి ఉపాధ్యాయుల వేతనాలను అభివృద్ధి
పరచినట్లైతే వారినుంచి సరిగా పని చేయించుకోడానికికూడ బాగుంటుంది. ఈనాడు
రాష్ట్రంలో ఇది మరొక సమస్యగా పరిణమించబోయే పరిస్థితి ఏర్పడుతుందని ప్రభుత్వా
నికి మనవిచేస్తున్నాను. ఆర్థికమంత్రి విశ్వనాథంగారు 5 రూపాయలు ఎక్కువచేసినా
60 లక్షలు ఖర్చు అవుతుందని, కుప్పుస్వామికమిటీ తీర్మానంప్రకారం ఎక్కువ చేశామని
అన్నారు. అయితే ఈ ప్రసంగంలో ఆ విషయంమాత్రము తెలుపనందుకు విచార
పడుతున్నాము. Assembly సమావేశం పూర్తి అయేలోపుగా ప్రభుత్వం మరల
దీర్ఘంగా ఆలోచించి ఒక నిర్ణయంచేసి ఈ కార్యక్రమాన్ని అనుసరించి కొద్దిమార్పులతో
చేయవలసినటువంటి Elementary Education చట్టాన్ని సవరించి ఆ మార్పు చేసి
నట్లైతే ప్రభుత్వం ఎక్కువగా విద్యావేత్తలుగా ఉన్నటువంటివారియొక్కయు విద్యకు
పునాదివేసే వారియొక్కయు మన్ననలకు పాత్రమవుతుంది. అది ప్రభుత్వంయొక్క కనీస
ధర్మం. విద్యాసంపదను అందజేయవలసిన కర్తవ్యం మనకు ఉన్నది. మనం ఎన్ని ఆర్థిక
ప్రణాళికలు దేశంలో అమలుజరిపినా విద్యాసంపద యివ్వకపోయినామంటే మన ఆర్థిక
ప్రణాళికలన్నింటికికూడా అపార్థం కూడాచేసి చెప్పే పెద్దమనుష్యులు దేశంలో తయా
రవుతారని చెప్పకోవచ్చుని చెప్తున్నాను. (Interruption)

ఇక మనరాష్ట్రంలో ఈమధ్య పెద్దపెద్ద సత్యాగ్రహాలు మూడు జరిగాయి. ప్రతి
పక్షంలో వున్నటువంటివారి ఆధ్వర్యాన మూడుసత్యాగ్రహాలు జరిగినాయి. కృషికార్
లోక్ పార్టీవారు మొట్టమొదట ప్రారంభించారు. మాజీ కల్లుగీతపనివారికి వృత్తికల్పించా
లన్నారు. అది ఎవరూ కాదనరు. వారికి వృత్తి పోయింది. దేశంలో వారు చేసేటటువంటి
వృత్తి అనాదిగా వస్తున్నటువంటిది, మంచిది కాదనేటటువంటి వ్యతిరిక్తభావంతో
సంఘానికి అంతటికీ పెద్దచెరుపు గల్గజేస్తున్నదని, విధిగా ఆ వృత్తిని మాన్పించినదానితో
వారికి వృత్తి పోయింది. నిజమే. వారికి భూములను యిస్తామంటే తృప్తి చెందడంలేదు.
నీరా విధానాన్ని ప్రకటించి వారికి దానిలో కాస్త ఆదాయంవచ్చేలా చూస్తామంటే
దానికీ ఒప్పకోమంటున్నారు. అలాకాకుండా, మేముపట్టిన కుందేటికి మూడే కాళ్లు అనే
పద్ధతిలో మాట్లాడారు మావారు. వారు పాపం వారికున్న కొద్ది బలంతో రాష్ట్రం
అంతటా సత్యాగ్రహాన్ని ప్రారంభించారు. వారిబలం పూర్తయిపోయేంతవరకు, కమ్యూ
నిస్టు పక్షంవారు వేచివున్నారు. ఏందుకు? బొత్తిగా వారితో కలిస్తే వారికి ప్రత్యేకమై
నటువంటి స్థానం లభించదేమోననేటటువంటి అభిప్రాయం పాపం వారు దూరంగా ఉండి
పోయారు. K. L. P. వారిబలం అయిపోయినపిమ్మట mass movement ను ఉమ్మ
డిగా ఒకసారి దబాయిస్తామని ఒక రెండువేలమందిని తెచ్చి పంపించారు. తెలియక
వచ్చినవారందరూకూడా ఒకవైపున ప్రభుత్వానికి apology యిచ్చి బైటికి వచ్చేశారు.
తెలియక వచ్చినవాళ్లు తెలిసి వచ్చినవాళ్లు అందరూ చెప్పవసే వస్తున్నారు. ఈవిధంగా
ఈ రెండుపక్షములవారు ప్రజల అభిమానాన్ని ఎక్కువగా సంపాదించుకోలేదని వాళ్లకే
తెలుసు. ఇక్కడ మాట్లాడుతారు చాలా గట్టిగా ప్రభుత్వం ప్రజలకు అన్యాయం చేస్తు
న్నారు, ప్రజలు మావైపు వున్నారు, ప్రజలు కల్లు, సారాయి కావాలంటున్నారు
అన్నారు. వాళ్లన్ని యిక్కడ మాట్లాడతారు కాని, బలంలేదని వారికే తెలుసు. ఈ
రెంటినీచూచి మా P. S. P. వారు మరో ఎత్తు ఎత్తారు. వీళ్లు వాళ్ళ ఇద్దరికన్న కాస్త
ముందుకు వెళ్లారు. సంఘంలో కొంచెం బలం సంపాదిద్దామని ఈనాముల రద్దు సత్యా

గ్రహం మొదలుపెట్టారు. నిజమే ఈ ఈనాములను రద్దుచేయాలని అందరం వాదిస్తున్నాం అందరూ ఈనాములు ఉండకూడదంటారు. అయితే ఈనాముల సత్యాగ్రహాన్ని ప్రారంభించినటువంటి నాయకులు పార్టీ పెద్ద ఇక్కడ సత్యాగ్రహం ఈనాడు ప్రారంభంచేసి ఈనాడు జైలుకు వెడతారు. వెళ్ళడానికి ముందరోజులలో తనభూములన్నింటినీ ఈనాములని ప్రభుత్వం declare చేస్తే Tribunal లో writ వేసి 4 అణాలు బాకీ ఉన్నటువంటివాళ్ళనుకూడా వదలిపెట్టకుండా పేదరైతుల నందరినీ నానాహింసలు పెట్టికూడా ఇక్కడ ఈనాములు రద్దుచేయాలని చెప్తున్నారు వారు మొదలుపెట్టిన ఉద్యమం మంచిదికాదని ఎవరు చెప్పరు. ఈనాములు రద్దు చేయవలసిందే. అయితే ఇది ఆంధ్రదేశంలో ఉన్న ప్రజలందరికీకూడా తెలియదు ఈ విధానానికి, ఈ పద్ధతికి తనకు తానే వ్యతిరేకంగా ఈనాములు ఉండాలి అని పరోక్షంగా ఒప్పుకుంటూ తనగ్రామం ఈనామని ప్రభుత్వం నిర్ణయిస్తే ప్రభుత్వానిది తప్పు అనిచెప్పి కోర్టులో రిట్ వేసి ఆ నాయకుడు మరల ఇక్కడకువచ్చి సత్యాగ్రహం ప్రారంభిస్తే ఇది నిజంగా సదుద్దేశంతో చేసే సత్యాగ్రహమో లేక రాజకీయంగా దేశంలో పలుకుబడిని సంపాదించుకోడానికి ప్రతిపక్షంలోనున్న రెండుపక్షాలను కొట్టి తాంబూలం సంపాదించుకోడానికి చేసే పనియా? ఇది ఒక పాచికవేశారు అంతే. వారు సత్యాగ్రహాన్ని ప్రారంభించినటువంటి కరివెన గ్రామంలో 20 ఎకరాలు, 10 ఎకరాలు, 50 ఎకరాలు, 100 ఎకరాలకు పైన ఉన్నటువంటి రైతులు ఎవరూలేరు. అక్కడ ఒక ముఖ్యమైనటువంటి సూచనను అందరూ ఒప్పుకుంటున్నారు. దున్నేవాడే రైతుఅని ఒప్పుకుంటున్నారు. ఈనాడు ఈనాములు రకరకాలుగా ఉన్నాయి Section, 3, 2 (D) ముందు చేయాలని కోరుతున్నాను. ఆ కోరడంలో నేను నాకొక ప్రత్యేకమైన అభిప్రాయం 10 ఎకరాలు, 20 ఎకరాలు, 30 ఎకరాలు ఉన్నటువంటివారికి ఈనాడు వారు ఈనాందారు అనేటటువంటి పేరు పెట్టుకొన్నందువల్ల పాపం ఆభూమి వారికిలేకుండా వారిని ఆ భూమినుంచి బర్తరఫ్ చేసి ఆభూమిని ఎవరు సాగు చేసుకుంటున్నారో వారికి యివ్వడం ఒక దృక్పథంతో చూచామంటే భూమి సాగు చేసుకొనేటటువంటివారికి అధికారం యివ్వడం మంచిదే కాని, ఈనాడు వాళ్లు కోరేటటువంటి అధికారం, చేసినటువంటి సత్యాగ్రహం, అడుగుతున్నటువంటి కోరిక ఏ వంద, రెండువందలకు సంబంధించినంత వరకు చిల్లర ఈనాందార్లు, వారుమాత్రం వెళ్లిపోవాలని ఒప్పుకొని అదే స్థలంలో ఉన్నటువంటి వందల, వేల ఎకరాలు ఉండి, ఈనాందారు అనేపేరు లేకుండా ఏ రైతులో, ఏ భూస్వాములో అని పేరు పెట్టుకొని తనభూమిని ఎవరో సాగుచేస్తారో తెలీకుండా ఒకపెద్ద నగరిలో కూర్చొని రాజకీయ నాయకులుగా వ్యవహరించేటటువంటి వాళ్లకుమాత్రం చట్టం రాకుండా కోరుతూ 20 ఎకరాల భూమిని పెట్టుకొని దానిని, ఏ కౌలుకో, గుత్తకో యిచ్చి చేసుకుంటూ ఉండేటటువంటి వారిని ఈనాందారు అనేపేరుతో వారిని రద్దుచేయాలనడం చాలా తప్పు. అదిమాత్రం మంచిది కాదని నేను ప్రభుత్వానికి తెలియజేస్తున్నాను. ఈ ఈనాముల రద్దును తీసుకువస్తుంటున్నాము, దానిని మేము బలపరుస్తున్నాము. అందుకనే ఆ విషయమై తగిన నిర్ణయం చేయాలంటున్నాము. అయితే ఆ నిర్ణయించే గరిష్టప్రమాణం మనం కోరేటటువంటి భూసంస్కరణ, మనం చేయబోయేనిర్ణయం భవిష్యత్తులో వచ్చేటటువంటి భూసంస్కరణలకు ప్రాతిపదికగా ఉండాలని కోరుతూ ఈ అవకాశం యిచ్చినందుకు తమకు నా కృతజ్ఞత తెలుపుచున్నాను.

Mr Speaker —I will give you time even upto 1-00 P. M

Sri B Krishnamurty Rao —Thank you for your kindness, Sir అందుచేత వీటిల్లో ప్రభుత్వం అనుసరించవలసినటువంటి పద్ధతి ఈ ఈనాములను రద్దు చేయుటంలోమాత్రం చాలా జాగ్రత్తగా చెయాలని కోరుతున్నాను ఆ విధంగా ప్రతి పక్షంలో చేసేటువంటి కార్యక్రమాలు అన్నీకూడా నిలవకుండా పోయాయనిమాత్రం అందరికీ చెప్తున్నాను ఉంటే అందరంకూడా, 140 మందికూడా ఉంటే 6వ తారీఖు ఉంటాం, వెళ్లిపోతే చెట్టుంగుట్టలు పట్టుకుని 6వ తారీఖు సాయంత్రమే వెళ్లిపోవడానికి తయారుగానే ఉన్నాము ఇక్కడ ఎవరూకూడా అంటిపెట్టుకొని కూర్చోలేరు, అంతే కాని, మంత్రులను జైళ్లలోపెట్టే అవసరం ఎందుకొచ్చింది ఈనాడు అని చెప్పుచున్నాను. ఈ విశ్వాసరాహిత్య తీర్మానం నెగ్గినా, వెంటనే మేము అంతా ఎన్నికలకు నిలబడడానికి తయారుగా ఉన్నాం ఆ right మాకు ఉన్నది అది ప్రభుత్వం చేతిలో పెట్టుకొని పరిపాలన చేసేటటువంటి నాయకునికి, శాసనసభా నాయకునికి, ఎన్నికలను వెంటనే కోరడానికి హక్కున్నది ఆ హక్కును ఉపయోగించుకోడానికి కృషిచేస్తాము అని చెప్తున్నాను.

Mr Speaker —విశ్వాసరాహిత్య తీర్మానం 4 వ తేదీనుంచి begin అవుతుంది.

Sri B Krishnamurty Rao —అందుకనే ఆ విషయంగురించి ఎక్కువ మాట్లాడలేదు. ప్రభుత్వం చేయవలసినటువంటి కార్యక్రమాల్లో ఒకటి ఉంది. ప్రభుత్వం స్వాధీనంచేసుకొన్నా జమీందారీ ప్రాంతాల్లో తగినటువంటి సిబ్బంది లేదనేటటువంటిదిమాత్రం చాలా విచారకరమైనది. Minor Irrigation వ్యవహారాలు జరిపించడానికి కావలసిన సిబ్బందిని ఎక్కువ చేయాలని మేము అనేక పర్యాయములు ప్రభుత్వానికి విన్నవించుకున్నాము. అందులో నా నియోజకవర్గమైనటువంటి పుంగనూరు, తాలూకాలో దాదాపు వెయ్యి, రెండువేల చెరువులు ఉన్నాయి. వాటినన్నింటిని మరమ్మతు చేయడానికి ఎక్కువ సిబ్బందిని వేయించడానికి మంత్రిగారిని కోరుకున్నాము. తొందరగా చేయించమని చెప్పి ఈ అవకాశంలో కోరుచున్నాము. ఇక major irrigation వ్యవహారంలో అది మా ఉపముఖ్యమంత్రిగారి శాఖ. Irrigation Conference లు అనేటటువంటివి ఇదివరకు జరుగుతూండినాయి. అవి. ఇప్పుడు జరగడంలేదు. మేము ఆ Conference లలో అనేక తీర్మానములనూ అనేక సమస్యలను, అనేక అభిప్రాయాలను చర్చించాము. అక్కడ వున్నటువంటి సాంకేతిక ఉద్యోగాలు, అవి అన్నీకూడా మంచి ఆచరణలో పెట్టటానికి అనువైనటువంటి స్కీములు అన్నీ చెప్పారు. కాని, దానిని గురించి మరల విచారణ జరిపించి సరైన estimates తయారుచేయించాలి. ఆ Irrigation Committee లను మళ్లీ పునర్నిర్మించాలి. అవి ఈనాడు ఉన్నాయా? లేవా? అనేదికూడా తెలియడం లేదు. వాటిని పునర్నిర్మించాలి. Loan ల విషయమై మేము చెప్పుకోవలసిందికూడా 10 percent తప్ప మిగతా 50% contribution గా ఇక్కడ కొన్నివిషయాలను మాత్రమే యిచ్చేటట్లు ఏ కార్యక్రమం చేయించుకోటానికి వీలులేదు. మరల ఒకపర్యాయం డిప్యూటీ మంత్రిగారిని తమశాఖకు సంబంధించిన P. W D. వారితో సంప్రదించి కాస్త కార్యక్రమాలను చురుకుగా చేయించాలని కోరుతూ తరువాత రాష్ట్రమంతటా కార్యక్రమం చురుకుగా కొనసాగించుతారని ఆశిస్తూ రాష్ట్రంలో ప్రతి తాలూకా

కేంద్రానికి విద్యుచ్ఛక్తి సప్లై యిస్తాని వారు హామీ యిచ్చి [illegible] నాకు అవకాశం యిచ్చిన అధ్యక్షులు [illegible] తెలియజేస్తున్నాను

Sri Pragada Kotaiah — అధ్యక్షా! గవర్నరుగారి ఉపన్యాసంలో ఎన్నో క్రొత్త విషయాలు తప్పక వుంటాయని అనుకున్నాం. [illegible] యాలు లేవు దాదాపు సంవత్సరకాలంగా ఆంధ్ర ప్రభుత్వం [illegible] చిన కృషినిమాత్రం ఒక పెద్ద చరిత్రగా వివరించడం జరిగింది [illegible] గుంటూరునుంచి వచ్చిన నాకేకాదు, ఇంకా ఇతర మంత్రులకు [illegible] చివుంటుంది ఎందుచేతనంటె మొన్న September నెలలో [illegible] వచ్చిన వరదల ఫలితంగా దాదాపు ఒక లక్ష ఎకరాలు మునిగి వుంటాయి కాని అందులో కొన్ని ఎకరాలు బయటపడితే బయటపడివుంటాయి కాని మొత్తంమీద 20, 30 వేల ఎకరాలుకు చాలా విపరీతంగా నష్టం సంభవించింది అందులో ఈ వరిపైరు, ఉన్నది. పసుపు, అరటితోటలు ఇంకా పళ్ళతోటలు వున్నాయి. ఈ రైతులుకు ప్రభుత్వం ఏవిధమైన సహాయంచేసిందన్న విషయాన్నిమాత్రం ప్రభుత్వం వివరించలేదు. నేను రెవెన్యూ మంత్రిగారికి ఈ విషయం చెప్పడంకూడా సంభవించింది. వారిని ఒకసారి ఆప్రాంతానికి వచ్చి పరిస్థితి పరిశీలించమనికూడా చెప్పాం. కాని వారు రావడం జరగలేదు. ఈ పెద్ద భీభత్సమునకు ముఖ్యంగా కారణం ఈ డెల్టా area లో వున్న మురుగు కాలవలను బాగుచేయుక పోవడమే. అక్కడ ప్రధానంగావున్న తుంగభంద్ర, కొల్లిమర్ల, పాకి, నల్లమల, ఉప్పు టేరు, రొంపేరు, కుందేరు ఇలాటి మురుగు కాలవలన్నీ చాలాకాలంనుంచి డెల్టా ఏరియాలో ప్రవహిస్తున్నాయి వాటికి మరమ్మత్తు చేయకపోవడంవల్ల ఈ నష్టం ఏర్పడింది. ఈ నష్టానికి ప్రభుత్వమే బాధ్యత వహించవలసి వుంటుందని చెప్పడంలో పొరపాటేమీ లేదని చెప్తున్నాను. ఇప్పటికైనా ప్రభుత్వం రైతులను యేవిధంగా సహాయం చేయదలచింది ఈ మురుగు కాలువల అభివృద్ధికి యేలాటి చర్య తీసుకోనున్నది ప్రభుత్వం వివరిస్తుందని నేను ఆశిస్తున్నాను.

పోతే బంజరుభూముల పంపకం రాష్ట్రంలో ప్రధాన సమస్యగా కనిపిస్తున్నది. ముఖ్యంగా ప్రభుత్వము రెండు ఉత్తరువులు జారీచేసింది. ప్రత్యేకంగా రెండు సంవత్సరాలుగా గోలచేసిన తర్వాత రొంపేరు భూముల పంపకమునకు G. O జారీ చేసింది. పోతే రాష్ట్రంలో వున్న బంజరులన్నిటికీ మరొక ఉత్తరువు జారీ చేసింది. ఆ ఉత్తరువులలో వున్న లోపాలేమిటని బంజరుల గురించి విశేషంగా ఆందోళన చేస్తున్న ప్రతిపక్షం ఏమీ చెప్పడంలేదు. బంజరుల గురించి తగాయిదాలకు సంబంధించి వున్నటువంటివి మాత్రం వారు తెలియజేస్తున్నారు. ఇందులో వారు బయటపెట్టేవి, విశేషంగా అక్కడక్కడ రాజకీయ బాధితులకు భూములు యివ్వబడ్డాయని. వాళ్లకు ఈ ప్రభుత్వం రాకముందే భూములు యివ్వబడినాయి. పేదలైన రాజకీయ బాధితులకుకూడా భూములు ఇవ్వమని చెప్తూవచ్చాం, ప్రభుత్వానికి ఒక సూచనకూడా చేయడం జరిగింది. వారికి 5 యెకరాలు ఇవ్వాలని అంటున్నారు. ఇప్పుడు ఉన్న పేదవాళ్లకు భూమి తక్కువగా వుందికాబట్టి వాళ్లకుకూడా 2 1/2 యెకరాలు చొప్పున యిస్తే సరిపోతుందని చెప్పడం జరిగింది. కాని ప్రభుత్వ G O. లో లోపం వుందనేమాట ఏమీలేదు. అయితే ఈ బంజరు భూములను అడ్డంగా చేసుకొని ఆంధ్ర దేశంలో అక్కడక్కడ

అరాజక పరిస్థితులు లేవదీయడానికి మన మిత్రులు ప్రయత్నిస్తున్నారు. దీన్ని కాదనటానికి ఎంతమాత్రము అవకాశంలేదు. ఎందుచేతంటే నా నియోజకవర్గంలోని కారంచేడు గ్రామంలో కాని, వేటపాలెం గ్రామంలోగాని, నా ప్రక్కనవున్న బాపట్ల నియోజకవర్గంలో కాని కొన్ని ప్రదేశాలలో ప్రత్యేక రణరంగాలు తయారుచెయాలని తంటాలు పడుతున్నారు. కాని, ఎవరు ఏవిధంగా ఆ భూములను ఆక్రమించారు యెవరికి ఏ విధమైన అధికారాలు వున్నాయన్న వివరాలను స్పష్టంగా చెప్పారు. ఈనాడు కారంచేడు సంఘటన తన్కుంటే భూములు కావాలనేవారుకాక ఇతరులు మాత్రమె జైళ్లకు వెళ్లినట్టు కనిపిస్తున్నది. అలాగె ప్రతి సమస్యలోకూడా కావాలనేవారుకాక ఇతరులు మాత్రమే జైళ్లకు వెళ్లడం మనం చూస్తున్నాం. ఈ విధంగా అది రాజకీయాధికారం కోరే మధ్య తరగతి ప్రజలకు సంబంధించిన సమస్యా లేకపోతే పేదలకు సంబంధించిన సమస్యా అనేది తెలుస్తుంది. అయితే ఇదే పద్ధతిలో ఈ సమస్యను తీసుకొని పేదలను బంజర్లను అడ్డంపెట్టుకొని ఏదో ఒక విధంగా అరాజక పరిస్థితి తీసుకురావడానికి చాలా ప్రయత్నాలు జరుగుతున్నాయి. ఇందులో సరాసరి కొందరి శాసన సభ్యులకుకూడా లోపాయికారీ భాగాలు వున్నాయి అని వ్రాశారంటే ఎంతో నీచమైన స్థితికి పార్టీలు వెడుతున్నాయనేది స్పష్టమవుతున్నది. ఈవేళ కమ్యూనిస్టులు ఒక రజక సంఘాన్ని ఉదహరించుతున్నారు. కాని ఈ వేళ భూములు పొందిన కమ్యూనిస్టు రాజకీయ బాధితులు కూడా వున్నారనే విషయం కమ్యూనిస్టులు మరచిపోకూడదు. అలాంటి ఉదహరణ కావాలంటే నేను పేర్లతోకూడా ఇస్తాను.

An Hon. Member:—పేరు చెప్పండి.

Sri Pragada Kotaiah:—నేను చెప్తాను. నరసాయపాలెంలోనే ఉంది. నాకు సరాసరి పేరురావడం లేదు. (నవ్వు) ఎందుకంటే నాకు వారితో సంబంధం లేదు. విచారించి పేర్లు చెప్తాను. మీరు తొందరపడవలసిన అవసరం లేదు. ఈసభ చర్చ ముగించేలోపుగా కమ్యూనిస్టు పార్టీలో భూములు ఉన్నవారు మరికొందరు రాజకీయ బాధితులనే పేరుపెట్టుకొని భూములు సంపాదించిన సంఘటనలుకూడా నేను చెప్తాను. నవ్వినంతమాత్రంచేత ఉన్న సంఘటనలు పోవు. ఇది ప్రతిపక్షంలో ఉన్నవారికి పరిపాటైపోయింది. వారు వ్యక్తులను గురించి ఎలాటి ఆరోపణ చేస్తున్నా ఎలాటి అసత్యగాధలు చెప్పుచున్నా ఇతరులువారు ఎంత సహనంతో వింటున్నా, వారికి సంబంధించిన భోగట్టా ఏదైనా చెప్పి ప్రారంభించేప్పటికి అందరు ఒక్కసారిగా అల్లరి ప్రారంభించడం చాలా విచారకరమైన విషయమైన విషయమని మనవి చేస్తున్నాను.

Sri T. Nagi Reddi.—Point of order, Sir, ఇక్కడ ప్రతిపక్ష సభ్యులు అల్లరి చేస్తున్నారని ప్రగడ కోటయ్యగారు అంటున్నారు. ఇక్కడవుండే ప్రతిపక్ష సభ్యులు అల్లరి చేస్తున్నారంటే ఇక్కడ కూర్చున్న స్పీకరుగారు ఊరికే వున్నారని అర్థమా ? రాజకీయ బాధితులుగా భూములు తీసుకొన్నారని general గా అంటే పేర్లు ఎవో చెప్పవలెన్ను అని అడిగితే అల్లరి అయితే తెలియనప్పుడు ఊరికే వుండడం భావ్యంగాని తెలియనిదాన్ని గురించి మాట్లాడకుండా ఉండడం మంచిది, భావ్యం అని [illegible] [illegible] [illegible] విజ్ఞప్తి చేస్తున్నాను. వారు ఆవిధంగా అనడం తప్పని [illegible] అంగీకరించాలని [illegible]

2nd November 1954]

Mr Speaker —I find very, very often members on the Opposition side interrupting the hon Member and I have been requesting them not to interrupt But, invariably members put questions and that is not proper

The Hon. Sri N Sanjeeva Reddi —నేను చెప్పేది, వారు చెప్పేది నిజమైనా కాకపోయినా వింటూవున్నామని కదా. వారు చెప్పేదానిలో సత్యదూరమైన విషయాలు యెన్నో వున్నాయి. వుండినాకూడా మేము పూరికే వింటున్నాం ప్రత్యుత్తరం యిచ్చేటప్పుడు మధ్య యిలా నవ్వటం unparliamentary యేమో నాకు తెలియదు కాని, యీ 'కిలకిల' మనటం, 'కలకల' మనటం యిది అసభ్యంగానూ, అల్లరిగానూ వుంటుందని నా వుద్దేశము. బయట యింకా నవ్వడానికి అవకాశాలు వున్నాయని చెపుతున్నాను. 'నవ్వటం' నేను unparliamentary అని అనను గాని, యిది అసభ్యంగా వుంటుంది. అది మానుకుంటే మంచిది కదా. ఇది నా వుద్దేశము.

Sri T Nagi Reddi —ఇక్కడ అప్పుడప్పుడు పేరు చెప్పకుండా, రాజకీయ బాధితులుగా కమ్యూనిస్టులు భూములు తీసుకొంటున్నారంటే, మేము చెప్పేది, పేరు చెప్పకుండా, యీ విధంగా చెప్పటంకంటె తమకు నేను జవాబు యివ్వడానికిగాను "పేరు చెప్పండి" అని అడిగాము Parliamentary సంప్రదాయాల ప్రకారం question వేయటానికి అవకాశం వుంది. - కాని, ఇటు ప్రక్కన ప్రగడ కోటయ్య గారు మాట్లాడుతున్నంతసేపు, నోరుకూడ యెత్తకుండా జాగ్రత్తగా వింటున్నాము. అంతకంటే, వారు మాట్లాడితే, బాగా జాగ్రత్తగా వినాలనే మా వుద్దేశం. కాని వారు మాట్లాడుతూన్నప్పుడు, మరీ జాగ్రత్తగా వినాలని మా వుద్దేశము. వారు యిట్లాంటివి మాట్లాడుతారని మరీ బాగా తెలుసు. కాబట్టి "పేరు వింటే చెప్పండి" అని అన్నాము. కాని మరేమీ అల్లరి చేయలేదు. మీరు చెప్పిన దానికి అన్నిటికీ మేము జాగ్రత్తగా విని, జాగ్రత్తగా జవాబు యిస్తాము.

Mr. Speaker:—So far, when Mr. Kotaiah was asked about the names of communists who got lands and who were political sufferers, it is all right. Even when he was not able to give the names immediately on the spot, members laughing is not also strictly in order. Every member sitting on the opposition side and trying to shoot questions into the other side is not proper. I have seen Mr. Sankarayya and several others doing it.

Sri K. Rajagopala Rao—నేను ఒక చిన్న విజ్ఞప్తి చేసేది యేమిటంటే, శ్రీ సంజీవరెడ్డిగారు మాట్లాడేటప్పుడు laughing అసభ్యముగా వుంటుందని అన్నారు. అది యెప్పుడూ అసభ్యం కాదు. లేకపోతే అసలు యీ సభ నిర్జీవంగా వుంటుంది. అప్పుడప్పుడు యీలాగున చేయకపోవటం కూడా అంతే. ఇంకేమైనా heckling, అల్లరిఅయితే certainly we can understand it. Certainly we can stop it also, if such a thing is there. కనుక తమరు, నవ్వులాట అసభ్యంగా ప్రకటించవద్దని మనవిచేస్తున్నాను.

[2nd November 1954

Sri Pragada Kotaiah:—బంజర్లకు సంబంధించినంతవరకు, ప్రభుత్వ సిబ్బందిలో కొంత అసమర్థత వున్నదని మనవిచేస్తున్నాను. ప్రభుత్వ విధానంలోకూడ కొంత లోపం వున్నది. ఇది వుత్తర్వులకు సంబంధించిన లోపంకాదు. ఉత్తర్వులను ఆమలుపర్చటంలో మాత్రం ప్రభుత్వం చాలా లోపాలను చేస్తున్నది. అది యేమిటంటే, ఏఏ గ్రామాలలో యెంతమంది పేదలకు యెంత భూమి పంచిపెట్టటానికి అవకాశము వున్నది? అది బంజర్లతో, పోరంబోకుగా వున్నదా? గ్రామకంఠంగా వున్నదా?, లేదా assessed waste గా వున్నదా? అన్న జాబితాను గ్రామాలలోనూ తాలూకాలలోనూ, కరణాల చేత, రెవిన్యూ అధికారులచేత తయారు చేయించి, అది ప్రకటించి, ఆ భూమికి దరఖాస్తులు పెట్టుకోనండని చెప్పి, అందులో అర్హులైన పేదలకే పంచితే యేలాంటి అరాజక పరిస్థితులనైనా అరికట్టటానికి అవకాశము వుంటుందని ప్రభుత్వానికి చెపుతున్నాను. అంతేకాకుండా, వున్న భూములను పంపకం చేయటంకూడ, ప్రభుత్వము శీఘ్రంగా చేయలేక పోతున్నది. దానికి కారణము ప్రత్యేక సర్వేయర్లు లేకపోవటమే. Surveyers లేకుండా, రాష్ట్రి మొత్తంగా మేము 13 లక్షల యెకరాలను పంపకం చేయబోతున్నామని చెప్పటం తప్పు అని ప్రభుత్వానికి మనవి చేయుచున్నాను. కావలసిన సర్వేయర్లను, settlement చేయడానికి, sub-division చేయడానికి, నియమించుట అత్యవసరము. అట్టి యేర్పాట్లు చేయకుండగా అన్ని జిల్లాలలోనూకూడ ఒకేసారిగా మేము బంజర్ల పంపకానికి పూనుకోబోతున్నామని చెప్పటం, సరియైన విధానము కాదు. అందువల్ల అక్కడక్కడ వున్న సిద్ధంగావున్న బంజర్ల పంపకమునకు అవసరమైన ప్రత్యేక సిబ్బందిని పెట్టి, వున్న surveyers తో యెంతవరకు పని సాగించడానికి అవకాశము వుందో, అంతమాత్రముగా అక్కడ యీ పనిని క్రమక్రమంగా ప్రారంభించివుంటే, యిది చాలా సులువుగా పరిష్కారంకావటానికి అవకాశము వుంటుందని మనవిచేస్తున్నాను. అందువల్ల, యిప్పుడు ఒక్క రొంపేరుకు సంబంధించినంతవరకు, 10 వేల యెకరాలు survey చేసి, sub-division చేసి సరియైన సిబ్బంది లేకపోవడం వల్ల, అక్కడ పనులు సక్రమంగా జరుగుటలేదు. అంతేగాకుండా, Revenue Department చేసిన మరొక లోపం వున్నది. Revenue Department బంజర్ల పంపకమునకు సరాసరి తహశీలుదార్లను, appoint చేయమని చెప్పింది. Tahsildars ను appoint చేసిన తరువాత, మరొక హుకుం జారీచేసింది. Projects affected areas కాబట్టి వుత్తరోత్తరా మేము ప్రాజెక్టుల నిర్మాణం చేయబోతున్నాము, కాలువలకు స్థలాలు కావాలి, కంతలకు స్థలాలు కావాలి, యివన్నీ ఒక పద్ధతిలో మినహాయించటం కష్టం, పేదలకు ఒకసారి యిచ్చిన తరువాత మరల భూములను తీసుకోవడము చాలా చిక్కుతో కూడుకొన్న సమస్య. అసలు సిబ్బందిని వేసి మళ్లీ వెనుకకు పిలవటం, యిదంతా అసంతృప్తికి దారితీస్తుంది. ఈమాత్రం ఆలోచన, యింత పెద్ద Revenue Secretariat కు గాని, యింత పెద్ద Revenue Board కు గాని, సిబ్బందిని వేయక పూర్వము, తట్టలేదా యని నేను ప్రశ్నించుచున్నాను. తట్టివున్నట్లైతే ముందు యెక్కువ సిబ్బందిని వేసి, తరువాత క్రమంగా తీసివేయవలసిన అవసరము యేమీయా కనబడటము లేదు. ఇప్పుడు, యీ బంజర్లు మాత్రమే కాదు, ప్రభుత్వము మరొక విధమైనవి కూడా ఆలోచించవలసివుంది. ఎప్పుడో వెనుక పరాయి ప్రభుత్వము, అక్కడ అక్కడ పెద్ద పెద్ద ఆసాములకు 500, 1,000, 200 యెకరాలు lease కు యిచ్చింది. [illegible] ఈ leases అన్నీ కూడా ఐపోతాయి. వచ్చే సంవత్సరం [illegible]

ఆపై వచ్చే సంవత్సరం రద్దు కావచ్చు. లేదా మళ్లీ మరొక 50 సంవత్సరములవరకు leases వుండవచ్చు. ఈ leases అన్నీ రద్దు చేయడానికి, ప్రత్యేకంగా ఒక చట్టమును కూడా అమలులోకి తెచ్చి, అమలులోవున్న leases ను రద్దుచేసి, యీ భూములనుకూడ పేదలకు పంచడానికి ఆలోచించాలి గాని, యీ రోజున రాష్ట్రి మొత్తంగావున్న యీ leases అన్నిటినీ రద్దు చేయాటానికి ప్రభుత్వం ముఖ్యంగా ఆలోచించాలి. ఈ leases ను రద్దు చేయాలంటే, వారేదో తప్పుచేస్తే, మేము రద్దు చేస్తున్నామనటం గాకుండా అవసరముకొద్దీ పేదలకు పంచాలి కాబట్టి, వున్న అన్ని leases నూ, రద్దుచేయవలసిన అవసరంకూడా వున్నదని మనవిచేస్తున్నాను.

శ్రీ హనుమంతరావుగారు ఒక ఆరోపణ చేశారు. అదేమిటంటే. "ప్రభుత్వము చీటికి, మాటికి కోర్టులలో జోక్యం కలుగజేసుకొంటున్నది" సాధ్యమైనంతవరకు కోర్టులలో జోక్యం కలుగజేసుకొని, వారికి అనుకూలంగా చేస్తున్నది. వారికే అనుకూలంగా తీర్పులు యిచ్చేదానికి ప్రయత్నం చేస్తున్నదని ఒక వాదన చెప్పారు. మళ్లీ, చివరకు వచ్చేసరికి, "అనంతపురంలో 45 కేసులు పట్టారు, రెండు కేసులు మాత్రమే నెగ్గినవి, మిగిలిన కేసులు అన్నీ పోయినవి" దానిలో యెంత పరస్పర వైరుధ్యం వున్నదో చాల స్పష్టంగా బోధపడుతున్నది. పైన హనుమంతరావుగారు వివరించినట్లు కేసులకు సంబంధించినంతవరకు, కోర్టులకు సంబంధించినంతవరకు, ప్రభుత్వమునకు సంబంధము లేదని చాల స్పష్టమైనటువంటి విషయముగా మనకు బోధపడుతుంది. అందువల్ల, ఒకదానికి, మరొక దానికి సంబంధములేని విషయాలు చెప్పి వూరకనే ఆరోపణలు చేయటం మామూలైనది. రోంపేరు భూములను యెంత అక్రమంగా పంపకము చేస్తున్నట్లు చేయబడిన ఆరోపణలు వారి "విశాలాంధ్ర" చూస్తే నెలలు తరబడిగా కనుపిస్తాయి. ఇప్పటికి 800 యెకరాలు పంపకము చేశారు. Deputy Collector వున్నారు. ఇందులో 400 మందికి పట్టాలు యివ్వటం జరిగింది. నాల్గువందలలో, నాల్గువందల ఇరవైయో, యిందులో యే ఒక్క కేసు అయినాసరే అక్రమంగా భూమి యివ్వబడిందనికాని, లేదా అసందర్భంగా యివ్వబడినదనిగాని, యిది ఒక భూస్వామికి యివ్వబడినదనికాని, ఒక్క కేసునైనా కమ్యూనిస్టులు బయటకుచెప్పి, అట్టి దానిమీద పునర్విచారణ పెట్టిస్తే వారు జాగ్రత్తగా యీ విషయాలను పరిశీలన చేస్తున్నారని విశ్వసింపడానికి అవకాశము వుంటుందికాని, యెదో యెక్కడపడితే అక్కడ ఆక్రమణలద్వారా, యీ భూములనంతా స్వాధీనము చేసుకోవాలని ప్రయత్నించటం అవివేకము పొరపాటు అని అనుకొంటున్నాను.

పేదలు ఒక్క కమ్యూనిస్టు పార్టీకి సంబంధించిన ప్రజలలో మాత్రమే లేరు. అన్ని పార్టీలకు సంబంధించిన ప్రజలలో కూడా వున్నారు. పేదలని చెప్పినప్పుడు, ఒక కమ్యూనిస్టు జెండా పట్టినవారు మాత్రమే పేదలుకారు. ఇతరులుకూడ పేదలు. అందువల్ల, భూమిని యివ్వవలసినది ప్రభుత్వముకాని, ప్రభుత్వ చట్టాలుకాని, వారుకాదని మనవిచేస్తున్నాను. (అయ్యా, యీ మధ్య చాలా ఆలస్యం జరిగింది. కొంచెము వ్యవధి యివ్వాలి.)

ముఖ్యంగా, చేనేతకు సంబంధిన రెండు విషయాలను చెప్పతాను. చేనేత సమస్య విషయంలో, వారు ఒక పేజీ, పాపం చాలా వ్రాశారు. ఎంత Development వ్రాసినా, యిది చేనేత పారిశ్రామికులకు సహాయం జరిగిందని చెప్పటంలేదు, పూర్తి [illegible] జరుగుతుందని అంటున్నారు. ఇది జరగదని చెప్పుచున్నాను. రెండుసోల

మందికో, మూడువేల మందికో మగ్గాలు పంచిపెట్టింది అందరికి పంచిపెట్టలేదు. ఏ నాలుగు కార్లో పెట్టి, బట్టలను అమ్మించినంత మాత్రంచేత, చేనేత పారిశ్రామికులకు ప్రయోజనము జరగదు. మనం చాలా కాలంగా కోరుచున్నాము. చేనేత పారిశ్రామికులకు చీరెలు, ధోవతులు కేటాయించాలి. ఈ రోజున రాష్ట్రంలో ఉన్నటువంటి, 600 చేనేత సహకార సంఘాలకు, 300 లకు పైగా పనిచేయడంలేదు వాటికి పెట్టుబడి లేదు. ఈ రోజున మనకు వస్తున్న ఒక cess fund ను (నిధిని) యావత్తూ కూడా, ఒక Finance Corporation నిర్మాణమునకు ఉపయోగించండి India ప్రభుత్వము ఏటేటా యిచ్చే సెస్సునిధి మరినాలుగు సంవత్సరాలు వస్తుందికాబట్టి ఫైనాన్సుకార్పొరేషన్ వాటాధనం క్రింద జమకట్టితే రెండుకోట్లరూపాయల పెట్టుబడి ఏర్పడుతుంది. ప్రాథమిక సంఘాలలో చేరినటువంటి ఒకలక్ష చేనేత పారిశ్రామికులకు పనిదొరుకుతుంది. అంతేకాకుండా, యీ చీరెలు, ధోవతులు కేటాయించే విషయమే కాకుండా, చేనేత పారిశ్రామికులు మాత్రము శాశ్వతంగా మిల్లులమీద ఆధారపడకుండా, కనీసము ఆంధ్ర ప్రభుత్వము, ఒక రెండులక్షల రూపాయలను వెనువెంటనే మంజూరుచేసి, యెవరినైనా యిద్దరు టెక్నీషియనులను (Technicians) యేర్పాటుచేసి, మనరాట్నమే కాకుండా, మన రాట్నంకంటే అభివృద్ధికరమైన, రాట్నంతోటి, 45 కదుళ్లనుపెట్టి, రాట్నాన్ని ఒక దానిని రాబోయే సంవత్సరంలో తయారుకావడానికి ఒకమార్గాన్ని అవలంబించి, దానిని గ్రామ గ్రామాలలో అవలంబించుటకు వీలైనమార్గాలను అనుసరించుటకు తగినపరిశీలన జరిపించుటకుగల అవశ్యకతవుందని, అది యే Director of Controlled Commodities క్రిందనో Registrar యాజమాన్యముక్రిందనో గాకుండగా, అట్టిదానిని మనరాష్ట్ర చేనేత సహకారసంఘ యాజమాన్యముక్రింద నడిపించటంవల్ల ప్రయోజనమువుంటుందని, తరువాత చేనేతపరిశ్రమను గమనించి, యీరాష్ట్రంలో ఒక Research Handloom Institute (రిసెర్చి చేనేతకళాశాలను) ని యేర్పాటు చేయుటకుగల అవకాశమును ప్రభుత్వము పరిశీలించాలని కోరుతూ, యింతటితో విరమిస్తున్నాను.

Sri K. Venkaiah :—అధ్యక్షా! ఈ చర్చల సందర్భంలో బంజర్ల విషయం ఒక ప్రధాన విషయంగా చర్చకు వచ్చింది. దీని విషయంలో ఇప్పుడు జరుగుతున్నటువంటి సత్యాగ్రహము అది ఏదో దురాగ్రహము అయినదని మన వరదాచారిగారు చాలా హాస్యాస్పదంగా కూడా మాట్లాడారు. అయనే కాకుండా ప్రగడ కోటయ్యగారు కూడా ఏ కారణం లేకుండానే సత్యాగ్రహము జరుపుతున్నారు అనిచెప్పి ఆయన కూడా చెప్పారు. కాని ఆయన చెప్పిందాంట్లో కొన్ని కారణాలు కూడా ఏ కారణంచేత సత్యాగ్రహం ఎందుకు చేస్తున్నారనే విషయము కూడా ఈ పెద్దమనుష్యులు పరిశీలించకుండానే ఇది చాలా సంకుచితమైనది ఏదో ఏదో వాళ్ల సంకుచిత భావాలను వెల్లడింపనటువంటిది ఆ సత్యాగ్రహం అని చెప్పే కోర్కెలను విన్నట్లయితే స్పష్టమౌతుంది. ఏమిటి వారి కోర్కెలు, వారు ఎందుకు చేస్తున్నారనేటటువంటిది పెద్దలు పరిశీలించాలని నా విజ్ఞాపన. లీజెస్ ఇవ్వాలనిచెప్పి కౌళ్ళకు ఇచ్చారు భూస్వాములకు, ఎన్ని ఎకరాలో-చాలా కొద్ది అని అనవచ్చును. దాదాపు నాలుగు లక్షల ఎకరాల భూమి భూస్వాములాగా వుండేటటువంటి వాళ్ల చేతుల్లో కౌళ్లకు ఇచ్చారు. పదమూడు సంవత్సరాలకు, [illegible] సంవత్సరాలకు కౌళ్లకు ఇచ్చినవి ఎన్నో వున్నాయని చెప్పి [illegible] [illegible]. మా జిల్లాలో దాదాపు ఏబది, అరవది వేల ఎకరాలు వున్నాయి. [illegible] [illegible] [illegible] ప్రజలు కావాలని తహ తహ [illegible].

కనపర్తిలో పదమూడు వందల ఎకరాలు ఒక ద్రాక్షారపు చంద్రమ్మగారికి ఇచ్చారని ఇదేవిధంగా కుప్పుస్వామి గారికి ఎనిమిది వందలు ఇచ్చారని, ఇట్లా పెద్ద భూస్వాములుగా వుండే వాళ్లకు ఈ భూమి వాళ్లకు ఇవ్వబడ్డాయి. ఇది అక్రమమైనదని బంజరు భూమి సమస్య ఒక ప్రధాన భాగంగా వుండాలని చెప్పి మొట్టమొదటనుంచి కోరుతున్నారు. ఈ కోర్కె న్యాయమో, అన్యాయమో చెప్పకుండా ఏదో చేస్తున్నారని చెప్పి తరసిపెట్టడం చాలా సంకుచితమైన అభిప్రాయం. అదే విధంగా ప్రగడ కోటయ్యగారు చెప్పారు. మినహాయింపు విషయం చాలా అన్యాయంగా కన్పడుతుంది. జి. ఓ. ఇచ్చారు. దానిని అమలుపరచమని చెబుతున్నారు, గుంటూరు జిల్లా గోంగ్పేరు కు తప్ప మిగతా అంతా మినహాయించమన్నారు. ఎందుకు అంటే అది ప్రాజెక్టు వస్తుందేమో అది ఆలోచించి చూస్తాము అని. కనీసము ఇప్పుడు కొత్తగా వీరు చెప్పేది ఏమీలేదు. లేదు. ఇది ఇంతవరకు స్కీములో వున్నట్టుంటే దాన్ని గ్రామ కరణాలు తగాదా పెడుతున్న సందర్భంలో మాకు కొంచెము తాపీగా వ్యవసాయం కలిగించే అవకాశం కల్పించమని మాత్రమే వారు కోరుతున్నారు. దీని ఫలితంగా చాలా అక్రమంగా జరిగింది అనేటటువంటిది, ఒక వాస్తవమైన విషయం. అదే కాదు వారియొక్క కోర్కెల్లో మరొకటి వున్నది. అదేవిధంగా మన రాష్ట్రం మొత్తంమీద ఒకలక్ష అరువది వేల ఎకరాలు పోరంబోకలు ఆక్రమించబడి వున్నాయి. అవి ఇప్పుడు ఆక్రమించినవి కావు. 30, 40 సంవత్సరాలుగా ఆక్రమించిన భూములే. చెఱువు అనుకొని మన కోటిరెడ్డి గారు చెఱువు నుండి ఏదో రెమిషన్ స్కీములు జరుగుచున్నదనేది ఆయన దృష్టి పొరపాటుగా ఆయన విన్నవించుకొన్నారన్నమాట. అలాంటి విషయంలో ఎందుకు పనికిరాని భూములు 30, 40 సంవత్సరాలుగా ఖాళీగా వున్న వాటిని వాళ్లకు యివ్వడానికి అభ్యంతరము ఏమి వచ్చింది. ఈ రకమైన పోరంబోకులు ఏరకమైన అభ్యంతరము పెట్టడానికి వీల్లేదంటే వాటిని ఇవ్వక పోవడానికి జి. ఓ. లో ప్రత్యేక వుత్తర్వులు పంపి ఈ పోరంబోకు లన్నింటిని జి. ఓ. లోంచి తొలగించాలని చెప్పి ప్రత్యేక వుత్తర్వులు పంపారు.

మా జిల్లాలో ఈ రకంగా 38 ఏల ఎకరాలు పోరంబోకులు వాటినుంచి తొలగించారు. ఇది చాలా అక్రమమైన పని అని వాళ్లు అంతా గగ్గోల పెడుతున్నారు. ఇది ఇవ్వడానికి కనీసము ఆలోచించి వాళ్లు అన్నీ చెప్పినా కూడా మంత్రిగారికి దీని విషయంలో తీరిక దొరకలేదు. అది చాలా చిన్న కోరిక. కానీ దాంట్లో 20, 30 సంవత్సరాలు సాగుచేసు కొంటున్నటువంటి వారికి, ఇండ్ల స్థలాల్లో వేసుకుంటున్నటువంటివి కూడా ఎప్పుడో ఇరువది, ముప్పది సంవత్సరాలనుంచీ వుంటున్నారు. వాళ్లను అక్కడనుంచి ఎక్కడకో వెళ్లకొట్టారు. అదే విధంగా వివిధ ప్రాంతాల్లో ఇళ్లనుంచి వెళ్లగొట్టించిన ఘట్టాలు ఎన్నోవున్నాయి. ఇవి అన్నీ శాంతంగా అహింసా కార్యక్రమం ప్రకారం జరుపుతున్నదన్న మాట. ఇది అన్యాయము అని చెబుతున్నారు. రాజకీయ బాధితులకు ఏమాత్రం ఇవ్వలేదని చెబుతున్నారు. అందులో ఇప్పుడు కొత్తగా జరిగింది ఏమీ లేదని అంటున్నారు. రాజాగోపాలాచారి గారు ఈ పరిస్థితులన్నింటిని గమనించి రాజకీయ బాధితులకు ఇవ్వటము అనేది పొరపాటే దేశంలో జరిగిన అన్యాయం అని చెప్పి ప్రజలు గగ్గోల పెడితే ఆయన ఒక జి. ఓ. ప్రకటించారు. ఆ జి. ఓ. లో తాత్కాలికంగా ఇచ్చిన పేర్లను రద్దుచేయాలని అవి అన్నీ రద్దయిపోయాయని చెప్పి జి. ఓ. ప్రకటించింది. దానిని నగ్నంగా బయటపెట్టారు. ఇప్పుడు ఎవరు చేశారు అది.

ఆ రాజకీయ బాధితులందరికి భూమి ఇవ్వాలని చెప్పి భూమి ఇవ్వడమే కాకుండా ఆ రోజునే ఆక్రమణదారు ఎవరైనా వుంటే ఆ దరఖాస్తు పెట్టిననాడు ఆక్రమించకుండా వుంటే అప్పుడు ఇవ్వములే అని ఉపశాంతిగా మాట చెబుతారు. కాని నలుబది తొమ్మిదిలో జరిగిన ప్రభుత్వం, నలుబది ఎనిమిదిలో జరిగిన ప్రభుత్వం అదివేసిన పద్ధతి అదిచేసిన వ్యవహారము చూసినట్లయితే ఏ రకమైన రికార్డు కూడా వాళ్లు సృష్టించడానికి అవకాశం లేదు. లాండ్ ఎంక్రోచ్‌మెంటు యాక్టు అనేది ఒకటి వుంది. చట్టానికి విరుద్ధంగా ఎవడి ఆక్రమణక్రింద వున్నా సరే అది రాజకీయ బాధితులు ధరఖాస్తు చేసివుంటే వాడి పేరె బి. ఫారమ్ వ్రాయవలసివుంది, అని చెప్పి తహసీల్దారు ఇచ్చిన ఉత్తర్వును కోర్టులో ప్రొడ్యూసు చేయడము వాడికి కాపీ పంపడము, కాపీ పంపిన పరిస్థితివేరు. ఆ రకంగా ఎక్కడ అవకాశం లేనటువంటి పరిస్థితిలో అది రికార్డులో లేకుండా చేసి గ్రామ కరణాలను పట్టుకొని విడుతుల అధికారులను పట్టుకొని పోలీసు సూచనను ఏ మాత్రము వుపయోగించడము లేదని శ్రీ కోటయ్యగారు చెప్పివున్నారు. నిజంగా అక్కడకు వెళ్లి చూస్తే భయానకమైన దృశ్యాలే అర్థమౌతాయి. నేను కొన్ని విషయాలను మీకు మనవి చేస్తాను. ఆ రకమైన పరిస్థితులలో ఈ రాజకీయ బాధితులకు భూములు ఇవ్వడము అన్యాయము. ఇదివరకు ప్రభుత్వం తిరస్కరించింది, మీరు ఇస్తున్నారు. ఇది చాలా అన్యాయము కాదు అని అసెంబ్లీలో చర్చ జరిగింది. అసెంబ్లీలో తీర్మానము కూడా అయిదు ఎకరాల పైన వున్నవారికి ఎవరికి ఇవ్వకూడదు అని వాళ్ల దగ్గర వున్న దానిని ఇతర పేదలకు ఇవ్వాలని కనీసము ఆ రాజకీయ బాధితులైనా అయిదు ఎకరాల లోపు వారికి స్థానికంగా అయినా పరిస్థితులనుబట్టి ఇస్తున్న అర్థముంటుంది. ఇది కూడా కాదు. ఆయనకు అయిదు ఎకరాలు, పది ఎకరాలు, పేదలకు రెండున్నర ఎకరాలు, అయిదు ఎకరాలు ఇస్తారు. వాళ్ళకు మాత్రం ప్రత్యేకమైన పారితోషకము ఇవ్వక తప్పదు. అంతేకాదు, వాళ్లలో భూస్వాములకు కూడా యివ్వక తప్పదు. ఎక్కడో తెనాలి తాలూకాలో వుండే వాళ్లకు బాపట్ల తాలూకాలో పోరంబోకు ప్రాంతాల్లో యిచ్చినట్లుంది వున్నాయి. ఇవన్నీ చేయడానికి, చేసుకోడానికి ఇస్తున్నారు. లేకపోయినట్లయితే అది స్వప్రయోజనము కోసము అమ్ముకునే వాళ్లకు ప్రయత్నం కల్పించే విషయం కూడా వుండాలి. ఇది చాలా అక్రమమైన విషయము అని చెప్పి పదే పదే ప్రభుత్వ దృష్టికి తీసుకు రావడము జరిగిందని శ్రీ వేమారెడ్డిగారు చెప్పారు. ఏదైనా సూచన వచ్చేట్లు చేయవచ్చును గదా. నేను రివెన్యూ మంత్రిగారికి వ్రాశాను కూడా. ఏమంటే ఇది చాలా అక్రమంగా కనీసము అసెంబ్లీలో తీర్మానము పెట్టించడము లేదు. అసెంబ్లీలో మళ్లీ చర్చకు పెట్టి మీ అభిప్రాయము ప్రకటించి రాజకీయ బాధితులకు ఇవ్వాలని చెబితే ఇద్దురుగాని. ఇప్పుడు మాత్రము తాత్కాలికంగా ఈ అవకాశాన్ని మీరు ఆపండి, ఇట్లా ఇవ్వడమనేది అని కూడా చెప్పడము జరిగింది.

ఇప్పుడు సాగుతున్న వ్యవహారం చూస్తే చాలా అక్రమంగా ఉంది అని చెప్పగలను. కోటయ్యగారు కంకటపాలెం గురించి చెప్పేరు. 1947 లో వారు సాగుచేసేరు. కరణంకు లంచములు ఇచ్చిన సమాచారము పత్రికలలో కూడా చూపగలను. రజక సభ్యులు కొంతమంది ఉన్నారు. 25 కుటుంబములు ఉన్నవి. 150 ఎకరాలు వారికి ఇవ్వవలెనని అన్నాము. ఒక రాజీ కూడా చేసుకున్నారు. గాని ఆరాజీ కూడా భగ్నం చేసుకొన్న పరిస్థితులు ఏర్పడినవి.

2nd November 1954]

Sri Pragada Kotaiah :—ఇప్పుడు వెంకయ్యగారు 25 కుటుంబాలు ఉన్న వన్నారు. రివెన్యూ మినిస్టరుగారు ప్రత్యేక స్థలం పరిశీలించిన తరువాత తాశీల్దారు, డిప్యూటీ కలక్టరు పరిశీలించి 80 కుటుంబాల వారు ఉన్నారని 80 కుటుంబాలకు plots గా ఇవ్వడానికి ఏర్పాటు చేసేరు. 1948-49 సంవత్సరాలలో నాకు బంజర్ల సమస్య సంబంధంలేని రోజులవి. రివెన్యూ బోర్డు తీర్పులకు లోబడి 239 ఎకరాలు వస్తవి అనే భూమిని క్రమక్రమముగా వారికి ఈనాడు దాదాపు 90 ఎకరాలు మాత్ర మివ్వడానికి ప్రభుత్వం పరిశీలన చేస్తూ ఉంది. లేనివి ఉన్నట్లుగా చెప్పడం సరైన విధానం కాదని మనవిచేస్తున్నాను.

Sri K Venkaiah :—అధ్యక్షా! ఈవిషయములో మీకు సక్రమముగా వివరించ వలసిన అవసరంఉంది. 1947 లో స్థానికప్రజలు కంకట పాలెంలోఉన్న పేదలు.

Mr. Speaker :—Unless it is a point of order, when an hon Member is speaking and if another Member wants to rise on a point of personal explanation or point of information, unless the hon. Member speaking gives ground, he cannot talk. Members will please follow this.

అసలు మెంబరు పాయింటు ఆఫ్ ఆర్డరుఅని పెర్సనలు explanation చెప్పడం బాగులేదు. ఆయన అనగానే మీరుకూర్చున్నారు. I am not allowing unless you yield the ground etc, etc.

Sri K Venkiah.—1947 లో కంకటపాలెంలో సాగుచేసుకోవడం, కరణం లంచం అడగడం పత్రికలలోకూడా పడ్డది. కరణం యానాదిసంఘం ఒకదానిని తీసుకువచ్చేడు మరొకరువెళ్లి రజకసంఘం పోటీగాతీసుకొనివచ్చేరు. చివరకు వారు వీరు కలసి రాజీకి వచ్చేరు. మొత్తం కరణం లెక్కలలోవున్న 180 ఎకరాలుకు గ్రామస్థులకు 65 ఎకరాలు, 30 ఎకరాలు యానాదిసంఘానికి, 90 ఎకరాలు రజకసంఘానికి ఇస్తూ రాజీచేసుకున్నారు. నాసమక్షములో ఆరాజీ బలపరచడంజరిగింది ఈరాజీని భగ్నంచేస్తూ proportionate గా తగ్గవలెననే తగాయిదాను తీసుకువచ్చేరు. రివెన్యూమంత్రిగారు చెప్పినారు నిన్న 25 గుడిసెలుమాత్రము ఉన్నవని 80 కుటుంబాలుగా లెక్కవేసినారు. ఆభూమికిసంబంధించిన వారుకారంటున్నారు. అదిచాలా అన్యాయము, ఇప్పుడైనా ప్రభుత్వం పరిశీలనచేసి సక్రమ ముగా పరిష్కారం చెయ్యవలెనని లేకపోతే అన్యాయంచేసినట్లు అవుతుందని ప్రభు త్వానికి మంత్రులదృష్టికి తీసుకువస్తూ వారికి మనవిచేస్తున్నాను.

Sri R. Venkata Jagga Rao :—అధ్యక్షా! ఈ ప్రభుత్వానికి ఇటు అపోజిషను సైడునుంచి అటుగవర్నమెంటు సైడునుంచికూడా విమర్శలువచ్చినవని మనవిచేస్తున్నాను. ముఖ్యముగా నేనుచెప్పేది ఏమిటంటే మొన్న వేమారెడ్డిగారు మాట్లాడుతూ లెజిస్లేచరు పోస్టులగురించి కొంత అసంతృప్తి వెల్లడించేరు. అది ఏమిటంటే మాకు వసతులు లేవని చెప్పడం జరిగింది. అయితే మేమురోజుకు 12/- రూ నెలకు 150/- రూ. తీసుకుంటూ కూడా కొంత అసంతృప్తి వెల్లడించినప్పుడు బైటఉండే ప్రజానీకం వస్తులతో ఉన్నవారి అసంతృప్తిని ఎందుకు ప్రకటించకూడదు. ప్రశ్నించినంత మాత్రంచేత సెక్షను 144 సెక్షను తీసుకొనిరావడం జరిగింది. ఇది అన్యాయమని ఎందుకు ప్రభుత్వం గుర్తించలేకుండా పోతున్నది. ప్రభుత్వంమీద విశ్వాసం తగ్గుతుందనిచెప్పేసి మనవిచేస్తున్నాను. నిజముగా

అపోజిషనులోనుంచి చెప్పడంకాదు. నిజముగా ఈ రోజున కాంగ్రెసు వాదుతేకాదు, కాంగ్రెసువారి rank and file లో కూడా ఈవదంతి బాగాఉంది. అది మీరందరూ కూడా గుర్తించవలసిన బాధ్యత మీ మీద ఉంది. లేకపోతే ప్రభుత్వం ఉండడానికి ఎంతమాత్రం అవకాశంలేదు. ఉండడానికివీలులేదని మనవిచేస్తున్నాను.

అంతేకాదు ఈనాడు ప్రభుత్వానికి ఏదైతే అండగా ఉందనుకుంటున్నారో అటువంటి పోలీసు డిపార్టుమెంటుకుకూడా ఇప్పడున్న కాంగ్రెసు ప్రభుత్వంమీద అసంతృప్తి ఉన్నదని చెప్పడానికి ఏమీ సందేహించ నవసరంలేదు. ముఖ్యముగా ఈరోజున మామూలు కాన్‌స్టేబులును తీసుకోనండి. వారు సర్వ్యాటువెళ్లితే దినభత్యంక్రింద రోజుకు 0-12-0 ఇస్తారు. రెండుపూటలా తిండితినమని, కాఫీత గమని ఇస్తున్నారు. ఇప్పటిపరిస్థితులలో ఒకపూటకైనా ఎట్లుసరిపోతుంది. వారిజీతంలోంచి ఖర్చుపెట్టుకోమంటారా లేకపోతే పస్తుండమని చెబుతున్నారా? ఇటువంటి పోలీసువారు మీ మీద అవిశ్వాసముగా ఉన్నారనిచెప్పి మనవిచెయ్యడానికి ఏవిధమైన సందేహములేదని మనవిచెస్తున్నాను. అందుచేత వారి దినభత్యం హెచ్చించవలసిన బాధ్యత మీ మీద ఉన్నది.

(At this stage theSpeaker occupied the Chair)

10 రూపాయిలకు శిస్తు తక్కువగా ఉన్న రైతాంగానికి శిస్తు మినహాయింపు చేసేము అన్నారు. అయితే ఆ ప్రకటనలోకూడా చాలా తప్పులు వున్నవని మనవి చేస్తున్నాను. ఎందుచేతనంటే 10 రూపాయలు చెల్లించే రైతంటే ఈరోజున ముఖ్యముగా జమీందారీ ప్రాంతాలలో చూస్తే ఎకరంవున్న ఆసామికికూడా 15 నుంచి 30 వరకు వుంటుంది. ఆవిధముగా నేటివరకు చెల్లిస్తున్నారు అని మనవి చేస్తున్నాను. మాది ముఖ్యముగా జమీందారీ ప్రాంతము. పిఠాపురం, కోలంక ఎస్టేటులలో ఈ రోజువరకూ Rent Reduction Act వర్తింపబడలేదు. అందుచేత అక్కడ 15/-మొదలు 35/- 45/- వరకూ చెల్లిస్తున్నారని మనవిచేస్తున్నాను. అందుచేత ఒక ఎకరంవున్న పేద రైతాంగానికి ఏవిధముగా ఉపయోగపడుతుందని మనవిచేస్తున్నాను. అందుచేత మీ విధానము మార్పు చెయ్యవలసివుంది. పేద ప్రజలకు ఏదయితే అనుకూలంగా వుంటుందో అది చెయ్యవలసిన బాధ్యత మీమీద వున్నది. అదిగాక ఇది ఒక రాజకీయ ఎత్తుగడ క్రింద చేస్తే న్యాయం ఎప్పటికైనాసరే బైటపడకపోదు అని మనవి చేస్తున్నాను. అందుచేత మీరు పెట్టింది 10 రూ. శిస్తు చెల్లించే రైతాంగానికి కాదు, ఏకరేజి limit చేసి వుండి మాగాణి 5 ఎకరాలు కానీయండి 2 ఎకరాలు కానీయండి పన్ను ఏరూపములోకూడా ఇవ్వనవసరంలేదని ప్రకటించవలసివుంది. అంతేకాదు మెట్టరైతాంగానికి 10 మొదలుకుని 15 ఎకరాలవరకు పన్నును కట్టడంలేదని చెప్పవలసియున్నది. ఆర్థికంగా రైతాంగం సుఖవంతమైన జీవితం చేయాలంటే ఎన్ని ఎకరాలుంటే సరిపోతుందో అది మినహాయించవలసియున్నది. కాని రు. 10 లలో శిస్తు తగ్గించినంతమాత్రాన ఎక్కువమందికి లాభంలేదని, 1% కన్నా ఎక్కువలాభం వుండదని మనవిచేస్తున్నాను. అందుచేత acreage తీసుకుని పెడితే బాగుంటుందని మనవిచేస్తున్నాను. గవర్నరుగారి speech లో ఆరోగ్యం గురించికూడా ప్రస్తావన జరిగింది. ఈ రోజున హెచ్చు ప్రాంతాల్లో, ముఖ్యంగా మాప్రాంతాల్లో ఒక భయంకరమైన జబ్బు వున్నది. అది కుష్టు వ్యాధి. దీనితో ప్రజానీకం చాలా ఇబ్బంది పడు [illegible] ఇది ... [illegible] కుష్టువ్యాధి చాలా బాధాకరమైన విషయం అని మనవిచేస్తున్నాను. [illegible] వస్తే ... [illegible] దగ్గరకు రావడానికి [illegible] [illegible] పెరిగిపోతుంది. అటువంటి భయంకరమైన జబ్బుకు ప్రభుత్వం [illegible]

వాడు ఏవిధమైన నివారణోపాయం తలపెట్టలేదు. మా తూర్పుగోదావరి జిల్లాలో రామచంద్రపురం Town లో ఒక కుష్ఠురోగి ఆసుపత్రి వున్నది. దానికి ప్రభుత్వం తగిన సహాయం చేయడంలేదు. ఎవరైనా జబ్బుతో బాధపడుతూ వెడితే చేర్చడానికి మంచాలు లేవు మందులులేవు అని చెప్పడం జరుగుతోంది. ఆ విధమైన అనాదరణవల్ల హాస్పిటల్ క్రుంగిపోతుంది. కుష్ఠువ్యాధి నివారణ విషయంకూడా ఆరోగ్యశాఖకే అప్పచెప్పి ఆ వ్యాధిని సాధ్యమైనంతవరకు తగ్గించాలి అని మనవి చేస్తున్నాను. అంతేకాకుండా ప్రభుత్వంకూడా ఈ ఆరోగ్యశాఖను చాలా చిన్నచూపు చూస్తోందని మనవిచేస్తున్నాను. ఆరోగ్యశాఖలో District Health Officer స్థానాలు 10, 12 కాళీగా వున్నాయి. వాటిని పూర్తిచేయడానికి యెక్కడనుంచి ఆఫీసర్లు రావడంలేదు. ఎందుకు రావడంలేదు అంటే ఈ డిపార్టుమెంటు అంటే ప్రభుత్వం అనాదరణ చూపించడంవల్లనని తెలుస్తోంది. డాక్టర్లు లేక కాదు. ప్రభుత్వం ఆరోగ్యశాఖనుకూడా న్యాయమైన దృష్టితో చూచి దానిని బాగుచేయవలసిన బాధ్యత ప్రభుత్వానికివున్నదని మనవిచేస్తున్నాను. హరిజనుల House Sites గురించికూడా ప్రస్తావించారు. కొన్ని లక్షల రూపాయిలు ఇస్తున్నాం హరిజనులకు అనిచెప్పడమేకాని నిజంగా house sites విషయంలో వాళ్లకు ఏమైనా తగినంత న్యాయం జరుగుతోందా అంటే జరగడంలేదని మనవి చేస్తున్నాను. కొన్నిచోట్ల ఇచ్చింది చాలదని మనవి చేస్తున్నాను. ఇంకా హెచ్చుగా ఇవ్వాలని. కొండివరం గ్రామంలో 8 సంవత్సరాలై పిటీషన్లు పెట్టుకున్నా నేటికి house sites ఇవ్వడం జరగలేదు. అటువంటి నిరాదరణ స్థితిలో హరిజనులున్నారు. ఇంక వ్యవసాయ కూలీలసంగతి ఏమీ చెప్పబడలేదు. వారికి కనీస వేతనాలచట్టం అమలు చేయవలసియున్నది. గ్రామాలలో వ్యవసాయకూలీలు భూస్వాములచేత నిలువునా దోపిడీ చేయబడుతున్నారు. ఊడుపుల రోజుల్లో 0-4-0 కూలీ ఇవ్వడం ఇప్పుడుకూడా జరుగుతోందని మనవి చేస్తున్నాను. ఈ స్థితిలోనుంచి వారిని బాగుచేయాలంటే కనీస వేతనాల చట్టాన్ని పెట్టి అమలు జరపాలని మనవిచేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

Sri K. Govinda Rao.—ఉపాధ్యక్షా! గవర్నరుగారి ప్రసంగంలో డెవలప్మెంటు శాఖకు చాలా ప్రాధాన్యత ఇవ్వడం జరిగింది. దాంట్లో సుమారు 70 కోట్ల రూపాయిలు ఖర్చుపెట్టి పంచవర్ష ప్రణాళిక 1956 మార్చి నాటికి పూర్తిచేయబోతున్నాం అని ప్లానును చాలా జయప్రదంగా సాగుతున్నట్లు చెప్పడం జరిగింది. ఇదే వారి రిపోర్టులో సుమారు రెండు, మూడు పేజీలు తీసుకున్నది. ఇది అంతాచూస్తే చాలా rosy picture గానే కనిపిస్తుంది. కాని మాబోటి వాళ్లకు ఈ ప్లానింగు కార్యక్రమం అమలు జరగడం చూసిన వాళ్లకు వాస్తవిక పరిస్థితులకు భిన్నంగా వుందనిమాత్రం చెప్పక తప్పదు. నేను విశేషంగా వివరాలలోనికి పోదలచుకోలేదు. జాతీయ వికాస కేంద్రాలు ఎట్లా పనిచేస్తున్నారో చెప్పడానికి ప్రయత్నం చేస్తాను. మన ప్లానింగుశాఖలో ముఖ్యంగావున్నది ఈ జాతీయ వికాస కేంద్రాలను అభివృద్ధిచేయడం. 1954 లో ప్రారంభించిన 22 జాతీయ వికాస కేంద్రాలు మనకు వున్నాయి. రెండవ పంచవర్ష ప్రణాళిక పూర్తి అయ్యేటప్పటికి దేశ వ్యాపితంగా ఆంధ్రదేశం అంతాకూడా, ఈ కేంద్రాలు నెలకొల్ప [illegible] అని గవర్నరుగారి ప్రసంగంలో వున్నది. దీన్నిబట్టి ఎంత తీవ్రమైన కృషి [illegible]ంది అని ఆశ్చర్యపడతాం. అయితే ఏ లెక్కలనుబట్టి ఈ నిర్ణయానికి [illegible] సందేహం కలుగుతున్నది. ప్రజలు దీనిని గురించి ఏమనుకుంటున్నారో ఒక

[Sri K. Govinda Rao] [2nd November 1954

మాటచెప్పి తరువాత వివరాల్లోనికి వస్తాను. ఇది కేవలం ఇది ఆఫీసర్లను పెద్ద పెద్ద జీతాలిచ్చి పోషించటానికి ఉపయోగపడుతోందితప్ప నిజంగా ప్రజలకు ఉపయోగపడడం లేదని ప్రజలు అనుకుంటున్నారు. ఒకటి ఏమిటంటే ప్రజలు 50% భరించుకుంటేనేగాని, N E. S Scheme అమల్లో వున్నచోటకూడ, ఈ స్కీము అమలుచేయడానికి వీలు లేదు అంటున్నారు. పేద రైతాంగం ఇవ్వలేని పరిస్థితిలో వున్నారు కాబట్టి తప్పుమీది కాని మీది కాదు అనడానికిమాత్రం తోడ్పడుతున్నది. డెవలపుమెంటు ఏమీలేదు. జాతీయవికాస కేంద్రాలు గురించి ఒక చక్కని ఉదాహరణ చెబుతాను. ఈమధ్యనే నక్కపల్లి బ్లాకుకి గవర్నరుగారు విచ్చేశారు. నక్కపల్లి జాతీయవికాస కేంద్రంలో జరిగిన కృషి గురించి ఆంధ్ర పత్రికలో డెవలపుమెంటు వారు ఒక ప్రచురణ చేసారు. ఒక మంత్రివర్యులు చెప్పినట్లు, మనం చేసింది చెప్పుకోడంలేదు; అదే మనంచేసే పొరపాటు అనేదాన్ని ఆధారంగా చేసుకొని బహుశా దీన్ని ప్రచురించి వుంటారు.

వారు యిచ్చినటువంటి Development శాఖవారి ప్రకటన అంధ్రపత్రికలో ఇచ్చినటువంటిది 7 అక్టోబరు తారీఖుది. దానిలో సహకార ప్రదర్శన ప్లాటులు 318 ఎకరాలు ప్రదర్శన ప్లాట్లు 302 ఎకరాలలో 218 ఎకరాలలో మొక్కలు సంరంక్షించబడినవి. 372 కంపోస్టు గుంటలు నెలకొల్పబడినవి. ఈ గుంటలలో 1830 టన్నుల కంపోస్టు వేయబడినది. 122 యెకరాలలో కూరగాయలు వేయబడినవి. 75 యెకరాలలో Sulphate supply చేశాము. 1286 ఆంబోతులు ఆయాగ్రామాలకు supply చేశాము. 18 చిరిచేపల పెంపక కేంద్రాలు పెట్టాము. 4561 వయోజన విద్యాకేంద్రాలు పెట్టాము. 128 క్రియేమను కేంద్రాలు స్థాపించామని ఆంధ్ర పత్రికలో Development శాఖవారి ప్రకటన. అయితే మేము వెంటనే మా మిత్రులను పంపించి విచారించమన్నాం. ఎందుకంటే యిదేదో భూతలస్వర్గం వలెనున్నది యీ రేటున మారిపోతే.

An hon. Member:—భయపడ్డారా ?

Sri K. Govinda Rao:—భయపడలేదు. చాలా సంతోషించాం. అక్కడ మా మిత్రులను అంపించి కనుక్కుంటే యీ ప్రదర్శనశాలలు ఎక్కడవున్నాయో గవర్నమెంటు ఆఫీసర్లకే తెలియదు. 218 యెకరాలలో మొక్కలు సంరక్షించడం అనేది జరగలేదు. రైతులు మొక్కలను నాటుకుంటే అవి తామేనాటినట్టు లెక్కలలో వ్రాశారు. తరువాత అనకాపల్లిలో గ్లిరిసిడ్కియా అనే మొక్కలు పాతించారుకాని వాటిలో ఒకటీ బ్రతకలేదు. 372 కంపోస్టు గుంటలు ఏర్పాటు చేశాము. 1830 టన్నుల కంపోస్టు సప్లయి చేశామన్నది సత్యదూరమైన విషయం. రైతు పెంటగోతులు త్రవ్వుకుంటే అవన్నీ Development శాఖవారు తాము చేశామని ప్రకటనచేశారు. అట్లాగే ఆ బ్లాకులోని గ్రామాల్లో 63 గ్రామాలు వున్నవి. వాటిలో రైతులు కూరగాయలు 50 యెకరాలలో కూరగాయలు వేయిస్తే 122 యెకరాలలో వేయించామని ప్రకటించారు. 63 గ్రామాలకు 1286 ఆంబోతులు యిచ్చినట్టు Development వారి ప్రకటన. అంటే గ్రామానికి 20 ఆంబోతులు యిచ్చినట్టు తెలుస్తున్నది. ఆప్రకటనకు సంబంధించి మామిత్రుడు కనుక్కుంటే చిన దొడ్డిగల్లు అనే గ్రామంలో ఒకేఒక అంబోతు యిచ్చినట్టు తేలింది. చిరిచేపలు పెంచినమాట యథార్థంకాదు. చెరువులలో వేసిన మూడు వంతులకు పైగా [illegible]యినవి. చేపల పెంపకం జరగడంలేదు. బ్లాకులో మొత్తం 4561 [illegible] [illegible] గురించిన ప్రకటన చాలా విపరీతంగా వున్నది. మొత్తం 63 గ్రామాలలో 10

స్కూళ్ళు పెట్టారు. విశ్వనాధంగారికి నమ్మకంలేకపోతే ఒకసారి పోయిచూస్తే బాగుం టుందనుకుంటాను. ఈ విధంగా National Extension Scheme అమలు జరిగినప్పుడు యీ రకమైన ప్రకటనలు చూచిన తరువాత మీరే ఆలోచించుకోవాలి ఇంతకంటే Development శాఖను గురించి చెప్పాల్సిన అవసరంలేదని నేను అనుకుంటున్నాను. ఇదేపద్ధతిలో అయితే 1956 మార్చినాటికి మన పంచవర్ష ప్రణాళిక పూర్తికాదనుకుం టాను. ఇక డిస్ట్రిక్టు ప్లానింగు బోర్డు విషయం మా జిల్లాలో ఒకసారి మాత్రమే meet అయినాము. తర్వాత మరిలేదు. ఈ విధంగా development అవుతున్నది.

తరువాత వేమారెడ్డిగారు మేము constructive సూచనలు యివ్వలేదని చెబు తున్నారు. మంత్రి కోటిరెడ్డిగారిని అడగండి అనేకసార్లు యిస్తూనేవచ్చాం. Rent Reduction Act తేవాలని మా జిల్లాలో విశాఖపట్నం, శ్రీకాకుళం జిల్లాలలో కొన్ని చోట్ల శిస్తులు ఎకరముకు 310 రూపాయలవరకు వున్నవి ఈ లెక్కలు విశ్వనాధం గారికి కూడా తెలుసును. శిస్తు తగ్గిస్తూ సవరణచేస్తే సరిపోతుంది ఎకరానికి 9½ రూపా యలకు మించకుండా చిన్న సవరణచేస్తే తేలికగా పరిష్కారం అవుతుంది. అలాగనే మరొక యిబ్బంది వున్నది Estate Notification జరిగిన తరువాత రైతులు జమీం దారులకు శిస్తు చెల్లించడానికి వీలులేదని నిబంధన వున్నది. ఇవ్వాళ Notification చేస్తే రేపు హైకోర్టు stay orders వస్తున్నాయి. వసూలుచేసిన డబ్బును రైతు, ప్రభుత్వానికి చెల్లించవలసిన శిస్తులో adjust చేసే అవకాశం కల్పించే పద్ధతిని వెంటనే ఆలోచించవలసి యున్నది.

Sri K. V. S Padmanabha Raju :—ఉపాధ్యక్షా! గవర్నరుగారి వుపన్యాసం చాలా అభ్యుదయకరమైన భావాలు కలిగివుంటుందని ఆశించాము. ఐతేముఖ్యంగా గత కొన్ని సంవత్సరాలుగా వున్నటువంటి యినాం సమస్యగురించి వుపన్యాసంలో ఖచ్చితమై నటువంటి అభిప్రాయంవస్తుంది. యినాంరైతుల కోర్కెలు తీరుతాయి అని ఆశించాము. ప్రజలు యినాందారులు చాలమంది శాసనసభ సమావేశంలోనే మనయొక్క కోర్కెలన్నీ తీరుతాయని ఆశించారు. ఎందుకంటే గత రెండుమాసాలనుంచీ సత్యాగ్రహంజరిగి రాజ కీయపక్షాలు ఒక నిర్ణయానికివచ్చాయి కాబట్టి ఆవిషయం గవర్నరుగారి వుపన్యాసంతో వస్తుందేమోనని ఆశించారు. దానికి కారణం యేమిటంటే ప్రస్తుతం ప్రభుత్వంను పరిపాలిస్తు న్నది కాంగ్రెసుప్రభుత్వంఅని సంజీవరెడ్డిగారు శలవిచ్చారు. పైనున్నటువంటి Provincial Congress Committee ప్రత్యేకసమావేశంలో ఇనాంసమస్య చాలాకాలంబట్టి వుండిపో యినరాజకీయపుటాందోళనగా వుండికనుక యీసమస్యపై నిర్ణయంచేయాలని బెజవాడలో సమావేశమై ఒక నిర్ణయం తీసుకున్నాయి అన్నది అందరికీ తెలిసినవిషయమే. 1947 సంవ త్సరంనుంచి యినాందారీ విధానం రద్దుకావాలని Provincial Congress Committee నుండి సంజీవరెడ్డిగారే శలవిచ్చారు. దీనికి బిల్లు పెట్టడంగురించి గవర్నరుగారి వుప న్యాసంలో చెప్పలేదు. తరువాత కృష్ణమూర్తిరావుగారు మాట్లాడుతూ — వారు కాంగ్రెసు Spokesman అనుకుంటాను—బ్రహ్మాండమైన విషయాలు చెప్పారు. యదార్థ విషయాలు తెలిసికోకుండా ప్రజాసోషలిస్టుపార్టీ ఇనాంరైతుల సత్యాగ్రహంచేస్తున్న [illegible]నాయకులగురించి యేమేమో చెప్పారు. విశాఖ శ్రీకాకుళంజిల్లా ప్రజాసోషలిస్టుపార్టీ [illegible] శ్రీ P. V. G. రాజుగారు విశాఖపట్నంలో రైతులను భూమినుండి తప్పించిన

[Sri K. V. S Padmanabha Raju] [2nd November 1954

రాజుగారా యినాం రైతుల సత్యాగ్రహం చేస్తున్నారన్నారు. దానికి నా సమాధానం యేమిటంటే ఎక్కడో పుంగనూరునుంచివచ్చి యదార్ధ పరిస్థితులు తెలుసుకోకుండా మాట్లాడడం చాలపొరపాటని నా అభిప్రాయం. దీనికి సమాధానం P V G. రాజుగారే యిస్తారు. అయితే నేనుమాత్రం నాకు తెలిసినంతవరకు ఒక విషయం చెప్పగలను. వారు యీనాడు శాసనసభలో కూర్చున్నారంటే అది భూకామందుల ప్రతినిధులుగాకాదు వారు ప్రజాప్రతినిధులుగా వచ్చారు. ప్రజలే ఎన్నుకున్నారు కనుక ఇవాళ కృష్ణమూర్తి రావుగారు చెప్పినట్లు విజయనగరం రాజాగారు ఆక్రమణ చేస్తుంటే — అసలువారు చెయ్యలేదనుకోండి — యిన్నేళ్లుగా ప్రభుత్వం యేమిచేస్తున్నది అని అడుగుతున్నాను.

అలాంటి ఒకబిల్లు ఉన్నప్పుడు ఏడు సంవత్సరములవరకు ప్రభుత్వము శాసనసభలు ఏమిచేస్తున్నారనేది అందరు తెలుసుకోవలసిన విషయము. అది Joint Property కాబట్టి విజయనగరం రాజాగారు సమాధానంలో చెప్పింది యదార్థవిషయం. ఆ Joint Property మీద వాళ్ళకు ఉన్నటువంటి హక్కులు ఈరోజువరకు గత 7 సంవత్సరముల పరిపాలనలో, ప్రభుత్వము తొలగించలేకపోయింది. వీళ్లేమో ఇక్కడవచ్చి బ్రహ్మాండమైన ఉపన్యాసాలు యిస్తున్నారు. 47 సంవత్సరమునుంచి ఇనాముసమస్య పరిష్కారం చేయలేక నలుగురిచేతులలో తారుమారు అయిపొయ్యారు. 47 సంవత్సరంలో బిల్లు ప్రవేశ పెట్టేముందు, ఏమంత్రులైతే, యీబిల్లును Introduce చేశారో, వారే, మేము ఈవిధంగా శాసనాన్ని తీసుకొనిరాబోతున్నాము, ఈలోపుగా మీరు దీనినుండి తప్పించుకోండి అని పెద్దపెద్ద భూస్వాములకు చెప్పారు. ఆమంత్రులు ఇక్కడవున్నారు. అటువంటి సమస్యలు ఉన్నాయి అంతేగాని, ప్రతిపక్షము ఏదోమాట్లాడుతూంది వారికి ఒక సమాధానమివ్వాలి అనిచెప్పి ఆయన ఒకబ్రహ్మాండమైన వుపన్యాసమిచ్చారు. ప్రతిపక్షంవారు మంచిచేసి నప్పుడు హర్షిస్తున్నారు. కనుక యిటువంటి ఉపన్యాసం వారు యివ్వవలసిన అవసరమేమో తెలియడంలేదు. విజయనగరం రాజా తప్పుచేసియుండవచ్చు, కాని, వారిచేతులలో ఈనాడు అధికారముఉంటున్నది. వారికి ప్రభుత్వము లొంగిపోతున్నది. లేకపోయినట్లైతే ప్రభుత్వము ఒక Ordinance తీసుకువచ్చి వారిభూమి అది రైతులకు చెందినటువంటిదని ఎందుకు చెప్పకూడదు? అసలు మనము రాజకీయ కక్షలవల్ల ఈసమస్యను పరిష్కరించలేకపోతున్నాము, Socialist Party లో ఎవరైన ఒక తప్పుచేస్తే వారిని తప్పనిసరిగా Socialist Party బహిష్కరిస్తుంది. విజయనగరం రాజా చేసింది మేము న్యాయమని మేము తెలుసుకొన్నాము. కాబట్టే వారినాయకత్వాన్ని Socialist Party అంగీకరించింది, కాని ఈవేళ కాంగ్రెసుపార్టీ తీసుకొంటె దానినిర్ణయాలకు మంత్రివర్గం Bind కాదు అని చెప్పినటువంటి మంత్రులకు కాంగ్రెస్ పార్టీ దానికి తలఊపుతున్నది అన్నమాట ఈనాటికి, కాంగ్రెసుపార్టీలోను, ప్రభుత్వపక్షములోను, చాలామంది పెద్దపెద్ద ఇనాందారులు ఉన్నారుకూడ. వారు ఈ ప్రభుత్వాన్ని ఏవిధంగానైనా 2 సంవత్సరములు నడిపిస్తామనిచెప్పి ప్రయత్నంచేస్తున్నారు, ఈ విధంగా ఈ సమస్యను ప్రభుత్వము పరిష్కరించలేకుండా పోతున్నది. ఇప్పటికిని, కాంగ్రెస్ పార్టీ చెప్పింది. Binding కాదు అని కోటిరెడ్డిగారు చెప్పుతున్నారు. కాబట్టి మంత్రివర్గాన్ని అడుగదలచుకోలేదు. శాసనసభ్యులకు తమ ద్వారా తెలుపుకొంటున్నాను. Provincial Congress Committee [illegible] చేసినటువంటి నిర్ణయానికి కట్టుబడి దానికి కృషిచేయుమని చెప్పి వారికి హెచ్చరిక చేస్తున్నాను.

తరువాత Irrigation విషయంలో గవర్నరుగారు చాలావాటికి foundations వేసినట్లుగా చెప్పతున్నారు. అందులో చాలా పక్షపాతం వహించినటువంటి విషయం ఒకటి ఉన్నది. విశాఖపట్నముకు సంబంధించినంతవరకు ఆంధ్ర ప్రభుత్వము, Planning Board కు అయిదు irrigation schemes ను recommend చేశారన్నారు. అందులో గడకొండ పెద్ద స్కీము, అదిన్నూ, ఇంక 4 ఇతర స్కీములు recommend చేశామన్నారు. ఎప్పుడైతే అవి recommend చేశారో, వాటిని తప్పకుండా తీసుకొంటారని ఆశించాము. కాని కేంద్రంలో ఒక పార్లమెంటు సభ్యునకు సమాధానమిస్తూ, నందాగారు విశాఖపట్నం జిల్లాలో ఏదైతే మీ ప్రభుత్వము recommend చేసిందో, దాన్ని తీసుకొన్నామని సమాధానం ఇచ్చారు. అంటే, విశాఖపట్నం జిల్లాలో ఈ ప్రభుత్వము ఒకే స్కీమును పంపించిందన్నమాట. గంభీరంగడ్డ స్కీమును తీసుకొన్నారు. గడకొండ ప్రాజెక్టు, కాండలీ రిజర్వాయరు ఇటువంటివి recommend చేయలేదని, నందాగారి statement తో తేలిపోయిందన్నమాట.

సంజీవరెడ్డిగారు, ప్రకాశం పంతులుగారు విశాఖపట్నం జిల్లాకు వచ్చినప్పుడు, ఒక మహాసభ జరుపబడింది. అందులో గడకొండ ప్రాజెక్టు మొదలైనవి తప్పకుండా తీసుకొనడానికి ప్రయత్నం చేస్తాము అని చెప్పి వారిద్దరు హామీ ఇచ్చారు. గడకొండ scheme ను గురించి అంతమంది ప్రజలలో సంజీవరెడ్డిగారు వేదికపై నెక్కి హామీ ఇచ్చి చెప్పారు.

Sri C. V K. Rao·—ఉపాధ్యక్షా! ఈనాడు గవర్నర్ ఇచ్చినటువంటి ఉపన్యాసము ప్రభుత్వముయొక్క పాలసీని తెలియజేస్తున్నట్లుగా భావిస్తాము. ఒక సంవత్సరంలో ఈ మంత్రివర్గము ఎటువంటి పనులు, కార్యాలు చేసిందో అవన్నీ ఈ గవర్నర్‌గారియొక్క ఉపన్యాసము వివరిస్తున్నది. ఆంధ్రదేశములో ఉన్నటువంటి ప్రజలయొక్క సమస్యలను పరిష్కరించడానికి నిజంగా ప్రభుత్వము ఇకముందు ఎటువంటి పాలసీని అవలంబిస్తుందో అది స్పష్టపరచవలసి యున్నది. కాని అటువంటిదేమి జరగలేదు. అందుచేత ప్రభుత్వానికి ఒక పాలసీ అనేటటువంటిది లేదు. గతములో జరిగినటువంటి దాన్ని Departments ద్వారా జరిగినటువంటి సాధారణ administrative విధానాన్ని బహిరంగపరచి, అదే ఈ ప్రభుత్వము సాధించినటువంటి విధముగా శాసనసభలో పెట్టడానికి పూనుకొన్నది అన్నట్లైతే, నిజంగా శాసనసభను, ఈ Cabinet కు ఉన్నటువంటి బాధ్యతను గుర్తించడంలేదని చెప్పవలసియున్నది. ఇది శాసనసభకు రెండవ Session. గత 4 సమావేశాలలో మా అనుభవాన్నిబట్టి, ప్రభుత్వము ఏ ఒక్క అభివృద్ధికరమైనటువంటి కార్యక్రమానికి గాని, ప్రజలయొక్క సమస్యలు పరిష్కరించడానికి గాని, రైతులయొక్క, కార్మికులయొక్క, అభివృద్ధికిగాని, పారిశ్రామికాభివృద్ధికి గాని తమ పరిపాలనా విధానంలో ఒక సక్రమమైనటువంటి పద్ధతిని చూపకుండా, గత 4 సమావేశాలలో చిల్లర మల్లర విషయాలతో కాలయాపనచేస్తూ వచ్చిందన్నమాట. శాసనసభ కార్యక్రమమంతా కూడ ఎక్కువగా Capital విషయం గురించో, High Court విషయం గురించో ఇటువంటి చిల్లర మల్లర వ్యవహారాలకు వినియోగించి ఆంధ్ర ప్రజలయొక్క చిన్న చిన్న సమస్యలను పరిష్కరించడానికి తగినటువంటి పంథాను అవలంభించకుండా పూర్తిగా కాలయాపనచేస్తూ వచ్చింది.

[Sri C. V. K Rao] [2nd November 1954

ఇకపోతే. ముఖ్యమైనటువంటి సమస్యలపైన శాసనసభయొక్క ఆమోదాన్ని తీసుకొనడానికి ప్రత్యేకమైనటువంటి కార్యక్రమానికి ఏమి పూనుకోలేదు. అందుచేతనే ఈ ప్రభుత్వము, ముఖ్యంగా Cabinet ఈ శాసనసభ అంతటికీకూడ బాధ్యత వహించి పని చేయడంలేదు. కనీసం ప్రజాస్వామ్య సూత్రాన్ని కూడ గుర్తించకుండా పోయింది. అందుచేతనే, శాసనసభలో తీవ్రమైనటువంటి, అసంతృప్తి దేశంలోకూడ ఈ శాసనసభ కార్యక్రమంపట్ల పూర్తి అసంతృప్తి ప్రబలమైపోయింది. ఇటువంటి పరిస్థితులలో కక్షలు, ముఠాలు, ఏర్పడి, ఒకరి తప్పులను మరొకరిపైన వేసేటటువంటి వైఖరి ఏర్పడింది. అనగా ఆంధ్ర దేశములో నిరంకుశ విధానానికి దారితీసేటటువంటి ఒక పద్ధతి వస్తున్నదన్నమాట. అందుచేత శాసనసభలో బాధ్యతగల అందరుకూడా, ఏ పార్టీకి చెందిన వారైనప్పటికీ, మొత్తము ఆంధ్ర రాష్ట్రానికంతకు బాధ్యత వహించి పనిచేయవలసి యున్నది. ఇప్పుడు Cabinet చేస్తున్నటువంటి కార్యక్రమమంతా group రాజకీయాలతో ఇమిడిఉంది. ఇవి Secretariat లో సైతము ప్రాకి, ప్రతిపక్షములో సైతము ప్రాకుచున్నట్లు కన్పిస్తున్నది. ఇటువంటి రాజకీయాలకు దోహదం చేయడానికి వీలులేదు. ఇది చాలా సిగ్గుపడవలసినటువంటి విషయము. ఆంధ్ర దేశంలో ప్రజలు ఒక నిర్ణయానికి వచ్చి, ఆంధ్రరాష్ట్రం ఏర్పడిన తరువాత, ఈ శాసనసభ ఏర్పడి ఇది ఒక కీచులాటగా పరిణమించిందనే అభిప్రాయం ప్రబలమగుచున్నది ఈ విధానానికి ప్రతిపక్ష సభ్యులు ఏమాత్రము దోహద మివ్వకూడదు. ఈ విషయంలో అందరు ఒక ఆత్మవిమర్శ చేసుకోవాలి. ఈనాడు శాసనసభకు, దేశానికి బాధ్యత వహించినటువంటి ప్రభుత్వము సరియైన కార్యక్రమాన్ని చేయనప్పుడు, దానిని సరిదిద్ది, దానిపైన తగిన వత్తిడి తీసుకొని వచ్చి, ప్రజల సమస్యలను పరిష్కరించుటకు కృషిచేయవలసి యుంటుంది. ఏజబ్బైతే Cabinet కు వ్యాపించిందో, దురదృష్టవశాత్తు అదేజబ్బు మా మిత్రులకుకూడ పట్టింది. ఈ విషయాన్ని స్పష్టంగా చెప్పాలంటే power politics ప్రాముఖ్యం వహించియున్నవి. ఈనాడు ముఖ్యంగా డిపార్టుమెంటులు చేస్తున్నటువంటివంతా ప్రభుత్వము యొక్క పాలసీ అయిపోయింది. ప్రభుత్వం అభివృద్ధి కార్యక్రమాన్ని ఆంధ్ర దేశంలో అమలుపర్చలేదు. మన ఈ ఆంధ్రరాష్ట్రం కూడా ఒక త్యాగం తో ఏర్పడింది. ఈ ప్రభుత్వంకూడా ఆ సందర్భంలోనే ఏర్పడింది. ఈ ప్రభుత్వం అభివృద్ధి కార్యక్రమాన్ని తీసుకోవడం మంచిదే కాని దీనికికూడా ఈ ప్రభుత్వానికి సాహసం లేదు. పేరొకమూల మన కమ్యూనిస్టు సోదరులు, నా మిత్రులు, ఇదుగో మంత్రిపదవులకు రెడీగా ఉన్నాం అని, వేరొకమూల కొంతమంది గ్రూపులను తయారు చేసుకొని, అటుపైపునున్న 7 సీట్లను ఆక్రమించ సిద్ధపడడం చూస్తే మొత్తంమీదనున్న శాసనసభ నవ్వుల పాలౌతుందన్నమాట. ప్రజలతో అంటిపెట్టుకొని పనిచేసేటటువంటి విధానం పోయి రాష్ట్రంలో ప్రజాస్వామిక విధానానికే గొడ్డలిపెట్టుగా ఏర్పడిందన్నమాట. అందుచేత ఈ కాబినెట్ సరైనటువంటి ప్రజాస్వామ్య విధానాన్ని సరిగా [illegible] ఆకేటప్పైతే పూర్తిగా ఆ బాధ్యత ప్రతిపక్షం వహించవలసి [illegible] ఈ నాడు ప్రతిపక్షం . ఒకబలిష్టమైనటువంటి ప్రతిపక్షంగా [illegible]

సంజీవరెడ్డిగారు అంతసులువుగా నాగిరెడ్డిగారితో సరససల్లాపాలు ఆడేవారుకారు. ప్రతిపక్షం అనేటటువంటిది ఒక కార్యక్రమం కల్గిఉండాలి. ప్రభుత్వ విధానము ప్రజాస్వామికమైనది కాకపోయి నపుడు, ప్రజాస్వామికం ఉండాలనే టట్లైతే ఒక కనీస కార్యక్రమాన్ని ఆచరణలో పెట్టడానికి తగినటువంటి బలాన్ని ప్రయోగించి అందుకు తగినటువంటి విధానాలు, వీలయేటట్లైతే బలవంతాన ఆ మంత్రివర్గాన్ని తీసుకొచ్చి బైటకోర్చోపెట్టి, అక్కడ ఆ స్థానాలను ఆక్రమించే పద్ధతిని అవలంబించాలి. కాని మన ఆంధ్ర రాజకీయాల్లో ఈ విధమైన పద్ధతిని ఎవరూ అవలంబించి ఉండలేదు. ఈనాడు మనం అవలంబించే టటువంటి విధానాలు చవ రంగపుపెత్తులలాగ ఉంటున్నాయి. ఈ ప్రభుత్వం, tenancy reform లాగే యీ నాడు prohibition విషయమై చేసినటువంటి బ్రహ్మాండమైనటువంటి తప్పులు ఉన్నాయి. ఈ విధంగా తప్పులుచేస్తూ యీ ప్రభుత్వం, "మేము ఒక సంవత్సరం నుంచి, ఒక విధంగా కొన్ని గొప్ప విషయాలనుసాధించాం" అని ఒక క్యాట లాగును అందజేసింది. అలాగ క్యాటలాగును అందచేసినపుడు, అసలు నిజంగా ప్రతిపక్షంలో బాధ్యత వహించవలసినటువంటి వ్యక్తులు బావమరదుల సరససల్లాపా లాడుతూ ఒక శాసనసభకే కాకుండా, దేశానికికూడా బాధ్యత వహించవలసి ఉన్నదని గుర్తించడం లేదు. ప్రతిపక్షంయొక్క కనీస కార్యక్రమం కాకుండా పార్టీ కక్షలు లేకుండా బ్రహ్మాండమైనటువంటి గ్రూపుగా ప్రతిపక్షముల వారు కార్యక్రమాన్ని అమలుపరచాలి. అన్ని చిన్న అంశాల్లోనూ కలవడానికి ప్రయ త్నించినట్లైతే ముందుకు వెళ్లడానికి వీలయ్యేది. ఇంతే కాకుండా సంకుచిత త్వంగా ఎంతోమందిని యీనాడు జైళ్లకు పంపించారు. ఈనాడు ప్రతిదీ సత్యాగ్రహ పోరాటంగా తయారైంది. ఆనాడు జైళ్లకు పోయినవారంతా స్వతంత్ర పోరాటంలో పాల్గొన్నారు. ఆ విధంగానే యీనాడు సత్యాగ్రహంలో పాల్గొని జైళ్లకు వెడదా మనే ధోరణికి వచ్చింది. అందుచేతనే ఈనాడు అనేక గ్రూపులక్రింద సత్యాగ్రహాలు తయారైనాయి. సత్యాగ్రహాలు చేయటమే కాకుండా ప్రజలకు కష్టాలు వచ్చా యంటే వాటిని ఎదుర్కొనడానికి ప్రయత్నించాలి. ప్రభుత్వంవల్ల ప్రజలకు ఏ విధ మైన కష్టాలు ఏర్పడినా బాధ్యతగల ప్రతిపక్షం వాటిని ఎదుర్కొనడానికి ప్రయత్నిం చాలి. ఈ శాసనసభలో చేయబడిన తీర్మానాన్ని ఈ నాడు ప్రభుత్వం ధిక్కరించింది. అందువల్ల ప్రజలలో అసంతృప్తి కల్గింది. ప్రజలలో వాతావరణం మొత్తంమీద చాలా అసంతృప్తికరంగా ఉంది. ప్రభుత్వం యీ తీర్మానాన్ని, శాసనసభను ధిక్కరించిం దన్నటువంటి వాతావరణాన్ని ప్రజలలో కల్గచేయడానికి ప్రతిపక్షానికి తగినబలం, తగి నటువంటి ఐకమత్యం, తగినటువంటి policy ఉండాలి. అవి కనుక ఉంటే ప్రభుత్వాన్ని ఈ నాడు విమర్శించడం కష్టమైనటువంటి పనికాదు. యీ ప్రభుత్వాన్ని తీసివేయడం కూడా యీ శాసనసభలో కష్టమైనటువంటి పనికాదు. నిజంగా ప్రతిపక్షంలో బలమైనటువంటి వర్గం ఏర్పడినపుడు అది సాధ్యం. ఇపుడు ప్రత్యేకంగా ప్రతిపక్షంలో Pillalamarri Venkateswarlu గారు P. V. G. Raju గారి దగ్గరికి వెళ్లి మీకు మంత్రిపదవి యిస్తాం కనుక మా గ్రూపులో ఉండండి అనిచెప్తూ ఉండటం కాకుండా ప్రతిపక్షంలోని వారందరం ఒకే గ్రూపుగా కలిసిఉండి, ఒక కనీస కార్యక్రమం

[Sri C V. K Rao] [2nd November 1954

విషయంలో పనిచేయాలి. ఐకమత్యంతో ప్రవర్తించాలి. గవర్నరుగారి ఉపన్యాసంలో పాలసీలు ఏమీలేవని నేను ప్రభుత్వానికి హెచ్చరిక చేస్తున్నాను. ప్రజలకు, సరైనటువంటి ప్రజాస్వామిక విధానాన్ని అమలుపర్చక పోయేటట్లైతే ప్రజలు యీ ప్రభుత్వంపైన అవిశ్వాసమును ప్రకటించనున్నారని నేను విన్నవిస్తున్నాను.

Sri M. Rajeswara Rao —అధ్యక్షా! మిత్రులు C V. K. Rao గారు ఇంత ఉద్రేకమైన ప్రసంగం చేసిన తరువాత నేను మాట్లాడబోయేది ఎలావుంటుందో నాకే అర్థం కావడంలేదు. చాలాకాలం తరువాత ఇంతవరకు ఈ సంవత్సరంలో ఆంధ్ర ప్రభుత్వం చేసినటువంటి కార్యక్రమాలను గురించి, ఇకముందు భవిష్యత్తులో ప్రభుత్వం తలపెట్టిన విధానాన్ని గురించి గవర్నరుగారు చేసినటువంటి ఉపన్యాసం మీద వారికి ధన్యవాదాలర్పించటంలో మన వరదాచార్యులుగారితో పాటు నేను కూడా మాట్లాడ్డం, వారియొక్క తీర్మానమును బలపర్చడం, ఇవిచాలా ఆనందదాయకమైన విషయములు. ఇక్కడ రెండు విషయాలను మాత్రమే మీకు మనవిచేయాలనుకుంటున్నాను. ఇది గవర్నర్‌గారి ఎడ్రస్ అంటే ఇందులో ముఖ్యంగా ప్రభుత్వంయొక్క major policy ని గురించి చర్చించవలసిందేకాని, బడ్జెట్‌లాగ అన్ని minor విషయాలను discuss చేయడం సరియైన పద్ధతికాదు. అందువల్ల మనం ఈ address పై discuss చేయవలసిన major policy ని మరుగుపరుస్తున్నామేమోనని భావిస్తున్నాను. ఇపుడే నాకు మన విశ్వనాథంగారు ఆ విషయమే చూపించారు. Constitution లో ఉంది. అసలు దాంట్లోకూడా Governor's Address ను discuss చేసేటప్పుడు ఆ ఎడ్రస్‌లో పేర్కొన్నటువంటి అంశాలమీదనే discuss చేయడం కోసం మనకు ఒక నిర్ణీతమైన procedure ను ఏర్పరచారు. అందులో ఈ విషయాలన్నీ కూడా ఉన్నాకూడా మనం వాటిని పాటించకుండా ఉన్నాం. అందుచేత దానియొక్క రూపం మరొక విధంగా తయారవుతోంది. కాబట్టి సభ్యులంతా మనముందున్న గవర్నర్ గారి యెడ్రస్‌లో ఉన్న major policy ని గురించే debate చేస్తే మనకు కొంత ఉపయోగంగా ఉంటుందని నేను భావిస్తున్నాను. ముఖ్యంగా ఇపుడు గవర్నర్‌గారు ఇచ్చిన address లో మనకు కన్పిస్తూండే major policy ఏమిటా అనేటటువంటిది మనం ముఖ్యంగా ఆలోచించవలసిఉన్నది. ఇపుడు మన సోదరులు అనేక విషయములను గురించి ఉద్రేకంగా ఉపన్యాసాలు చేశారు. ఇందులో ముఖ్యంగా మనకు కన్పించేది ఏమిటంటే ఈ సంవత్సరంలో మన ప్రభుత్వం పేద ప్రజలయొక్కకాని, పేద రైతాంగంయొక్కగాని రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలలోని ప్రజల సమస్యలను పరిష్కరించడంకోసం ఏమైనా చేసిందా అని అటువంటి కార్యక్రమములను గురించి మనం జాగ్రత్తగా ఆలోచించవలసి యుంటుంది. ఆంధ్రరాష్ట్రం ఏర్పడటంతో బాటే ఏర్పడిన ఆంధ్రరాష్ట్ర ప్రభుత్వం ఆఫీసుల నన్నింటిని స్థిరపరచుకొని వారికి కావలసిన వసతులన్నిటిని ఏర్పరచుకొని ఒక సంవత్సరంలో ఎన్నో పనులను చేయగల్గింది అనడంలో నాకు ఏమాత్రం అనుమానం లేదు. [illegible] సంవత్సరంలోను ఈ ప్రభుత్వం ఎన్నో గడ్డు సమస్యలను ఎదుర్కొన్నది [illegible] వాటినన్నింటిని ఎదుర్కొని వాటిని పరిష్కరించి ఇంత [illegible] మైన విధానాన్ని [illegible]

2nd November 1954] [Sri M Rajeswara Rao]

ప్రభుత్వం ప్రశంశార్హమైనదని వేరే చెప్పనవసరంలేదు. ఇది మనం యెవరంకూడా ఆశించలేదు. అయితే అడ్రస్‌లో ఉన్న విషయాలలో ముఖ్యంగా పేద ప్రజానీకానికి ప్రభుత్వం ఇచ్చేటటువంటి సౌకర్యముల గురించి వివరింపబడింది. ఈ విషయమును గవర్నర్‌గారు, 5, 6 paragraphs లో స్పష్టంచేశారు. ముఖ్యంగా No 1142 G O. ను అమలు జరపడంలో ప్రభుత్వానికేవో సాధక బాధకాలున్నాయనుకుంటాను. ఈ G O ను అమలు జరుపలేదనిచెప్పి జి. రామారావుగారు మనవి చేశారు. నిజంగా దానిని పాస్ చేయడంలోగల ఉద్దేశాలతో దానిని అమలు జరుపడంలో చాలా సాధక బాధకాలు ఉన్నప్పటికీ దానిలో కొన్ని మినహాయింపులు చేసి దానిని అమలు పరచడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉన్నారు. ఆ G O లో నుంచి 15, 16 మినహాయింపులు జరిగినవని మనవిచేశారు. ఆ మినహాయింపులు చెఱువుల లోపలి భాగాలు, పుంతలు, బండ్లదార్లు మొదలైన 15, 16 రకాలుగా ఉన్నటువంటివి, ముందు ముందు మనకు ఉపయోగపడునటువంటివి మటుకు assign జేయడానికి వీలులేదని చెప్పారు. అలాగ చెప్పి అసలు బంజరుభూముల పంపక విధానంలో పేద ప్రజలలో నిరాశను కల్పించడం చాలా విచారకరమైనటువంటి విషయం. ఏవో కొన్ని తాలూకాలలో, ఆయాప్రాంతాలలో నిజంగా భూమి కనపడక పోయినప్పటికి, కొంతమంది ధనిక వర్గంవారు వాటిని కలుపుకుపోయినందువల్ల కనపడక పోయినప్పటికి, తిరువూరు, పోలవరం, చింతలపూడి ప్రాంతాల్లో కొంత భూమిని పేద ప్రజలకు పంచిపెట్టారు. అయితే మెరక ప్రాంతాల్లో జనసమర్థం తక్కువగా ఉన్నటువంటి ప్రాంతాల్లోని భూములను పంచడానికి అవకాశం ఉంది. ఈ భూమి పంపకం సమస్య పూర్తి అయిపోయిందనికాని, ఇంతటితో తృప్తిపడమనికాని అనడంలేదు. ఈ విషయంలో మనం నిరాశపడవలసిన అవసరంలేదని వారికి మనవిచేస్తున్నాను. పోతే పేద రైతులకు, 10 రూపాయల పన్నును exemption యిచ్చారు. రాజగోపాలాచార్యులుగారు 50 రూపాయలునుంచి 150 రూపాయలు పన్నుచెల్లించే రైతులమీద 4 అణాలు సర్చార్జి విధించారు. అయితే మనం మటుకు 50 రూపాయల వరకు సర్‌ఛార్జి లేకుండా చేయడానికి తరువాత 150 రూపాయలవరకు 4 అణాలు అనిఉంటే ఇపుడు 2 అణాల చొప్పున అని నిర్ణయించాం. సామాన్య రైతులకు లేకుండాచేసి 50 రూపాయలు చెల్లించేవారికి 4 అణాలనుంచి 2 అణాలకు తగ్గించి మొట్టమొదటఈ స్లాబు విధించినట్లు కనపడుతుంది.

తక్కావీ లోన్స్‌ను అపుదలచేశారు. ఈ విషయం మనం చూస్తే ప్రభుత్వం పేద రైతులకు సహాయం చేయడం కోసం ఎంతో కృషి చేస్తున్నట్లు clearగా కనపడుతోంది. దీనిని ఎవరూ కాదనలేరు. అయితే ఇది ఎంతవరకు ఫలించిందనే విషయాన్ని జడ్జీ చేయడానికి ఇప్పుడు time చాలదనీ చెపుతున్నాను.

తరువాత హరిజనుల విషయంలో ఒక్క విషయం మనవిచేయ తలచున్నాను. వారిని గురించి చాలా complaints చేశారు. కాని, ప్రభుత్వంలో ఉన్న [illegible] అంతా కూడా 10 సంవత్సరాలు ఖర్చుపెట్టినా ఈ సమస్యలు పరిష్కారం [illegible] అని అనుమాన పడుతున్నాను. అందుచేత ఒక్కే సారి మనకు రాలేదే అని

[Sri M. Rajeswara Rao] [2nd November 1954

నిస్పృహను వ్యక్తపరచి, ప్రభుత్వం మీద విరుచుకు పడ్డం సమంజసమైనది కాదని మనవి చేస్తున్నాను. ఇదివరకు Composite State లో రాష్ట్రం మొత్తంమీద 27 జిల్లాలకు అయిదు లక్షల రూ|| మంజూరు చేస్తూంటే, మన రాష్ట్రంలో 11 జిల్లాలకు 10 లక్షల రూపాయలను ప్రభుత్వంవారు ఈ సంవత్సరం మంజూరు చేశారంటే హరిజనాభ్యుదయానికి కృషిచేయాలనే ఉద్దేశ్యం వారికి ఉందో లేదో, వారియందు దయాదాక్షిణ్యాలు ఉన్నాయో లేవో కనపడుతోంది. ఇప్పుడు acquisition cases గురించి separate గా కొన్ని powers ఎక్కువచేసి ఇదివరకు Deputy Tahasildar లుగా ఉన్నవాళ్ళకు ఈవేళ Deputy Collector Grade ఇప్పించడం మనం గమనిస్తే హరిజనుల యొక్క అభివృద్ధికోసం వారు కృషిచేస్తున్నారనే తప్ప వేరు కాదని చెపుతున్నాను.

తరువాత, నిన్న మనకు Inam ordinance వచ్చింది. ఈ ordinance నిజంగా ఇప్పుడు బాధల్లో వున్న రైతులకు రక్షణ ఇవ్వాలనే చేయబడినది. అయితే పోయిన రాత్రి నేను లచ్చన్నగారితో discuss చేసినప్పుడు దీన్ని అమల్లో పెడితే కొన్ని సాధక బాధకాలున్నాయి అని చెప్పారు. మనం అంతా బాగా ఆలోచించి చేసుకోవచ్చు. రేపు మనకు సమగ్రమైన బిల్లు వస్తుంది, అప్పుడు మనం జాగ్రత్తగా ఆలోచించి ఇందులో ఏమైనా సవరణలు చేసుకోవలసి ఉంటే చేసుకోవచ్చు. కాని, ఇందులో లోపాలు ఉన్నాయి. కాబట్టి ప్రభుత్వం బిల్లు పెట్టేప్పుడే దురుద్దేశ్యంతో పెట్టింది అనుకోడం సబబుకాదు. ప్రభుత్వ విధానాన్ని చూచిన పేద ప్రజానీకానికి, పేద రైతులకు సహాయం చేయడం ఆరంభిస్తున్నట్లు బోధపడుతుంది. అయితే ఈ ప్రారంభించిన పని సమగ్రంగా జరగలేదని మనం అసంతృప్తి చూపించడానికి ఇది సమయం కాదని నేను మనవిచేస్తున్నాను. అయితే మరొకటి ఉంది. ప్రభుత్వం ఇక్కడ law and order maintain చేయడంలో చాలా తీవ్రమైన కృషి చేసిందని చెప్పవలసి ఉంది. అన్ని రాష్ట్రాలలోను, law and order maintain చేయడం అంత సులభమైన పనికాదు. ఎందుకంటే అధికారంలోకి మేము రావాలంటే, మేము రావాలనే అభిప్రాయంతో చాలా మంది ప్రయత్నం చేయడం, అటువంటప్పుడు law and order break అవడం కూడా జరుగుతుంది. కొన్ని పార్టీ ప్రభుత్వం fail అవడం కూడా జరుగుతుంది. అటువంటిదేమీ మన రాష్ట్రంలో లేకుండా మన ప్రభుత్వం చాలా సమర్థతతో ప్రవర్తించిందని నేను మీకు చెపుతున్నాను. అందుచేత ప్రభుత్వం పోలీసు ఫోర్సును ఉపయోగించవలసి ఉంది. మనం law and order maintain చేయడానికి పోలీసు ఫోర్సును పెట్టుకొన్నాం. హనుమంతరావుగారు మాట్లాడుతూ వీళ్లు ఆపోలీసులను ఉపయోగించి సత్యాగ్రహం చేసే ex-tappers ను జైళ్ళకు పంపించారని చెప్పారు. కాని, నేను ఒక విషయం చెపుతున్నాను. మనం pass చేసిన ఈ resolution ను అమలు పరచకపోతే, అమలుపరచడానికి మనకు constitutional విధానాలున్నాయి. ఇదివరకు salaries బిల్లు ఓడిపోతే High Court కు వెళ్లారు. అక్కడ writ వేశారు. Constitutional గాను, legal గాను binding అయిన గవర్నమెంటు ఉన్నప్పుడు, ఆ విధంగా మీరు కోర్టుకు [illegible] అదికాక అసెంబ్లీలో no-confidence motion మీరు పెట్టవచ్చును [illegible] no-confidence motion కు సరైన బలం లేదని అనుకుంటే మీరు కోర్టుకు [illegible] అంతేకాని [illegible] నిస్పృహచెంది ప్రజలను [illegible]

అనేది సరైన విధానమని నేను అనుకోవడంలేదు. వార్తలలో ఈనాం సెటిల్మెంట్స్ గురించి ఒక బిల్లు వస్తోందని చెప్పారు. President ఆమోదానికి పంపించాం అంటే ఆగకుండా వెంటనే సత్యాగ్రహం మొదలుపెట్టారంటే పెద్దలైన మీరు జాగ్రత్తగా ఆలోచించాలని అధ్యక్షులవారి ద్వారా మనవి చేస్తున్నాను. అయినా ప్రభుత్వం వెంటనే వారు మొదటనుంచి తలపెట్టిన విధానాన్ని ఆర్డినెన్స్ రూపంలో తీసుకువచ్చారు. ఇంకా వారు సమగ్రమైన legislation తీసుకురావడానికి కూడా ప్రయత్నిస్తున్నట్లు కనపడుతోంది. అయినా ఒక్క విషయం మనం గుర్తుంచుకోవాలి. Land reforms చేయాలని అన్నాం. ఈనాం abolition ను గురించి మనం జాగ్రత్తగా ఆలోచించవలసి ఉంది. ఇది తేలికైన విషయం కాదు. మన Constitution సవరింపబడనంత కాలం, 31 వ Article ఉన్నంతకాలం compensation వారికి ఇవ్వందే ఇవన్నీ abolish చేయడానికి వీలులేదు. జమీందారీలను abolish చేసి వాళ్లకు ఇవ్వవలసిన compensation ఇంతవరకు వాళ్లకు ఇవ్వక తాగాయిదాలలో ఉన్నాయి. కాబట్టి మనం compensation ఇవ్వాలి. Compensation ఇవ్వడానికి తగిన ఆర్థిక స్తోమతు మనకు ఉండాలి. ఇప్పుడు Congress Parliamentary Party వారు కూడా 31 వ Article మార్పుకోసం తీర్మానాన్ని పెట్టారు. Constitution amend అయినప్పుడు దీన్ని మార్చడానికి వీలుంటుంది. అదే విధంగా రెండు, మూడు ఎకరాలు ఉన్న ఈనాందారులు కూడా ఉన్నారు. వారికి కూడా తగిన మేలుచేయవలసి ఉంటుంది. లేకపోతే ఒకరికి మేలుచేయడానికి వెళ్లి ఇంకొకరికి కీడు చేసినటువంటి వాళ్లం అవుతాం. అందుచేత ప్రభుత్వం ఒక కమిటీని వేశారు. ఈ కమిటీ రిపోర్టును బహుజాగ్రత్తగా మనం పరిశీలించి, తరువాత ఈ land reform గురించి ఆలోచించాలే కాని, ఒక్కసారి ఇన్ని లక్షల ఎకరాల భూమికి ఒక్క కానీకూడా ఇవ్వకుండా చేయడానికి Constitution ఒప్పుకోదు. ఒప్పుకున్నా ఇది జరిగేపని కాదు. కాబట్టి ప్రభుత్వాన్ని మనం విమర్శించేప్పుడు ఇవన్నీ సమగ్రంగా, నిజాయితీగా ఆలోచించాలని మనవిచేస్తున్నాను. ఇంకా నేను మాట్లాడవలసిన సమస్యలు ఎన్నో ఉన్నాయి. అయితే time లేదు. కనుక ఏదిచేసినా సరే సమస్యా పరిష్కారానికి, నిజమైన ప్రయోజనం ఉండేట్లు చేయాలని మనవిచేస్తున్నాను. అయితే ex-tappers సత్యాగ్రహం గురించి అందరికీ కూడా బాధగా ఉంది. వారికి rehabilitation కలుగచేయాలని అందరికీ ఉంది. అయితే Prohibition Act ఉండగా, ఆచట్టానికి వ్యతిరేకంగా ఇక్కడ సత్యాగ్రహం చేస్తున్నారంటే ఏ ప్రభుత్వానికైనా ఎలావుంటుందో ఒకసారి మీరు ఆలోచించాలని చెప్తున్నాను. దానికి కావలసిన విధానం ఏమిటి? దానికి కావలసిన విధానాన్ని అనుసరించి అసెంబ్లీలో సభ్యులం మనం అంతా ఉన్నాం. దీని ద్వారా మనం పరిష్కారం చేసుకోవాలే కాని Prohibition Act ను వ్యతిరేకించి సత్యాగ్రహం చేస్తే law ఊరుకోదు. మొన్న ఏలూరులో ఒక చిన్న incident జరిగింది. ఒకతన్ని జైలునుంచి విడుదల చేశారు. అతను కోర్టు దగ్గరకువచ్చి "ఇక్కడ మీరు court జరపటానికి వీలులేదండి" అని అన్నాడు. అయ్యా reform కు court జరగడానికి సంబంధంలేదు, మీకు కావలసివస్తే ఇంకా ఎక్కడైనా సత్యాగ్రహం చేసుకోండి, కోర్టుకు గవర్నమెంట్ కు ఏమీ సంబంధంలేదని చెప్పారు. వినకుండా కోర్టులోకివెళ్లి గల్లంతుచేస్తే అతనికి శిక్ష వేయవలసివచ్చింది. మాజిస్ట్రేట్ దగ్గర ఉన్న rules అవి. కావాలంటే ఆ law [illegible] చేయవలసిందే కాని అది ఉన్నంతకాలం కూడా మనం వ్యతిరేకిస్తే ప్రమా

జనంలేదు. అయితే ప్రభుత్వం మనం అనుకున్నంతగా తప్పు చేయలేదు. ఒక సంవత్సరం కూడా కాకముందే ఒక ప్రభుత్వం యొక్క విధానమునుగాని, కృషినిగాని సమీక్షించ డానికి ఇది సరైన సమయం కాదని నేను భావిస్తున్నాను ఇప్పుడు జరిగిన ప్రభుత్వ పద్ధతివల్ల ఈ address యొక్క విధానంవల్ల ఇంకా దేశానికి కొంత భవిష్యత్తు ఉన్నదని, ఈ ప్రభుత్వం చాలా కృషిచేయకలదని నమ్మకం కలుగుతున్నది. మనం ఇంకా కొంత కాలం ప్రభుత్వానికి చేదోడువాదోడుగా ఉండి మనం నూతనంగా సంపాదించుకున్న ఈ రాష్ట్రాన్ని అభివృద్ధి చేయడానికి కృషిచేసి దీన్ని అభివృద్ధికి తీసుకురావలనీ, త్వరలో విశాలాంధ్రకు కృషిచేయాలనీ ఇందుకు ప్రభుత్వానికి మనం అంతా సహకారం చేయాలని చెప్పుతూ, గవర్నరుగారి ఉపన్యాసానికి అభినందనాలు తెలియచేస్తూ ఇంత టితో విరమిస్తున్నాను.

Sri V. Sri Krishna —అధ్యక్షా! గవర్నరుగారి ప్రసంగంలో ప్రధాన విషయాలుఎన్నో ఉదహరించబడ్డాయిఅనేది ఒకటిఉంది. అందుచేత ఉదహరించిన వాటిని గురించి చర్చించడంకంటె ఉదహరించని వాటిని గురించి చర్చించడం మంచిది. ఈవేళ ముఖ్యంగా మనలను ఎదుర్కొంటున్న ప్రధాన సమస్య, రాష్ట్రం అంతకీ సంబంధించిన బంజరుభూముల సమస్య. ముఖ్యంగా గుంటూరు జిల్లాలో జరుగుతున్న సత్యాగ్రహం కాని, అక్కడ రైతులయొక్క కోరికల విషయంలో కాని, అలాగే వ్యాపార పంటలలో నాటుపొగాకు అది విడుదలగాక రైతులు బాధపడే విషయంలో కాని, ఈనాం రైతులు తమ హక్కులను గురించి బాధపడి చేసే ఆందోళన సందర్భంలో ప్రభుత్వ వైఖరిగాని, వరదలువచ్చి ప్రత్యేకంగా కొన్ని ప్రాంతాలలో, ముఖ్యంగా గుంటూరు జిల్లాలో, కొన్నిలక్షల ఎకరాలు నష్టపడి, ఆ విషయంలో ప్రభుత్వం అవలం బించబోయే విధానంగాని, ఆంధ్రదేశానికి నలువైపుల ఉపయోగపడే ప్రధానమైన ప్రాజెక్టుల విషయంలోగాని తనవైఖరిని ఇదమిద్ధంగా నిర్ణయించి ఇక్కడపెట్టి, శాసన సభ అంగీకారాన్ని, ఆమోదాన్ని పొందడానికి ప్రయత్నం చేయకపోడం ప్రధానంగా ఈ ప్రసంగంలోని లోపము. లేకపోతే list ఇక్కడ చదివి మేము ఇది చేశాం అది చేశాం అని చెప్పి administrative report గా ఇవ్వడం తప్పితే, ప్రముఖంగా ప్రభుత్వం policy నిర్ణయించేటటువంటి ఒక ఉపన్యాసంగాను దానికి శాసనసభ అభిప్రాయం తెలుసుకొనేదిగాను ఈ address లేదని నా అభిప్రాయం. ఈ సంద ర్భంలో కొన్ని అభిప్రాయాలు వచ్చాయి, మిత్రులు మాట్లాడడంలో ఈవేళ ప్రభుత్వం నిర్వహిస్తున్న కార్యక్రమాలన్నీ కూడా ఉన్నమాట వాస్తవం అయి నప్పటికీ, ఆ ప్రభుత్వ స్థానంలో సంజీవరెడ్డిగారి group వారు ఆరుగురో ఏడుగురో ఉంటే ప్రభుత్వం యొక్క ప్రయత్నం సఫలం అవుతుందా అనేదాన్ని వ్యంగ్యంగా మిత్రులు C. V. K. Rao గారు ఇప్పుడుచెప్పడం జరిగింది. అయితే ప్రభుత్వం ఎప్పు డైతే ప్రజలయెడ ఉన్న బాధ్యతను నిర్వహించడంలో విఫలం అవుతుందో ఈ శాసన సభలో ఉన్న ప్రతిపక్షం, బాధ్యత, అధికారాన్ని స్వీకరించడానికి పూనుకోకపోతే [illegible] కాషాయం గుడ్డలు కట్టుకొని ఆశ్రమంలో కూర్చోవచ్చు.

[illegible] ప్రభుత్వము [illegible]నప్పుడు, ప్రభుత్వము సరిగా నిర్వహించనప్పుడు, ఆ [illegible] [illegible]నప్పుడు ప్రతిపక్షము సంసిద్ధమై, తగిన శక్తి [illegible] శాసనసభలో [illegible] ప్రభుత్వం నిర్వహిస్తున్న ఆ కార్య

తను నిర్వహించడానికి, తగినట్లుగా పూనుకోవడమే ప్రధానమైన కర్తవ్యము. మిత్రులు పత్రికలలో చూచిఉండవచ్చును. కమ్యూనిస్టు పార్టీ తరఫున అందరూ ఐక్యమై, యివ్వాళ ప్రధానంగా ఆంధ్రదేశాన్ని యెదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించడానికి పదమూడు సూత్రాలతో కూడిన కార్యక్రమం పెట్టటం జరిగింది. అందువల్ల దీనిని గురించి ఒకసారి చూచినట్లైతే, ఆ కార్యక్రమం పునాదిమీదే ఏర్పడుచున్నట్లు మిత్రులకు అర్థమవుతుంది. ఈరోజు గుంటూరులో జరుగుతున్నటువంటి బంజరు సత్యాగ్రహ సమస్యవుంది. గవర్నరుగారు తమ వుపన్యాసములో దానిని వుదహరించలేదు. ఆ సమస్యను యెట్లా పరిష్కరిస్తారో ? చెప్పలేదు. శ్రీ ప్రగడ కోటయ్యగారు అక్కడ జరిగిన సత్యాగ్రహ పోరాటం విషయంలో, "బంజరుదారులు సత్యాగ్రహంలో పాల్గొనటంలేదు, ఎవరో కొంతమంది కమ్యూనిస్టులు, ప్రత్యేకంగా దానికి సంబంధించి నటువంటివాళ్లు పాల్గొంటున్నారు"ని ఒక ఆరోపణ చేశారు. ప్రభుత్వము యేమి చేస్తున్నది ? "బంజరు సత్యాగ్రహంలో నాయకులు పాల్గొనటంలేదు. Communist party వారు ప్రక్కకు తొలగుతున్నారు. శాసనసభ్యులు ప్రక్కకు తొలగుతున్నారు. అమాయకులైన, రైతాంగాన్ని రెచ్చగొట్టి సత్యాగ్రహం చేయిస్తున్నారు" అని అంటున్నారు ఈ రోజున. ప్రభుత్వముకాని, అటువచ్చి కూర్చొన్న ప్రగడ కోటయ్యగారుకాని, అది ఎంత యదార్థమో తెల్చుకోనివస్తే, తరువాత దానికి మేము సమాధానము చెపుతాము. ఇప్పుడు ప్రగడ కోటయ్యగారు ఆ ప్రక్కన కూర్చొని అలాంటివి నిందారోపణలు మాత్రం చేయటం మంచిదికాదు. ఇలాంటి నిందలు లేకుండా, సత్యాగ్రహులయొక్క కోర్కెలను శ్రీ కొల్లా వెంకయ్యగారు స్పష్టంగా వివరించారు. దాంట్లో ఫలానా తప్పు ఉంది, యిది న్యాయమైనది కాదని చెప్పగలిగితే చెప్పండి. అనేక విషయాలతో అక్రమంగా ఒకరి పక్షంలో ఒకటి న్యాయమని, అదే సూత్రము పేదలకు వచ్చేటప్పటికి వర్తింపచేయనటువంటి వుదాహరణలు ప్రభుత్వం ముందరికి తీసుకువచ్చినటువంటివి అనేకం వున్నాయి. పత్రికలలో బంజరు సత్యాగ్రహులు చేసినటువంటి తీర్మానాలు వున్నవి.

పేద రైతులకు పోరంబోకులు యివ్వకూడదన్నారు. చెరువులు యివ్వకూడదన్నారు.

శాఖమూరు గ్రామంలో గ్రామస్థులంతా వారికివుపయోగమని లోగడకూడా చెప్పినటువంటి చెరువును తెనాలి తాలూకాలోని రాజకీయబాధితులకు యివ్వడానికి అభ్యంతరము లేకపోయిందాండి మంత్రులకు ?

పొన్నూరులో వున్నటువంటి చెరువు 4, 5 గ్రామాలకు, పశువులకు బాటసారులకు వుపయోగపడేటటువంటి మంచినీటి చెరువు గడ్డలేసివూడ్చి, M. L. A. లకు ఆ చెరువును పంచడానికి అభ్యంతరము లేకపోయిందాండి ? అదే కాదు, ఈరోజున చెప్పాలంటే కొన్నివందల చెరువులను గురించి చెపుతాము. ఆ చెరువులు కొన్నివందలు మా జిల్లాలో మా కళ్లయెదుట వుపయోగపడేటటువంటి గ్రామస్థులు అభ్యంతరము పెట్టినవి రాజకీయబాధితులకు, పెద్ద భూస్వాములకు,

కట్టబెట్టడానికి ప్రభుత్వానికి యే శాసనము అడ్డురాదు. కాని, బీదలు సంవత్సరాల నుంచి ఆక్రమించుకొని, యిళ్లు వేసుకుంటే, లేకపోతే సాగుచేసుకుంటూవుంటే, వాళ్లకు Eviction notices యిచ్చినటువంటివి, మేము అనేక వుదహారణలు చూపించగలము. వాస్తవంగా ఋజువు చేయగల్గినటువంటివి అనేకం వున్నాయి.

రాజకీయబాధితులు బీదల ఆక్రమణలో వున్న పొలాలకు application పెట్టితే అక్కడవుండే ఆ శివాయిజమాదార్లను తొలగించకూడదని చెప్పి ఒక శాసనం వుంది.

ఈరోజున స్వర్ణ గ్రామంలో రాజకీయబాధితులకు భూములు grant చేసేనాటికి అవి శివాయిజమాదార్ల ఆక్రమణలో వున్నట్లుగా ఆధారపూర్వకంగా కోర్టులముందు ఋజువు చేసినటువంటివి వున్నాయి. కావలెనంటే, మంత్రులువస్తే, విచారణ కమిటీ ఒకటి వేస్తే, ఆ కమిటీ ముందు విచారణకు పెడతాము. రాజకీయబాధితులను తీసుకువచ్చి ఆ భూములలో కూర్చోబెట్టారు. కారంచేడునుంచి ఇలాంటి వుదహారణలు అనేకం చూపిస్తాం.

శ్రీ ప్రగడ కోటయ్యగారి society వుంది. 1949 లో మేము భూములలోకి వచ్చినట్లు వుదహారణలు వున్నాయన్నారు.

Sri Pragada Kotaiah.—On a point of order, Sir శ్రీ కృష్ణగారు ప్రగడ కోటయ్యగారి society అని అంటున్నారు. ప్రగడ కోటయ్యగారికి యేమీ సొసైటీ లేదు. అసందర్భమైన మాటలు మాట్లాడవచ్చునా? అని మనవిచేస్తున్నాను.

Sri V. Srikrishna:—ప్రగడ కోటయ్యగారు సమర్థించి యిప్పుడు వుపన్యాసము యిచ్చినటువంటి society అది. ఆ society కి 1949 లో సాగుకు ఆర్డరు వున్నదని చెప్తున్నాను. 1947 లో 165 యెకరాలు సాగుచేసినట్లు, ఆ society కి ఆ భూమి ఇవ్వకముందు అక్కడ సాగుచేసినట్లు 125 యెకరాలకు B. forms వున్నట్లు, ఆధారాలు కంకటపాలెం రైతులవద్ద వున్నాయి. దానికి తోడు, కోర్టులో deposition లో ఆ సొసైటీ ప్రశిడెంటు 1950 వ సంవత్సరము వరకూ ఆ పొలాల ముఖమే మేము యెరుగమని చెప్పినటువంటి సాక్ష్యం వుంది. 1363 వ ఫసలీలో యెవరి ఆక్రమణలో వుంటే వారికి పొలం యిస్తామని G. O. వుంటే 1363 లో Sub-Collector వుత్తర్వు ప్రకారం B. forms పొందినటువంటి కంకటపాలెం రైతులు వుంటే, యీ మూడు ఆధారాలు కాదని, యే విధంగా యివ్వాళ ఆ society ని బలపరచి, భూములు యిమ్మనమని చెబుతున్నారో ప్రభుత్వాన్ని చెప్పమనండి. చట్టాలకు కళ్లు కూడా లేనటువంటి పరిస్థితి వస్తోంది. "Law is blind" అని చెప్పి, చివరకు ఆ మాత్రాన్నే తీసుకువచ్చి, law ను వర్తింపచేయటం జరుగుతోంది.

[illegible] Board Standing Orders కు వ్యతిరేకంగా భూమిని [illegible] ఆక్రమించుకొని, సాగు చేసుకొంటూవుంటే, కరణం ఆక్రమింపు [illegible] B. S. O.కు [illegible]

రేకంగా ఆక్రమించుకొని వున్నటువంటి కరణానికి పట్టాలు యివ్వడానికి Revenue Board నుంచి orders నిన్ననే వెళ్ళాయి. ఇవన్నీ యెట్లా యిస్తున్నారు? తామే శాసనాన్ని వ్యతిరేకిస్తూ, చట్టాన్ని వ్యతిరేకిస్తూ, చట్టాన్ని ధిక్కరిస్తున్నారు కమ్యూనిస్టులు, అందుకని మేము చర్య తీసుకొంటున్నాము అని ఉప ముఖ్యమంత్రి అంటున్నారుకదా, యీ చట్టానికి వ్యతిరేకించి నటువంటి ప్రభుత్వంమీద యేమి చర్య తీసుకోవాలి? ఈ శాసనాలను చేస్తున్న ప్రభుత్వంమీద యేమిచర్య తీసుకోవాలి? వీటినన్నిటిని, కావాలంటే, ఆధారాలతో నిరూపిస్తాము. అందుకు ప్రత్యేకమైన ఒక కమిటీ వేయండి. నిష్పాక్షికుడైనటువంటి ఒక అధికారి అధ్యక్షతను నిష్పాక్షికులైన వారిని ఇరుపక్షాలనుంచి వేసి విచారించండి, మేము ఋజువుచేస్తాము. దానికి ఆధారాలు చూపెడతాము. వినమంటే వినరట.

రాంపేరు Special Deputy Collector ఒక list తయారుచేస్తారట, దాని ప్రకారం పొలాలను యివ్వమన్నారట, ఆ రకంగా వాళ్లు కట్టబెడుతున్నారట, ఆ రకంగా అన్నీ యిస్తున్నారట. ఇలాంటివి అన్నీ చూస్తున్నాం.

గణపవరంలో society వుంది. ఆ society, యొక్క laws యేమిటి? byelaws యేమిటి? Society సూత్రాలు యేమిటి? Tenant Co-operative Society - Land Colonisation Society లలో members, "Resident Members" అవాలి. కాని Non-resident members కూడా ఉన్నారు. తెనాలిలో లాయరు ఒక ఆయన వడ్లమూడి కోటయ్యగారు వున్నారు. అది యెవరికి తెలియదండీ? ఒక ఆయన విశాఖ పట్నంలో Veterinary Doctor. అది యెవరికి తెలియదండీ? మరొకచోట మరొక ఆయన వున్నాడు. అది యెవరికి తెలియదండీ? వారికి lands వున్నాయి. ఈ రోజున 2½ యెకరాలకుపైన యివ్వమంటున్నారు. కాని యివ్వాళ భూములు వున్నటువంటి వారికి 12 యెకరాలు మాగాణి ఒకరికి కట్టబెట్టారు. అక్రమంగా యిచ్చినటువంటి వాటిని సరిచేయండి. దానికి మేము కాదనటంలేదు. వారితో బాటు స్థానికంగా వున్న పేదలకు, అనర్హులైన వారిని తొలగించి యీయండి, స్థానికంగా వుండే పేదలను వాటిలో చేర్చండి అని అడుగుతున్నాం. గణపవరంలో ఒక్క కమ్యూనిస్టు లేడు. కాని, యివ్వాళ మీరు వోట్లు తీసుకొంటే, మీకు ఒక్క ఓటుకూడా రాదు.

ఇలాంటి అక్రమమైన చర్యలు జరుగుతూన్నప్పుడు, న్యాయంగా వాటిని పరిష్కరించడానికి, నిష్పాక్షికమైన ఒక Committee వేసి, పరిష్కరించాలని మేము అడుగుతూ సత్యాగ్రహుల కోర్కెలు న్యాయమైనవి అవునా? కావా? ఆలోచించి వాటిని పరిష్కరించడానికి పూనుకోకుండా వూరికే సత్యాగ్రహుల మీద బురద జల్లి చేయటం యెవో రెండు నిందలు వేయడం సబబుకాదు. పోరంబోకులను, అడవి బంజర్లను యొక్క డెక్కడైతే సాగుకు లాయకీ అయినవి వుంటే, వాటిని సాగుకు యివ్వాలని, న్యాయమైన ఆక్రమణ దారులను తొలగించవద్దు, రాజకీయ బాధితులలో

పేదలను మాత్రమే తీసుకోండి. భూస్వాములకు కట్టబెట్టేటటువంటిది వద్దు. పేద శివాయిజమాదార్లను యెక్కడా కూడా తొలగించవద్దు.

భూస్వాములకు యిచ్చిన కౌలు పొలాలు యిదివరకే స్వంత ఆస్తులు వుండి, పట్టా పొలాలు వుండి, వేల యెకరాలు కౌలుకు యిచ్చినటువంటివి వుంటే, కౌలు షరతులను అమలుపర్చండి. మేము ఋజువుచేస్తాము. అలాంటి భూములను తీసుకొని, తిరిగి పేదలకు పంచండి. న్యాయసమ్మతముగా కమిటీలను వేసి, tribunals ద్వారా వాటిని పరిష్కరించడానికి పూనుకోండి. Officers మీద వదలకుండా, వుభయపక్షాలు విచారించి ఆలాగున న్యాయం కలుగజేయడానికి పూనుకొనండి. రాజకీయ బాధితులు ఉన్నారు అంటున్నారు. శ్రీ కోటిరెడ్డిగారి ముందు, శ్రీ ప్రకాశంగారి ముందు, క్రిందటిసారి, బంజరు తీర్మానం pass అయినపుడు నేను correspondence బయట పెట్టాను. జిల్లా కాంగ్రెసు కమిటీకి, రాజకీయ బాధితుల వర్కింగు కమిటీ మెంబరుకి, అక్కడ శ్రీ హాలాహర్వి సీతారామరెడ్డిగారు మంత్రిగా వుండగా వారికి శ్రీ కళా వెంకటరావుగారికి మధ్య జరిగిన వుత్తర ప్రత్యుత్తరాలలో గుంటూరు జిల్లాలో ఒకచోట 400 తప్పుడుకేసులు, అనామకులై నటువంటివారిని, bonafide కానటువంటి వారిని రాజకీయ బాధితుల list లో యెక్కించినటువంటి విషయం వాళ్ల correspondence లో బయటపడ్డది. శ్రీ కోటిరెడ్డిగారు యిలాంటివి అనేకం వున్నాయని, దొంగ రాజకీయబాధితులు list లో వుంటే,పొలం యెట్లాగ యివ్వమంటారని, విజయవాడలో జరిగిన సమావేశంలో, సందేహం వెలిబుచ్చారు.

మరి యివ్వాళ దానిని యేమైనా మార్పించారా ? దానిని సరిచేసుకొన్నారా ? ఈరోజుకు మళ్లీ, అదే పద్ధతిని అవలంబిస్తూ, భూములు యిస్తూవుంటే, ఆ భూములను గురించి యేమీ మార్పుచేయకుండా, సత్యాగ్రహం చేసినటువంటి, న్యాయంగా తమ హక్కులకు పోరాడినటువంటివాళ్ల మీద నిందలువేయడానికి, వారిని కమ్యూనిస్టుల పేరుతో యేదోవిధంగా అణచివేయడానికి చేసే ప్రయత్నం మాత్రం ప్రభుత్వము విరమించుకొని, సక్రమంగా భూసమస్యా పరిష్కారానికి పూనుకోమని నా విజ్ఞప్తి. అదే రకంగా యితర సమస్యలు కూడా న్యాయబద్ధంగా పరిష్కరించుటకు పూనుకోవాలి. ఆలాగున పూనుకొనక పోతే, తప్పనిసరిగా ప్రతిపక్షం చేయవలసిన మార్గం యేమిటంటే, యీ ప్రభుత్వ స్థానంలో మరొక ప్రభుత్వాన్ని తీసుకురావలసిందే. ఇవన్నీ అమలు పర్చడానికి యీ కానూనులను ప్రజల పక్షంలో అమలుజరుపడానికి, ప్రతిపక్షమే పూనుకొని, ఆ బాధ్యత నిర్వహించవలసిందే, ఆ బాధ్యతనుంచి మాత్రం యెప్పుడూ వైదొలగించదు. కనుక అందుకు పూనుకొంటుందని చెపుతూ, యీ విషయంలో ప్రభుత్వం న్యాయం చేయాలని చెబుతూ, యింతటితో నేను ముగిస్తున్నాను.

Sri Raja Sagi Suryanarayana Raju:—అధ్యక్షా! 29 వ తారీఖున గవర్నరు గారు వుపన్యాసమిచ్చారు. నిన్నటిరోజున దీనికి వరదాచారిగారు అభినందన తీర్మానం ప్రతిపాదించారు. దీని విషయముమీద ఇరుపక్షాలుకూడా చాలాతీవ్రంగా చర్చలు [illegible]. సరేఎలా తీవ్రంగా సాగినప్పటికీ ఏమిలెండి. మాజిల్లా గురించి నేను M. L. A. [illegible] చాలాపొరలు మనవిచేసాను. ప్రతిబడ్జటులోకూడా మనవిచేస్తున్నాను. [illegible] మంత్రి [illegible] [illegible]

ఆనకట్టలుగాని, మార్గోడ్లుగాని, మా బ్రిడ్జీలుగాని, ఏవైనా కొన్ని అవుతాయని ఆశించాను. అయితే బహుశా నేను కాంగ్రెసుపార్టీలో చేరలేదని చాలా అలస్యము అయినదేమోనని భావిస్తున్నాను. ఒకవేళ తమరు మాయందు దయయుంచి మాఆనకట్టలు కట్టిస్తే నేను కాంగ్రెసులో చేరడానికి ఆలోచిస్తాను మా ప్రజల నడిగి. శ్రీ గోవిందరావుగారు డెవలప్‌మెంటు స్కీములగురించి సెలవిచ్చారు. నేను వారిని చాలా అభినందిస్తున్నాను. చాలా స్కీములు మనవిచేశారు. కాని కొన్నింటిని మనఆఫీసర్లు మాత్రము అతిశయోక్తి కోసమో గొప్పకోసమో ఇవి అవి అని ప్రచారముచేస్తున్నారు. ముఖ్యముగా నిజమని నేను చెబుతున్నాను. అనుకొన్నంత లేకుండా కొంతమటుకు గవర్నరుగారే సెలవిచ్చారు. కాని ఇటువంటి ఉద్యోగస్తుల తాలూకు కొన్నివిషయములు ముఖ్యంగా మనవిచేయడానికి వీల్లేదుఅనుకోండి. కాని ఇప్పుడు రెండు బ్లాకులుమటుకు రూరల్ డెవలప్‌మెంటు స్కీముల క్రింద ఉన్నవి. చాలా కొద్దిగా పనులు జరిగినవి. కాని ఇప్పుడు 15 లక్షల రూపాయలు రెండు బ్లాకులకు sanction అయాయి. ప్రజలకు అసంతృప్తి వుండదని కూడా మనవిచేస్తాను. నక్కపల్లి బ్లాకు విషయంలో ప్రజలు చేస్తున్న కంప్లైయింటు ముఖ్యంగా మేము మీకు మనవిచేస్తున్నాము. మంత్రిగారు లేరు. ప్లానింగు మంత్రిగారూ లేరు. వుంటే వారివద్ద స్వయంగానే చెప్పకొందును. తరువాత మా ఉరట్ల బ్లాకు ఆఫీసరు గారు ఎవరికీతెలియకుండగానే, వురట్లబ్లాకు ఆఫీసును నర్సీపట్టణమునకు మార్పించుకున్నారు. కలక్టరుగారితో చెప్పాను. కలక్టరుగారు నర్సీపట్నం మాతాలూకాకు మధ్యగా వున్న దంటారు. ఈ విషయంగురించి శ్రీ మంత్రిగారికి అప్పీలుచేసియున్నాను. కాని ఇంతవరకు శ్రీ మంత్రిగారు ఏమీ చేయలేదు.

Sri G. Latchanna :—మంత్రులు ఏమీ చేయడంలేదు.

Sri Raja Sagi Suryanarayana Raju :—శ్రీ లచ్చన్నగారు 57 రోజులు మంత్రిచేసి చాలాచేశాంఅని వుపన్యాసములలో శెలవిచ్చారు. (నవ్వులు) అందుచేత మంత్రులు చాలా చేశామని చెప్పకుంటే చెప్పకోవచ్చు. అయినా నేను మాట్లాడు తున్నప్పుడు మధ్య ప్రశ్నలువేస్తేఎట్లా? తరువాతమాట్లాడుకోవచ్చు.

నిన్న హనుమంతరావుగారు మాట్లాడుతూ అయ్యా, అధ్యక్షా! రెండువందలమందిని ఖూనీ చేసిన ఒక సబ్ఇన్స్పెక్టరుకో, సర్కిల్‌కో, నాకు సరిగా తెలవదులెండి, గవర్నరు గారు మెడలో, జార్జిమెడలో ఏదో ఇచ్చారు అన్నారు. చాలా దుర్మార్గుడైన రాక్షసికి యిచ్చారని సెలవిచ్చారు. చాలామంది అమాయకులను ఖూనీచేసిన దుర్మార్గులను ఈ ఇన్స్పెక్టరు ఖూనీ చేయవలసివచ్చింది. డిప్యూటీ ముఖ్యమంత్రిగారు దయవుంచి వివరాలుతెలుసుకొని మాకు తెలుపకోర్తాను.

Mr Speaker :—Time is over.

Sri Raja Sagi Suryanarayana Raju :—అయ్యా నాకు 3 నిముషాలు ఇప్పించండి. తరువాతవారిని అడిగి మేముసర్దుకుంటాముండి. అయ్యా నాకు 5 నిముషాలు యిస్తే చాలని కోరుతున్నాను.

Sri C. V. K. Rao :—Point of order, Sir. ఖూనీ లనేమాట పార్లమెంటరీ కాదండి.

Sri Raja Sagi Suryanarayana Raju :—మనవి కూడా అంటే ఎవరైనా చంప బడితేకూడా అంటారు. భాషలో భేదముతప్ప యింకేమీ కన్పించడములేదు. నిన్న సుబ్బా రెడ్డిగారు సెలవిచ్చారు. కాంగ్రెస్ పార్టీలో వారి తీర్మానంలో.

Mr. Speaker :—Order, Order దయచేసి కొంచముసేపు ఆగండి. ఈ పాయిం టుఆఫ్ ఆర్డర్ను కొంతమంది, మెంబర్లు చాలా బాధ్యతారహితంగా, రైజ్ చేస్తున్నారు. కావాలని పాయింటు ఆఫ్ ఆర్డరు అని మాట్లాడటము బాగుండలేదు.

Sri Raja Sagi Suryanarayana Raju :—

నిన్నటిరోజున ప్రజాసోషలిస్టుపార్టీ సుబ్బారెడ్డిగారు మాట్లాడుతూ కాంగ్రెసువారు A. P. C. C. వారు చేసిన తీర్మానం పాటించలేదని విమర్శనచేశారు. కాని వారు మరచి పోయివుంటారు. కర్నూలు రాజధానిగావద్దని మద్రాసులో 1953 జూన్ 4 వ తేదీన ఆయన వుపన్యాసమిచ్చారు. గుంటూరో, బెజవాడో చేసుకుందామని ఓటుచేశారు. తరువాత కర్నూలులో ప్రవాహాలు తగిలేటప్పటికి వారు గుంటూరువద్దు, బెజ వాడవద్దు, కర్నూలే కావలెనన్నారు. కోడలికి బుద్ధిచెప్పి అత్త రంకు అయిందిట. (నవ్వులు)

Mr Speaker :—Time is over.

Sri K. Santhappa:—అధ్యక్షా! గౌరవనీయులైన మంత్రులకు, అధ్యక్షులవారికి కాంగ్రెసు సభ్యులకు నా అభివందనాలు. ప్రభుత్వం దృష్టికి కొన్ని విషయాలు తీసుకురాలెనని నావుద్దేశ్యము. అయితే ప్రభుత్వమువారు యిదివరలో మన ఆంధ్రకేసరి బిరుదుపొందిన ప్రకాశంపంతులుగారి మంత్రివర్గము పేద ప్రజలకు బంజరు భూములు 5 ఎకరాలవంతున సహాయముచేస్తూ 10 రూ॥లు శిస్తు చెల్లించేవారికి తగ్గిస్తూ గొప్ప సహా యము చేసింది అని ప్రతి గ్రామంలో పేద ప్రజలు చాలా సంతోషిస్తున్నారు. అయితే ప్రభుత్వమువారు చేసేపనులకు ప్రతిపక్ష సభ్యులు వద్దని ఒకప్రక్క, చేయమని ఒకప్రక్క వాదిస్తున్నారు. ప్రతిపక్ష సభ్యులు పేద ప్రజలకు త్రాగుడు నేర్పి ప్రాజెక్టులు కట్ట మంటారు. ఇటువంటి పనులుచేయమని చెప్తారు. ఇది చాలాదుఃఖకరము. ఇది కల్లు గీతపనివారికి వృత్తి అంటారు. దేవుడు వాళ్లను కల్లుగీసేదానికే సృష్టించాడా? బ్రాహ్మణులు వ్యవహారములు చేయడములేదా. ఏ పని అయినా చేసుకోవచ్చును. రైతులవలెను యితరులు భూములు సాగు చేయడములేదా. సేము భూములు దున్ని కాని వ్యవసాయ వృత్తితో జీవించకూడదా? . దేవుడు ఎవరికి ఏవృత్తులు కావాలో చూపించాలేంటూను. ఇదియునుగాక యీ బంజరు భూముల విషయంలో కేంద్ర ప్రభుత్వమువారు, రెవిన్యూ డిపార్టుమెంటు వారు కొంత శ్రద్ధగా చూస్తే పేదవారికి సౌకర్యము కలుగుతుంది. వెల్ఫేర్ డిపార్టుమెంటు హరిజనులకు ఎంతవుటుకు భూములు ఇచ్చిన్నది కొంతవు శ్రద్ధగా ప్రభుత్వమువారు విచారింపవలెను. ఇది [illegible] గురించి చాలామంది మాట్లాడి యున్నారు. వానివల్ల పేద యిల్లె

క్కువ చెప్పేవిషయంలేదు. ఇది కాక మా కల్యాణదుర్గం తాలూకా పేద తాలూకా. మాకు సరియైన రోడ్లు లేవు. రెవిన్యూశాఖా మంత్రి కోటిరెడ్డిగారు పోయిన నెల రెండవ తేదీన మా గ్రామానికి వచ్చారు. కంటుబురునుండి పేరూరు, ధర్మవరం పోయేరోడ్డుమీద బండ్లుపోవు, కార్లుపోవు. వారుకూడావచ్చి చూసినారు. అటువంటి పరిస్థితుల్లో మన మంత్రిగారు దానిని గమనించి త్వరలో సౌకర్యములు కలుగచేయవలెనని మనవిచేస్తున్నాను. అదియునుగాక మా తాలూకాలో వేదవతినది పారుతోంది. దీనికి ఒక కాలువ త్రవ్వితే 10, 12, వందల ఎకరాలు సాగు అవుతుంది. దీని విషయంగురించి తగిన సహాయము చేయవలెనని ప్రభుత్వమువారిని ప్రార్థిస్తూ ఇంతటితో ముగిస్తున్నాను.

Sri B. Gangayya Naidu — అధ్యక్షా! మనము గవర్నరుగారి ప్రసంగము చర్చ చేసుకొనేందుకు సమావేశము అయినాము. యీవేళ రెండవరోజు. అయితే ఆంధ్రరాష్ట్రము ఏర్పడిన తరువాత యిది రెండవ ఆంధ్ర శాసనసభా సమావేశము. గవర్నరుగారు చేసిన ప్రసంగములో ముఖ్య అంశములను మనము అభినందించవలసి వున్నదా లేదా అనే విషయము ఆలోచించవలసి యున్నది. శ్రీ గవర్నరుగారి ప్రసంగము పరిశీలనచేస్తే దానిలో సామాన్య ప్రజలను పేద ప్రజలను, పేద రైతాంగాన్ని ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించడానికి మార్గాలు ఏమీ సూచించబడలేదు. సామ్రాజ్యవాదులు మనదేశంనుండి పోయినప్పుడు వారి పరిపాలనా విధానము మనకు విడిచిపెట్టి వెళ్ళిపోయినారు. అది మనదేశమునకు పనికిరాదని అనేక మంది మిత్రులు చెబుతున్నారు. దానిని మార్చేదానికి ఏవిధమైన సూచనలు గవర్నరుగారి అడ్రెసులో కనబడలేదు. ఈ సందర్భంలో ఒక చిన్న విషయము చెప్పదలచుకున్నాను. కాంగ్రెసువాది భూపతి సత్యనారాయణరాజుగారు లక్కవల్లి పంచాయితీ బోర్డు ప్రెసిడెంటుగా 5000/- రూ. తినివేస్తాంటే ఒక కాంగ్రెసు మిత్రుడు మంత్రిగారికి అర్జీ పెట్టేరు. అర్జీ క్రమపద్ధతిని విశాఖపట్నం పంచాయితీ ఆఫీసరుకు విచారణకు పంపబడింది. వారు విచారణచేసి పంచాయితీబోర్డు డబ్బు 5000/- తినివేసినట్లు రుజువు అయిందన్నారు. అంతేకాకుండా కొన్ని మొత్తములు చోడవరం ట్రెజరీ ఆఫీసునుండి తీసుకున్నారు. కొన్ని మొత్తములు లెక్కలలోనికి తీసికొని రానేలేదు. వారి రిపోర్టు గవర్నమెంటుకు పంపించారు. ఆ పేపరు ఇప్పుడు ఎక్కడ వున్నదో తెలియదు. యీ రిపోర్టుసంగతి తెలిసికొన్న సత్యనారాయణరాజుగారు తమ మిత్రులు, ఆప్తులు అయిన సంజీవ రెడ్డిగారు, కళా వెంకటరావుగారు, బెజవాడ గోపాలరెడ్డిగార్లను పట్టుకున్నారు. వారన్నారు సరిలే నీవు రానక్కరలేదు. భయపడనక్కరలేదు. ప్రాశిక్యూషను లేకుండా చేస్తాము. నీవు లేకుంటే కాంగ్రెసే అంతరించిపోతుంది మహా గొప్ప నాయకుడివి అని చెప్పి ఓదార్చి బుజ్జగించి పంపించారు. రెండునెలలనుంచి ఆ కాగితము ఎక్కడ వున్నదో తెలియదు. యీ విధముగా వుంది పరిపాలనా విధానము అని చెప్పవలసివుంది.

రెండవ విషయం. విశ్వనాధంగారు మంత్రిగా అయిన తరువాత కౌలుదారీ చట్టం చేస్తాము 10 సంవత్సరాలు రైతులకు రక్షణ కలగజేస్తాము అన్నారు. గాని ముఖ్య మంత్రిగారు దానిని అమలు చెయ్యడానికి వీలులేదని చెబుతున్నారు. దానిని పురస్కరించుకొని పెద్దపెద్ద భూస్వాములు ఇనాందార్లు కోర్టులలో దావాలువేసి భూములనుండి రైతులను తొలగిస్తున్నారు. పోలీసు సిబ్బందిని లోబరచుకుని అమాయకులను బాధపెడుతున్నారు. తెన్నేటి విశ్వనాధంగారు యీ ప్రకటన చెయ్యకపోయినా బాగుండేదేమో. యీ విధముగా రైతాంగానికి భూస్వాములకు సంబంధం తెగిపోయింది. చాలా

[Sri B Gangayya Naidu] [2nd November 1954

మంది శాసన సభ్యులు ఈ విషయమై చెప్పారు. దానినిగురించి ఏ రకమైన సంస్కరణ చేస్తామనిగాని చెయ్యమనిగాని అడ్రసులో లేదు. దానిని గురించి విచారణ జరుపవలసి వున్నది.

మూడవది కోటిరెడ్డిగారి విషయం. బంజర్లు పేదవారికి ఇస్తామని శాసనసభలో తీర్మానము చేసాము. వీరవిల్లి తాలూకాలో నూకనాయుడు చెరువులో 4 ఎకరాల భూమివుంది. అక్కడ ఏటికాల్వ వుంది. దానిక్రింద ఇంకా 3 ఎకరాలు సాగు కావచ్చును. 5 సంవత్సరాలనుండి 20 మంది హరిజనులు సాగు చేస్తున్నారు. వారికి ఉండడానికి ఇళ్లుకూడా లేవు. అయితే వారిని తొలగించడానికి ఆర్డరు వేసినారు. కోటిరెడ్డిగారు వచ్చారు, స్వయంగావచ్చి చూశానుగాని లేకపోతే ఏమి అయ్యేది. కలక్టరుగారి రిపోర్టు నమ్మితే చాలా అన్యాయం జరగేదే అని అన్నారు. 4-34. సెంట్లు తీసుకోనమని శలవు ఇచ్చేరు. వాళ్లు ఊదచేసు (fodder crop) వేసుకున్నారు గ్రామ మునసబుగారు వీటిని తీసివేయించారు. నేను మళ్లీ కోటిరెడ్డిగారి వద్దకు వచ్చిచెబితే ఆయన అన్నారు "నేను lay man నోయి అన్నారు" ఆయన B A , B Sc , Bar-at-law అటువంటి ఆయన Lay man అవుతాడా ? వారు స్వయంగా చూసేరు. ఇది ప్రజాస్వామికమా ? ప్రజా ప్రభుత్వములో వుండవలసిన మంత్రులా అని నాకు చాలా సిగ్గుగా వుంది. గవర్నగారి అడ్రసుకు అభినందించవలసిన అవసరంలేదని చెబుతున్నాను.

Sri G. C. Kondayya.—అధ్యక్షా! ఇప్పుడు గవర్నరుగారి ప్రసంగంమీద చర్చ జరుగుచున్నది. గత సంవత్సరంనుంచి ప్రభుత్వం సాగిస్తున్న పనులను చూసిన తరువాత ఆంధ్ర ప్రభుత్వం చేయనున్న కార్యక్రమాలను చూస్తే మొత్తముమీద ప్రభుత్వం ఏమీ చెయ్యలేదని అన్న విషయం నేను సమర్థించలేను.

ప్రధానముగా 10/- రూ. లోపు శిస్తు చెల్లించేవారికి శిస్తుమాఫీ చేశారన్న విషయము ప్రభుత్వం ఏమోటివుతో చేసిందో నాకు అక్కరలేదు. చాలా గొప్పపని చేసినారని చెప్పవలసివుంది. అదే విధముగా బంజర్ల విషయంకూడా. ఏ రాజకీయ పార్టీ అయినా మోటివు లేదని చెపితే లాభములేదు. ప్రతి పార్టీ మోటివుతోనే చేసినట్లు కనబడుతుంది. ఆచరణలో ఎంతవరకు ప్రజలకు వుపయోగపడుతుందో చూడవలసివుంది.

ప్రతి సంస్కరణకు ప్రజా ఆందోళన వుండనేవుంది. ప్రజల కోర్కెలను ఎంతవరకు యీ ప్రభుత్వం సమకూర్చిందో చూడవలసివుంది. ప్రజల కోర్కెలను తీర్చిననాడే ప్రభుత్వం ప్రజల మన్నవలను పొందగల్గుతుంది. అయితే ఆచరణలో ఎంతవరకు ప్రభుత్వం తన కార్యక్రమాలను నెరవేర్చింది అనే అనుమానములు వున్నవి.

ఖర్చేను టాక్సు, సేల్సు టాక్సు వేస్తాము అని గవర్నరుగారి అడ్రసులోవుంది. ఇది చూస్తే ఒకచేతితో ఇస్తూ ప్రజల వద్దనుంచి ఇంకొక చేతితో వసూలు చేస్తున్నారని భయముగా వుంది.

ఇదే విధముగా ఇనాముల విషయము. కాంగ్రెసువారే ప్రామిసు చేసారు. లోగడ మద్రాసులో కంపోజిటు స్టేటులో ఒక బిల్లు తెచ్చుటకు ప్రయత్నించే ప్రతిపక్షసభ్యులు [illegible] ప్రభుత్వం విరమించుకోవలసి వచ్చింది. ఈవేళ మళ్లీ చేస్తాము. [illegible]ను. ప్రభుత్వంకూడా చెప్పారు. శిస్తు [illegible] తీసుకుని వస్తున్నారు.

యీ సందర్భంలో చెప్పవలసిన విషయం కొన్ని కొళ్లలో అర్ధం మక్తాక్రింద అర్ధం శెంటుగానున్నది. ఇది నిజముగా ఇనాం గ్రామాలలో ఒక బ్రహ్మాండమైన తిరుగుబాటుకు కారణం అవుతోంది అని, దానిని అమలు చెయ్యవద్దని నేను చెపుతున్నాను.

బంజరు సత్యాగ్రహం, tappers సత్యాగ్రహం జరుగుతోంది వాటివెనుక ప్రజా బలం వుందా లేదా అనేది వేరేవిషయం. ప్రభుత్వం ఏమి చెబుతోంది అనే విషయంలో గవర్నరు స్పష్టంగా చెప్పలేదు. భవిష్యత్తులో తీసుకునే కార్యక్రమాల్లో నందికొండవంటి major projects, పెద్ద, చిన్న ప్రాజెక్టులు కొన్ని వున్నాయి. వీటి విషయంలో అనేక రకాలైన అనుమానాలు, దృక్పధాలు వున్నాయి. రాయలసీమ, సర్కార్ల సంఘర్షణే కాకుండా కమ్మ, రెడ్డి తత్వంతోకూడా యీ project విషయంలో support చేయడమా వద్దా అనేది ఆధారపడి వుందనే అభిప్రాయం ప్రజల్లో వున్నది. దీనికి సమాధానం చెప్పవలసి య్నున్నది. కేవలం ఏమీలేదని చెప్పడంవల్లకాదు. అల్లా ప్రజల్లో వున్న అనుమానాలను తీర్చలేము. వ్యవసాయకూలీల కనీస వేతనాలు నిర్ణయించాము అన్నారు. బంజరులవిషయం నిర్ణయించాముఅన్నారు. గ్రామాలలో బంజరులను పంచినపుడు ఎదుర్కోవలసిన సాధకబాధకాలను ప్రభుత్వం ఆలోచించినట్లు కన్పించదు. వ్యవసాయకూలీల కనీస వేతనాలు ఆచరణలో జరుగకపోవచ్చు. చట్టం ప్రకారంకూడా అనేకం జరుగకుండా పోతున్నాయి ఈ చట్టాన్ని అమలుజరపడానికి తీసుకోవలసిన చర్యలనుగురించి స్పష్టంగా అర్ధంచేసుకుని చేయవలసివుంటుంది. బంజరులవిషయంలో కేవలం అనాధీనంభూములు మాత్రమే పట్టాలకు ఇస్తాముఅన్నారు. సాగుకు లాయికీఅయిన పోరంబోకలు కూడావున్నాయి. వీటన్నింటిని పట్టాలకు ఇవ్వడంవిషయంలో ఒక comprehensive law తీసుకువచ్చి landless poor కు పంచడానికి ప్రభుత్వం పూనుకుంటే landless poorకు ఎక్కువ ఉపయోగం జరిగివుండేదని అభిప్రాయపడుతున్నాను. అటువంటిది లేకపోవడం ఒక లోపంగా గుర్తిస్తున్నాను. కేవలం భూమిని ఇచ్చినంతమాత్రం చేతనే లాభంలేదు. మెట్టతాలూకాలున్నాయంటే అక్కడ అయిదుఎకరాలు పంచినంత మాత్రం చేతనే ఏమిలాభంలేదు. దున్నడానికి దున్నపోతులు కావాలి. వ్యవసాయపనిముట్లు వుండాలి. వాటినిఇవ్వకుండా అయిదు ఎకరాలభూమి పంచినంతమాత్రాన ప్రచారానికే పనికివస్తుందికాని ఆచరణలో ఏమీ ఉపయోగంవుండదు. ఇంకకౌలుదార్ల విషయం తీసుకుంటే, నాకుముందు మాట్లాడినవారుచెప్పినట్లు, ప్రభుత్వంఏదోచేస్తుందని ఒక పెద్ద కల వరంమాత్రం లేపగలిగారు. ఈవిషయాన్ని పరిష్కరించడానికి ప్రభుత్వం ప్రయత్నిస్తున్నట్లు కన్పించదు. దీనికి సమాధానంగా Land Reforms Committee వేశాముఅంటున్నారు. ఏమిలేకుండా వుండేదానికన్న ఒక కమిటీవేయడంమంచిదే అనుకోండి, ఆది ఎసంబ్లీతరఫున వేసినకమిటీకాబట్టి land వ్యవహారం తెలిసినవాళ్లు అందులో వుండవలసింది. కాని అందులో land వ్యవహారాలు తెలియనివాళ్లే ఎక్కువగా వుండడం శోచనీయం. ఇక్కడ ప్రజలకు ప్రాతినిధ్యం వహించేవారు అనేకమంది వున్నారు. కొంత ఎసంబ్లీ విశ్వాసాన్ని పొందగలిగినవారిని ఇరుపక్షాలనుంచి తీసుకుని ఆ విధంగా Land Reforms Committeeని వేసివున్నట్లయితే నిజంగా ప్రజల confidence carry చేయడానికి ప్రభుత్వం చాలాజాగ్రత్తతీసుకున్నట్లు కనిపించేది. భూమికి సంబంధం లేనివాళ్లను కొంతమందినితీసి Land Reforms Committee అని వేయడం పెద్ద సంతృప్తినివ్వదు. ఈ దృక్పథంనుంచిచూస్తే గవర్నరుగారిప్రసంగం ఒక review, catalogue మాదిరిగా వున్నదేకాని చేయబోయే కార్యక్రమాలనుగాని, సమస్యల పరిష్కారానికిగాని ప్రభుత్వం ఇస్తున్న సూచన

లను తెలియజేయడంలేదు. అనేక ఆందోళనలు, ఉద్యమాలు జరిగి ప్రజలు జైళ్లకు పోతున్న సందర్భంలో కొంతమందిని జైళ్లకు పంపించటమే ప్రభుత్వ కర్తవ్యంకాదు. ఈ సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం ఇచ్చేసమాధానం ఏమిటి? గవర్నరుప్రసంగంలో ఏమీలేదు. ఈ దృక్పథంతో చూస్తే గవర్నరుగారి ప్రసంగం comprehensive గా లేదని ప్రభుత్వ కార్యక్రమాలను ఒకటికూడా అభివృద్ధికరంగా చూపడానికి తోడ్పడదని అను కుంటున్నాను.

Sri C Ramalingaiah.—అధ్యక్షా! గవర్నరుగారి ప్రసంగంమీద మాట్లాడుతూ చాలామంది సభ్యులు డబ్బులేదు ఏమిచేస్తారు అని చెప్పారు. డబ్బుపెట్టి చేయాల్సినపనులనుకూడా ప్రభుత్వం చేయడంలేదన్నమాట. 1949 వ సంవత్సరంలో Estates Land Act చేశారు. ఇంతవరకు Estates Land Act ఏట్లా అమలు జరుగుతోంది అనేది విచారణ జరుగలేదు. దీనివిషయం అనేకసార్లు floor మీద తీసుకువచ్చాము. కాని ఆలోచించలేదు. ప్రభుత్వం ఏమిచేస్తోంది అంటే దానికి కావలసిన amendments తీసుకురావడం, ఇంకా చాలా లోట్లువున్నాయంటె లెక్కచేయకపోడం జరుగుతోంది. ఆఫీసుల కుపయోగపడే బిల్డింగులనుకూడా వశంచేసుకోలేదు. చట్టప్రకారం మనకు రావలసిన బిల్డింగులుకూడా మనకుదక్కలేదు. ప్రభుత్వానికి ఈవిషయంలో ఏమీ కష్టమే తోచడంలేదు. కోటిరెడ్డిగారు సమాధానంచెపుతూ అడవులన్నీకూడా బయటకు ఇచ్చు కున్నారని చెప్పారు. కోటిరెడ్డిగారికి ఒక విషయం గుర్తుకు తెస్తున్నాను. ప్రకాశంగారి enquiry committee విచారణ చేసినప్పుడు ఈ forests గురించి కృష్ణాజిల్లా కలక్టరు తన రిపోర్టులో కటీమిరెయొదుట సాక్ష్యం ఇవ్వడం జరిగింది. ఇట్లాంటి విషయంకూడా గోలచేసే వరకు ప్రభుత్వదృష్టికి రాలేదంటే అర్థంకావడంలేదు. ఇది దృష్టికితెచ్చినపుడుకూడా పోయాయిఅని ప్రభుత్వం బాధపడుతున్నారాఅంటే ఏమి కన్పించడంలేదు. 1949లో ఎస్టేట్లు తీసుకున్నారు. ఏదో ఒక ఆటంకంపెట్టి ఇప్పటివరకు విచారణలు జరక్కుండా ఆస్తులన్నీ అనుభవించడం జరుగుతోంది. ఇపుడు చల్లపల్లి జమిందారీలోచూస్తే finalise కాక పోయినా 9 లక్షల రూపాయిల ఆస్థులు అమ్ముకోడం జరిగింది. అమ్ముకున్నా ప్రభుత్వం కళ్లుమూసుకుని కూర్చున్నది. ఇలావుంటే ఎస్టేట్లలో వుండే బంజరులు పేదలకు ఇస్తారా ఇవ్వరా అంటే, ట్రిబ్యునలు విచారణ పూర్తికాలేదు కాబట్టి పేదలకు బంజరులు ఇవ్వ డంలేదని చెప్పారు. జమిందారులు అమ్ముకుంటుంటేమాత్రం చూస్తూఊరుకున్నారు. ఇపుడు 10, 15 రోజులనుంచి ఒక సంఘటన జరుగుతోంది. లంకలలో సెక్షను 12 క్రింద enquiry జరుగుతోంది. పేదలను కూలీలను పోగుచేసి మాకు రు 40000 లు ఇచ్చి మొత్తం తీసుకోండి అంటున్నారు. మీకు హక్కులేదుకదా అంటె 5, 6 సంవత్సరాలు మేము ఆలస్యం చేయగలము, ఈ 5, 6 సంవత్సరాలు సాగుచేసుకుంటె ఈ డబ్బుమీకు వస్తుంది, భూములమీద ఎవరు కూర్చుంటె వారికే అవుతాయిఅని ప్రోత్సహిస్తున్నారు. డిస్ట్రిక్టు కలెక్టరుదగ్గరకు వెళ్లి represent చేసినా అతడు మాట్లాడకుండా వున్నాడు. రు 40000 లు కాజేయడానికి జమిందారు సిద్ధంగావున్నాడు; ఇప్పటికే రు 12000 లు కట్టించు కున్నాడు. ఇంతకీ జమిందారీ రద్దుచట్టం ఎందుకు చేయబడింది; అదిసరిగ్గా అమలుజరుగు తోందా అనేది ప్రభుత్వం చూస్తుందాఅంటె ప్రభుత్వంచూడడంలేదు. పోతే ట్రిబ్యునలు విచారణలో ప్రభుత్వఆస్థులు అని తేలినవికూడా వున్నాయి. నెం 28 వ ట్రిబ్యునలు తీర్పులో [illegible] పుంగలాపురంలో 100 ఎకరాలకు జమిందారుకు సంబంధంలేదని, ఇప్పటివరకు [illegible] నేటివరకు అధికారులు రాలేదు., నేనేమయిన అడిగితే జడ్జిమెంటుకాపీ రాలేదు,

2nd November 1954] [Sri C Ramalingaiah]

ఏమిచేయము అని చెబుతున్నాడు. ప్రభుత్వయంత్రంకూడా జమిందారీయంత్రం అయిపోయింది. వచ్చిన ఆస్థులనుకూడా ప్రభుత్వం స్వాధీనంచేసుకోలేదంటే యేమి అర్థంచేసుకోవాలి. ఇదిఅంతా ఎందుకు జరుగుతోంది. విచారణ కాలంలోకూడా జమిందారులక్రింద ఆస్థులు వుండేట్లుగా Estates Land Act లో వుండడంవల్ల ఈ మధ్యకాలంలో గవర్నమెంటు అడగడానికి వీలులేకుండాపోయింది.

ఇప్పుడేమి జరిగిందంటే యీ విజయనగరం ట్రిబ్యునల్ లో 2, 3 గ్రామాలవిషయం వ్యతిరేకంగా తీర్పు చెబితే ట్రిబ్యునల్ మార్చుకుని చిత్తూరు ఏరియా కలుపుకొని వేరే ట్రిబ్యునలు ఏర్పరచారు. 4 నెలలనుంచి లంకల విషయంలో యిదే జరుగుతున్నది. 4 వందల ఎకరాలు లంకలలో కూడా జమిందారు అనుభవిస్తూ రైతుల కివ్వకుండా వుంటే చూస్తూ వూరుకున్నారు. ఈరకంగా జమిందారీ రద్దుచట్టం చేశామని ప్రజలకు చెప్పారు. ఇది జమిందారీ రద్దుచట్టం కాదు. వాళ్ల హక్కులను రక్షించే చట్టంగా కనబడుతున్నది. ఇప్పటికైనా యివన్నీ చూసి అసలు ఈ ప్రభుత్వం యీచట్టం అమలు జరుపుతున్నదాఅంటే, లేదు, ఎందుకంటే, యిది జమిందారుల ప్రభుత్వం కనుకనే అది అట్లా ఆలోచించకుండా వున్నదని చెబుతున్నాను. పోతే మరొక విషయం యేమిటంటే యిది ఎందుకని జమిందారుల ప్రభుత్వం, భూస్వాముల ప్రభుత్వం అనుకోవాలో చెబుతాను. కైకలూరు బంజర్ల విషయమై నాకుముందు మాట్లాడిన మిత్రుడు చెప్పాడు. ఈ బంజర్లన్నీ కూడా పెద్ద పెద్ద భూస్వాములుగా వున్నటువంటి వాళ్లు యింజన్లు పెట్టుకుని దోపిడి చేస్తున్నారు. దోపిడి చేస్తుంటే యింజనుదారుకి న్యాయంచేయడానికి అక్కడకు కోటిరెడ్డిగారు వచ్చారు. మేము రైతులను represent చేస్తూ నెమ్మదిగానే విషయాలు మనవిచేశాం. ఆయన నరశింహావతారం దాల్చి మాయిష్టం, మా భూముల్ని మా యిష్టంవచ్చిన వారికిస్తాం అంటే, వారేదో రైతులకు సాయంచేస్తారని పొరపాటు పడ్డాం, వారు ఇంజనుదార్లకు సహాయం చేయడానికి వచ్చారని అనుకున్నాం. ఎందుకంటే కలెక్టరు యివన్నీ విచారించి యింజను పెట్టుకుంటానన్న వాళ్లందరికి యివ్వాలని రాస్తే యింతవరకు పైనుంచి order క్రిందివరకు రాలేదన్నమాట. September లో వ్రాసిన దానికి అక్టోబరు ఫస్టు కాదుకదా యింతవరకు యేమీ రాలేదన్నమాట. పోతే బంజర్లు యిచ్చారన్నారు. బంజర్ల ఫారాలు లేకపోతే అక్కడవున్న రైతు సంఘాలు ఆ ఫారాలు అచ్చువేయించి రైతులకు పంచిపెట్టింది. రైతులు పూర్తిచేయవలసినవి పూర్తిచేసిఇచ్చారు. కాని ఆఫీసులలో వారు పూర్తిచేయవలసిన B ఫారాలు, లేనందువల్ల పని ఆగిపోయింది. కాని కాంగ్రెసు సంఘం ప్రారంభోత్సవం చేయడానికి ఎక్కడో 7, 8 ఫారాలు సంపాదించి వారి యిష్టంవచ్చిన వారికి యివ్వడానికి కృషిచేశారు గాని యీరోజువరకు కూడా ఫారాలు లేవన్నమాట. ఆఫీసర్లను అడిగితే మమ్మల్ని యేమిచేయమన్నారండీ ఫారాలు లేవు అంటారు. దీనినిబట్టి నిజంగా బంజర్లు యివ్వాలని ప్రభుత్వం కృషిచేస్తున్నదా అని అనుమానంపడాల్సిన అవసరం వున్నది. మరొక వుదాహరణ చెబుతాను. ప్రభుత్వం యీ బంజర్ల G. O. ను సవరణచేస్తూ ఒక ప్రకటన చేసినది. ఆ ప్రకటన ఎందుకు చేసింది? నిజంగా పేదలకు భూములు యివ్వడానికి చేసినదా అంటే కాదు. ఇదివరకు ఉన్న G. O. లో రాజకీయ బాధితులకు శివాయి జమాబందీలున్న భూమి యివ్వకూడదని వుంటే, అట్లాంటి శివాయి జమా భూములు కూడా యివ్వవచ్చునని ప్రకటన చేశారు. దీనిని బట్టి చూస్తే 5, 10 ఎకరాల బంజరు భూములు కట్టబెట్టి ఒక సేనను తయారుచేసుకొని చూస్తున్నారన్నమాట. దీని కాలా

కాలో బంజర్లు పొందినవారు యిద్దరు కాంగ్రెసు నాయకులు మాత్రమే. అందులో ఒకరు గొట్టిపాటి బ్రహ్మయ్య, మరొక రొక పేరొందిన కాంగ్రెసు నాయకులు. అందు చేత యిది పేదల కుపయోగపడే ప్రభుత్వం కాదని తేలుతున్నది. ఎందుకంటె యివి చేయాలంటె డబ్బు ఖర్చు అవసరంలేదు. ఈ ప్రభుత్వం పేదవాళ్లకు ఏమీ చేయలేదని చెబుతున్నాను.

Sri D Ramabrahmam —అధ్యక్షా! మనం యిప్పుడు మన రాష్ట్ర గవర్నరు గారి వుపన్యాసంపైన తిరుత్తని శాసనసభ్యుడు K వరదాచారిగారు ప్రవేశపెట్టినటు వంటి అభినందన తీర్మానమును బలపరస్తున్నాను. ఆంధ్ర రాష్ట్రంలో మన గవర్నరు గారు ఇప్పుడు రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్నటువంటి, చేసినటువంటి పనుల జాబితా మన ముందర పెట్టారని చెప్పి అనేక సభ్యులు చెప్పారు. వాస్తవంగా మన ఆంధ్ర ప్రభుత్వం చేసినటువంటి పనుల జాబితా మన సభ్యులముందు పెట్టాల్సిన బాధ్యత గవర్నరుగారికి కూడా వున్నది. మన ప్రభుత్వం ఏసమస్యలను పూర్తిచేసినదని చెప్పి మీరు యోచించు కుంటె కృష్ణా రెగ్యులేటరు బ్రిడ్జి కనపడుతుంది. మనముందు బ్రిటిషువాళ్లు పదవుల్లో వున్న రోజుల్లో కూడా దానికి estimates తయారు కావడం, ఆలస్యం జరగడం మధ్యలో నిలిచిపోవడం జరుగుతూవచ్చింది. అయినా మన ఆంధ్ర ప్రభుత్వం వచ్చిన వెంటనే దానికై ప్రయత్నం చేశారు. అదే కాక ఆంధ్ర ప్రభుత్వంవారు వచ్చిన వెంటనే హైకోర్టు స్థాపించిన విషయం పెద్ద ఘనకార్యం. అదే విధంగా విద్యుచ్ఛక్తి సరఫరా విషయంలో ఇంతవరకు మన ప్రభుత్వం చేసినటువంటి ప్రయత్నాలు చూచికూడా యేమీ చేయలేదని చెప్పడం ప్రభుత్వం ఆంధ్రదేశానికి ఈ మాత్రమైనా వుపకారం చేయలేదని శాసనసభలో కూర్చునిచెప్పడం ఆంధ్రదేశానికి, ఆంధ్రజాతికి కూడా అగౌరవ మైన మాటని ప్రభుత్వ సభ్యులకే కాకుండా ప్రతిపక్ష సభ్యులకు కూడా సూచిస్తున్నాను. తరువాత, బంజరు భూములను పంచే విషయంలో ప్రభుత్వం ఏమిచేసినది అని అడుగు తున్నారు. ఎందుకంటె ప్రతి జిల్లాలోను అనేక పార్టీలు - ఆంధ్రదేశంలో అనేక దిక్కుమాలిన పార్టీలు వున్నాయి. వారు ప్రజల్లో తమ బలం చేకూర్చుకోడానికి తమ పలుకుబడిని... ...

Sri C. V. K. Rao:—On a point of order, Sir, ప్రతి సెషనుముందు panel of Chairmen ఏర్పర్చడం జరుగుతుంది. ఇప్పుడు రెండవ సెషను ప్రారంభం అయినది. Panel of Chairmen నిర్ణయించారా? నిర్ణయించలేదని నాకు జ్ఞాపకం.

'If no such person is present, the Assembly may, if there is a quorum, by motion elect one of its members present to preside and act as Chairman'

'At the commencement of every session the Speaker shall nominate from amongst the members of the Assembly a panel of not more than four Chairmen, any one of whom may preside over the Assembly in the absence of the Speaker and Deputy Speaker when so requested by the Speaker or, in his absence by the Deputy Speaker.' అని Rules లో వుంది.

ప్రతి Session ముందు Speaker ఒక panel of Chairmen ను nominate చేయవలసి వున్నది.

The Hon Sri T Viswanatham —కొత్త panel nominate చేసేవరకు పాత panel వుంటుంది.

Sri K Krishna Rao·—Prorogation తో అన్నీ ఎగిరిపోతాయండి.

Chairman (Sri G. Nagabhushanam) —The hon Member will please take his seat because I want to answer the point.

Sri K. Krishna Rao —I am questioning your sitting there and that is the whole trouble Whether you can sit there or whether we can elect a member to sit there, is the point now I am just answering the point raised by the Hon Finance Minister. In the case of prorogation, the rule is clear 'at the commencement of every session, ...' That is why I have said it

(At this stage Mr. Speaker resumed the Chair)

Mr. Speaker:—I am aware of it I knowingly asked Sri G. Nagabhushanam to preside because till a new panel is prepared, the previous panel continues.

Sri K. Varadachari.—Calling of any member to occupy the Chair in your absence, Sir, is tantamount to nomination of one Member out of 3 persons.

Sri K Krishna Rao·—The hon. Member Sri K Varadachari was not here when I rose. After prorogation, the old panel goes because the rule says: '*at the commencement of every session*, the Speaker shall nominate . . . .' Therefore it does not give room for the old panel to continue. Our friend Sri G. Nagabhushanam is of the old panel.

Sri G. Nagabhushanam·—(Interruption) As a Member I am speaking and I have got every right to speak. Mr. Speaker, it is not dictatorship, it is democracy we are enjoying in this country. I am asked by the Hon. Speaker and therefore I went there. My friend put the question whether the old panel will continue. Till a new panel is elected, the old panel continues and therefore the Speaker has asked me to sit there.

Sri D. Ramabrahmam:—అధ్యక్షా! మన భారత దేశములో, ఏ రాష్ట్రీయ [illegible]ంటి గొప్ప కార్యాన్ని మన ఆంధ్ర ప్రభుత్వం చేసింది. పది రూపాయలకు [illegible] శిస్తు చెల్లించేటటువంటి వారికి శిస్తు చెల్లింపనక్కరలేదనే ఒక నిర్ణ[illegible] చేసింది. కాని ఎక్కువ మందికి, ఇది సహాయకరంగా లేదని చాలామంది

సభ్యులు చెప్పారు. రాయలసీమలో పది రూపాయలు, అంతకులోపుగా శిస్తు చెల్లించే రైతులు ప్రతి గ్రామంలోను 60% కంటె ఎక్కువ వుంటున్నారు వారందరికికూడా దీనివల్ల లాభముంటుంది. సర్కారు జిల్లాలలోకూడా మెట్టప్రాంతాలలో చాలామంది రైతులకు ఇది లాభదాయకంగా వుంటుంది. ఇది డెల్టాలోఉండే వారికి వర్తించకపో వచ్చు. అయినాకూడ మొత్తంమీద పదిరూపాయలకు లోపుగా చెల్లించేటటువంటి చాలామంది పేద రైతులకు ఉపయోగపడే యీ చట్టాన్నికూడ ప్రతిపక్ష సభ్యులు ఆక్షేపించడం చాలా పొరబాటు. అంతేగాక దీన్ని ఒకచేతితోపెట్టి, మరొక చేతి నుంచి పన్నుల ద్వారా గుంజుకొంటున్నారని చెపుతున్నారు. కాంగ్రెసు ప్రభుత్వం ఉన్నవారి దగ్గరనుంచి వసూలుచేసి లేని పేద ప్రజానీకానికి ఇస్తున్నది. 150 రూపాయలు పన్ను చెల్లించేటటువంటి రైతాంగం దగ్గరనుంచి పన్నులు తీసుకొని దాన్ని బీద రైతులకు పంచిపెట్టడంలో తప్పులేదు. ఈ పద్ధతిని నాగిరెడ్డిగారుకూడ ఒప్పుకుంటామని అన్నారు. కనుక దీనికికూడ పెద్ద oppsition ఏమి ఉండనవసరం లేదనుకుంటాను. అయినాకూడ, మన ప్రభుత్వం చేసినటువంటి ప్రతి శాసనానికి బయట సత్యాగ్రహాలు చేస్తున్నారు. మద్యపాన నిషేధం గురించి శాంతప్పగారు చెప్పారు. దానివల్ల కొంతమందికి వృత్తిపోయిందంటే, అటువంటివారు వేరే వృత్తులలో ప్రవేశించవచ్చు. మద్యపాన నిషేధం సరిగా అమలు జరగలేదని, కల్లుగీతవాళ్లకు పనిపోయిందని, కనుక యీ చట్టాన్ని రద్దుపరచి, వారికి వృత్తికల్పించాలని అనడం చాలా విషాదకరమైన సూచన. ఇప్పుడు మన దేశంలో అనేకమందివృత్తులులేకుండా వుంటున్నవారు, ఏదో చేతిపనులు చేసుకొనో, లేదా వ్యవసాయం చేసుకొనో యీ విధంగా జీవించే ప్రజలు చాలామంది ఉన్నారు. ఆ విధంగానే యీకల్లుగీతవారుకూడ మరొకవృత్తిని తీసుకొని జీవించవచ్చు. అట్లాగాకుండా వారికి ఆదేపని కల్పించాలని చెప్పి మద్యపానంనుండి వచ్చేడబ్బుతో, మనము పెద్దపెద్ద భవనాలను నిర్మించుకోవాలని, ప్రాజెక్టులు కట్టుకోవాలని, తారురోడ్లు, సిమెంటు రోడ్లు వేసుకొని మనం హాయిగా ఉందామనిచెప్పి మద్యపానముతో బీదల జీవితాలను నాశనం చేయడం ధర్మమా అని అంటున్నాను. అటువంటి విధానం చాలా పొరబాటుగా ఉంటుంది. కాబట్టి, మద్యపాన నిషేధ చట్టాన్ని రద్దుచేయవలసిందని సత్యాగ్రహాలు చేయడం, శాసనాన్ని ధిక్కరించడం, ఎంతవరకు సముచితమైనదో ఒకసారి యోచించవలసిందని కోరుతున్నాను. ఇప్పుడు రాజకీయ బాధితులకు భూములివ్వకూడదు అని అంటున్నారు. అక్కడ ఉన్న భూములను, శివాయిజమ భూములను సాగుచేస్తున్నటువంటి వారిని తొలగించి అది రాజకీయ బాధితులకు పంచిపెడుతున్నారని చెప్పారు. ఆంధ్ర ప్రభుత్వము వచ్చిన తరువాత అటువంటి వాటికి అవకాశము ఇవ్వకుండా, ఎక్కడైతే బీడు భూములు, ఉన్నవో, బంజరు భూములున్నాయో, వాటిని మాత్రము వారికి పంచిపెట్టాలని చెప్పారు. ఇదివరకు వున్న ప్రభుత్వము ఆ విధంగాచేసి యుండవచ్చునేమోకాని ఆంధ్ర ప్రభుత్వము వచ్చిన తరువాత అటువంటి బీడుభూములు ప్రతి రాజకీయబాధితునికి ఇవ్వాలని చెప్పారు. రాజకీయ బాధితులకు భూములిస్తున్నారంటే, దేశ స్వాతంత్ర్యం కొరకు ఎంతో పాటుపడి, దేశసేవ చేసినటువంటి వాళ్లకు ఒక గౌరవ చిహ్నంగా భూములిచ్చారంటే అందులో తప్పేమి లేదు. కాని గతిలేనివారని గాని, బీదవారని గాని వాటివ్వడం లేదు. గతిలేనివారికి, బీదవారికికూడ ఇస్తూనే ఉంటారు. తరువాత కాంగ్రెస్ రాజకీయ బాధితులకు మాత్రమే ఇచ్చారని అన్నారు. అది తప్పు. దేశంలో ప్రతి పార్టీకి

చెందిన రాజకీయ బాధితునికికూడ భూములు పంచిపెట్టారు. కమ్యూనిస్టులను, సోషలిస్టులనుకూడ పంచిపెట్టారు.

"లేదు, లేదు"

లేదు అంటారా, చెప్పతాను.

Sri T Nagi Reddi —I have to rise again

Mr Speaker —కొంచెం ఉండండి, ఏమి చెప్తారో చూస్తాము.

Sri D. Ramabrahmam.—బాపట్ల తాలూకాలో కంకిపాడు గ్రామంలో యార్లగడ్డ అంకన్న అనే అతను కమ్యూనిస్టుపార్టీకి చెందినవారు. అతనుకూడ భూములు తీసుకొన్నారు. సోషలిస్టుపార్టీ వారుకూడ తీసుకొన్నారు.

Sri K. Vekaiah —బాపట్ల తాలూకాలో కంకిపాడు అనే గ్రామంలేదు. కాని ఆ యార్లగడ్డ అంకన్నను నేను ఎరుగుదును. అతను కమ్యూనిస్టుపార్టీ సభ్యుడు మాత్రం కాదు. ఆయన సానుభూతిపరుడు. కమ్యూనిస్టుపార్టీవైపున రాజకీయ బాధితులకు భూములివ్వడం న్యాయంకాదు అని చెప్పేటటువంటి వాళ్లలో ఒకడు. ఆయను భూములు తీసుకోవాలనే పట్టుదలలేదు. వారు ఎప్పుడో కాంగ్రెసులో ఉండగానే మా సానుభూతిలేని సమయంలో దరఖాస్తు పెట్టారు. ఆయన అప్పుడు దరఖాస్తు పెట్టిందితప్ప మళ్లీ పెట్టిందిలేదు. అతనికి భూమి ఇవ్వనూలేదు.

Sri P. Kotaiah·—అతడు సానుభూతిపరుడు అని అంటున్నారు. కంకిపాడు అని ఆయన బహుశా పొరబాటుగా చెప్పి ఉంటారు. రొంపేరు రైతుల సంఘానికి ఆయన మహోధ్యక్షుడు, ఆయనకూడ రాజకీయ బాధితుడుగా 5 ఎకరాలు పుచ్చుకొన్నాడు.

Sri K. Venkaiah:—ఆయనది తప్పుడు information. అతను సానుభూతిపరుడు అని చెప్పాను. ఆయన అధ్యక్షుడే. కాని ఆయన దరఖాస్తు పెట్టింది కాంగ్రెసులో ఉన్న సమయంలో. ఇంకా ఆయనకు ఇవ్వలేదు.

Sri D. Ramabrahmam:—అధ్యక్షా! మొట్టమొదట, ప్రతి ఒక్కొరుకూడ కాంగ్రెసు పార్టీలో సభ్యులుగా ఉన్నటువంటివారే. తరువాత కాంగ్రెసు పార్టీలో వారికి అభిరుచి లేకనో, నాయకత్వము దొరకకపోవడం చేతనో, ఇతర పార్టీలకు వెళ్లడం జరిగింది. ఇతర పార్టీలవారు, సోషలిస్టుపార్టీ వారుగూడ, మా జిల్లాలో భూములు తీసుకున్నవారున్నారు. ఫలానా పార్టీకి చెందినవారికే ఇవ్వాలి, ఇతర పార్టీలవారికి ఇవ్వకూడదు అనే నిషేధం చేసినట్లులేదు. ఇష్టంవచ్చినవారు తీసుకొన్నారు, ఇష్టంలేనివాళ్లు తీసుకోలేదు. ఇష్టంలేకుండా భూములు తీసుకోనటువంటివారు కాంగ్రెసువారిలోగూడ ఉన్నారని మనవి చేస్తున్నాను.

మనకు సరిహద్దులలోనున్న రాష్ట్రాలలో కొన్ని తెలుగు ప్రాంతాలున్నాయని మనకందరకు తెలిసిన విషయమే. ఆయా ప్రాంతాలలో మన ఆంధ్ర రాష్ట్రంలో చేరాలని కుతూహలంగా ఉన్నటువంటి తెలుగుప్రజలకు ఆయా రాష్ట్రములవారు చాలా ఇబ్బందిని కలుగజేస్తున్నారు. మన గవర్నర్‌గారి ఉపన్యాసంలో ఈ విషయం లేకపో

[Sri D. Ramabrahmam] [2nd November 1954

యినప్పటికీ ప్రభుత్వమువారు ఈ విషయమై కట్టుదిట్టములను చేయవలసినదని ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

Sri G. Satayanaraya —అధ్యక్షా! శ్రీ గవర్నరుగారు ఇచ్చినటువంటి ఉపన్యాసం మొత్తంమీద అందులో రెండుభాగాలనుచూస్తే వింతగొల్పిస్తాంది. ఒకటి రాష్ట్రంమొత్తంమీద police లకు ప్రజలకు మధ్యచాలా సన్నిహితత్వం, సంబంధం ఏర్పడింది అని.

ప్రజాస్వామిక సూత్రాలను ఆచరణలోపెట్టడంలో చాలాముందుకు పోతున్నామని చెప్పి, "ఇంకాకష్టపడి ప్రజాస్వామ్యాన్ని అభివృద్ధిచేయాలి" అనే భాగాలనుచూస్తేచాలా ఆశ్చర్యమేస్తోంది. వీటినిగురించి, ఉదాహరణకు సారావిధానంగురించి మిత్రులందరూ మాట్లాడారు. మా అందరికిపెద్ద, గురువుగారైనటువంటి, తాతగారైనటువంటి వరదాచార్యులుగారు మాట్లాడుతూ దేశంలో అరాచకం పెరిగిపోయిందని, కమ్యూనిస్టుపార్టీ ఉండడానికి వీలులేదని, దీనిని అణచివేయాలని, ప్రజాస్వామికాన్ని అమలుపెట్టాలని వారు యిచ్చినటువంటి అభినందన తీర్మాన ప్రారంభోపన్యాసంలో అన్నారు. అలాగే నిన్న, ఈ వేళ మాట్లాడినవారిని ఎవర్ని చూసినప్పటికికూడ, అదేదో రకంలో మాట్లాడారు. ఇపుడిపుడే మిత్రులు నాగభూషణంగారు కూడా, "ఇక్కడ dictatorship లేదు" అని అన్నారు. Dictatorship ఉన్నదని ఎవరూ అనడంలేదు. నిజమైన ప్రజాస్వామికాన్ని వారే అనుసరిస్తున్నారన్నారు. రాజ్యాంగచట్టానికి, అందరూ కూడా పూజిస్తున్నటువంటి రాజ్యాంగచట్టానికి లోబడి పనిచేస్తున్నటువంటి కమ్యూనిస్టుపార్టీ ఎప్పుడూకూడా న్యాయచట్టానికి అనుకూలంగా ప్రజాస్వామిక సిద్ధాంతాన్ని అనుసరించే పనిచేయాలనే దృష్టితోనే పనిచేస్తున్నది. ముందుకువెడుతున్నది. కాని ఈముందుకువెడుతున్నటువంటి సమయంలో dictatorship ను తీసుకువచ్చికూడా కేవలం నిరంకుశవిధానాన్ని అమలుపరుస్తున్నదివారే. నాగభూషణంగారు మాట్లాడుతూ రాత్రులు రాక్షసులలాగా సంచారంచేస్తున్నారు కమ్యూనిస్టులు అన్నారు. నాగభూషణంగారు మాట్లాడినపుడు, ఏమిటీ! రాక్షసులు వేదాలు వల్లిస్తున్నాయా అనిచెప్పి మాకు ఆశ్చర్యం కలిగినది. గుంటూరుజిల్లా, కృష్ణాజిల్లా, ఇటు పశ్చిమగోదావరి జిల్లాలలో జరుగుతున్నటువంటి ఘటనలను తీసుకుచూస్తే రాష్ట్రం మొత్తంమీద ప్రజాస్వామికం ఏ విధంగా ఆచరణలో సాగుతున్నదో బోధపడుతుంది. అందులోనూ ఇచట సాగుతున్న ప్రజాస్వామ్యం ఎంతచక్కగాఉన్నదో చెప్పాలంటే శాస్త్రవివరంగా చెప్పవలసియుంటుంది. 140 మంది ఉన్నటువంటి శాసనసభలో అందరూ అంగీకరించి పాస్ చేసినటువంటి నిర్ణయాలను ధిక్కరిస్తున్నాము అని చెప్పడంలో ప్రజాస్వామ్యం ఎక్కడ ఉన్నది? అలాంటి ప్రజాస్వామ్యాన్ని ఏలా ముందుకుతీసుకు వెళ్లాలో గవర్నర్‌గారు యిచ్చినటువంటి ఉపన్యాసంలో మాకు కనపడడంలేదు. నిర్బంధ విధానం చాలా తీవ్రంగా సాగుతోంది. అందులోనూ ఈ నాడు ముఖ్యంగా, అధికారంలో ఉన్నపార్టీ, కాంగ్రెసుపార్టీ ఒక్కొక్క జిల్లాలోనూ, ఈ కమ్యూనిస్టులు ఇంత ఓట్లతోను ఇంత శాంతంగాను ప్రజాస్వామిక సిద్ధాంతాన్ని [illegible] ఇంత న్యాయంగాను ప్రవర్తిస్తున్నారు ఏమిటి? అనే ఉద్దేశ్యంతో [illegible]

కబ్జాపెట్టుకొని దేశంలో అరాచకాన్ని తెచ్చుకొడుతున్నారని చెప్పడానికి నేనెంతమాత్రం కూడా వెనుదీయను. బంజరుల సత్యాగ్రహం చేస్తున్నారు అంటే భూములు అక్కర్లేని వారంతా సత్యాగ్రహంచేసి జైళ్ళకు వెడుతున్నారని మన చేనేతసేనానాయకుడు గారైన ప్రగడ కోటయ్యగారు, మనకుచెప్పారు. అలానే ఈనాడు వృత్తిపోగొట్టు కున్నటువంటి గీతకార్మికులు సత్యాగ్రహంచేసి జైళ్ళకు వెళ్తున్నారు. సరే వాళ్లు క్షమాపణయిచ్చి బైటకి వచ్చేస్తున్నారన్నారు. వాళ్లను జైలులో పెట్టి నొక్కారు. క్షమాపణ యిచ్చేవరకూ వాళ్లను నానాహింసా పెట్టారు. ఈ ప్రజాస్వామిక విధానాన్ని చూస్తే వెనకటిచరిత్ర జ్ఞాపకంవస్తోంది. 1930 వ సంవత్సరంలో మేం చదువుకొనేరోజుల్లో గాంధీగారు ఉద్యమం మొదలుపెట్టారు. అపుడు ఉప్పుసత్యాగ్రహం ప్రారంభమైంది. చదువుమానేసి ఆ గాంధీగారి ఉద్యమంలోచేరి చట్టాన్ని ధిక్కరించి సత్యాగ్రహాన్ని అవలంబించినపుడు యిళ్లదగ్గర మాతల్లిదండ్రులు, మాచేత ఎలాగైనా క్షమాపణయిప్పించి బైటికి రప్పించాలనిచెప్పి, సత్యాగ్రహంచేసి అక్కడ చట్టాన్ని ధిక్కరిస్తే అరెస్ట్‌చేయవద్దని పోలీసులకుచెప్పి అరెస్టులుచేయకుండా చూచేవారు. అసలు అరెస్ట్‌కాకపోతే ఊళ్లోనుంచి ఊళ్లకు, జిల్లానుంచి జిల్లాకు వెళ్లి చివరకు నెల్లూరు జిల్లాలో అరెస్ట్‌చేయబడ్డాం. అరెస్ట్‌అయినతరువాతకూడా క్షమాపణలిప్పించి బైటకు రప్పించాలని ప్రయత్నంచేసేవారు. ఈవిధంగా బ్రిటీష్ సామ్రాజ్యతత్వ ప్రభుత్వ రోజుల్లో, ఆ బ్రిటీష్‌ప్రభుత్వం సాగించిన పద్ధతినే సరిగా అనుసరిస్తూ ఈ రోజున కల్లుగీత కార్మికులవద్దనుంచి క్షమాపణలు యిప్పించుకొని బైటికితీసుకొని రావడానికి ప్రయత్నించింది. ఇది ఏలాంటి ప్రజాస్వామికమో బోధపడ్డంలేదు.

అలాగె ఇంక పోలీస్‌నిర్బంధవిధానం దానిగురించికూడా చెప్తాను. క్రిందటి శాస్త్రీయసమావేశం పూర్తిఅయి, తిరిగి యింటికి వచ్చామోలేదో, శ్రీపర్రులో, కోళ్లేటి లంకలో police వాళ్లు camp లువేసి ఒకఅతన్ని అరెస్టు చేశారు. సన్నె వెంకట్రావు అనేటటువంటి జిల్లా రైతు సంఘకార్యదర్శిని అరెస్టుచేసి అక్కడ పెట్టారు. ఎవరిమీదా అతడు దౌర్జన్యం చేయలేదు. అతడు తోవమ్మట పోతుంటే పిలచి, నిన్ను అరెస్టుచేశామనిచెప్పి అక్కడకూర్చోపెట్టారు. అర్ధరాత్రి అతనిని నడిపించి తీసుకొనివస్తూండగా పాముకరచింది. Treatment కి పంపలేదు. తెల్లవారేసరికి, పోలీస్‌లారీవచ్చేవరకు అలాగే ఉట్టేపెట్టారు. తరువాత Police Sub-Inspector లారీలో తీసుకుపోయి కొంతకాలంవుంచిన తరువాత హాస్పిటలుకు తీసుకువెళ్లారు. అలావారు హాస్పటల్లో పెట్టేంతవరకూ దిక్కులేకపోయింది. ఈ నాటివరకూ ఇంకా పుండుమానలేదు. అరెస్టుచేయడానికి కారణం ఏమిటి? అరెస్టు చేసినట్లు, Police Superintendentకు కాని, ఆక Police Station కు కాని report ఇచ్చారా అంటే పోలీస్‌వాళ్లు ఎన్నడూ యివ్వలేదు. ఇలా అరెస్టు చేశాం; ఇతనికి పాముకరచింది ఏమి చేయమంటారు ? అని. [illegible] ఇచ్చారు. ఒక భూస్వామివద్దకువెళ్లి అతనిచేత, అతడు మా భూమిలో అక్రమంగా [illegible]ంచాడు అని D. S. P. కి phone చేయించారు. అంటే జిల్లాలో పరిపాలన [illegible]చేది ప్రభుత్వానికి ప్రాతినిధ్యం వహించే Police Superintendentగారా లేకపోతే [illegible] ఉండేటటువంటి భూస్వాములా? అని. అడుగుతున్నాను. ఈ భూస్వాములు

[Sri G Sathyanarayana] [2nd November 1954

కాంగ్రెస్ యొక్క మద్దతు తీసుకొని పరిపాలనలో జోక్యం కల్పించుకొని వాళ్ళ యిష్టంవచ్చినట్లు పరిపాలనను సాగిస్తున్నారు. ఇలాగే జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు పరిపాలనావిధానంలో జోక్యం కల్పించుకొంటున్నారు. భూస్వాములు పరిపాలనా వ్యవహారాల్లో జోక్యం కల్పించుకొంటున్నారు. జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు అవసరం వచ్చినపుడు పై ఆఫీసర్లకు D O లు వ్రాసి జోక్యం కల్పించుకుంటున్నాడు. ప్రతిచిన్న విషయానికి జోక్యం కల్పించుకుంటున్నాడంటే అర్థం ఏమిటి? పాలగూడెం గ్రామంలో ఈరోజున కాంగ్రెస్ పార్టీ సభ్యులుగా చేరలేదని చెప్పి 13 కుటుంబాలను ఇళ్ళలోంచి వెళ్లకొట్టి నానాహింసలపాలూ పెడుతుంటె, ఆ విషయాన్ని September 23 వ తేదీన Police Superintendent కి తెలియజేస్తే ఇంతవరకు action ఏమి తీసుకోనేలేదు.

చివరకు ఇళ్లలో ప్రవేశించి ఇళ్లలోవున్న సామాను ఎత్తుకుపోయారు., కుండలు పగలగొట్టారు, మంచాలు విరగగొట్టారు, చివరకు ఆడవాళ్ల జుట్టుపట్టుకొని వీధుల్లోకిలాగి కొట్టారక్కడ. D S. P ని తీసుకుపోయి నేను అంతా చూపించాను Action ఏమైనా తీసుకున్నారా? లేదు. కారణం ఏమిటి? వెనకాల జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు ఉన్నారు. ఏమిటి ఈ ప్రజాస్వామిక పరిపాలన అని ఆలోచించారా తాతగారు. (Interruption) మీకు ఇలాంటివి బోధపడ్డంలేదు, ఇలాంటివి మీరు చూడరు, చూడ్డానికి నిరాకరిస్తారు. ఇలాంటి విషయంలో కనీసం పరిపాలన సక్రమంగా జరిపించడానికి పూనుకోడానికి ఏమిచేయాలి? జూన్ 5 వ తేదీన సంజీవరెడ్డిగారికి ఉత్తరం వ్రాశాను. పాముకరచిన విషయం, మొత్తం చరిత్రంతా నేను విచారణచేస్తున్నాను, కావలసిన భోగట్టా అంతా తెప్పించుకొంటాను, అనిచెప్పి జూన్ 7 వ తారీఖున చెప్పారు. కాని ఇంతవరకు ఏమి జరిగిందో తెలియదు. కాని, వెంకటేశ్వరావుపైన కేసులు పెట్టి నడుపుతున్నారు. ఇలాగే మరోవిషయం కోటిరెడ్డిగారుకూడా చూచారు. వారు కొల్లేరులంకలు చూడ్డానికి వచ్చినప్పుడు, జిల్లా కాంగ్రెస్ వారే ఒక ప్రక్కనుంచి వచ్చి ఒక ఇంత పొడుగాటి account పుస్తకం తీసుకువచ్చి పెట్టారు. ఆ account పుస్తకంలో ఉన్నది ఏమిటి? కోటయ్యగారు ఏదో నరసాయపాలెంలో ప్రజాకోర్టు పెట్టి కమ్యూనిస్టులు పరిపాలన సాగిస్తున్నదని అన్నారు. కాని కాంగ్రెసుకు మద్దతుగా ఉండే భూస్వామి గారపాటి చినకనకయ్య అక్కడ పరిపాలన సాగిస్తొంటె ఏమిచేసింది ఈ ప్రభుత్వం? జిల్లా కాంగ్రెస్ కమిటీ petitions పెట్టింది అతనిపైన. కాని, అంతకుపైన ఉండే కాంగ్రెస్ కమిటీవారు కనకయ్యతో అంద. ఎక్కడ మీ నీతి అని అడుగుతున్నాను? అందులోవున్నది ఏమిటి? అక్కడఉండే ప్రజలు account పుస్తకం manintain చేస్తున్నారు. కాంగ్రెస్ ఆఫీసుకువెళ్లి మాట్లాడారని వాళ్లకష్టాలు కాంగ్రెస్ ఆఫీసులో చెప్పుకున్నారని, రిపోర్టు పంపిస్తున్నారని ఆ వూళ్లో కోర్టుపెట్టి, ఒకొక్కమనిషికి రెండువందల రూపాయల దగ్గరనుంచి ఆరువందల రూపాయలవరకు జుల్మానా నేరంపేరు ఏచట్టప్రకారం వేశారు? దీన్ని ఏమైనా విచారణ చేశారా ప్రభుత్వం? కాని ఆ account క్రింద ... సబ్ఇన్స్పెక్టర్ కు ఇచ్చిన రొఖ్ఖం రెండువందల రూపా... కోటిరెడ్డిగారు ... చూచారు. వారు లంకలు చూడ్డానికి వచ్చినప్పుడు

చూపించారు. నేనూ ఉన్నాను. వారికి explain చేసి అంతా చూపించాను. ఏమిటి ఇలా ఉందేమిటిదంతా, పైకి report వ్రాయలేదేమి అంటే మీరుకూడా చూడండి అని చెప్పారు. కాంగ్రెస్‌వారు అంతా! చివరకు అదే విషయాన్ని మంత్రులవరకు తెలిపినా ఏమీ కదలలేదు అదేవిషయాన్ని ఎదో corruption Department ఒకటి ఉంది, దానిపైన విచారణ చేస్తుందని మళ్ళీ పాత records తిరగవేసి వాళకు పంపిస్తే వాళ్లు ముందు ఆ సబ్ ఇన్‌స్పెక్టరును మరో చోటికి transfer చేశారు. ఏదో enquire చేస్తాం అని చెప్పి ఏమిటి enquire చేసింది? ఇలాంటి విషయాల్లో ప్రభుత్వం ఎమైనా చేస్తోందా అంటే భూస్వాముల పక్షంవహించి, ఇవతల వాళ్లను అరెస్టు చేయడానికి పూనుకుంటోంది కమ్యూనిస్టు పార్టీవాళ్లు ఏదైనా చిన్న విషయంచేస్తే వెంటనే జైళ్లలోపెట్టే ప్రభుత్వం, ఈనాడు ఏమి చేస్తోంది. Anti-social elements ఎవరు? కమ్యూనిస్టు పార్టీవారు కారు అటువంటి వాళ్లు. అలాంటి వాళ్ళను ఎందుకు శిక్షించడంలేదని అడుగుతున్నాను. ఎక్కడ ఉంది ప్రజాస్వామికం అని ఆలోచించమని చెప్తున్నాను. గవర్నరు ఉపన్యాసంలో ఇలాంటి వాటిమీద ఎక్కువ శ్రద్ధవహించనందుకు నేను చాలా విచారిస్తూ శలవు తీసుకుంటున్నాను.

Sri T. Mallayya —అధ్యక్షా! గవర్నరుగారి ప్రసంగంమీద అన్ని పక్షాల వారు తమకు తెలిసినరీతిగా ఇంతవరకు మాట్లాడ్డంజరిగింది. అయితే నాకు మాత్రం ఈ ప్రసంగంలో 3, 4 అంశాలు చాలా ముఖ్యమైనవి కనిపిస్తున్నాయి. గవర్నరుగారి ప్రసంగంలో 11 వ పేజీలో కుప్పుస్వామి కమిటీ రిపోర్టు గురించి ప్రస్తావించడం జరిగింది అయితే దానిమిద గవర్నమెంటు ఏమి చర్య తీసుకోనేది ఇందులో బాగా వివరంగా చెప్పలేదు. బహుశః ఈ ఎలిమెంటరీ స్కూల్ టీచర్సు సమస్య దీన్ని బట్టి చూస్తే పరిష్కారం అవుతుందా లేదా అనే అనుమానం కలుగుతోంది. వేల సంఖ్యలో ఉన్న ఈ elementary school teachers సమస్య, తత్ సంబంధమైన కుప్పుస్వామి కమిటీ రిపోర్టు, దీనిమీద గవర్నమెంట్ ఏవిధమైన చర్య ఇప్పట్లో తీసుకుంటుందా లేదా అనే విషయం బైటికిరాలేదు. బహుశః ఇది గవర్నమెంట్ యొక్క consideration లో ఇంకా ఉందేమో అని నేను అనుమానపడుతున్నాను. కుప్పుస్వామి కమిటీ రిపోర్టు అమలులో పెడితే "Recurring cost to Government would be of the order of 3 crores and the non-recurring cost about 4 crores on the basis of existing numbers". అన్నారు. గవర్నమెంట్‌కు ఆర్థికస్తోమతు లేనప్పుడు ఈ కమిటీ రిపోర్టు అమల్లో పెట్టడం ఎలాగ అని అనుమానిస్తుందేమో అని తోస్తోంది. అయితే కృష్ణమూర్తి గారు చెప్పినట్లు ఈ కమిటీ రిపోర్టులో ఉన్నటువంటి కొన్ని అంశాలపైనా ఇప్పుడు ఏదో ఒక రూపంలో అమల్లో పెడితే ఈ elementary school teachers యొక్క పరిస్థితి కొంతమట్టుకు బాగుపడుతుందని నా అభిప్రాయం. ఏమంటే ఎంతోమంది ప్రాథమిక ఉపాధ్యాయులు అనేక సంవత్సరాలుగా అనుభవిస్తున్న కష్టాలు అరోజు కారోజుకు పెరిగిపోతుండగా ఇంకావారు రెచ్చిపోయి ఈ ప్రభుత్వం తమను కష్టాలనుండి రక్షించలేదని అనుమానపడిపోతారేమో అనే భయంగా ఉంది. గవర్నమెంట్‌కు నిజంగా దీనిమీద ఒక policy, ఒక తీర్మానం అంటూ ఉంటే ప్రస్తుతము ఉన్నటువంటి వారి జీతా [illegible] ఉపాధ్యాయులకు తక్కువకాకుండా చెప్పి ఒక declaration చేస్తే నిజంగా వారికి

ఉన్న బాధ, వారికి ఉన్న అనుమానం తొలగిపోతుందని చెప్పుతున్నాను. ఈ సందర్భంలో 10 రూపాయలకు లోపు శిస్తు కట్టే వాళ్ళు శిస్తు కట్టక్కరలేకుండా చేయడం జరిగింది. కాబట్టి దీనివల్ల ఆర్థికంగా ఒక కోటి రూపాయలు లోటు వస్తుందని, ఈ elementary school teachers జీతాలు పెంచుతే అదనంగా 40 లక్షలు ఎక్కువ అవుతుందని, దానికి, దీనికి ముడిపెడితే మాత్రం ఇది అంత సమంజసంగా ఉండదని చెప్పుతున్నాను. కుప్పుస్వామి కమిటీ రిపోర్టుగురించి ప్రస్తావించారు కాబట్టి గవర్నమెంట్ ఏదో రకంగా ముందుకువచ్చి, కొన్ని ప్రాజెక్టులు వెనుకబడినా సరే, ఈ elementary school teachers పరిస్థితి బాగుపడేట్టు ఖనీసం 3 రూపాయలకు తక్కువ లేకుండా వారి జీతాలు హెచ్చుచేయమని కోరుతున్నాను.

Tribal welfare గురించి గవర్నమెంట్ కాస్త ప్రస్తావన చేసింది. గవర్నరు గారి ప్రసంగంలో 14 వ పేజీలో దానికి సంబంధించిన పేరాలో ఇలా ఉంది.

" The Government of India have allotted a sum of Rs 15 lakhs for schemes for the amelioration of Scheduled areas and Scheduled Tribes for 1954–55. It is proposed to utilize a sum of Rs. 2 lakhs out of this grant for the initial share capital of the Scheduled Tribes Finance and Marketing Corporation Limited, which will shortly be started in the Agency area. The aim of the Corporation is to protect the tribesmen from exploitation, provide credit facilities, supply their day-to-day needs, besides seeds and agricultural implements, and also undertake the marketing of their produce." అన్నారు.

Central Government వారు యిచ్చినటువంటి 15 లక్షల రూపాయలలో రెండు లక్షలు వీరికి కేటాయించారు. స్వతహాగా మన Government దీనికి మరొక 4, 5 లక్షలు అయినా జతపరచి, వారికి నిజంగా వుపయోగకరంగా వుండేటట్లు యీ Finance and Marketing Corporation ను యేర్పాటుచేస్తే, బాగుంటుందని సూచన చేస్తున్నాను. రెండు లక్షలతో వారి కష్టాలు తీరవు. కొన్ని వందల మైళ్లు agency ప్రాంతంవుంది. అందులో, విద్య నాగరకత అనేది యేమీ తెలియకుండా బాధపడుతున్నారు. మాచ్ ఖండ్ ప్రాజెక్టు చూడటానికి వెళ్లినప్పుడు నేను బాగా చూడగల్గినాను. వారు చేస్తున్నదల్లా ఒకటే, చిన్న చిన్న plots భూమిని, సాగుచేయటం పంట పండించుకోవటం. అప్పుడు యేమి పంట పండుతుందో, వారేమి తింటున్నారో తెలియదుకాని, ఆ forests లో దొరికేటువంటి produce, మామిడికాయలు, పనసకాయలు, విస్తళ్ళ ఆకులు, యీలాంటి వస్తువులు అన్నీ సేకరించి, రోడ్డు ప్రక్కల వున్నటువంటి marketing societies కు తీసుకువచ్చి అమ్ముకోవటం, దానిమీద వచ్చే స్వల్పలాభంతో తిరిగిపోవటం జరుగుతోంది. వారినుంచి నిజంగా లాభం పొందేవాళ్లు షట్నావారు [illegible]. ఆ వస్తువులన్నీ [illegible] కొంటున్నారు. దీనిని [illegible] వున్నటువంటి వాళ్లు [illegible] వుంటున్నారు. వారిలో విద్యలేదు, నాగరికత అసలేలేదు. చైతన్యం [illegible] లేదు. కాబట్టి అటువంటి [illegible] కొన్నివేల సంవత్సరాలుగా బాధపడుతూ వున్నటువంటివారికి, యీ చిన్న [illegible] ఏమి [illegible] వస్తున్నది. గవర్నమెంటు [illegible]

మాత్రం వున్నదని నేను సంతోషిస్తున్నాను. ఈ వుద్దేశ్యంతో యింత చిన్న మొత్తం, యింత కొద్ది రూపంలో కాకుండా, బహుళంగా, large scale మీద, వారియొక్క పరిస్థితిని చక్కపర్చటానికి కొన్ని పథకాలు వేసి, తగురీతిగా ఖర్చుచేస్తే మేము చాలా యెక్కువగా అభినందిస్తాము.

మన ఆంధ్రరాష్ట్రంలో కూలీలుగా లక్షలాది ప్రజలున్నారు. వీరిలో ముప్పాతి ముప్వీసము హరిజనులే. జనాభారీత్యా వారికి చాలా ప్రధానమైన స్థానం మన ఆంధ్ర రాష్ట్రంలో వున్నది. వారినే వ్యవసాయ కూలీలంటారు. ఇందులో ముప్పాతిక ముప్వీసము హరిజనులు. వీరికి భూములలో వచ్చే ఆదాయము చూస్తే, వీరికివున్న భూములమీద ఆదాయం వారియొక్క సంసారపు ఖర్చుకే చాలదని తెలిసిపోతుంది. వారికి భూములు వున్నా లేకపోయినా, సంవత్సరములో కొన్ని మాసాలు మాత్రము వారు కూలిచేసి బ్రతకవలసినదే. ఈ హరిజనులకు కావలసినవి నివేశస్థలాలు అని గుర్తుకు తెచ్చారు.

"My Government have decided to utilise the whole of the special fund of Rs 10 lakhs towards the provision of more house-sites to Harijans, and it is proposed to devote this amount equitably among all the districts in the State and to spend it during the year 1954–55" అని అన్నారు.

ఇప్పుడు వున్నటువంటి Land Acquisition Act ను అనుసరించి, యీ పది లక్షల రూపాయలు ఖర్చు చేయాలని Government తలంచుతే, యిందులో యే 5 లక్షల రూపాయలో ఖర్చుకాదని నేను చెప్తున్నాను. కర్నూలు జిల్లాకు ఒక లక్ష కేటాయించినట్లు నేను యెరుగుదును. మొత్తం 11 తాలూకాలు. ఈ 11 తాలూకాలలో దాదాపు యీలక్షలో నాల్గవ భాగంకూడ యింతవరకూ ఖర్చుకాలేదని తేలుతుందని నేను అనుమాన పడుతున్నాను. దగ్గరలో మార్చినెల వస్తున్నది. మార్చి లోపలే ఈ fund ఖర్చుచేయాలని గవర్నమెంటు అనుకొంటున్నది. నిజంగా ప్రస్తుతము వున్న Act ను అనుసరించి ఖర్చు చేయాలంటే, అది సాధ్యమౌతుందా ? ఇది గవర్నమెంటు ఆలోచించారా ? అని అడుగుతున్నాను. మా ప్రాంతాలలో famine road వేయటానికి యీ Land Acquisition Act apply చేశారా ? అని అడుగుచున్నాను. ముందు ఒక demarcation, ఆ తరువాత దానిని స్వాధీనం చేసుకోవటమూ, రోడ్లు వేయటమూ, యిప్పటికి కొన్ని యేండ్లుగా జరుగుతున్నది. ఇప్పుడు Acts పరిశీలించి వాటియొక్క ధరలను నిర్ణయించటం, ఆ రేట్లకే డబ్బు యివ్వటం జరుగుతోంది. ఈ పద్ధతిన హరిజనులకు house-sites యెందుకు acquire చేయకూడదు ? ఇందులోవున్న చిక్కు యేమిటి ? అని చెప్పి నేను Government ను అడుగుతున్నాను. ఈ పద్ధతి అవలంభించటానికి, గవర్నమెంటు కాస్త జంకుతోంది. బహుశః గ్రామాలలో హరిజనులు వృత్తిపు కులస్థులకు యేమైనా కలహాలు రేగవచ్చుననీ, యీ విధంగా వృత్తిమ [illegible] రేచ్చిపోవచ్చుననీ, దీనిని యేదో సాకీగా తీర్చాలనీ గవర్నమెంటు [illegible] గాని, అయితే యిది యిప్పట్లో సాధ్యంకాదు. గవర్న

మెంటు తనకు వున్న సత్తానంతా వుపయోగించి యివన్నీ పరిష్కరించటానికి, famine roads కు సంబంధించినంతవరకు యేవిధంగా యీ Land Acquisition Act అమలు పరచినారో, అదే విధంగా, అదే పద్ధతిలో అమలుచేస్తేనే కాని, కేటాయించిన డబ్బు ఖర్చుకాదు. దీనివల్ల, సంపూర్ణమైన ఫలితం హరిజనులకు చేకూరదని నేను మనవిచేస్తున్నాను. దీనిని గవర్నమెంటువారు గుర్తించుకోవాలని నేను కోరుతున్నాను.

Sri S. Kasi Reddi.—అధ్యక్షా ! యింతకుముందు ఒక మిత్రుడు మాట్లాడుతూ, "ప్రతిపక్షము, ప్రభుత్వమువారు అన్నీ చేయలేదనే విమర్శిస్తున్న" దని చెప్పారు. కాని ప్రభుత్వ పక్షము యీ సంవత్సరములో అన్నీ చేయాలని ప్రతిపక్షం కోరటం లేదు. ఈ ప్రభుత్వం చేస్తుందని చెప్పి మాకు యే ఆశాకూడా లేదు. కాని, సంవత్సరం అయినా, యేటువైపునుంచి చూచినా యీ ప్రభుత్వం, చేసినదేమీ లేదని తెలుస్తుంది. గవర్నరుగారి వుపన్యాసంలో, తాముచేసిన భారతాన్ని చెప్పటమే కాకుండా, ప్రధానమైన సమస్య పరిష్కారానికి యెలాంటి సూచన చేస్తున్నారనేది దానినిబట్టే మీఅంతట మీరు ఆలోచించుకోవచ్చు. ఆంధ్రరాష్ట్రాభివృద్ధి కావటానికి యెక్కువ పాత్రవహించే నందికొండ ప్రాజెక్టు, యితర ప్రాజెక్టులను గురించి ప్రభుత్వం యేవిధంగా ఆలోచిస్తున్నది ? ఇప్పుడు నందికొండ ప్రాజెక్టును గురించి ఆంధ్ర, కేంద్ర ప్రభుత్వాల మధ్య చాలా రోజులనుంచీ నలుగుతోంది. ఈ విషయంగురించి, ఆంధ్ర ప్రజలలో ముఖ్యంగా మెట్ట ప్రాంతాలలో చాలా కలతగా వుంది. మంత్రులు చేసేటటువంటి పరస్పర విరుద్ధమైన ప్రకటనలు ఇందుకు కారణం. ఇదే విధంగా అక్టోబరు 1 వ తేదీనుండి యింతవరకూ కొన్నివందల శంకుస్థాపనలు జరిగినవి. ఒక మంత్రిగారు ఒకటి చెపుతే, యింకొక మంత్రిగారు 'అది యిప్పుడు కాదు, యింకా వాయిదాపడుతుంది', అని చెప్పతే, అలాగే కేంద్ర ప్రభుత్వం "మీ సూచన నిర్దిష్టంగా లేదు. ప్రత్యేకంగా నిర్దిష్టంగా సూచించాలని" చెపుతే, "అది అంతా మా బాధ్యత కాదు, కేంద్ర ప్రభుత్వమే చూసుకోవాలి" అని చెప్పి యిద్దరూ కూడా యేవిధమైన అంగీకారానికి రాకుండా,— కేంద్ర ప్రభుత్వమూ, ఆంధ్ర ప్రభుత్వమూ, రెండూ కూడా Congress ప్రభుత్వాలైనా, నందికొండ ప్రాజెక్టును అమలులోకి తీసుకురావడానికి తగినటువంటి చర్యలు తీసుకోకుండా ఆంధ్ర ప్రజానీకాన్ని కలతపెట్టుతున్న విషయం మనకు తెలుసు. ఈ విషయంలో తాము కోరుతున్న న్యాయమైన కోర్కెలను, ఆంధ్ర ప్రభుత్వము తమయొక్క వైఖరిని నిర్దిష్టంగా సూచించకపోవటం చాలా విచారకరమైనటువంటి విషయము. అందువల్ల, ఆంధ్రరాష్ట్రాభివృద్ధికి ప్రధాన పాత్ర వహించవలసిన ప్రభుత్వము యెటువంటి వైఖరిని వహించిందనేటువంటిది ఆలోచిస్తున్నాం. కాని, యీ projects ను చైనాలో లాగ 80 రోజులలో కట్టలేదు అని చెప్పి యేవిధంగానూ మేము యెక్కడా వివరించలేదు.

[illegible] ప్రాంతాల అభివృద్ధికిగాను చిన్న చిన్న ప్రాజెక్టులు, నందికొండ jurisdiction క్రిందికి రానటువంటివి అనేకం సూచించాము, గత 1, 2, 3 సంవత్సరాలనుంచి గుండ్లకమ్మ మొదలైన వాటిలో అనేక ప్రాజెక్టులు సూచిస్తే, ప్రభుత్వం వాటి విషయంలో కనీసం చర్యలుకూడా తీసుకోలేదు అనేది మనం

చాలా ప్రత్యేకంగా ఆలోచించవలసిన విషయము. అందువల్ల ప్రభుత్వము వెనుకబడ్డ ప్రాంతాలకు యేదో చేస్తున్నామని చెపుతున్నా కూడా, ఆచరణలో అలాంటి బాధ్యతాయుతమైనవి మాత్రం యేమీ చేయటంలేదు. మనం దేశాభివృద్ధికి పాటుపడ వలసి వుంటుంది. అట్టి వైఖరి ప్రభుత్వం తీసుకోలేదు.

పోతే, యిప్పుడు గవర్నరుగారి వుపన్యాసంలో పోలీసులకు ప్రజలకు చాలా సన్నిహిత సంబంధం కల్గుతోందని చెప్పి చెప్పారు. గత మార్చి నెలలో రైతుకూలి యాత్ర జరిపినపుడు అక్కడ కంభంలో యెదో తీగెలు త్రెంపివేశారని చెప్పి, తీగలను త్రెంచినవారిని arrest చేయమని వుత్తర్వులు జారీచేసింది. అందువల్లనే తీగలు త్రెంచిన వారిని arrest చేశారు అని చెపుతున్నారు. కాని, అక్కడ జరిగినటువంటి విషయము వేరు. పోలీసులు ఆర్డర్లు ప్రకారము urgent గా arrest చేయాలన్నారు కాబట్టి గ్రామాల మీద పడి, యెక్కడనో ఒంగోలు తాలూకానుంచి యెద్దుల బేరానికి వచ్చినవారిని arrest చేయటం, అలాగుననే యివ్వాళ గ్రామాలలో కలరావచ్చి వాళ్లు బాధపడుతూ వస్తూవుంటే వాళ్ళను, వుపాధ్యాయులను, పోస్టు మాష్టర్లను, భూస్వాములకు, పెత్తన దార్లకు లాంగి వుండనటువంటివారిని లారీలలో యెక్కండి అని చెప్పటం, చదువుకొనే విద్యార్థులను, 11 సంవత్సరముల విద్యార్థులను arrest చేయటం, అలాగుననే భూస్వాములకు, పెత్తందార్లకు లాంగి వుండనటువంటి వారిని, Circle Inspector arrest చేసిన విషయం అందరకు తెలును. నేను మంత్రిగారికి చెపుతే అదేమీ అలాగున జరుగ లేదని అన్నారు. జరుగలేదని అంటె, అక్కడ విచారణ పెట్టండి.

ఆ విషయానికి తప్పకుండా వేలకొద్ది సాక్ష్యాలు సిద్ధంగా వున్నాయి. ప్రభుత్వం ఇంతవరకు తన హయాములో ఆశ్చర్యము కలిగించేటన్ని కర్లోరా చేస్తున్నారు. అంతేకాకుండా కోర్టులో కేసులను కొట్టేస్తున్నారు. అది ఏదో సాక్ష్యాలు తీసుకువచ్చినట్లయితే కొట్టివేస్తున్నామని మంత్రిగారు చెప్పారు. ఆ సాక్ష్యాలు ఏవో, ఈ జైళ్లలో పడ్డవాళ్లు తీసుకువచ్చిన సాక్ష్యాలుకాదు. ఈ ప్రభుత్వోద్యోగస్థులు డిస్ట్రిక్టు సూపరింటెంటు, పోలీసు అధికారి ఇచ్చినటువంటి సాక్ష్యాలు ఆధారంగా చేసుకొని అక్కడ కేసులు కొట్టివేయడము జరుగుతోంది. మొన్న మంత్రిగారు మాట్లాడుచూ పోలీసులు, ప్రజల మధ్య సన్నిహితత్వం వుంది అన్నారు. సన్నిహితత్వము అనేది అరెస్టుచేసి తీసుకుపోయినప్పుడు దగ్గర దగ్గరగా పోవడముతప్ప అసలు హృదయపూర్వకంగా పోలీసులకు ప్రజలకు సన్నిహితత్వము రావడ మనేది ఎక్కడకూడా జరుగలేదు. అంతేకాకుండా సంవత్సరము నుంచికూడా అక్కడ జరుగుచున్నటువంటి చర్యలను గురించి మంత్రులకు వుద్యోగస్థులకు కూడా అనేకసారులు చెప్పడము జరిగింది. పోయిన అసెంబ్లీలో ప్రివిలేజ్ మోషను తెచ్చినసంగతి మీ అందరికీ తెలిసిన విషయమే. ఈలోపలనే ఒక గ్రామంలో ఒక కూని జరిగినది. కూని జరిగినటు వంటి వాళ్ల వద్దనుంచి రెండువేల రూపాయలు తీసుకున్నారు. కూని చేసినవాడి తమ్ముడివద్దనుంచి అయిదువందల రూపాయలు తీసుకొని కేసు మాఫీచేశారు.

Mr Speaker — If the hon Member makes this sort of allegations, where is the opportunity for the officer to answer? If the hon Member persists in making this sort of allegations, I will have to call him to take his seat Let him not make any allegations

Sri S Kasi Reddi — సన్నిహితత్వము గురించి చెబుతున్నానండి ఇలాగే అనేక చోట్లలో యీనాందార్లకు, రైతులకు తగాదాలు జరుగుతుంటే రైతులను పోలీసులు అరెస్టు చేయడముకూడా అనేక ప్రాంతాల్లో జరుగుతోంది. ఇప్పుడు పోలీసులయొక్క చర్యలను గురించి ప్రజలు చాలా తీవ్రంగా అసహ్యించుకొనుచున్నారని మంత్రులు ఇప్పటికైనా గుర్తించడము మంచిది. అలానే ఒక గ్రామంలో భూస్వాములు పేదరైతులను కొట్టించి పోలీసులకు అర్జీలు పెట్టుతున్నారు, యింకా వారు కొట్టించడానికి ప్లానులు వేస్తున్నాకూడా ఆపడానికి ప్రభుత్వం ఎలాంటి చర్యలు కూడా తీసుకోలేదు. అందువల్ల సన్నిహితత్వము రావడము, ప్రజాస్వామికము పెంపొందడం ఎలా ఉందో మనము గుర్తించవలసి వుంది. అలానే ఎస్టేట్సులో పుల్లరకంచెలు పాడాలని ప్రభుత్వం ఆర్డర్లను పంపింది. కాని ఈనాందార్ల ప్రాంతాల్లో ఈ పుల్లరులు అనేది సరియైన పద్ధతికాదు, ఇది అక్రమమని చెప్పింది. ప్రజలు ఆందోళన చేసినఫలితంగా 1360 వ ఫసలీలో దానిని వసూలుచేయడము అపడానికి ఆర్డర్లు పంపడము జరిగింది. మూడు సంవత్సరాలు ఆగిన తరువాత మరల ప్రభుత్వం యీనాడు పుల్లర్లను వసూలు చేయడము అంటే సామాన్యంగా కరువుతో బాధపడే ప్రజలను అన్యాయము చేయడము పైత్తందార్లను సామాన్య ప్రజలమీదకు పంపడము జరుగుతుంది. బీదప్రజలకు ప్రభుత్వం ఏవిధమైన హక్కులు ఇస్తున్నదో చూడాలి. పుల్లర్లకు పోటీ పెట్టడము చాలా అక్రమమైన విషయము. అలానే బంజరు భూముల విషయము వుంది. బంజరుభూముల పంపకం విషయంలో ఇంతవరకు ఎలాంటి ఆర్డర్లు లేవు. దీనికి ప్రభుత్వము ఎలాంటి సూచనలు ఇంతవరకు చేయలేదు. అక్కడ పేదప్రజలు సాగుచేసుకోటానికి తయారవుతూంటే ఎవరో కొంతమంది పైత్తందార్లు రిపోర్టు యిచ్చారని చెప్పి అరెస్టు చేయడం, 144 వ సెక్షను అమలు చేయడము జరుగుతున్నది. కాబట్టి ప్రభుత్వం ఈ విషయాలను గుర్తించి ప్రజలకు న్యాయము కలుగచేయకుండా పోతోందని మనము గుర్తించవలసి వుంటుంది.

Sri M. Pentannaidu—కొండలలో పోడువ్యవసాయము నిషేధించడమువల్ల కొండజాతులవారు పడుతున్న బాధలను, నిర్బంధాలను నివారించటానికి, కొండజాతుల వారికి శాశ్వతముగా వ్యవసాయము చేసుకునే సదుపాయాలను సమకూర్చటానికి ప్రభుత్వము ఏవిధమైన సూచనలు చేయలేదు. అందుకు నేను చాలా విచారించుచున్నాను. గత సంవత్సరము మా కష్టాలను ముఖ్యమంత్రిగారికి మొట్టమొదట నేను చెప్పుకొన్నాను. కొండలలో వుండి తేగ, దుంప, రొడ్డ, రోజి తిని జీవించుచున్నాము. ఇటీవలనే తురుప్వాం జమీందారుగారి మోసాపలి ఫారెస్టు గార్డులు, కంట్రాక్టర్లు వచ్చి పండే ఫలములను తిననివ్వకుండా అనేకమైన బాధలు పెడుతున్నారు. పోడువ్యవసాయము చేస్తే మనిషికి పంధరూపాయలు జరిమానా వేస్తున్నారు. దానిని ప్రభుత్వం గమనించడం లేదు,

ఇది ప్రభుత్వమా? లేకపోతే రాక్షసులా? ప్రభుత్వం ఇట్లా పరిపాలనచేస్తే వాళ్లు యింకా జీవించివుంటారా? అందుచేత ఆ రాక్షసులందరికి ఒక సూచన చేస్తున్నాను. ఇరువదిఏడు నక్షత్రాల్లోను తొమ్మిది రాక్షస నక్షత్రాలు. తొమ్మిది నక్షత్రాలు నరగణ నక్షత్రాలు. తొమ్మిది దేవగణ నక్షత్రాలు. ఈ రాక్షస అనే నక్షత్రంలో పుట్టినవారు ప్రజలను పీడించుకుతింటూరు. ఈశ్వరుడు ఇటువంటివాళ్లకు కృతయుగంలో ఒకమంత్రము ఇచ్చాడు. గాంధీగారు వీరికి కాంగ్రెసు అని పేరుపెట్టారు. ఈశ్వరుడు రేసులు అని చెప్పి మంత్రము వుపాన చేసుకొన్నాడు. మరి వీరికి ఆ పేరుకుమించిన పేరులేదు. గాంధీ మహాత్ముడు కాంగ్రెసువాళ్లకు అధ్యక్షుడుగా వుండి కాంగ్రెసు అని పేరు పెట్టారు.

వారికి ఒక నాయకత్వం ఉంది. దానిని గాంధీగారు కాంగ్రెసు అన్నారు. అంటె కాంగ్రేసులు అన్నమాట. రక్తం పీల్చి తింటూఉంటవి అన్నమాట. ఆ రక్తం పీల్చి తిన్నట్టి రేసులు కాంగ్రేసులు అనేవారు. కేవలంగా రాక్షసులుగాని నరులు కారు అని మనవి చేస్తున్నాను.

ADJOURNMENT MOTION
Re. ANDHRA-ORIYA CLASH IN PARLAKIMEDI

Sri L. Lakshmana Das'— అధ్యక్షా! ఈ దినం ఉదయం నేను move చేసిన అడ్జెర్న్మెంటు మోషను చాల ముఖ్యమైనది. ఇది ఒక వర్గానిది కాదు. మొత్తం ఆంధ్రజాతికి అంతకు సంబంధించిన విషయమని నేను మనవిచేస్తున్నాను. అయితే అక్కడ జరిగిన అల్లర్ల గురించి చెప్పకముందు పర్లాకిమిడి గురించి, పర్లాకిమిడి ఏవిధముగా ఒరిస్సాలో కలిసింది అనే విషయంగురించి ఒక అయిదునిమిషాలు చెప్పవలసిఉంది. అసలు పర్లాకిమిడితో కలిసి ఒరిస్సాలో కలిసినవి 253 గ్రామాలు ఉన్నవి. దానిలో 50% కు మించి ఒరియాలు ఉన్నగ్రామాలు 51. 50%కి ఎక్కువ ఉన్న తెలుగు గ్రామాలు 120. ఈవిధంగా 50% మించినవి 11 సవరగ్రామాలు. Uninhabited గ్రామాలు 44. ఈ విధముగా ఉంది అక్కడ ఉండే జనాభా. ఇప్పటి రిపోర్టు ప్రకారము తీసికొన్న నాలుగు తాలూకాలలో ఉన్న పాపులేషను 1,35,029. దానిలో 60.9% తెలుగువారు, ఒరియాలు 32.5, సవరలు 6.6 ఈవిధముగా పాపులేషను ఉన్నప్పుడు 1936 లో బౌండరీ కమిషను వేసినప్పుడు దీనిని అడ్డు పెట్టింది. పర్లాకిమిడి, గంజాంజిల్లా దీనితో కలవకూడదు అని అడ్డు పెట్టింది, అప్పటి మద్రాసు గవర్నమెంటు, ఇండియా గవర్నమెంటుకూడా ఇవి ఎంతమాత్రము కలవకూడదని చెప్పారు. తరువాత బౌండరీ కమిషను చైరుమను తన opinion ఇస్తూ తన dissent కూడా దాంట్లో ఈవిధముగా వ్రాసినాడు. ఆ committee నివేదిక 29 వ పేజీలో ఇలా ఉన్నది.

"Language and race are abiding facts and ultimately of far greater importance than the reactions of the zamindar. More than half the population is Telugu by race, and Telugu is the mother tongue of nearly two-thirds and the subsidiary of 45,000 persons. If Parlakimedi is added to the province of Orissa, sooner or later, probably before long, an agitation will arise inside and outside the estate for its reunion with the Telugu districts which will embitter the relations between the Oriyas and Telugus."

[Sri L Lakshmana Das] [2nd November 1954

ఈవిధముగా ఆయన opinion ఇవ్వడమే కాకుండా ఆనాటి బ్రిటిషు పార్లమెంటు సెలక్టుకమిటీ మెంబరు Major Atlee తన అభిప్రాయాన్ని ఈ విధముగా వ్రాసినాడు.

"We have great sympathies with the desire of the Rajah of Parlakimedi for the inclusion of his estate in the new province But in view of the racial and linguistic composition of the population therein contained we are *un*able to recommend that his desire should be acceded to "

ఆవిధముగా ఆయన వ్రాయడమే కాకుండా white paper లోకూడా ఈ పర్లాకిమిడి కలియకూడదు అని అన్నారు. కాని ఆనాడు సెలక్టు కమిటీలో Indian Members సర్ ఎన్.ఎన్.సర్కారు, సర్ పిరోజిషా సేతనా, సర్. జఫరుల్లాఖాను ముగ్గురూ దానికి against గా వ్రాసినారు. గాని తరువాతవచ్చిన Secretary of State for India సర్ శామ్యూల్ హోరు జమీందారు influence కు స్వాధీనమై పర్లాకిమిడిని ఒరిస్సా రాష్ట్రంలో కలుపుటకు అంగీకరించాడు.

ఇక కమ్యూనికేషన్సు విషయం చెప్పవలసివస్తే పర్లాకిమిడి ఒరిస్సాకు చాలా దూరముగా ఉంది. ఏవిధముగా చూసినా పర్లాకిమిడి చేరవలెనంటె 40 మైళ్లు ఆంధ్ర ప్రదేశము దాటవలసి ఉంది. ఒరిస్సా రాష్ట్రానికి పర్లాకిమిడికి మధ్యనున్న మహాపర్వతాలనుండా రోడ్డు వెయ్యడం సాధ్యంకాదు. 18 సంవత్సరాలు అయినాకూడా అవి వెయ్యలేదు. 180 సంవత్సరాలు అయినాకూడా రోడ్లు వెయ్యలేరు. ఈ విధముగా పర్లాకిమిడిలో 100 కి 60 మంది తెలుగు జనాభా. ఇంతవరకూ సన్నిహిత సంబంధములతో ప్రశాంతముగా, స్నేహముగా ఉన్నప్పుడు ఈనాడు ఫజులుఅలీ కమిషను ఎక్కడ వస్తుందో అని, చాందరా కమిషను వేస్తారేమోనని ఈ అల్లరులు ప్రారంభము అయినవి. 18 సంవత్సరాలుగా ఆంధ్రులు ఎటువంటి అల్లర్లు చెయ్యకుండా చాలా జాగ్రత్తగా ఉండి, ఆంధ్ర రాష్ట్రం వస్తుంది, ఆంధ్రరాష్ట్రం వచ్చిన తరువాత మన భాగములు మనకు వస్తవి అనే నమ్మకముతో ఉన్నారు. ఫజులు అలీ కమిషను న్యాయము చేస్తుందని వారు జాగ్రత్తగా ఉన్నారు. కాని దురదృష్టవశాత్తూ ఒరిస్సా ప్రభుత్వ ఉద్యోగస్తులు అక్కడ చేస్తున్న విషయాలు నేను ఇప్పుడు చెబుతాను. క్రిందటి 6 మాసములనుండి అక్కడి తెలుగు ఆఫీసర్లను, కాలేజీ తెలుగు టీచర్లతో సహా అందరను ఉత్తర ఒరిస్సాకు ట్రాన్సఫరు చేశారు. గంజాం జిల్లా ఆఫీసర్లను కూడా ఉత్తర ప్రదేశాలకు పంపి, ఉత్తర ప్రదేశంలోని ఒరియా ఆఫీసర్లను ఇక్కడకు తెస్తున్నారు. ఆ ఆఫీసర్ల ప్రోత్సాహమే ఈ అల్లరులకు కారణమని నేను మనవిచేస్తున్నాను.

ఇక 29 న జరిగిన విషయం నేను చెప్పవలసి వచ్చినపుడు ఆ విషాద ఘట్టము చూస్తే చాలా కష్టము అనిపించింది. 30 వ తేదీని నేనుకూడా అక్కడకు దగ్గరవున్న పాతపట్నంలో వున్నాను. నాడు భారతంలోని ద్రౌపతికి మానభంగం జరుగుతూ ఉన్నప్పుడు అక్కడ ఉన్న వీరులు ఏమీ చెయ్యలేకపోయినారు. ఆవిధముగా [illegible]. మన ఆంధ్ర D. I. G. పోలీసులు, కలెక్టరూ కూడా అక్కడే వున్నారు. మన [illegible] అక్కడే ఉన్నది. కనుచూపు మేరలో ఒకచిన్నర మైళ్ళ దూర [illegible] ఉన్నారు. పర్లాకిమిడిలో స్త్రీలను, పురుషులను అరెస్టు చేస్తున్నారు. కర్నూల్ [illegible] ఆంధ్రులకు సంబంధించినది గాని, ఒరిస్సావారికి సంబంధించినది కాదు అన్నారు. [illegible]

2nd November 1954] [Sri L. Lakshmana Das]

కొద్ది తెలుగువారిని అరెస్టు చెయ్యడమే కాకుండా తన్ని వ్యాన్‌లలో ఎక్కించి ఇళ్ళలో దూరి తీసుకుపోతున్నట్లు వార్తలు వస్తున్నవి. దీనికి కారణము ఏమిటో గమనించవలసి ఉన్నది. ఈ ప్రాంతములో ఉన్న తెలుగువారిని ఈ విధముగా అణచిపెడితే రేపు వారిలో ఉన్న ఉద్రిక్తత, ఆశ నిరాశగా మారి ఎవరి ఇంట్లో వారు కూర్చొని ఫజలు ఆలీ కమిషను వారికి సాక్ష్యంరాకుండా చేదామనే తలంపుతో ఒరిస్సా ప్రభుత్వం ఈ పనులు చేస్తున్నదేమోనని నాకు అనుమానంగా ఉన్నది.

కాని మనప్రభుత్వం ఒరిస్సాప్రభుత్వానికి ఆదర్శంగా ప్రవర్తించింది. 29వ తేది రాత్రి 12 ఘంటలకు మన పోలీసులు, కలెక్టరు, D I G వెంట లేకుండా ఉంటె చాలా ప్రమాదములు జరిగేవి. పాతపట్నంలో వారిని కూర్చొనపెట్టి అక్కడ శాంతిని నెలకొల్పేరు. వారికి ముఖ్యముగా మన ధన్యవాదాలు అర్పించవలసి ఉంటుంది. రాత్రి 12 గంటలకు కలక్టరు, D. I G. ఒరిస్సా ఉద్యోగస్తులకు కబురు పంపినపుడు పర్లాకిమిడిలో ఉన్నవారు కూడా I. A. S. Officers అయినా మీరు పర్లాకిమిడి రావద్దు అక్కడ కర్ఫ్యూ ఆర్డరు ఉన్నదని చెప్పి, మూడు గంటలకు వచ్చి మాట్లాడి ఎన్నెన్నో హామీలు ఇచ్చి, తెలుగువారిని అరెస్ట్ చెయ్యమని చెప్పి ఉదయం మొదలు సాయంత్రానికి 300 మంది తెలుగులను, ఇళ్ళల్లో ఉన్నవారిని, అరుగులమీద ఉన్నవారిని అరెస్టుచేసి తెలుగు జాతికి అవమానకరంగా ప్రవర్తించారు. ఈ విచారకరమైన విషయాల గురించి మన ప్రభుత్వంతోను, ఢిల్లీ ప్రభుత్వంతోను సంప్రతించి అక్కడ జరిగిన అల్లర్లకు, అరాచకాలకు కారణభూతులు అయినవారిని తెలుసుకొనటానికి ఒక కమిటీని వెయ్యవలసినదిగా మన ప్రభుత్వం ఒత్తిడి చెయ్యవలెనని ఇందుమూలముగా మనవిచేస్తున్నాను. ముఖ్యంగా ఈనాడు సోదర సభ్యులకు హృదయపూర్వకముగా మనవిచేస్తున్నాను.

ఈనాడు మనమీదే ఆశలు పెట్టుకొన్న లక్షలాది ఆంధ్రులు మనవైపే చూస్తున్నారు. ఈనాడువారు ప్రక్కనఉన్న ప్రభుత్వములో ఉన్నారు. ప్రజాస్వామిక ప్రభుత్వంలో ఈ విధముగా జరగడం చాలా విచారకరమైన విషయము. ఈనాడు నిజముగా మన ప్రభుత్వం కాకుండా అది పరాయి ప్రభుత్వం అయితే 5 నిమిషాలలో మన ప్రజానీకం ఆపట్టణాన్ని స్వాధీనము చేసికొనేవారు. మన పోలీసువారు కర్ఫ్యూతో బౌండరీలో కూర్చొని మనము ముందుకు వెళ్ళకుండా జాగ్రత్తగా చూస్తున్న విషయము ఒరిస్సా ప్రభుత్వం తెలుసుకొనలేదు అని మనవిచేస్తున్నాను. మన ప్రభుత్వం ఒరిస్సా ప్రభుత్వం పైనా, ఢిల్లీ ప్రభుత్వం పైనా ఒత్తిడి తీసుకొని రావలెనని మనవిచేస్తున్నాను. పర్లాకిమిడి విషయమై నాకు మూడు టెలిగ్రాములు వచ్చినవి. చాలా బాధాకరముగా ఉన్నది.

టెక్కలినుంచి ఒక టెలిగ్రాంవచ్చింది Reliably learnt Orissa State Police and other concerned officers harassing Andhras under the guise of curfew, arresting and indiscriminate whipping and beating and finally dragging them to criminal courts.

ఈ విధంగా మన ఆంధ్రజాతిని అవమర్యాదచేయడం చాలా విచారకరమైన విషయం. నిజంగా భాషాప్రయుక్త రాష్ట్రాలు ఏర్పరచుకున్నాము అంటె పరిపాలనా సౌలభ్యంకోసం కాని ఒకరిపై కత్తులుదూయడానికి మాత్రంకాదని ఒరిస్సాప్రభుత్వం గమనించాలిఅని కోరుచున్నాను. నాలుగు సంవత్సరాల క్రితంకూడా All India Congress President గావున్న భోగరాజు పట్టాభి సీతారామయ్యగారు బరంపురం వెళ్లి

[Sri L. Lakshmana Das] [2nd November 1954

నపుడు వారిని కొట్టినసంగతి ఆంధ్రజాతి మరచిపోలేదు. క్రిందటి రెండు సంవత్సరాలలో గుణపురం, జయపురం, బరంపురంలలో ఆంధ్రులను అరెస్టుచేసి ఆంధ్రజాతి ఆంధ్ర రాష్ట్రం కావాలంటే జైళ్ళలోవేసి బాధపెట్టడం చాలా విచారకరమైన విషయం. ఢిల్లీప్రభుత్వం వెంటనే తగుచర్యతీసుకుని ఒరిస్సాలో ఆంధ్రులు మెజారిటీగావున్న భాగాలను కమీషను రిపోర్టువరకు ఆగకుండా ఢిల్లీప్రభుత్వం స్వాధీనంలో పెట్టుకోడం మంచిదని తెలియచేస్తున్నాను ఆంధ్ర, ఒరిస్సా మధ్యస్నేహ సంబంధాలను భంగం కలిగించే ఉత్తరాది ఆఫీసర్లను బైటకుపంపించి ఢిల్లీప్రభుత్వం ఈ ప్రాంతాలను స్వాధీనంలో పెట్టుకుంటే మంచిది. ఈ విషయంలో అందరు శాసనసభ్యులు ఒక్క దీటుగా వుండాలని మనవిచేస్తున్నాను. మనప్రభుత్వం ఏర్పడినప్పటినుంచి ప్రకాశం పంతులు గారివంటి మహాత్యాగమూర్తి మనకు ప్రధానమంత్రిగా వుండడం మన ఆదృష్టం. ఒకటి రెండు సంవత్సరాల్లో విశాలాంధ్ర స్థాపించడాన్ని ప్రధానమైన సమస్యగా పెట్టుకుని ప్రభుత్వానికి అండగావుండాలి అని కోరుతున్నాను. ఆంధ్రజాతిని ఐక్యపరచి, ఆంధ్రలో కలియని భాగాలకు రక్షణకల్పించిననాడే 'భాషాప్రయుక్తరాష్ట్రాలకు ఒక పేరు, విశ్వాసం వుంటుంది. కాని కేవలం వున్న నాలుగు భాగాలతో తృప్తిపడి ఆంధ్రుడైనంత మాత్రంచేత పోలీసువాళ్ల తాపులకు గురిఅయి జైళ్ళకు పోవలసివస్తే భాషాప్రయుక్త రాష్ట్రాలవల్ల ప్రయోజనం వుండదని మనవిచేస్తున్నాను. దీనివిషయంలో ఆంధ్ర సభ్యులందరుకూడా ఏకగ్రీవముగా తమ అభిప్రాయాన్ని న్యాయం తెలియచేయా లని ఢిల్లీప్రభుత్వంతో మన ప్రభుత్వం సరియైన విధంగా సంప్రదించాలి అని మనవిచేస్తు న్నాను. మరొకసారి మన ప్రభుత్వానికి ముఖ్యంగా పోలీసుశాఖ నడుపుతున్న సంజీవరెడ్డి గారికి, ప్రకాశం పంతులుగారికిరి అభివందనాలు అర్పిస్తూ, మనం తీసుకున్నచర్య సరిఅయి నది అన్న సంగతిని రుజువైనది అని తెలియచేస్తూ నా ఉపన్యాసాన్ని ముగిస్తున్నాను.

Sri T. Lakshminarayana Reddi —ఆంధ్రమంత్రివర్గం కేంద్రప్రభుత్వానికి ఏదైనా అసమ్మతి తెలియచేస్తూ వ్రాసిందా?

Sri K. Govinda Rao :—అధ్యక్షా! పర్లాకిమిడిలో జరిగిన ఈ దారుణమైన సంఘటన విన్నతరువాత సహజంగా ఆంధ్రప్రజలందరిలో కొంత ఉద్రేకం కలగడం సహజం. ఇతర రాష్ట్రాల్లో వున్నటువంటి తెలుగు ప్రజల హక్కులను వారి శ్రేయస్సును కాపాడడం ప్రభుత్వంయొక్క విధి అని మనం అందరం అంగీకరించే విషయం. ఈనాడు ఈ స్థితికి రావడానికి ముందుగానే, లక్ష్మణదాసుగారు చెప్పినట్లు, కొంతకాలం క్రితంనుంచి ఫజిల్ ఆలీకమీషను వచ్చినప్పటినుంచి చెదురు మదురుగా గుణపురం, పర్లాకిమిడి రాయగడ మొదలైన ప్రాంతాల్లో అనేకమైన complaints తెలుగు ప్రజల దగ్గరనుంచి వచ్చాయి. తెలుగువారి హక్కులకు భంగంకలుగుతోందని, స్థానిక అధికారులు వోటింగుహక్కు లేకుండాచేస్తున్నారని, స్కూళ్ళలో తెలుగుభాష చెప్పేఅవకాశం తీసివేస్తున్నారని, వైజ్ఞానికంగా అనేక విధా లుగా నాటకాలు, ప్రదర్శనాలు ఏర్పాటు చేసుకోడానికి అవకాశంలేకుండా 144 వ సెక్షను అమలుచేస్తున్నారని, పర్లాకిమిడి, రాయగడలలో బుర్రకథలకు కూడా 144 వ సెక్షను ఇస్తున్నారని తెలియవస్తున్నది. వీటన్నింటి మూలంగా ఉద్రిక్త పరిస్థితులు కలిగి [illegible] వచ్చాయి. ఈ రకమైన పరిస్థితులను ఏ నాగరిక ప్రభుత్వంకూడా చూస్తూ [illegible] ప్రతిరాష్ట్రానికి సరిహద్దులువుంటాయి. సరిహద్దుల్లో కొంచెం ఇబ్బందులు

వస్తుంటాయి. బాధ్యతవహించే ప్రభుత్వం ఆరాష్ట్రంలోని మైనార్టీవారి హక్కులను రక్షించవలసి వుంటుంది. ఆంధ్రదేశం సరిహద్దుల్లోవున్న తిరుత్తినిలోగాని, ఒరిస్సా borders లోగాని వుండే అరవలకు, ఒరియాలకు వారిభాషల్లో చదువుచెప్పించడం మానివేస్తామా? ఆంధ్రప్రాంతంలోవున్న ఒరిస్సావారికి వోటింగుహక్కు లేకుండాచేస్తామా? చేయము. చేయకూడదు. పర్లాకిమిడిలో నాకువచ్చిన భోగట్టాబట్టి కేవలం స్థానికఅధికారులే ఉద్రేకాలను రెచ్చగొట్టినట్లు కనిపిస్తుంది. అంతేకాని దీనికి ఒరిస్సా ప్రజలుగాని తెలుగు ప్రజలుగాని కారణం అని అనుకోడంలేదు. రెండుజాతుల ప్రజలుకూడా చాలాకాలంనుంచి శాంతియుతంగా పర్లాకిమిడి మొదలైన ప్రాంతాల్లో జీవిస్తున్నారు. ఇటువంటి పరిస్థితుల్లో ఈ రకమైన స్థితి రావడానికి కారణం అధికారుల ప్రవర్తన అనేది మనం గుర్తించవలసిన విషయం. పర్లాకిమిడి సమస్య మనఅందరికితెలును. ఓడేనలు కమిటీ రిపోర్టులో పర్లాకిమిడిప్రాంతం తెలుగుప్రాంతంగా చెప్పినప్పటికి పర్లాకిమిడి రాజావారు ఒరియావాడు కావడంవల్ల ఒరిస్సాలో చేర్పించవలసి వచ్చిందన్న సంగతి స్పష్టంగా చెప్పబడింది. ఈ సమస్యను మనం శాంతియుతంగా ఫజిల్ ఆలీ కమీషను ద్వారా పరిష్కరించుకోడానికి చూస్తూవుంటె స్థానిక అధికారులు ఇట్లా రెచ్చగొట్టడం సరియైన పద్ధతి అని ఎవరూ చెప్పలేరు. లక్ష్మణదాసుగారికి వచ్చినటెలిగ్రాం మాత్రమే కాకుండా గుణుపురంనుంచికూడా టెలిగ్రాం వచ్చింది. ప్రజలను జిల్లాపోలీసు అధికారులు చాలా ఇబ్బందులు పెడుతున్నట్లు తెలుస్తోంది. అందువల్ల తగినటువంటి జాగ్రత్తలు తీసుకుని, ఆంధ్రప్రభుత్వం, ఒరిస్సా ప్రభుత్వం కలిసి ఇటువంటి అల్లరులు రాకుండా చూడటానికి కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయకపోతే తెలుగు ప్రజలు అక్కడ జీవించడమే దుర్లభమౌతుంది. అందుచేత ఒరిస్సా ప్రభుత్వానికి మరొకసారి చేయవలసిన హెచ్చరిక ఏమిటంటె అక్కడ అధికారులు, బాధ్యతకలిగిన తాసిల్దారులు, పోలీసు అధికారులు ఇటువంటివి జరుగుతుంటె చూస్తూ ఊరుకోకుండా పరిస్థితులను కంట్రోలులోనికి తీసుకురావాలి, ఇటువంటివి జరుగకుండా చేయవలసినబాధ్యత ఒరిస్సా ప్రభుత్వముపై వున్నది. ఆంధ్రప్రభుత్వం ఈ విషయాన్ని కేంద్రప్రభుత్వం, ఒరిస్సా ప్రభుత్వములతో తీసుకుని ఇటువంటి ఇబ్బందిరాకుండా చేయటానికి తీవ్రమైన ప్రయత్నం చేయగలదు అని నమ్ముతూ ముగిస్తున్నాను.

Sri G. Latchanna—అధ్యక్షా! ఈ అడ్జర్న్మెంటు ప్రతిపాదనయొక్క విషయాలు అన్నీ తెలుసుకొన్న తరువాత ఒకే కేంద్ర ప్రభుత్వంక్రింద వున్నటువంటి రాష్ట్రాలలో వున్నామా లేక రెండు శత్రురాజ్యాలలో జరుగుతున్న వ్యవహారమా ఇది అని అనుమానించక తప్పదు. అసలు యిటువంటి దుస్సంఘటన జరగటానికి కారణం ఒరిస్సా ప్రభుత్వానిదా, ఒరిస్సా ప్రజలదా, కేంద్ర ప్రభుత్వానిదా అని చర్చించుకోవేదానికంటె, ఆంధ్ర ప్రభుత్వం అశ్రద్ధ కొంతవరకు కారణం అని మనవిచేస్తే అన్యథా భావించరని నా విశ్వాసం. రాయఘడలో రెండు బుర్రకథలు జరిగినవి. బుర్రకథలు ప్రారంభమైన తరువాత 144 వ సెక్షను పట్టుకువచ్చారు. దానిగురించి ప్రభుత్వానికి మెమోరాండంకూడా యిచ్చారు. విశ్వనాథం పంతులుగారు విశాఖపట్టణం పర్యటన చేసినపుడు ఒరిస్సా ఆంధ్రులు మీరు ఏవిధంగానైనా మమ్ముల్ని యీ సామాన్య పౌరసత్వ హక్కులుకూడా అనుభవించలేని యీ దుర్భర స్థితినుండి రక్షించమని మెమోరాండం అందించారు. అట్లాంటి వారికి ఆంధ్ర ప్రభుత్వం యేమ

యినా రక్షణ యిస్తుందేమోనని వారు చూస్తుంటే ఈ ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలు, కేంద్ర, ఒరిస్సా ప్రభుత్వములతో ఉత్తరప్రత్యుత్తరాలు ఏవిధంగా జరిపారో యిప్పుడు శలవిస్తారని నావిశ్వాసం రెండేండ్ల క్రిందట బరంపురంలో జరిగిన దౌర్జన్యం వంటిది జరగటానికి కారణం అందరికీ స్పష్టంగా కనపడుతున్నది. ఫజ్ లాలీ కమిషన్ వస్తోంది. ఫజ్ లాలీ కమిషన్ ముందుఆంధ్రులందరూకూడా అధిక సంఖ్యాకంగావున్నాం అని చెప్పుకోకుండా వారి నోరుమూయించే సంకల్పంతో యిటువంటి దౌర్జన్య విధానం అవలంబించినట్లు ప్రత్యక్షంగాకనపడుతుంది. ఇది సరైన మార్గంకాదు. ఒరిస్సా ప్రభుత్వం అక్కడ జరుగుతున్న సంఘటనలన్నీకూడా శాంతిభద్రతలు కాపాడటానికి జరిగిన సంఘటనలని అధికార ప్రకటనలుచేస్తూ వారితాలూకు సోషల్ సర్వీసెస్ డిపార్టుమెంటు ప్రచారకులను ప్రత్యేకంగా ఒరిస్సారాష్ట్ర సరిహద్దులలోని ఆంధ్ర ప్రాంతాలలో నియమించి, ఆ సిబ్బంది ద్వారానే ఒరియా ప్రజలయొక్క ఆధిక్యతను సృష్టించుకోడానికి ప్రయత్నం చేస్తుంటే ప్రక్కనున్నటువంటి ఆంధ్ర ప్రభుత్వం ఒరిస్సా ప్రభుత్వం చేస్తున్నటువంటి చర్యలను అరికట్టి కేంద్ర ప్రభుత్వంద్వారా అక్కడున్నటువంటి ఆంధ్రులకు విద్యావ్యాసంగములలో వుద్యోగ వ్యవహారములలో అన్యాయం జరగకుండా ప్రయత్నాలు చేయకపోవడం శోచనీయము అని మనవిచేస్తున్నాను. ముఖ్యంగా యిప్పుడు తగినచర్య తీసుకోకపోతే అది చాలా ప్రమాదానికి దారితీస్తుంది. కనుక ఆంధ్ర ప్రభుత్వం గట్టిగా కేంద్ర ప్రభుత్వంద్వారా నిష్పాక్షికమైన విచారణ జరిపి అక్కడవున్న ఆంధ్రుల పౌరసత్వాలకు వాక్స్వాతంత్ర్యంకు భంగంలేకుండా రక్షణ కలిగించే చర్య తీసుకోవలసిన అవసరం వున్నది. ఇప్పుడు ఒరిస్సా ప్రభుత్వం చేస్తున్నటువంటి అన్యాయాలు అన్యాయాలు కావని ఋజువుచేసుకోవాలన్నా, న్యాయం ఔనా కాదా అని ఆంధ్రులు ఋజువు చేసుకోవాలన్నా ఒక నిష్పాక్షికమైనటువంటి, ఆంధ్రులకుగాని ఓఢ్ర సోదరులకుగాని సంబంధం లేనటువంటి, విచారణ కమిటీ యేర్పాటు చేయవలసినదిగా యిప్పుడు కేంద్ర ప్రభుత్వంపై ఆంధ్ర ప్రభుత్వం ఒత్తిడి చేయవలసిన అవసరం వున్నదని మనవిచేస్తూ విరమిస్తున్నాను.

Sri Vavilala Gopalakrishnaiah:—అధ్యక్షా! యీ సంఘటనలు బహుళః ఒరిస్సా ప్రభుత్వం, ఆంధ్ర ప్రభుత్వం, ఒరిస్సా ప్రజలు ఆంధ్ర ప్రజలు, అందరకు చాలా విచారకరమైనవి. క్రిందటి సంవత్సరం ఉగాది పండుగకు బరంపురంలో జరిగిన ఉత్సవాలలో జరిగిన సంఘటనల గురించి వాల్తేరు సమావేశంలో ఒరిస్సాలో వున్నటువంటి తెలుగువారు చెబితే, శ్రీ సంజీవరెడ్డిగారు motion యేమీ లేవద్దు నేను ఒరిస్సా ముఖ్య మంత్రిని కలుస్తున్నాను, కలిసినప్పుడు పరిస్థితులు పైనుంచి సర్దుకుంటే ఒకస్టేటు మరొకస్టేటు మధ్య అనవసరమైన వివాదాలు రెచ్చగొట్టడం తప్పుతుంది అన్నారు. వారు యిందులో మాట్లాడి చేయాల్సినది చేసివుంటారని అనుకుంటాము. ఫజ్లాలీ కమీషను వస్తున్న యీ సమయంలో పాత చరిత్రకు భయపడి, ఫజ్లాలీ కమీషను వచ్చినట్లయితే ఎక్కువమంది పర్లాకిమిడిలో తెలుగువారున్నారని స్పష్టంగా తెలుస్తుందని,

2nd November 1954] [Sri Vavilala Gopalakrishnaiah]

అన్యాయంగా రౌడీ మూకలను పురికొల్పినట్లు అర్థం అవుతుంది. ఇది న్యాయం కాదు అని ఆంధ్ర ప్రభుత్వం తరఫున గట్టిగా చెప్పండి. రెండు రాష్ట్రాల సోదర భావం, సాంస్కృతిక సంబంధాలు చెడిపోకుండా చూడాలని కోరుతున్నాను. ఫజ్లాలీ కమీషను వస్తున్న సమయంలో నిష్పాక్షికంగా ఆ ప్రాంతం ఒరిస్సాదో ఆంధ్రదో స్పష్టంగా తేలిపోతే తరువాత ఎవరికివారు సర్దుకుందామనే భావంతో యోచిస్తున్నాను. అంతేకాని యిటువంటి సమయంలో యిటువంటి సంఘటనలు జరగడం సహించరానిది. రాయగడలో కామేశ్వరరావుగారిని అరెస్టు చేయడంలోనూ యిదే సమస్య వచ్చింది. కాంగ్రెస్ అధ్యక్షులుగా బరంపురం చూడవెళ్ళిన డాక్టరు భోగరాజు పట్టాభి సీతారామయ్యగారిని బరంపురంలో కొట్టడంలోనూ కూడా యిదే జరిగింది. లక్ష్మణదాసుగారు అన్నట్టు అనేకమైన టెలిగ్రాములు వస్తున్నవి. Borders లో అల్లకల్లోల, పరిస్థితులు యేర్పడినవని గుణుపురంనుంచి ఆంధ్ర అసోషియేషన్, ఆంధ్ర కాంగ్రెసు సంఘం కార్యదర్శులనుంచి టెలిగ్రాములు వరసగా వస్తున్నాయి.

Sri K Varadachari —టెలిగ్రాం చదవండి.

Sri Vavilala Gopalakrishnaiah —Telegram Oriya officials with Goondas fermenting terrific communal disturbances in Parlakimedi. Assault and loot Andhra properties Supporting Oriya activities. Oriya officials with Goondas In Gunupur undergoing similar catastrophe Here Oriya officials conspiring Do not allow Andhras from going to Andhra areas Pray for protection Post Special Reserve battalion near Gunupur.

అనిచెప్పి A. Jaggayya Rao, President, Andhra Association, Kuppisetti Ramamurthy, President, Andhras Congress వద్దనుంచి టెలిగ్రాములు వస్తున్నాయి. ఈ విషయంలో వెంటనే చర్య తీసుకోవాలి. Exciting speeches యివ్వడం నా వుద్దేశం కాదు. ఇది చాల ప్రమాదకరమైన స్థితి. Prompt గానూ నిబ్బరంగానూ వ్యవహరించాలని గట్టిగా ప్రభుత్వాన్ని కోరుతూ విరమిస్తున్నాను.

The Hon. Sri N. Sanjeeva Reddi—అధ్యక్షా! ఈ విషయం మూడు రోజులుగా 29 వ తేదీనుంచి కూడా ప్రభుత్వం గమనిస్తూనే వున్నది. దీని విషయమై పలుమార్లు ప్రతిరోజూ ప్రతిగంటా తెలుసుకుంటూనే వున్నాము. 28వ తేది రాత్రి విద్యార్థుల మధ్య కొద్దిగా అలజడి ప్రారంభమైనది. తెలుగు నాటకం, ఒరియా నాటకం ప్రదర్శించుకొంటున్నారు. తగాయిదా ప్రారంభమై యీ తగాయిదా విద్యార్థులతో ముగిసిపోనివ్వకుంటా కొందరు గూండాలు రాళ్లు విసురుకోవడం ప్రారంభమైనది. Sub-Collector సర్దుబాటు చేశారు కొద్దిగా. కాని మరుసటిదినం తగవు పెరిగిపోయి ఒకరిపై నొకరు రాళ్లు విసురుకోవడం జరిగి పరిస్థితులు పోలీసుల స్వాధీనం తప్పిపోవడం వరకు వచ్చింది. కాబట్టి అప్పుడు ఒరిస్సా ప్రభుత్వం పోలీసు వాళ్లను పంపవలసి వచ్చింది. పోలీసువాళ్లు అక్కడ చేరిన తరువాత అంతవరకు బలహీనంగా వున్నట్టు కనబడిన ఒరియా రౌడీమూకలకు బలం చేకూరిందేమో నన్నట్లుయి, విజృంభించడం జరిగిందని వార్తలు వచ్చినయి. తెలుగు వారికి నష్టం కలిగిందని, తెలుగు ప్రజలను ఎక్కువమంది arrest చేయడం తటస్థించిందని లక్ష్మణదాసుగారు చెప్పినారు. పాతపట్నంలో

[Sri N Sanjeeva Reddi] [2nd November 1954

అంటే border లో D I G, D. S P, Sub-Collector గార్లు వుండి పర్లాకిమిడి సంఘటనల గురించి ఏమి చెయ్యాలని ప్రభుత్వాన్ని అడిగారు. పర్లాకిమిడి ఆంధ్రలో లేదు. పర్లాకిమిడి ఒరిస్సాలో వున్నది. కాబట్టి మన వుద్యోగస్తులు ఎవ్వరూ అక్కడకు పోవడం న్యాయంకాదు. మనము ఏమి చేయడానికి వీలులేదు. వెంటనే నేను ఒరిస్సా ముఖ్యమంత్రిగారితో మాట్లాడినాను. వెంటనే తగుచర్య పుచ్చుకొని అక్కడ వున్నటువంటి ఆంధ్రులకు శాంతి ఏర్పడిందనే విశ్వాసం కలిగించ వలసినదిగా ముఖ్యమంత్రిగారిని ప్రార్థించినాను. వారుకూడా ఇప్పుడే మకాంలో నుండి కటక్ వచ్చారు. "నేనుకూడా రిపోర్టులు చూచుకుంటూన్నాను. అయితే ఒకటిమాత్రం హామీ యిస్తున్నాను. రౌడీమూకలను అదుపులోనికి తెచ్చి, శాంతి ఏర్పరచి, ఆంధ్రులకు అనుమానం తగ్గించటానికి బరంపురంలోని ఆంధ్ర నాయకులనే పంపుతాను, కావలసిన చర్య పుచ్చుకుంటాను, విశేషమేమయినావుంటే 8 తేదీ నాడు ఢిల్లీలో మనం కలుసుకున్నపుడు మాట్లాడుకుందాము, అక్కడ ప్రత్యేకంగా వుద్యోగస్తులద్వారా ఎలాటి యిబ్బందులు కలుగకుంటా అన్ని చర్యలు పుచ్చుకుంటామని" ఒరిస్సా ముఖ్యమంత్రిగారు హామీ ఇచ్చారు.

ఈ మధ్యన, అంటే 29 వ తేదీ నాడు పర్లాకిమిడికి పోతున్న రైలు నిలిపి వేయబడింది. కొన్ని వందలమంది ఆ రైలు గార్డును, డ్రైవరును రైలును వెనుకకు తీసుకురావడం జరిగింది. Curfew ఉత్తర్వు కూడ చేయబడింది. ఈ సందర్భంలో మన ఉద్యోగస్తులు, ఒరిస్సా ఉద్యోగస్తులు కలుసుకొన్నారు. మన ఉద్యోగస్తులు అక్కడికి పోలేదు. అక్కడివాళ్లే ఇక్కడికి వచ్చారు. అక్కడి కలెక్టరును D. S. P. ని ఇక్కడికి రప్పించి, వారు, వీరు కలిసి శాంతి భద్రతలను కాపాడటానికి మార్గాలు అన్వేషించారు. పర్లాకిమిడిలో వున్న దాదాపు వందమంది ఆంధ్రులు ఇటువైపు పాతపట్నముకు వచ్చి మన ఉద్యోగస్తులతో మాట్లాడి పోయినారు. పర్లాకిమిడి, పాతపట్నంకు చాలా దగ్గరవున్నది. పాతపట్నము తాలూకా headquarters. అక్కడ ఉద్యోగస్తులకు buildings లేవు. తాలూకాఫీసుకు కూడ సరియైన buildings లేవు. మన ఉద్యోగస్తులు చిన్న ఉద్యోగస్తులుగాని, పెద్దఉద్యోగస్తులుగాని పర్లాకిమిడిలోనే కాపురము ఉంటున్నారు. ఇల్లు విడిచి బయటకి రాలేక యిండ్లలో తాళాలువేసికొని ఉన్నారు. మరుసటిదినము D. S. P. Collector లతో మాట్లాడాము. ఇప్పుడు కొంతమట్టుకు ప్రశాంతమైన పరిస్థితులు ఏర్పడినవనే భావన వారు వెలిబుచ్చారు. ఒరిస్సావాళ్లు దగ్గరనుంచి వచ్చిన రిపోర్టుకూడ ఉన్నది. కాబట్టి ఇప్పుడు అంత ఆందోళనపడవలసిన అవసరంలేదు. 28, 29 తేదీలలో జరిగిన అల్లరికి మనవాళ్లు భయపడి తంతులు పంపుతూఉన్నారు. ఇప్పుడు అలాంటి పరిస్థితులు ఏమీలేవు. మన I. G, అక్కడ I. G. గారితో మాట్లాడినారు. అక్కడ ఉద్యోగస్తులు, ఇక్కడ ఉద్యోగస్తులు కలసి ఒక కార్యక్రమాన్ని వేసి ప్రశాంతమైన పరిస్థితులు ఏర్పడటానికి కృషిచేయాలని మన I. G. అక్కడ I. G. తో మాట్లాడుతున్నారు. నేను కూడ ఆ Chief Minister గారికి ఈ వార్త అందజేశాను, వారితో మాట్లాడి వచ్చిన వెంటనే మన Chief Minister గారికికూడ ఈ విషయాన్ని అందజేశాను. వారిసలహా ననుసరించే ఈ కార్యక్రమము నడిపిస్తున్నాము. నేను, ముఖ్యమంత్రిగారు 9, 10 తేదీలలో [illegible]. అవసరమైతే, దీనికి సంబంధించిన వృత్తాంతాలు అందజేస్తా

మని ఒరిస్సా చీఫ్ మినిస్టర్ చెప్పారు. ఆయన నాకు బాగా తెలుసును. వారు కాంగ్రెస్ Working Committee లో సభ్యులు, చాలా పెద్దమనిషి, చాలా మంచివారుకూడాను. అక్కడ వారెవ్వరికి మంత్రులకు గాని, ఉద్యోగస్తులకు గాని ఇలాంటి చిల్లర వ్యవహారాల్లో, జోక్యము కలుగజేసుకొని తెలుగువాళ్ళమీద రాళ్ళువేసి, వారిని బెదిరించి ఆ కాస్తా తెలుగుప్రాంతాన్ని దోచుకొందామనే భావనలేదు. కాని ఇదిజరగడం ఏదో goonda element వల్ల అయివుంటుంది. లేక ఉద్యోగస్థులలో చిల్లర రకమైనవారు చేసిఉంటారు. వారిపైన ఒరిస్సా ప్రభుత్వము తగినచర్య పుచ్చుకొంటామని అన్నారు. ఇప్పుడు కొంత ప్రశాంతమైన పరిస్థితులు ఏర్పడ్డాయి. ఫజిలాలీ కమీషన్ వచ్చినప్పుడు వారితో చెప్పుకోటానికి ఆంధ్రులకు, అందరికికూడ, సంపూర్ణమైన స్వేచ్ఛ ఉంటుందని ఆశిస్తున్నాను. ఈ విషయం గురించి, నేను ప్రకాశం పంతులు గారు ఢిల్లీలోమాట్లాడుతాము. లచ్చన్నగారు విశ్వనాథంగారితో ఏదో చెప్పారని, ఈ ప్రభుత్వం ఏమి చేసినదో తెలియదు అని అన్నారు. విశ్వనాథంగారు రాయగడ కొరకు డాక్టర్ కట్జూగారితోటి మాట్లాడారు. ఈ చిన్నవిషయాన్ని ఢిల్లీకి తీసుకువెళ్ళి, ఈ ప్రభుత్వానికి, ఆ ప్రభుత్వానికీ తగాదా పెట్టి పంచాయితీకి పోవడం బాగాలేదు. ఇటువంటి చిన్న విషయాలను ఇక్కడే సర్దుకోటానికి వీలు అవుతుంది అనే విషయాన్ని ఒరిస్సా గవర్నమెంటుకు, ఒరిస్సా మంత్రులకు తెలియచేస్తాను. ఒరిస్సా ప్రభుత్వముకూడ మనకు వ్యతిరేకంగా ఇటువంటి వ్యవహారాలను ప్రోత్సహిస్తున్నదని మనకు విశ్వాసం ఏర్పడితే, అప్పుడు తప్పకుండా ఢిల్లీకివెళ్ళి చెప్పుకొందాము. అంతేగాని, అటువంటి అనుమానాలేవి లేనప్పుడు, ఇప్పుడు ఒక complaint దాఖలుచేసి, వెంటనే విచారణచేసే చర్యలు తీసుకోమనడం, రెండురాష్ట్రాలకు మంచిదికాదు. ఎప్పటికి రాష్ట్రములో bilingual areas ఉంటాయి. ఆంధ్రరాష్ట్రములో తిరుత్తనిలో అరవులు ఉంటున్నారు. దీనివిషయమై తగాదాపెట్టించటమనేది ఏమిబాగాలేదు. ఇది శాంతి భద్రతలకు దోహదమివ్వదుసరికదా, ముందు అలజడికి అవకాశం ఏర్పడుతుందేమోనని భయపడుచున్నాను. కాబట్టి ఇలాంటి పరిస్థితులు జరగకుంటా ఉండటానికి ఒరిస్సా ముఖ్యమంత్రి నవక్రిష్ణచౌదరిగారితో మరల మాట్లాడుతాను. మన ముఖ్యమంత్రిగారుకూడ అక్కడ ఉంటారుకదా! శాంతి భద్రతలు ఏర్పడటానికి ఆ గవర్నమెంటువారు చర్యలన్నీ తీసుకుంటారని నేను చెప్పగలను. ఇప్పుడు జరిగింది చాలా విచారకరమైన విషయమే, దీనికి ఒరిస్సా ప్రభుత్వము కూడ విచారపడుతూ ఉంటుంది. ఇంతకుమించి నాకు చేరిన వృత్తాంతం ఏమిలేదు. ఇప్పుడు రైళ్లన్నీ బాగానే నడుస్తూ ఉన్నాయి.

Sri G. Latchanna :—సంజీవరెడ్డిగారు సెలవిచ్చిన విధంగా శాంతిని ఏర్పాటు చేయాలి అనేకంటే, రెండు ప్రభుత్వాలు కలసి ఒక good will mission ఏర్పాటుచేసి, అక్కడ ప్రాంతాలన్నీ పర్యటనచేసి అక్కడ ఉన్నటువంటి ఆంధ్రులకు ఓఢ్రులకు సుహృద్భావమును పెంపొందిస్తే బాగుంటుంది కనుక ఈ సందర్భంలో ఆ ప్రభుత్వముతో సంప్రదించి అధికారరీత్యా ఒక good will mission ను ఏర్పాటుచేస్తే బాగుంటుందని మనవిచేస్తున్నాను.

The Hon Sri N Sanjeeva Reddi :—నేను ఈ సలహా ఇవ్వకముందే ఒరిస్సా **Chief Minister** గారు బర్హాంపూరులోని ఆంధ్రులను అక్కడికి పంపుతాను,

[Sri N Sanjeeva Reddi] [2nd November 1954

తక్షణం ప్రశాంత పరిస్థితి ఏర్పడటానికి, ఆంధ్రనాయకులే అక్కడికిపోయి చేప్పితే బాగుంటుంది. తరువాత కావసివస్తే, ఈ సంయుక్త సమావేశము జరిపి good will mission ఏదైనా ఏర్పాటు చేసుకొనవచ్చునని అన్నారు. కనుక ఇప్పుడు ఆందోళన పడవలసిన పరిస్థితి ఏమిలేదు. ఆంధ్రప్రభుత్వముకూడ ఈ విషయాన్ని గమనిస్తూనే ఉన్నది. కావలసినచర్య తీసుకోటానికి, సంప్రదింపులకు సిద్ధంగా ఉన్నామని చెప్పు తున్నాను

Sri Pragada Kotaiah '—కనీసం ఈ proceedings ను Central Government కైనా పంపించేదానికి ఏర్పాటు చేయాలని మిమ్ములను ప్రత్యేకంగా ప్రార్థిస్తున్నాను.

Mr Speaker.—The question is.
"that the House do now adjourn".
The motion was unanimonsly passed.

Sri G Latchanna —కోటయ్యగారి సూచన ననుసరించి తమ అభిప్రాయం చెప్పితే బాగుంటుంది.

Mr Speaker .—అభిప్రాయం ఎందుకండీ! It does not cost more than two annas. It may be done

I now adjourn the House to tomorrow at 11 A. M The House then adjourned.

PAPERS LAID ON THE TABLE OF THE HOUSE.

1. Survey - The Madras Survey and Boundaries (Amendment) Act, 1952 - Rules framed under the Madras Survey and Boundaries Act, 1953 - Amendments - Issued (G. O. No. 1589, Revenue, dated 21st August, 1954)

2. Ways and Means - Agreement between the Government of Reserve Bank of India (G. O. No. 604, Finance, Ways and Means), dated 22nd Septmber, 1954),